సూర్యనారాయణీయము

ప్రథమ ద్వితీయ భాగములు


ఆంధ్రభాషానుశాసనము

నాల్గవ కూర్పు

మల్లాది సూర్యనారాయణశాస్త్రి
విశ్రాంతిగొన్న
ఆంధ్రవిశ్వకలా పరిషత్కళాశాలాధ్యాపకులు

వెల రూ. 2-25

ప్రథమ ముద్రణము 1000
ద్వితీయ ముద్రణము 2000
తృతీయ ముద్రణము 1000
చతుర్థ ముద్రణము 1000



రాజమహేంద్రవరమున శ్రీ అడ్డేపల్లి నాగేశ్వరరావుగారిచే
సరస్వతీ పవర్ ప్రెస్ నందు ముద్రింపబడినది
ఆర్డరు నెం 776/1958

పీఠిక

• ooo••

సూర్యనారాయణీయ మను పేర దేశప్రసిద్ధిగాఁ జిరకాలపఠనీయముగా నుండఁబోవు నీవ్యాకరణమందలి విషయ మహిమయు రచనాపద్ధతి నూతనము గంభీరము ఆంధ్రభాషయందు వాత్సల్యము గలవాఁడె నగుటచేఁ గారణాంతరములచేతను గార్యాంతరములచేతను వ్యవధి చాలనివాఁడ నయ్యు నేదోయొకవిధముగా దీనికిఁ బీఠిక వ్రాయఁబూనితిని దీనిని బాఠకు లాదరింతురుగాక

వ్యాకరణమున వ్రాయుపద్ధతులు రెండు చరిత్రానుసారముగ వ్రాయుట యొకటి సిద్ధాంతధోరణి రెండు చరిత్రానుసారముగ వ్రాయువారు భాష యే యే కాలముల నేయేమార్పులు చెందినదియు వివరించి పరిణామప్రకార మారసి తమకాలమందలిస్థితి యిట్టి దని తెలుపుదురు మఱియు గుణదోషము లనఁబడునవి స్వతస్సిద్ధములై శాశ్వతత్వమును వహించినవి కావనియు కాలానుసరణములనియు ఆనాఁటి పాలీనాఁటి విషమగుటయు నీనాఁటిపాలానాఁటివిషముగనుండుటయు సంభవించుట ప్రకృత్యతీతము గాదనియు నిరూపింతురు ఇంకను వ్యాకరణముతోడ జ్యోతిషమును బ్రకటింపఁ దలఁచిన సాహసాత్ములు భావిపరిణామము లిట్లుండు నేమో యని యనుమానించుటయుఁ గలదు

కాలక్రమాగతము లైనవికారములను నిర్వచించిన మాత్రమునఁ బరిణామపద్ధతి సంపూర్ణము కానేరదు ఆవికారములకు జనకములైన హేతువులను విశదీకరించుట దానివిధి ఈహేతువు లెన్నియో విధములు కొన్నిమార్పులు స్వాభావికములుగఁ గాలకల్పితములై యుండును మఱికొన్ని పరభాషాసంపర్కముచే సంభవించును ఒకజాతిజనులు వలసపోవుట పరాక్రమమున నితరదేశము లాక్రమించుట వాణిజ్యాదులచే నితరరాష్ట్రములతో సంబంధము గలిగియుండుట విదేశీయులు దౌర్బల్యక్షయపీడితులమైనమనల వశముచేసికొని వారిభాషలను నాగరకతను మనదేశమునఁ బ్రసరింపజేయుట యిత్యాదిహేతువు లీసందర్భమున నెన్నియో యూహ్యములు శాస్త్రకారుఁడు నిష్పక్షపాతబుద్ధితో సర్వసమునట్లు వివేక మొక్కటిమాత్రము వినియోగించి యీ కారణములను వీని ఫలములను గూడ నారయవలయును

హిందువులలోఁ జరిత్రాత్మకమైనదృష్టి చాలావఱకుఁ దక్కువ అధికారమే ఆధారముగాఁగల యమోఘసిద్ధాంతములవిరచన వీరిమనస్సున కెత్తివచ్చిన మార్గము

ఈష ర్ష్యదృష్టి యిన్ని ప్రబలియుండుటకుఁ గారణములు లేకపోలేదు నిరంకుశప్రభువులు నిరంకుశగురువులు వీరి కాళ్ళకింద జన్మాంతరములు పడియున్నవారికి హేతువాదము పరిణామపద్ధతులు నలవడుట దుర్ఘటము ప్రభువులును పూజారులును తమ మాట వేద మని విధించి విధేయత్వమును సాధించి తమ మతములు సవికారము లని యేర్పడినచో గౌరవభంగ మగు ననుభయముచేతఁ దమకల్పన లన్నియు నిర్వికారములు సనాతనములు నని ప్రకటించుటయ కాక విద్యావ్యాపనమును నిర్మూలించినవారై స్వతంత్రయోజనలను మొలకెత్తనీయక ఒక్క జ్ఞాపకశక్తికిఁ దప్ప మఱియేమనకళలకును వికాసము గలుగఁ జేయక దాదాపు వెయ్యేండ్లు మాయఁగట్టినందున విజ్ఞానము ఉపజ్ఞ నిరాఘాటపరిశోధనలు మనయందు శోషించి యున్నవి సుమారు 900 వ సంవత్సరమువఱకు దినదినవర్ధమానమై నూతనములైన కొమ్మలు చిగుళ్లు పువ్వులుపండ్లు వెలయించుచున్న హిందూమహావృక్ష మేసందర్భములచేత నేహేతువులచేతఁ బెరిగుడుశక్తిని గోల్పోయినదో యది యితిహాసమండలమునకుఁ జేరిన విచారము ఏదియెట్లున్నను ఇప్పుడొకటి రెండుతరములుగఁ బునర్వికాసభాసురమై యది తెలుపుచున్నది మనలోని నూతనకవిత్వములు విమర్శనలు చరిత్రగ్రంథములు భాషా పరిశోధనలు మొదలగునవి నాయీయుత్సాహ వాక్యమునకు దృష్టాంతములు

మనజీవితము పునర్యౌవనము దాల్చి నవ్యకళాశోభిత మగుచున్న దనుటకుఁ దార్కాణముగఁ జూప దగిన యుద్గ్రంథములలో శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి ఆంధ్రభాషానుశాసన మొక్కటి ఆంధ్రభాషానుశాసన పరిణామ ప్రకార మని దీనికి ద్విజత్వసూచకద్వితీయనామకరణము చేయుదురేని గ్రంథము యొక్క స్వభావమింకను బరిస్ఫుట మగును ఏలనఁగా చారిత్రకదృష్టిమైఁ బరిణామపద్ధతిని బట్టి వ్రాయఁబడిన వ్యాకరణ మియ్యది ఈయాధునికాచారముకీతిని రచింపఁబడిన గ్రంథ మింకొక్కటియు నాకుఁ దెలిసినది లేదు ఒకవేళ నెందయిననుండెనేమో గాంభీర్యమునందును సర్వంకషత్వమునందును దీనితో సమానముగా నుండుట ప్రకృత మరిది యని తోఁచెడిని ఈశ్లాఘన యతిశయదోషభూయిష్ఠమై యున్న యెడల దాని న్యాయవిచారణ కారోపింపుదుగాని పక్షపాతమునకు వలదు

పరిణామపద్ధతి ప్రకారము వ్రాయుట కాధారములైన సామగ్రులు ప్రతిదినమును సేకరింపఁబడుచున్నవి బిషప్ కాల్డువెల్డు ద్రావిడ భాషలసమీపబాంధవ్యమును స్థాపించి మార్గదర్శకుఁ డాయెను ఫీలాలజీ యన బడు భాషాతత్త్వశాస్త్ర ప్రకారము మరాట తెనుఁగు అరవము కన్నడము మొదలగు భాషలను బరికిలించి దానియొక్క సాదృశ్యములను శేషగిరిశాస్త్రిగారు మొదలుకొని పండితులు వ్యక్తపఱిచి

యున్నారు మఱియుఁ బ్రాచీనశాసనపరీక్ష లీకాలమున గొప్పసర్కారు శాఖగ నేర్పడి నెఱవేర్పఁబడుచున్నవి తెనుగుదేశములో ఐతిహాసికమండలివారు ఆంధ్ర పరిషత్తువారు శాసనములప్రతిబింబములను బ్రచురించి యాయా కాలములందు లిపి స్వరూపము లెట్లుండెను ప్రయోగములు అర్థములు ఛందస్సులు నెట్లుండెను అను విషయములకు నిర్ధారణసూత్రము లేర్పఱచుటలో విశేషించి కృషి చేసి శాస్త్రాభిమానుల మన్ననకుఁ బాత్రులైరి మఱికొందఱు పండితులు ప్రాచీనసంప్రదాయముల వితర్కించుచు నూతనాంశములను బ్రసిద్ధపఱచుచున్నారు రాజరాజనరేంద్రుని పట్టాభిషేకసంచికలో నన్నయభట్టుయొక్క ప్రయోగవిశేషములు కనఁబడును ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలోఁ బరిశోధన మర్యాదకు గుఱియైన వ్యాసము లనేకములు కలవు

ఈ విశాలప్రపంచమున శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు స్వయంకృషిచేఁ బంటకుఁ దెచ్చిన వస్తురాశి గుణమునందును బరిణామమునందును అమేయమై యున్నది ఎన్నియో సంవత్సరములుగఁ దదేకనిష్ఠతో నార్జించిన యర్థచయములను భాషాకైంకర్యార్థ మిందు మన భాగ్యమున సమర్పించి యున్నారు ఇట్లు నానాఁటికి భాషాజ్ఞానము విస్తరించుటయే కాక శాస్త్రవిధేయమైన ఏకారముఁగూడఁ దాల్చుచున్నది ఈ భాషాసామగ్రి యింతటితో ముగియదు దినదినాభివృద్ధిని గాంచును అందుచేనిఁక నెట్టి నూతనానుమానములు స్థాపింపఁబడ నున్నవో యెవరి కెఱుక ?

నేను విద్యార్థిగా నున్న కాలములో సంప్రదాయమును ఉపన్యసించు సిద్ధాంత వ్యాకరణములే కాని చారిత్రాత్మక వ్యాకరణములు మందునకైన లేవు తుదకింగ్లీషుభాషలో నున్న విషయములైనఁ బరివర్తించి మాకెవ్వరును జూపరైరి శ్రీ పరవస్తు చిన్నయసూరిగారు పెట్టినదే భిక్ష ఆంధ్రశబ్దచింతామణిని స్పృశించుటయుఁ గలదు కాని దేనిని జదివిన నొక్కటే భక్తిరసముతో వేదపారాయణము చేసిన మాడ్కియే కాని యుక్తిరసము స్వతంత్రవిమర్శనము లేదు నిత్యము వికల్పము బహుళము అర్థ్య వ్యవహారంబుల దృష్టంబులు గ్రాహ్యంబులు అనివర్గీకరణ మున్నను ఏకారణముచేత నీవివిధపరిణామములు సంభవించెనో దాని నారయవలయునన్న చిత్తవికారమైన మాకుఁ గలిగినది గాదు తుదకు భాషాప్రయోగముల నైన ఆమూలాగ్రముగ నారసి సూత్రనిర్ధారణ చేయుటయుఁ దలుచు గానరాదు వ్యాకరణమనిననే తలనొప్పి కారణములు చెప్పి చూపి విశదీకరించక పతిమురీతిగా వల్లింపఁ జేసినయెడల శిరోవేదన కాక చిత్తవికాస మెట్లు కలుగును కాలేజిక్లాసులలో సయితము వ్యాకరణ మనిన గ్రుడ్డిపార మనిరి తుదకుఁ దర్కశాస్త్రసంబంధిగా నుండు కారకపరిచ్ఛేదమునైన హృదయాకర్షకముగాఁ జెప్పెడి యాచారము లేదాయెను

నా కెఱిఁగినంత వఱకుఁ దెనుఁగునకు వ్యాకరణము వ్రాసిన వారిలో నాచనసోమన మొదలు చిన్నయసూరి వఱకుఁ గలవారు వ్యాకరణమును సప్రయోజనముగ వ్రాసినారు గాని సమగ్రముగా వ్రాయలే దాయమే శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు సుప్రసిద్ధులు, సర్వతంత్ర నవ్యభాషాపరిణామప్రకారములోని సూత్రములకు సరియైన విశదమైన టీకకు మేలుగా గ్రంథము వ్రాయ సమకట్టినారు. ఈ వ్యాకరణమునకుఁ బ్రాచీన నవ్యాంధ్రముల వివేకముతో నుపయోగించి యున్నారు. ప్రతి ప్రకరణమునందును చారిత్రకదృష్టియు అసాధారణ యోజనా శక్తియు కన్పట్టుచున్నవి. దాదాపు సుమారు 150 గ్రంథములలోని ప్రయోగములు క్రోడీకరింపఁబడియున్నవి. ఇందలి ప్రకరణములను జనవరిలోనే యైనను ప్రథమభాగములోని యన్వయసంధిప్రకరణములను ద్వితీయభాగములోని యన్ని ప్రకరణములను (అందు ముఖ్యముగా శబ్దకారకప్రకరణములు) ఈ శాస్త్రిగారియనవ్యసామాన్యశాస్త్ర విజ్ఞానమునకు మంచియుదాహరణములు. పండితులకును విద్యార్థులకు రసవంతముగ వ్యాకరణము బ్రాహ్మపాకముగ నివేదించు గ్రంథమును రచించిన శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి నెంత ప్రశంసించినను అత్యుక్తి కల్పింపద

ఆంధ్రవిశ్వకళాపరిషత్
బెజవాడ
9—8—26

ఇట్లు
పండిత విధేయుఁడు
కట్టమంచి రామలింగారెడ్డి

విజ్ఞప్తి



ఆంధ్రమహాశయులారా

భాషాసంప్రదాయమునకు సంస్కారమునకు ననుగుణ మైన చరిత్రాత్మకవ్యాకరణ మొకటి యీకాలమున కావశ్యక మనుతలంపుతో 'ప్రయోగశరణం వ్యాకరణ" మ్మను ప్రాచీనార్యసూక్తి ననుసరించి నారచియించిన యీ యాంధ్రభాషానుశాసనము డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి ఎమ్ ఏ గారి సవిమర్శపీఠికతో 1926 మొదలుగా భాషాభిమానులయాదరము గాంచి మూఁడుసార్లు ముద్రితమై దేశము నలుగడల వ్యాపించుటయు బహువిద్యాధికులయుఁ బ్రసిద్ధపత్రికలయుఁ బ్రశంసలకుఁ బాత్రమై వెలయుటయుఁ గారణములుగా నాభాషాసేవ సార్థక మైన దన్న నాసంతోషమును ముందుగా మీకు విన్నవించుచున్నాను

ఆంధ్రవిశ్వకలాపరిషత్కలాశాలలో నేను సంస్కృతాంధ్రాధ్యాపకుఁడ నయిన దాదిగాఁ బలువిధము లైనపూర్వకవిప్రయోగము లనేకములు సేకరించి ప్రయోగచింతామణి యనుపేర వానిని బ్రకటింపఁ దలంచితిని గాని యంతలో నిది తృతీయముద్రణమునకు సిద్ధమగుటచే వెనుకటి రెండుముద్రణములందును ఆయాప్రకరణముల నధికముగా నున్నప్రయోగములలో నొకటి రెండుచొప్పున నచ్చట నుంచి తక్కినవాని నెల్లఁ గ్రొత్త సేకరించినవానితోఁ బ్రయోగవిశేషప్రకరణమున విషయక్రమమున సూత్రఫక్కిని జేర్చుట సముచిత మని భావించి యట్లు గావించి ఉదాహృతశబ్దబాహుళ్యమును సంగ్రహించియు విషయవివరణ మించుక హెచ్చించియు, నూతనాంశములు కొన్ని చేర్చియు, దీనిని శక్తికొలఁదిఁ జక్కఁగాఁ బరిష్కరించి, ఆంధ్రవిశ్వకలాపరిషదధ్యక్షప్రతినిధులును భాషాత్రయకోవిదులును మహోదారులును శ్రీజయపురసంస్థానాధీశ్వరులు నగు శ్రీమహారాజా సాహిత్యసమ్రాట్టు, డాక్టరు శ్రీవిక్రమదేవవర్మ బహదరువారి సమాదరణ

మున మూఁడవముద్రణము గావించితిని తొంటిముద్రణముల ట్లదియును భాషాభిజ్ఞులయాదరము నందినది - ఇది చతుర్థముద్రణము ఇందును విషయవివరణముతో నూతనాంశములును ప్రయోగములును మఱి కొన్ని చేరినవి

ఎంతచేర్చినా, ఎంతపరిష్కరించినా, ఈకాలమున దినదినము సర్వతోముఖముగా దేశ మెల్లడఁ బెరుగుచు రూపమునందు నర్థము నందును మార్పు గాంచుచున్నయనంత మతిచిత్రస్వభావము నైన మన శబ్దజాలమున కిది సమగ్ర మైనయనుశాసన మగునా? మరల నేఁబది యేండ్లకు భాషసంస్కారానుగుణముగాఁ బరిష్కారము గాంచవలసినదే కాని యిట్లే నిలచిపోదు. ఒకేవేళ సమగ్రముగా ననుశాసించినా, అట్టి గ్రంథము చేతఁ బట్ట నలవి యగునా? కావున నెందైన దేశభాషాను శాసనము విషయవిభాగమునుబట్టి మార్గదర్శకముగా నుండుటయే సముచిత మని భావింప నగును.

నే నిపు డాపద్ధతినిబట్టి పరిష్కరించినయిది ప్రాచీనశిష్టులవాఙ్మ కలోనిమాటలు పూర్వకవులు గ్రహించినట్లే నేఁటిశిష్టులవ్యవహారము లోనిశబ్దములను నేఁటికవులును భావికవులును గ్రహింపఁ దగు నన్న సూచన లనేకములు సందర్భోచితముగాఁ గావించి కవులకును వైయా కరణులకును గూడా శిష్టప్రయోగమే శరణ మనెడిపాణినీయులయభిమ తమును స్మృతికిఁ దెచ్చుచున్న దని మాత్రము విన్నవింపఁగలను. ఇంక-

ఎవ రెంత జాగ్రత్తగా రచియించినను ఎందైనను దోషైకదృ క్కులకుఁ బ్రమాదములు కనరాకపోవు గావున నే నిపుడు ప్రాజ్ఞ లోకమునకు విన్నవింపవలసిన దొకటే, అది పెద్దలమాట—

దృష్టం కి మపి లోకేఽస్మి న్న నిర్దోషం న నిర్గుణమ్,
ఆవృణుధ్వ మతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః'

మల్లాది సూర్యనారాయణశాస్త్రి

ఈయనుశాసనమునఁ జేర్కొన్న గ్రంథములను తత్కర్తలను దెలుపు పట్టిక
ఇందున్న గ్రంథ సంపూర్ణనామములను బట్టి గ్రంథసంకేతములను గ్రహించునది

గ్రంథము పేరు — కవి పేరు

అచ్చతెలుఁగురామాయణము-తిమ్మకవి
అథర్వణవ్యాకరణము
అథర్వణకారికావళి
ఘోత్కజశక్క—
అనంతునిఛందస్సు-అనంతుఁడు
అనిరుద్ధచరిత్ర అ. య్య
అప్పకవీయము
అహోబలపండితీయము
ఆంధ్రకౌముది-లక్ష్మీనరసింహకవి
ఆంధ్రనామసంగ్రహము-లక్ష్మణకవి
ఆంధ్రభాషాభూషణము-కేతన
ఆంధ్రభాషార్ణవము-వెంకనార్యుఁడు
ఆంధ్రరత్నాకరము
ఆంధ్రశబ్దచింతామణి
ఆముక్తమాల్యద-కృష్ణరాయలు
ఇందుమతీపరిణయము-కుమారధూర్జటి
ఉత్తరనైషధము-ధర్మయకవి
ఉత్తరరామాయణము-పాపరాజు
ఉత్తరహరివంశము-నాచనసోమన
ఉష-వే వేంకటరాయశాస్త్రి
ఏలామహాత్మ్యము-తిరుపతివేంకటకవులు
కకుత్స్థవిజయము-అనంతభూపాలుఁడు
కవికర్ణరసాయనము-నృసింహకవి
కవిగజాంకుశము-భైరవకవి
కవిచింతామణి-తాతంభట్టు
కవిజనరంజనము-అడిదము సూరన్న
కవిజనాశ్రయము-భీమకవి

గ్రంథము పేరు — కవి పేరు

కవిజనచకోరచంద్రోదయము-కాంతక
కవిరాజమనోరంజనము-అ. య్య
కవిసంశయవిచ్ఛేదము-సూరకవి
కవిసంజీవిని-ము రామన్న
కస్తూరిరంగకవీయము
కళాపూర్ణోదయము-పింగళిసూరన్న
కారికావళివ్యాఖ్య-సీతారామకవి
కావ్యాలంకారచూడామణి-పెద్దన
కాశీఖండము-శ్రీనాథుఁడు
కాళహస్తిమాహాత్మ్యము-ధూర్జటి
కాళహస్తీశ్వరశతకము
కిరాతార్జునీయము
కుమారసంభవము-నన్నెచోడుఁడు
కువలయాశ్వచరిత్ర-చిననారాయణ
కృష్ణభూపాలీయము-చంద్రకవి
కృష్ణరాయవిజయము-కుమారధూర్జటి
కేయూరబాహుచరిత్ర-మంచన
గణితసారసంగ్రహము
చంద్రభానుచరిత్ర-మల్లన
చంద్రరేఖావిలాసము-జగ్గకవి
చంద్రాంగదచరిత్ర-వేంకటకవి
చంద్రికాపరిణయము-మాధవరాయలు
చమత్కారమంజరి-వేంకటకవి
చంపూరామాయణము-వేంకట-
చిత్రభారతము-చరిగొండ
చెన్నపురీవిలాసము-న
చెన్నబసవపురాణము-

జైమినిభారతము-పినవీరభద్రుడు
జ్ఞానవాసిష్ఠము-వేంకటరమణకవి
జ్ఞానప్రసూనాంబికాశతకము-సర్వశాస్త్రి
తెలుగువ్యాకరణము-గురుమూర్తిశాస్త్రి
తేరపానశతకము-తేరపకవి
దశకుమారచరిత్ర-కేతన
దశావతారచరిత్ర-రామమంత్రి
దేవకీనందనశతకము
ద్రౌపదీపరిణయము-ఆ. రామకృష్ణకవి
ద్విరూపకోశము-గ. వెంకటకవి
నరసభూపాలీయము-మూర్తికవి
నరసింహపురాణము-హరిభట్టు
నరసింహవ్యాకరణము-నరసింహకవి
నిరంకుశోపాఖ్యానము-రుద్రయ్య
నిర్వచనవిచిత్రరామాయణము-వెంకటకవి
నిర్వచనోత్తరరామాయణము-తిక్కన
నీలాసుందరీపరిణయము-తిమ్మకవి
నృసింహపురాణము-ఎఱ్ఱన
నైషధము-శ్రీనాథుడు
పంచతంత్రము-నారాయణకవి
పట్టాభిరామాయణము-వెం. రామకృష్ణకవి
పండితారాధ్యచరిత్ర-పా. సోమన్న
పద్మపురాణము-మడికి సింగన్న
పరమయోగివిలాసము-తిమ్మరాజు
పాంచాలీపరిణయము-కాకమాని మూర్తి
పాండురంగమాహాత్మ్యము-రామకృష్ణుడు
పారిజాతాపహరణము-నంది తిమ్మన
పార్వతీపరిణయము-రఘునాథరాజు
పెదరాజ వెంకటేశ్వరవిజయవిలాసము-వేంకటకవి

ప్రభావతీప్రద్యుమ్నము-సూరనార్యుడు
ప్రభులింగలీల-పిడుపర్తి సోమన్న
ప్రబోధచంద్రోదయము-మల్లయ్య సింగయ్య
బసవపురాణము-పిడుపర్తి సోమన్న
బహులాశ్వచరిత్ర-వేంకటపతి
బాలవ్యాకరణము-చిన్నయసూరి
బాలసరస్వతీయము
బిల్హణీయము
భద్రగిరిశతకము-పేరయకవి
భర్తృహరినీతిశతకము
భల్లాణచరిత్ర-వాలేశ్వరుడు
భాగవతము-పోతనార్యుడు
భానుమతీపరిణయము-రంగరాజు
భారతము-కవిత్రయము
భీమఖండము-శ్రీనాథుడు
భీష్మప్రతిజ్ఞ-మనూ
భోజరాజీయము-అనంతామాత్యుడు
మంగతాయి-కా. బ్రహ్మయశాస్త్రి
మధురనాయకుల దానపత్రములు
మనుచరిత్ర-పెద్దనార్యుడు
మర్యాదరామచరిత్ర-వెంకమరాజకవి
మాతృభాషాసేవ-జ. రామయ్యపంతులు
మార్కండేయపురాణము-మారన
మిత్రవిందాపరిణయము-వేంకటాచలపతి
మీనాక్షీశతకము
మృత్యుంజయవిలాసము-కూర్మనాథకవి
మొల్లరామాయణము-మొల్ల
యయాతిచరిత్ర-తెలగన్న
యుద్ధమల్లుని శాసనము

రంగనాథరామాయణము
రంగరాట్ఛందస్సు-రంగకవి
రంగారాయచరిత్ర-నారాయణకవి
రఘునందనశతకము
రసాభరణము అనంతకవి
రాజరాజాభిషేకము-ఆం నృసింహకవి
రాజవాహనవిజయము-కాకమాని మూర్తి
రాజశేఖరవిలాసము-తిమ్మకవి
రాధామాధవసంవాదము-వేంకటపతి
రాధికాసాంత్వనము-ముద్దుపళని
రామరాజవిజయము-ఆం వెంకయ్య
రామస్తవరాజము-మల్లయామాత్యుడు
రామాభ్యుదయము-రామభద్రుడు
రామాయణము-భాస్కరాదులు
రుక్మాంగదచరిత్ర-ప్రౌఢకవి మల్లన
రుక్మిణీపరిణయము-తిమ్మకవి
రేఫఱకారనిర్ణయము-పెదతిరుమలయ్య
లంకావిజయము-లక్ష్మణకవి
వరదరాజశతకము-కృష్ణకవి
వరాహపురాణము-మంగయ్య సింగయ్య
వసుచరిత్ర-రామరాజభూషణుడు
వావిలికొలను రామాయణము
వాసిష్ఠరామాయణము-మడికి సింగన్న
విక్రమార్కచరిత్ర-జక్కయకవి
విజయవిలాసము-వేంకటకవి
విజ్ఞానేశ్వరీయము-కేతన
విప్రనారాయణచరిత్ర-మల్లయకవి
విష్ణుపురాణము-వెన్నెలకంటి సూరన్న
వీరనారాయణశతకము
వేమనశతకము

వైజయంతీవిలాసము-తమ్మయ్య
శకుంతలాపరిణయము
శబ్దరత్నాకరము-సీతారామాచార్యులు
(తారా) శశాంకవిజయము-వేంకటపతి
శశిరేఖాపరిణయము-వేంకటరంగకవి
శివరహస్యఖండము-వేంకటాచలపతి
శివరాత్రిమాహాత్మ్యము-శ్రీనాథుడు
శుకసప్తతి-కదిరీపతి
శృంగారశాకుంతలము-పినవీరభద్రుడు
శేషధర్మములు-తిమ్మయ్య
కాశికావృత్తి
ప్రాతిశాఖ్యము
సిద్ధాంతకౌముది
మహాభాష్యము
శ్రీకృష్ణజన్మఖండము-గో వేంకటకవి
శ్రీకృష్ణభారతము-కృష్ణమూర్తిశాస్త్రి
శ్రీరంగమహాత్మ్యము-భైరవుడు
షట్చక్రవర్తిచరిత్ర-మల్లారెడ్డి
షోడశకుమారచరిత్ర-అన్నయ్య
సంపంగిమన్నశతకము
సకలకథాసారసంగ్రహము
సత్యవతీచరిత్ర-కం వీరేశలింగం
సమీరకుమారవిజయము-పుష్పగిరితిమ్మన
సర్వలక్షణసారసంగ్రహము-తిమ్మనకవి
సానందోపాఖ్యానము-శివరామయ్య
సాంబనిఘంటువు-రంగకవి
సారంగధరచరిత్ర-వేంకటకవి
సారంగధరనాటకము-పా లక్ష్మీనరసింహారావు
సుకవిమనోరంజనము-వెంకటరాయలు

సుధాశరచ్చంద్రము–చిలకమర్తి లక్ష్మీనరసింహము
సుబ్రహ్మణ్యశతకము–నాగశాస్త్రి
సుభద్రాపరిణయము–జగ్గకవి
సుభద్రావిజయము
సుమతీశతకము
సురాభాండేశ్వరము ఘట్టుప్రభువు
సోమలదేవిశాసనము
హరవిలాసము–శ్రీనాథుడు
హరిశ్చంద్రద్విపద–గౌరన
హరిశ్చంద్రనలోపాఖ్యానము–రామరాజభూషణుడు
హంసవింశతి–అయ్యలరాజు నారాయణ
హిందూధర్మశాస్త్రసంగ్రహము–చిన్నయసూరి
నామలింగానుశాసనము
ప్రాకృతమంజరి
షడ్భాషాచంద్రిక
పాలీవ్యాకరణము

విషయసూచిక

ప్రథమభాగము

ద్వితీయభాగము



శ్రీరస్తు

ఓన్నమః పరబ్రహ్మణే

ఆంధ్రభాషానుశాసనము

అవతారిక

వాణీం ధ్యాత్వా గురూన్నత్వా
స్మృత్వా లాక్షణికాన్ కవీన్
మత్వా తదుక్తీ రచయా
మ్యాన్ధ్ర భాషానుశాసనమ్

సూత్రము—ఇది ఆంధ్రభాషానుశాసనము.

ఆంధ్రు లనెడి యొక తెగవారికి నివాసమైన జనపద మాంధ్రము అందలివారు వాడుకొనుభాష ఆంధ్రము అదే ఆంధ్ర మైనది ఒకరి యభిప్రాయ మింకొకరికిఁ దెలియుటకై జను లేర్పఱుచుకొన్న వాగ్రూపము లైన గుర్తులు భాష అదే శబ్దజాలము తొలుత వాగ్రూపముగా నుండి పిదప లిఖితరూపము దాల్చిన పురాతన దేశభాషలలో ఆంధ్ర మొకటి పూజ్యులసమ్మతి కనుగుణముగా శబ్దముల స్వరూప స్వభావములను వివరించుట అనుశాసనము — ఇది — ఈవక్ష్యమాణ గ్రంథము ఆంధ్ర మను భాష కనుశాసనము గావున 'ఆంధ్రభాషానుశాసనము' అనఁబడును

సూ—ఆంధ్రము త్రిలింగాదిసంజ్ఞకము ౨

శ్రీశైలదాక్షారామకాళేశ్వరములకు సంబంధించి మహేంద్రగిరిపఱకను వ్యాపించిన దేశమునకు 'త్రిలింగ' మని పేరు ఇందలి

భాషయుఁ ద్రిలింగము సంస్కృతప్రాకృతభవముల కలయికచే దీనికి వికృతి యనుపేరు వచ్చినది తెలుఁగు— తెనుఁగు—అనుపేళ్లు దీనికి ము న్నున్న వే

సూ—శబ్దసిద్ధి వ్యవహారవేద్యము. 3

ఈసూత్రమును తరువాతిదియుఁ జింతామణిసూత్రముల ననుస రించినవి. తెలుఁగుమాటల సిద్ధస్వరూపము లోకమువాడుకనుబట్టి తెలి యఁదగును లోకమనఁగా నిక్కడ శిష్టజనము అయితే, శిష్టుల వాడుక వల్ల శబ్దసిద్ధి గోచర మగుచుండ నీఁక ననుశాసన మేల ?

సూ—సంస్కారార్థము నియమము ౪

సంస్కార మనఁగా వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశ ప్రకృతిభావరూ పము[1] నియమ మనఁగా శాస్త్రము లక్షణము లేక, అనుశాసనము. శబ్దసిద్ధి శిష్టలోకవ్యవహారమునఁ దెలియుచున్నను సిద్ధశబ్దముల ప్రకృ తిప్రత్యయ విభాగ ప్రక్రియాదులను, గ్రంథములయందును వాడుక లోను మాఱుచు వచ్చిన శబ్దముల వర్ణలోపాదిక సంస్కారమును దెలు పుచు వానిసాధుత్వాసాధుత్వములు నిరూపించుట శాస్త్రముయొక్క ప్రయోజనము సుశబ్దాపశబ్దపరిజ్ఞానరూపసంస్కారము లేక—శబ్దసిద్ధి రూపసంస్కారము శాస్త్రప్రయోజన మనెడి పూర్వలాక్షణికుల నిర్వచ నము గూడఁ బై భావమునే వెల్లడించుచున్నది శబ్దసిద్ధికి లోకవ్యవ హారము మూలమని చెప్పెడిశాస్త్రము కవిశిష్టుల వాడుకలోని శబ్దముల మార్పులకు గతి కల్పింపకున్న శాస్త్ర మెట్లగును ? 'రాములు' వలె 'లోకపాలులు కావలసియుండఁ గవిశిష్టవ్యవహారము చూచి, రువర్ణా

---

1 సంస్కారో లోపాగమవర్ణవికారప్రకృతిభావలక్షణః కాత్యాయన ప్రాతిశాఖ్యభాష్యము

దేశసంస్కారమునకు గతి కలిగించి లోకపాలును రూపమును సాధించిన శాస్త్రము కవిత్రయ శ్రీనాథాది మహాకవికృతులలోని — ఒకళ్ల — కావలెను — వంటిబహుప్రయోగములకు గతిగలిగింపకున్న నది శాస్త్ర మెట్లగును ? కావునఁ గాత్యాయనుని యుక్తియుక్తమైన వచనమును బ్రమాణముగాఁ గైకొన్న పైసూత్రము భావ మిందు సముచిత మనుట నిరాక్షేపము.

ఇందు కుదాహరణము— వచ్చినవాఁడను అను ప్రాచీనశబ్దము — వచ్చినాఁడను—వచ్చినాను—వచ్చాను—అను విధమున మాఱుచు వచ్చినది ఇందు మొదటి రెండును శిష్టవ్యవహారమందును, కావ్యములందును గనవచ్చును. కడపటిది శిష్టులవాడుకలోమాత్ర మున్నది. అను విషయము తెల్పుచు సాధుత్వాసాధుత్వనిర్ణయముతో నిట్టిసంస్కారము ననుశాసించుటయే శాస్త్రప్రయోజనము

దేశభాష ప్రవాహగతిని మాఱుచుండుటయు మాఱినశబ్దములం దర్థాము్న న వానిని గవులు ప్రయోగించుటయు శిష్టుల వాడుకలోను గ్రంథములలోను గనవచ్చుశబ్దముల కనుగుణముగా భాషాసంప్రదాయవేత్త లాయాసమయములం దనుశాసనము చేయుచు వచ్చుటయు ఏజీవద్భాషకైనను దప్పవు అతిప్రాచీన మైనసంస్కృతముగూడ నెడనెడ ననుశాసనము గాంచినదే కాని, మొన్న మొన్నటివఱకును వెలసిన తెలుఁగువ్యాకరణములలో మిగుల వ్యాప్తి గాంచినవి కొన్ని శిష్టవ్యవహారమందును నన్నయాదిమహాకవులగ్రంథములందును గనవచ్చుబహుప్రయోగములకు సాధుత్వము కల్పింపక యవి తప్పులనెడి భావము తెలుపుటచేతను ఆధునికరచయితలుయథేష్టముగా నెట్టినియమము లేక శబ్దములు ప్రయోగించుటచేతను భాషాసంప్రదాయము ననుసరించిన యనుశాసన మిప్పు డావశ్యకమైనది

తొల్లి భారద్వాజుఁడు శాకల్యుఁడు శాకటాయనుఁడు మొదలగు పూజ్యులు రచియించిన వ్యాకరణములందలిలోపములను వననాఁటికి భాషలో గనవచ్చిన మార్పులను గనిపెట్టి పాణిన్యాచార్యులు పాణినీయము నిర్మించిరి అందలిలోపములను ఇంకను గనవచ్చినమార్పులను బరిశీలించి కాత్యాయనుఁడు వార్తికరూపానుశాసనము గావించెను ఇంకను మిగిలినవానికిఁ బతంజలి ఇష్టిరూపానుశాసనముచేసెను అట్లే ఆంధ్రభాషాభూషణము అధర్వణకారికావళి మొదలుగా రావిపాటి గురుమూర్తిశాస్త్రి తెలుఁగు వ్యాకరణమువఱకుఁ గల పూర్వవ్యాకరణములు పెక్కింట మాఱినశబ్దములు కొన్నిటికైన గతి కనవచ్చునుగాని మొన్న మొన్నటి చిన్నయసూరి, అట్టి సంస్కారానుసరణములైన లక్షణములను బూర్వమహాకవిప్రయోగములను గూడఁ బరిశీలింపకయో పరిగణింపకయో ౧౩–౧౪ శతాబ్దులనడుమఁ బుట్టిన [1]యాంధ్రశబ్దచింతామణిఫక్కినే భాషను మిక్కిలినిర్బంధించు బాలవ్యాకరణము రచించెను అదియు దానిపుత్రికలు నిపుడు ప్రచారములో నుండుటచేతను వాటినిబట్టి శిష్టవ్యవహృతములును బూర్వకవిప్రయుక్తములునగు బహు

---

1 ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టారక నిర్మితము కాదని చింతామణిసూత్రములును నన్నయభారతప్రయోగములును కొన్నికొన్ని పరస్పర విరుద్ధములుగానుండుట పరిశీలించినప్రాజ్ఞులందఱు నెఱింగినదే తననాటికి గానటబీసటగానున్న బహుశబ్దములు శ్రావ్యముగనల్లుగా సవరించుకొని నన్నయ తనరచనలో ప్రయోగించుటంజేసి విపుల శబ్దశాసన విశేషణమును తనకుపయోగించుకొన్నాడు గాని భారతరచనారంభమునకు మున్నే చింతామణి రచియించి వాగనుశాసనుఁడనిపించుకోలేదు కొందఱు భావించుట పొరపాటు ఇందు కింతయేల? తిక్కనార్యుని శిష్యుఁడగు కేతనార్యునితమువ తనో కానొకపండితుండెవఁడో ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టీయ మనుపేర నిర్మించి ఆది విశ్వాస్యముగాఁ గనిపింప విపుల శబ్దశాసన విశేషణమును వాగనుశాసన బిరుదముగా మార్చి నన్నయార్యునికి తగిల్చి యూరకున్నాఁడు అపని యెవరిదో అప్పకవి బాలసరస్వతు లెఱిఁగియుందురు –చూ– ఆంధ్రకవుల చరిత్ర

శబ్దములు గ్రామ్యము లనెడి భ్రాంతి నేటికొలందఱిని విడువకుంటచేతను దానిని వారించుటకై భాషాసంప్రదాయ సిద్ధమైన యీయనుశాసన మావశ్యక మైనది

సూ—ప్రయోగశరణము వ్యాకరణము ౫

సుకవులయు శిష్టులయు శబ్దప్రయోగములు శరణముగాఁగలది వ్యాకరణ మని యార్యోక్తి. దీనినిబట్టి పూర్వకవులు వాడిన సంస్కారముతోఁడి పెక్కుప్రయోగములకును గ్రంథస్థములు గాకున్నను శిష్టుల వాడుకలో వినవచ్చు పూర్వకవిప్రయుక్తములవంటి సుప్రయోగములకును సాధుత్వము నిర్ణయింపఁ బూనినయీవ్యాకరణము ప్రయోగశరణ మగుచున్నది. ఇందలిలక్షణములకుఁ దెలుచుగాఁ బూర్వగ్రంథములందు నాధునికకృతులందుఁ గనవచ్చెడిప్రయోగము లుదాహరణములుగా నీయఁబడును. గ్రంథస్థములుకానివి శిష్టులవాడుకలోని వని తెలుపఁబడును. భాషాసంప్రదాయమునుబట్టి వాని యౌచిత్యము ప్రాజ్ఞలోక మెఱుంగుఁగాక.

సూర్యనారాయణీయము

ఆంధ్రభాషానుశాసనము

ప్రథమభాగము

సంజ్ఞాప్రకరణము

వర్ణసమామ్నాయము

సూ—సంస్కృతభాషకు వర్ణము లేఁబది.[1]

సూ—అం దచ్చులు పదాఱు హల్లులు ముప్పదినాలుగు

అచ్చులు—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-ం-ః-

హల్లులు—క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-
ధ-న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-ష-స-హ-ళ

సూ—ం-ః-ఇవి ఉభయాక్షరములు

ం, ఇది అనుస్వారము. ః, ఇది విసర్గము ఇవి, అచ్చులు హల్లులు కూడనగును వీనికి అచ్చుల కున్నట్లు ప్రత్యేకము పలుకుబడి లేదు కాని, హల్లుమీఁద అచ్చు చేరునట్లు (క్+అ=క) వీని

---

1 పాణినిమతమందు-ౡ-ళ-లేవు ≍క-≍ప-అనెడి జిహ్వామూలీయోపధ్మానీయము లున్నవి మఱికొందఱిమతమందు-ౡ-క్ష-ఉన్నవి జిహ్వామూలీయోపధ్మానీయములు లేవు ఎట్లయినను వర్ణము లేఁబది యగునుగాని కకారషకారసంయోగమైన క్ష కారము వర్ణాంతరము కాదని పెక్కండ్రమతము

2 పాణినీయమునుబట్టి అనుస్వార విసర్గ జిహ్వామూలీయోపధ్మానీయములను బెద్ద లచ్చులలోఁ బరించిరి

పైని అచ్చు చేరదు అచ్చుమీఁదనే (అ+ం=అం అః+=అ) యివి చేరును.

సూ—ప్రాకృతమునకు వర్ణములు నలువదిరెండు [1]

అచ్చులు—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఏ-ఓ-ం

హల్లులు—క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-స-హ-ళ

ప్రాకృతమందు-ఏ-ఓ- లు హ్రస్వములుగాఁ గూడఁ బలుకఁబడు నని త్రివిక్రముఁడు ఉదా—ఎక్కం-ఎవ్వం

సూ—అచ్చతెలుఁగునకు వర్ణములు ముప్పదియేడు

అచ్చులు—అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ-ఁ-ం

హల్లులు—క-గ-చ-చ-జ-జ-ట-డ-ణ-త-ద-న-ప-బ-మ-య-ర-ల-వ-స-హ-ళ-ఱ.

ఇందు అరసున్న-ఁ, నిండుసున్న-ం ఇవి యుభయాక్షరములు. పూర్వశాసనములలో 'ఽ' అను వింతవర్ణమొకటి యున్నది అది ళకారమువలె మూర్ధన్య మంతస్థము నగును అది పలుకునపుడు నాలుక మిక్కిలి మడతపడును అది తరువాతఁ గొన్నిట ళకారముగాను కొన్నిట డకారముగాను మాఱినది ఉదా—చోళుఁడు-కోడి

సూ—సంస్కృతమునుండి తెలుఁగునకు వచ్చినవర్ణములు పదునెనిమిది

ఋ-ౠ-ఌ-ః-ఖ-ఘ-ఙ-ఛ-ఝ-ఞ-ఠ-ఢ-థ-ధ-ఫ-భ-శ-ష [3]

---

1 చింతామణి నలువది యన్నది ఈవిషయమున ఐ-ఔ-లను చ-జ-లను విసర్గమును చేర్చినమతభేదము లున్నవి చూ పాలీప్రాకృతవ్యాకరణములు

2 ఏదేతోః క్వచిత్స్వరూపేణ హ్రస్వోవాచ్య 3 సంస్కృతమున ౡకారము ప్లుత మైనను దానియుపయోగ మిందు లే దని విడిచితిని

ఇవి యన్నియు తత్సమములను గూడియు ఇందు కొన్ని యన్యదేశ్యములను గూడియు, తెలుఁగునఁ జేరుచున్న వని కొందఱి మతము కాని దేశ్యములో భ-ష-ఝ-మొద లగుకొన్ని వర్ణము లు స్థిరపడి కన బడుచున్నవి

ఉదా—ఋషువు - పిత్రాజ్ఞము - క్లప్తము - దుఃఖము - ఘటము-పఙ్క-జము- ఛత్రము- ఝరము- ప్రజ్ఞ- కంఠము- గాఢము- రథము- ధనము-ఫలము- భయము-శరము-షష్ఠి- ఇట్టివి తత్స జఱభి- మజ్ఝా- మాష్టేఁడు- భళీ- ఇట్టివి దేశ్యములు రావు-ఢాక-ఠంగ -శా- ష్త్రైమను - ఇట్టి వన్యదేశ్యములు - దేశ్యములో నొత్తక్షరములు లే వనుటకు మజ్జా - బళీ- ఇత్యాది రూపములను నిఘంటువులు చూపినవి గాని అది సరి గాదు

సూ—తెలుఁగునఁ బ్రత్యేకముగా నున్నవర్ణము లాఱు
ఎ-ఒ-ఁ-చే-జే-ఱ

సూ— ఆంధ్రభాషకు వర్ణము లేఁబదియైదు

తత్సమ తద్భవ దేశ్యాత్మక మైన యాంధ్రమునకుఁ బైని జూపిన సంస్కృతవర్ణములు కలియుటచే మొత్తము యేఁబదియైదు వర్ణము లైనవి

అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ఎ-ఏ-ఐ-ఒ-ఓ-ఔ-ఁ-ం-ః-క-ఖ-గ-ఘ-ఙ-చ-చే-ఛ-జ-జే-ఝ-ఞ-ట-ఠ-డ-ఢ-ణ-త-థ-ద-ధ-న-ప-ఫ-బ-భ-మ-య-ర-ల-వ-శ-ష-స-హ-ళ-ఱ

సూ-అ-ఆ-వ—ఈమూఁడును దెలుఁగున జేరినవి.

భాషలో స్థిరపడిన యీపలుకుబడులకు రూపములిట్లు చూపఁబడినవి. రూపము వద్దన్నను పలుకుబడి పోదుగదా ఇందు మొదటిది

ఎ—అ—లకును, రెండవది—ఏ—ఆ—లకును మధ్యగా (ఉ)లుకఁబడును—ఇవి యచ్చులు కంఠతాలవ్యములు

ఇ—అ—కలిసినప్పుడు మొదటిదానిపలుకుబడి యొకానొకచో వినవచ్చును ఉదా—చది+అన్నము=చదన్నము మేలుకాంచి చదన్నము మెక్కి— సానం—

ఇ—ఆ—కలిసినప్పుడు రెండవదానిపలుకు (బడి) కొన్నిటవినవచ్చును

ఉదా—తాటి+ఆకు=తాటాకు—ఇట్లు మట్టాకు—కొట్టాము— వెళ్లావు—ఇచ్చాను—మొదలగు శిష్టప్రయోగములు ప్రసిద్ధములు

మూడవ దన్త్యదేశ్యములతోఁ గలసి చెనవారలు ఇది పైపంట్లను, క్రిందిపెదవియుఁ గలియ నూదిపలుకు(బడి)గాను దంత్యోష్ఠ్యము, పరుషోచ్చారణము కలది ఉదా—కాఫీ—ఫ్లాగు—(ఫ)ంచి— నవేదు—మొద—వీనితో నాంధ్రవర్ణము లేఁబదియెనిమిదగును

సూ— అ-ఇ-ఉ-ఋ-ౡ-ఎ-ఒ హ్రస్వములు

ఇవి పొట్టియచ్చులు కుఱుచలు ననఁబడు

సూ——ఆ-ఈ-ఊ-ౠ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ దీర్ఘములు

ఇవి పొడుగచ్చులు నిడుదలు ననబడు

సూ——దూరాహ్వానాదుల ప్లుతము తుదియచ్చు

ఇందు, హ్రస్వాదివిశేషము మొకటికి——

అ అనుట కెంతకాలము పట్టునో, అంతలో నుచ్చరింపఁబడెడి యచ్చు హ్రస్వ మనబడును

ఉదా——అ-ఇ-ఉ- ఇత్యాదులు రా వీరన్న

'అ-అ అని పలుకుట కెంతకాల మపేక్షనో అంతలోఁ బలుకఁ
బడునచ్చు దీర్ఘ మనఁ బడును

ఉదా—ఆ-ఈ-ఊ-మొ సుబ్బన్నా రావోయి

అ-అ-అ' అనిమూడు మాత్రలు పలుకునంతలోఁ బలుక
బడెడి యచ్చు ప్లుతము

ఉదా—ఆ౩-ఈ౩-మొ ప్లుతము త్రిమాత్రాపరిమాణ మనుటకు ౩,
అంకెగుర్తు-దేవా౩ రావవా౩ - ఆదిశబ్దముచే సంశయము
అధిక్షేపము మొద-గ్రాహ్యములు

ఉదా—ఏమిటీ౩ ఇందు ఈ సంశయార్థకము ఏమీ౩ పార్థుఁడు
నీవు దండిమగవై యీవచ్చు కౌరవ్య -భార-ఉ-౩ఆ-ఇచ్చట
ఈ అధిక్షేపమును దెల్పును

సూ—అనుస్వారము ద్వివిధము ౧౦

అర్థానుస్వారము౧ పూర్ణానుస్వారము౨ నని-
ఇందు మొదటిది అరసున్న ఖండబిందువు అర్థబిందువుననియు
రెండవది నిండుసున్న నెఱసున్న పూర్ణబిందువనియు- బలుకఁబడును

సూ—అర్ధవిసర్గము క్వాచిత్కము

ఃఈవిసర్గరూపు మాయందు గనవచ్చును

సూ—క-ఖ-లకు ముందున్నది జిహ్వామూలీయము ప-ఫ-లకు ముం
దున్న దుపధ్మానీయము ననఁబడు ౧౧

ఉదా—యశఃకాయము-దుఃఖము-మొ- పయఃపానము- తపఃఫలము
మొ ఈయర్ధవిసర్గరూప మిప్పుడచ్చులోను వ్రాతలోను కూడ
పోయినది [1]

1 ఇక్కడ వెనుకటి ఉదాహరణలు మాఱుటచే మనభాషలో వ్రాతకును
పలుకుబడికిని గొంత భేదము కనఁబడుచున్నది-ఏవ-అని వ్రాయవలసియుండఁగా

ఈ రెండును గాక విసర్గరూపము నిండుగానే యుండును. ఉదా- తపఃక్షేత్రము.

సూ—అచ్చులు స్వరములు ప్రాణములు-అనఁబడు ౧౬

తమంతటఁ దామే పలుకఁబడునవి లేక ప్రకాశించునవి కావునఁ అచ్చులు స్వరములైనవి హల్లులకు ప్రాణమువంటివి గావునఁ ప్రాణములనఁబడినవి

సూ—హల్లులు వ్యంజనములు ప్రాణులు ౧౭

వర్ణసమామ్నాయమునందు తేలికగా బలుకుటకు తలకట్టుచేర్పఁబడినవి గాని, వాని నిజరూపము-క్-చ్- అనురీతి నుండును

వకారముమీఁది అకారము సకారము మీఁద జేర్చి-స్వ-అని వ్రాయుచున్నాము క కార షకారములకూడిక-క్ ష-కార మని సంస్కృతవ్యాకరణము నిరూపింపఁగా మనము-క్ష-అని వ్రాయుచున్నాము-క్ ష-వర్ణములపలుకుబడి విస్పష్టము గాకుండఁ గాఁ బలుకుచున్నాము అందుకే యిప్పుడు కొందఱు అన్యదేశ్యములు కొన్ని వ్రాయునప్పుడు పలుకుబడికిఁ దగినట్లుగా-క్ ష-అని వ్రాయుచున్నారు-క్ష-అని వ్రాసినచోఁ బలుకుబడి భేదించును మనభాషలో క్షకారమునకు మాఱినచో మఱికొన్నిటకిని పలుకుబడి మాఱినది

సంజ్ఞ-అనునది సౌంజ్ఞ గాఁ బలుకుచున్నారు ఇట్లు మధ్యాహ్న-వహ్ని-బ్రహ్మ-ములు మధ్యాన్హ-వన్హి-బ్రన్హ-అనఁ బలుకుబడికి వచ్చినవి వీనిమార్పును గనిపెట్టి ప్రాకృతము సంస్కృత-హ్న-హ్మ-హ్ర-నలవానికి స్తి రూపాలు-అనుచుఁ బలుకుబడికిఁ దగినట్లనుశాసనము చేసెను

వహ్ని ర్వన్హిః కహ్లారం కల్హార మ్హర్ధీయతే
బ్రహ్మబమ్హా మత స్తేషాం సిద్ధి రూర్ధ్వమితీవ్ర

దీనినిబట్టి కొన్నిశబ్దములు మాఱినవనఁబడి ప్రాకృతసహర్యము- నాంధ్రమునకు వచ్చిన దనుట తెల్లము ఇందుకు బ్రాహ్మశబ్దము-బ్రహ్మ బహ్మ బమ్మ-బొమ్మ-యనురీతిని మాఱుట నిదర్శనము-ప్రకృతవంచనను లీలోను వహ్ని-కహ్లారము-వహ్ని-యను వర్ణక్రమమే కనఁబడుచున్నది ఇట్టు కహ్లారమునకు మార్పయిన-కల్హారము-తెలుఁగులో సంస్కృతసమముగానే వాడఁబడుచున్నది ఈప్రసంగమునుబట్టి దేశభాషలశబ్దజాలము కాలక్రమమునఁ బెక్కు మాఱునని తెలియవచ్చును

అందుచేతనే యివి వ్యంజనములు-పొల్లులు ననఁబడినవి ప్రాణములతో గలసి ప్రాణు లయినవి

సూ—ప్రాయి గఱుచాదులు పేర్సంజ్ఞలు ౧౮

ప్రాయి- ప్రాలు-కఱుచ విసుగ-పొల్లు- బొట్టు (సున్న) జడ్డ (ద్విత్వము మొద-

సూ—కకారాది మకారాంతవర్ణము స్పర్శము లనబడును ౧౯

కవర్గ-చవర్గ-టవర్గ-తవర్గ-పవర్గముల వర్ణములు ౨౫గి చ-జ-౨- కలసి యిరువదియేడును స్పర్శము లనుపేర రంగును ఇక విశేష సంజ్ఞలు కొన్ని-

సూ—య-ర-ల-వ-అంతస్థములు ౨౦

సూ—శ-ష-స-హ-ఊష్మములు- ౨౧

సూ—క-చ-ౘ-ట-త-ప-పరుషములు ౨౨

సూ—గ-జ-ౙ-డ-ద-బ-సరళములు ౨౩

సూ—తక్కినవి స్థిరములు ౨౪

పరుషసరళములు గాక తక్కినవి స్థిరము లనఁబడును

సూ—ఖ-ఘ-ఛ-ఝ-ఠ-ఢ-థ-ధ-ఫ-భ-వ-ఇవి ఒత్తక్షరములు ౨౫

సూ—కంఠాదిస్థానములఁ బుట్టినవర్ణములు కంఠ్యాదిసంజ్ఞ లొందును

ఈక్రిందఁ జూపినయాయావర్ణములవరుస దాని కెదురుగా నున్న సంజ్ఞ చెందును.

అ-ఆ-క-ఖ-గ-ఘ-ఙ-హ- -- కంఠ్యములు

ఇ-ఈ-చ-ఛ-జ-ఝ-ఞ-య-శ- తాలవ్యములు

ఋ-ౠ-ట-ఠ-డ-ఢ-ణ-ర-ఱ-ష-ళ- మూర్ధన్యములు

త-థ-ద-ధ-న-ల-స-చ-జ- దంత్యములు

ఉ-ఊ-ప-ఫ-బ-భ-మ- ఓష్ఠ్యములు

ఙ-ఞ-ణ-న-మ- నాసిక్యములును

ఎ-ఏ-ఐ-ఇ-ఈ- కంఠతాలవ్యములు

ఒ-ఓ-ఔ- కంఠోష్ఠ్యము

వ- దంతోష్ఠ్యములు

ఁ జిహ్వామూలీయము

ఁ ఉపధ్మానీయము

సూ—ప్రతివర్ణమునకు మీదను కారప్రత్యయము వచ్చును ౨౭

ఉదా—అకారము-ఉకారము-కకారము-హకారము కాని రకార మనుట యుక్తము సంస్కృతము అది రవర్ణమే యన బడును

సూ—రవర్ణముపై 'ఇఫ' ప్రత్యయము వచ్చును ౨౮

ఉదా—రేఫము రకార మనియు వాడుక కలదు రకారాదిని నామా ని ఈ రా ఒండింటి అకార మనియే చెప్పుదురు ఇదే శకటరేఫము గురురేఫము

ఈగ్రంథమునందు సూత్రములచే విధింపబడిన యచ్చులకు హల్లులకు నీక్రింది సంకేతములు చెల్లును

సూ—అకారము ఇది హ్రస్వమునకే చెల్లును ౨౯

ఇ॥ ఇకారము ఉకారము-మొద-

సూ—అవర్ణము-ఇది హ్రస్వదీర్ఘములు రెంటికిని చెల్లును ౩౦

ఇట్లే, ఇవర్ణము ఉవర్ణము-మొద-

సూ—కార ప్రత్యయము చేరినహాలు పొల్లుమాత్రమే యగును 50
నకారము వచ్చు నన్నచో న్ అనుపొల్లుమాత్రమే వచ్చు
నని తెలియునది ఇట్లే కకారము యకారము-మొద-

సూ—వర్ణపదము చేరినహల్లు అచ్చుతో గూడినదానికి జెల్లును 51
ను వర్ణముపచ్చు నన్నచో, ఉకారముతో గూడిన నకారము
వచ్చునని తెలియవలెను ఇట్లే టు వర్ణము మొద-

సూ—అచ్చ తెలుగులో ఇ-ఈ-ఎ-ఏ-లతో గూడిన చ-జ-లు
తాలవ్యములు. 53

ఉదా—చిన్న-చీమ-చెట్టు-చేను-జిగురు-జీడి-జెట్టి-జేన-మొద-

సూ—అ- ఆ- ఉ - ఊ - ఒ - ఓ - ఔ - లతో గూడిన చ-జ-లు
దంత్యములు 54

ఉదా—చదర-చాప-జున్ను-జూదము-చొప్పు-చోటు-జౌకు-మొ-

సూ—తుదివర్ణము వెనుక నుండువర్ణము, ఉపధ యనబడును 55
వీచి-సంచి-ఇత్యాదులలోని కడపటివర్ణము ఇకారము, దీనికి
వెనుకనున్న చకారము ఉపధ.

సూ—బహువచనప్రత్యయము పర మగునపుడు ఇకారాంతశబ్దముల
ఉపధా చజలు దంత్యములు లగును 56

ఈ సూత్రము తత్సమాచ్ఛికములు కొంటికి జెల్లును

ఉదా—వీచి+లు-వీచులు సంచి+లు- సంచులు వాజి+వాజులు
తేజి+ తేజులు_మొ-

సూ—మఱికొన్ని తత్సమశబ్దముల తుది చకారజకారములు ఉకార
ముతో గూడి దంత్యము లగుచున్నవి. 57

ఉదా—అచ్ అచ్చు-అచ్చులు-(రాజన్) రాజు-రాజులు లెక్క
కట్టివి కొన్ని సంస్కృత శబ్దములలోని చకార జకారము
లెక్కడ నున్నను తాలవ్యములే

ఉదా—నీచు (నీచుఁడు) చంద్రుఁడు-భాజనము-మార్గము-చోరుఁడు-
చౌర్యము-జాతి-జూటము-మొ॥-

సూ—రాశి-పరదేశి-శబ్దముల శవర్ణము బహువచనమున సకార
మగును ౬౮

ఉదా—రాశి-రాసులు-వారాశి-వారాసులు-పరదేశి-పరదేసులు

సూ—ఙ-ఞ-ణ-ళ-వృ-వ్రా-వౌ-వో-అని యాంధ్రపదముల మొదట
బ్రయోగింపఁబడవు ౬౯

వృత్తము-వ్రాయు-వంటివి కొందఱికి వాడుకలో గలవు వోడ-వోఢవ్యము- ఇవి సంస్కృతమునకీ యమ చెల్లవి. నిద్రవోయె నిత్యాదులలోని దాదేశవకారము

సూ—అచ్చతెలుఁగుపదముల మొదట యకారము నుండదు ౭౦

ఉదా—ఇప్పుడు-ఏమి-ఎనుము-ఏను - వానికిలోనివి నజ్ఞల యం
దీవిధి చెల్లదు - యానాము-యెల్లయ్య వెలయుతి యిత్యా
దులలోని ఆగమయకారము. కాని, యకారవనము వికృతరూప
ముగా యవ్వనము వాడుకలో నున్నది నన్నెచోడుని
ద్యాదుల కావ్యముల నున్నది ఇది జవ్వనము తొలిరూపము

మఱికొన్ని ముఖ్యసంజ్ఞలు

సూ—ప్రాతిపదికము నామము. ౭౧

ధాతువుకానిది ప్రత్యయము కానిది ప్రయోగించినది అర్థము
కలది యగుశబ్దస్వరూపము ప్రాతిపదికము అదే యించు నామము.

ఉదా—రాము-గురు-వన మగ-పరుసు-బెల్ల మొ-

సూ—ధాతువు క్రియ ౪౨

అర్థము గలిగి ప్రత్యయములుచేరని శబ్దస్వరూపము ధాతువు. అదె భూతాదిక్రియావృత్తి యైనపుడు క్రియ యనఁబడును

ఉదా—వచ్చు-ఉండు- పోషించు- మొదలైనవి ధాతువులు ఇవి ఎను-ఁడి-- న్నారు-మొదలగు క్రియావిభక్తులతోఁ జేరి యిందు క్రియ లనఁ బడుచున్నవి

ఉదా—వచ్చెను-ఉండిరి-పోషించుచున్నారు-మొ-

సూ—నామక్రియాధర్మము లను స్పష్టము చేయునది విభక్తి ౪౩

ప్రాతిపదిక ధర్మము లను వర్తమానాదిక్రియావృత్తియగు ధాతువు ధర్మమును విశదపఱుచునది విభక్తి యనఁబడు

ఉదా—రాము+డు=రాముఁడు ఇందలి - డు - అను ప్రత్యయము, రాముఁ డనెడి యొకవ్యక్తిని పుంలింగమును ఏకవచనమును కర్తృత్వమును దెలుపుచున్నది

వచ్చుచున్నారు-ఇందలి సానుబంధమైన రు ప్రత్యయము, రాకను వర్తమానకాలమును ప్రథమపురుషమును బహువచనమును క్రియాత్వమును దెలుపుచున్నది ఇట్టే తక్కిన నామక్రియావిభక్తులు తెలుపఁగలవు

సూ—డు-ము-వు-లు-మొదలైనవి నామవిభక్తులు ౪౪

నామములకుఁ జేరు వచ్చు-డు-లు-వి-వు మొదలైన భేదవిశేషముల విభక్తులును నామవిభక్తు లనఁబడును

సూ—ఎను-ఁడి- మొదలైనవి క్రియావిభక్తులు ౪౫

ధాతువులకుఁ జేర్చెడి ఎను-ఁడి-వి-మొదలైన భూతవర్తమానాద్యర్థకములైన ప్రత్యయములు క్రియావిభక్తు లనఁబడును

సూ—విభక్త్యంతము పదము ౪౬

పైని జెప్పిన రెండువిధము లైనవిభక్తిప్రత్యయములు తుదఁ గలవి పదము లనఁబడును

ఉదా—రాముఁడు-సీతను- వనమునన్- జగమునకున్- ఎంపెను

వచ్చిరి-చేయుచున్నారు-చదువుదురు-మొద-

సూ—ప్రత్యయము వర్ణకము ౪౭

ఇకలిసూత్రములచే విధింపఁబడు వర్ణములుగాని వర్ణసముదాయములుగాని ప్రత్యయ మనఁబడును దానికిందు వర్ణక మని పేరు ఈపేరు ఇంతకు మున్ను చెప్పిన నామక్రియావిభక్తులకును జెల్లును తక్కినవానికిఁ గొన్ని—

ఉదా—మేలిమి-నల్లన-జూపరి-కోయుట-వచ్చి-చేయక-వచ్చిన- ఇత్యాదులు ఇంకలి-ఇమి-న-అరి-ట-ఇ-అక-ఇన— అనునవి ప్రత్యయములు లేక వర్ణకములు

సూ—వ్యాకరణకార్యములు-నిత్య - వైకల్పిక - బహుళ - భేదమున మూఁడువిధములు ౪౮

నిత్యమనఁగా సూత్రములు విధించినసంధి ఆగమము ఆదేశము మొదలైనవి తప్పక వచ్చుట యని యర్థము

వైకల్పికమనఁగా, విధింపఁబడినకార్యము, వచ్చుట రాకపోవుట దీనికి విభాషయనియుఁ బేరు కలదు

బహుళ మనఁగా విధింపఁబడిన కార్యము కొన్నిచోట్లవచ్చుట, కొన్నిచోట్ల రాకపోవుట కొన్ని చోట వైకల్పికముగా వచ్చుట, కొన్ని చోట్ల దానికంటె వేఱొకకార్యము వచ్చుట యనెడియర్థములు గలవు

సూ—ఒకవర్ణమునకు మఱి యొకవర్ణ మెక్కువగాఁ జేరుట, ఆగమము. ౪౯

ఉదా—హరి+అశము = హరియశము యకారము చేరినది

సూ—ఒకవర్ణమును గొట్టివేసి మఱియొకదానిని చేరుట ఆదేశము ౫౦

ఉదా—సిరి+పోయె = సిరివోయె-పకారమును గొట్టి వకారము వచ్చినది

సూ—శబ్దాంతమునందలి-ని-ను-న-కారములు ద్రుతము ౫౧

నకారముతోనో, ఉకారముతోనో కలసిగాని పొల్లుగాని ఒకశబ్దము తుద నుండెడి నకారము ద్రుతమనఁబడును. కాని, అన్నిశబ్దములచివర నున్న-ని-ను-న్-అనువానికి ద్రుతత్వము కలుగదు ఈ విషయము తెలుఁగువారే తెలియుదురు ద్రుతమనగా జాఱిపోవునది లేక కరగిపోవునది అనఁగా నొకప్పుడు లోపించును లేక అరసున్నగానో నిండుసున్నగానో మారును

సూ—ద్రుతము తుదఁ గలశబ్దము ద్రుతప్రకృతికము. ౫౨

ఉదా—రాముని-సీతను-కొలిచితిన్-కమున్-మొ-

సూ—కొన్నియెడల ద్రుతముమీఁద మఱియొక నకారము చేరును.

ఉదా—రామునిన్ సీతనున్ - అదియునున్ - మొద -

సూ—ద్రుతము అంతమందు లేనిది కళ. ౫౪

ఉదా—కృష్ణుఁడు - రుక్మిణి - గురువు - మునులు - ఇచ్చిరి - మొ -

సూ—హ్రస్వముమీఁది అరసున్న వైకల్పికముగా నిండుసున్నయగు.

ఉదా—అణఁకువ - అణంకువ చేయుఁడు - చేయుండు - మొద -

పెఁడి - వేఁట- ఇత్యాదుల దీర్ఘముమీఁది అరసున్న నిండుసున్న కానేరదని పూర్వమతము. కాని, రాయలసీమలోని కొన్నిప్రాంతములం- మూంకుడు- పేండ- కాంచు (కవిరి) పాంత గుడ్డ- ఇత్యాదిరూపములు వినవచ్చును నన్నచోడాదులు

కొండఱు వాండ్రు-ఇత్యాదులు ప్రయోగించిరి అంబోతు-చీం
బోతు - చేంతాడు - వంటి సమస్తపదము లుత్తరమండలముల
వినఁబడును కావున శిష్టవ్యవహారమందలి మాండలికములు
నింద్యములు కావని తెలియునది

సూ—అచ్చ తెలుఁగు నందు బిందు వుండెనేని, అది పరుషసరళములకు
వెనుక నుండును ౨౬

ఏమనఁగా అరసున్న లేక నిండుసున్న.

ఉదా—కలఁక- మంచు- పంట- ఎడఁతి- కాంగోది- వేండ్రము మొ-

సూ—అంట- ఇంక- ఇంట - చూఁడు- అందుగో- ఇంతగో- శబ్దములఁ
దప్ప నింకెందునను నెట్టి ప్రాచ్యముపై అరసున్న యుండదు
మాటిమాటి- మాటుమాటు- అనుక్రియాపదముల నూఱిన రూప
ములు వాడుకలో స్థిరపడి గ్రంథముల కెక్కినవి చుమ్ము-చుమీ-
గాకా- చుండీ- చూండీ- మొద- మాయఁల్ వన్న నెగ్గుకఁదెల్లదు
మా నీకని ఉదా—ఫారో- ఆ- 3అ- పెట్టు లుమీ యన్న-కథా
ఇంక - అందుగో - ఇందుగో- లలోని యరసున్న నిండుసున్న
కాదు తక్కినవానిలో నరసున్న యుండెనేని రెండవ హ్రస్వముమీఁ
దనో మొదటి దీర్ఘము మీఁదనో యుండును
ఉదా—నెఱఁతె - చెంగ - ంచు - పేంట - మొద -

సూ—శకటరేఫము లచ్చ తెలుఁగు లాచ్ఛికములు ౨౭

ఉదా—ఎఱుక - చెఱువు - ఏఱుడు - నూఱు - అఱువది - మొద -
బండిఱా తద్భవములలో లేదని చిన్నయ్యసూరి వ్రాసినుగాని -
పెఱ - ముఱకు - గోఱపము - గఱి - మొదలగు తద్భవములు
నున్నది దేశ్యములో ద్విత్వరేఫము లన్నియు బండిఱాలే -

ఉదా—కఱ్ఱ - మఱ్ఱ - గొఱ్ఱె - వెఱ్ఱి - ఎఱ్ఱ - ఇత్యాదులు

సూ—శకటరేఫము మీఁదిహల్లుతోఁ గూడినపుడు లఘురేఫమగును.

ఉదా—నూఱు - నూర్వురు, ఆఱు - ఆర్గురు, చెఱువు - చెర్వు-కొన్ని పూర్వశాసనములందును, అర్వాచీనలిఖిత ముద్రితపుస్తకములఁ గొన్నిటను - ఱ్వ - ఱ్గు - అనురూపములు గనవచ్చును. ఈ పద్ధతి తరువాత మాఱినది.

సంజ్ఞలలోని గురురేఫము లఘురేఫముగా వ్రాసినను పలికినను దోషములేదు

ఉదా—తీపఱ్ఱు తీపర్రు ఎఱ్ఱయ్య - ఎర్రయ్య

ద్రుతప్రకృతికములు - కళలు

సూ—ఆంధ్రశబ్దములు ద్రుతప్రకృతికములు కళలు అని రెండు విధములు. ౬౦

అన్నిశబ్దముల కడపటి నకారము ద్రుతము కాదుకావున, ఏది ద్రుతప్రకృతికమో, ఏది కళయో స్థూలదృష్టిని గనుఁగొనుటకుఁగొన్ని

సూచనలు —

౧. నామవిభక్తులలో- ని-ను- చేతన్-చేన్- తోడన్ - తోన్- కొఱకున్ - వలనన్ - కన్నన్ - కంటెన్ - కిన్ - కున్ -లోపలన్ లోన్- నన్ మైన్- మెయిన్ - పొంటెన్ - [1] అనెడి విభక్తులు తుదఁగల వన్నియు ద్రుతప్రకృతికములు. ఉదా - వనమునన్ - దానికిన్

౨ క్రియావిభక్తులలో- ఎను- తిని- నాను- ఉన్నాను- కలను-ను- దును- ఎసును- ఎడిని- ఎదను- అను - తను- అనునవి తుదఁగల వన్నియు ద్రుతప్రకృతికములు ఉదా — వచ్చెను- కావుతన్.

1 కడపటి మూడును బూర్వకాలమందు విభక్తులు - ఇపు డవ్యయములైనవి

౫ లాక్షణికాభ్యాయములలో - చున్ - అన్ - ఇచున్ - ము న్ - అనుప్ర త్యయములు తుదఁ గలవి ద్రుతప్రకృతికములు - ఉదా — చేయుచున్ - అనుమున్ - మొ

౮ ప్రాదిపదికాభ్యాయములలో - వలెన్ - పోలెన్ - కై వడిన్ - ఇఁకన్ - అందుకున్ - వంటి నకారాంతములన్నియు ద్రుతప్రకృతికములు

౧. సముచ్చయమైన 'ఉను' తుదఁ గలవి ద్రుతప్రకృతికములు.[1]
ఉదా — వాఁడు + ఉను = వాఁడును - వాఁడున్ - రాముఁడును మొద -

సూ — ఉను - పరమగునప్పుడు, ఉకారమునకుఁ దప్ప దక్కిన యచ్చులకు సంధి రాదు ౬౧

ఉదా — సీతయున్ - హరియున్ - వాగెయున్ - మొద - తల్లియున్ - ఏమియున్ - మిక్కిలియున్ - ఏనియున్ - మొదలగుకొన్ని చోట్ల 'యు' లోపించుట కలదు.

తల్లిం దండ్రియు నన్నుఁ గాననిమనస్తాపంబునన్ - మను-
తత్పురికోట మిక్కిలి, స్నేహిమను జక్రవాళగిరిమాడ్కి-ని-కళా

౬ ఇకారలోపముచెందు, ఏని - ద్రుతప్రకృతికము
ఉదా — రాముఁడేని, రాముఁడేన్ - రాముఁడేఁగొల్చెద -
'పెగ్గడికత్తె లెందఱేఁ, గోరిభజింపనాకొలువుకూటము. కళా -

౭ సర్వనామవాచకములలో - నేను - తాను - ద్రుతప్రకృతికములు

౮. నామవాచకములలో - కన్ను - పొన్ను - (బంగారము) మన్ను - పెను - మొదలైనకొన్ని శబ్దము. కొన్నిశబ్దములు పరమగునప్పుడు ఉకారలోప ద్విత్వలోపములను బొంది ద్రుతప్రకృతికము లగుచున్నవి.

1 ను - సముచ్చయ మని కొందఱు

ఉదా—కన్ను + దెలి = కందెలి పొన్ను + తామర = పొందామర
మన్ను + చిల్లి = మంజిల్లి పెను + చీఁకటి = పెంజీఁకటి. మొద-
సంధియందును సమాసమందును, ఆగమముగా వచ్చిన నకారము
తుదఁ గల పన్నియు ద్రుతప్రకృతికములు.
ఉదా—ప్రాఁజమువు- చిగురుఁగైదువు- మొద-
ఇట్లింకను, ప్రయోగములనుబట్టి తెలియునది ఇంక,

— కళలు —

ద్రుతమైన నకారము తుద లేని పన్నియుఁ గళలు అవి—
నామవిభక్తులలో- డు- ము- వు- లు- కై - యొక్క- అందు-
గూర్చి- పట్టి- ఉండి- కోసము- చేసి- ఇవి తుదఁ గలవి కళలు
ఉదా—రాముఁడు- వనమునందు-శివుఁడు- భక్తిం జేసి- మొద-
ని- న- తుద లేని క్రియాపదము లన్నియుఁ గళలు.
ఉదా—చేసిరి- వచ్చినాఁడు- చెప్పితిరి- విన్నాము- మొద—
నకారము తుదలేని యవ్యయము లన్నియుఁ గళలు
ఉదా—వచ్చి- చేయక- కాఁబట్టి- ఔరా- ఏమి- మొద—
అని- విని-కాని మొదలగువానిలో ని నివర్ణము ద్రుతము కాదు
స్త్రీ సమములైన తత్సమాచ్ఛిక నామంబులును విభక్తి విశేష
ణంబులును - ను- వర్ణాంతములైనను కళలే
ఉదా—జనని- తపస్విని- మానిని- జ్ఞాని మీను- జనను- చేను-
వేను తియ్యని- చెయని- ఇత్యాదులు.
పరిగలను- చెనకిరి- మునిచక్కరి- ఇత్యాదులలోని- గ-డ-
డ- లు, గసడదవాదేశసూత్రమున వచ్చినవికావి, గజడద
బాదేశసూత్రమున వచ్చినవి కావు.

శబ్దవిభాగము

సూ—ఆంధ్రశబ్దములు నాలుగువిధములు

తత్సమము- తద్భవము- దేశ్యము గ్రామ్యము- అని-

సూ—సంస్కృతప్రాకృతసమము తత్సమము ౬౩

తెలుగు ప్రత్యయములు కలుగుటచే వాడుకలోఁ జొచ్చిన సంస్కృతప్రాకృతశబ్దములు తత్సమము లనఁబడును

ఉదా—సం	తత్స-	సం-	ప్రా-	తత్స
రామ-	రాముఁడు-	అగ్ని-	అగ్గి-	అగ్గి
సీతా-	సీత-	శ్రీః	సిరీ-	సిరి
వస్-	వసించు	జటా-	జడా	జడ

సూ—సంస్కృతప్రాకృతభవము తద్భవము ౬౪

వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశ వర్ణవ్యత్యయములను బొంది తెలుఁగున వాడుకలోనికి వచ్చిన సంస్కృతప్రాకృతశబ్దముల రూపాంతరములు తద్భవము లనఁబడును

ఉదా—సం	తద్భ	ప్రా-	తద్భ
ఆకాశ -	ఆకసము-	ఇంగాలో-	ఇంగలము
చంద్ర	చందురుఁడు-	పవాళో	పవడము
సింహ	సింగము	లచ్ఛీ	లచ్చి
సముద్ర	సంద్రము	ఖంబో	కంబము

మన దేశమున నిప్పుడు ప్రాకృతము వాడుకలో లేకపోవుటచే ప్రాకృతసమప్రాకృతభవభేదము తెలియకున్నది గావున, తద్భవము లన్నియు నిప్పుడు సంస్కృతభవములుగానే పరిగణింపఁబడుచున్నవి

సూ—దేశవ్యవహారసిద్ధము దేశ్యము

తత్సమతద్భవములకు వేఱై తెలుఁగుదేశమంతట వాడుకలో నున్నశబ్దజాలము దేశ్య మనఁబడును.

ఉదా—తల్లి - తండ్రి - ఆలు - మగఁడు - వాఁడి పంట - వాఁడు-
అను - కొరక - ఇచ్చెను - చదువుము - మొద—

సూ—పామరజనభాషితము గ్రామ్యము.[1] ౬౬

విద్యావివేకము లేనివా రుచ్చరించెడి యసభ్య మైనమాట గ్రామ్య మనఁబడును ఉదాహరణము లూహ్యములు

సూ—లక్షణవిరుద్ధ మపశబ్దము ౬౭

ప్రాచీనార్వాచీనాధునిక వ్యాకరణవిరుద్ధమైన దపశబ్ద మనఁబడును అది ప్రయోగింపరాదు

ఉదా—వొస్తాడు - ఒత్తాడు - వక్కటి - రద్దూ - షష్ఠమము - దారాపుత్రాదులు - ఇట్టివి అపశబ్దములు నేఁటి మహాగ్రంథములఁదు కనవచ్చెడి యీక్రింది ప్రయోగములు నింద్యములు సర్వవ్యాకరణశిష్టవ్యవహారవిరుద్ధములు చోరినోయుచు పఠింపనెంచిరి ('మీరు కర్త) మొద -[2] తెంపుఁగవైలిపి[3] "

సూ—పూర్వకవి ప్రయుక్తము శిష్టసమ్మతమ్మునైన భావగ్రాహ్యము.

పూర్వలక్షణసమ్మతము కాకున్నను, పూర్వకవులు వాడినది నేఁటి శిష్టులు వాడుచున్నది యపశబ్దము గ్రహింపఁదగును.

ఉదా—కాఁకరకాయ - ప్రాణగొడ్డము - నవగట్టు - దినవెచ్చము - కపిల కన్నులు ప్రతివా - కిద్దు - కూతురికి - అల్లుళ్లు - వద్దు- అందుకున్ - వల్లన్ - వాటిని - చేతురు- చాలా- ఒళ్లు-చేతురు-

1 పామరాదిప్రయుక్తం యత్తద్గ్రామ్య మభిధీయతే- అథర్వ

2 శ్రీకృష్ణభారతము ఆది 4-188 205

3 వావిలకొలను రామా - 3-4-

చెప్పి - చేసినా - జన్మ - కర్మ - కొండెక్కిన్ - ఇత్యాదులు నన్నయ తిక్కన శ్రీనాథాది మహాకవులు వాడిరి- కావలెను- ఒక్కర్త - కూతుండ్రు - మొదలయినసుశబ్దముల ననుశాసించని యర్వాచీనవ్యాకరణములనుబట్టి యట్టి వానిని గ్రామ్యములనుట పొరపాటు దేశభాష ప్రవాహగతిని మారుచుండును వ్యాకరణము ప్రయోగశరణము అర్వాచీనవ్యాకర్తలకు ప్రయోగదృష్టి లేమకదా

పైని జూపినవిభాగములనుబట్టి గ్రామ్యపశబ్దములు గాక లక్షణవిశిష్టసమ్మతము లైనశబ్దములు తత్సమాదులలో నంతర్భూతము లగును గావున గ్రాంథిక మైనశబ్దజాల మిప్పుడు తత్సమము-అచ్ఛికము అని రెండువిధము లగును ఆచ్ఛికములో తద్భవదేశ్యములు చేరును అచ్ఛిక మనగా అచ్చ తెలుగు

భా షా భా గ ము లు

సూ—ఆంధ్రము పంచవిధము

తత్సమాచ్ఛికరూపమైన తెలుగు నామవాచకము సర్వనామవాచకము విశేషణము అవ్యయము క్రియ అని యైదుతెఱగుల నున్నది

సూ—విశేష్యము నామవాచకము ౨౦

ఏది విశేష్య మనబడునో, అది నామవాచకము

సూ—ఒకప్రాణిని గాని వస్తువును గాని గుణాదులను గాని చెప్పునది నామవాచకము ౨౧

ఉదా—మనుష్యుడు-రాముడు-ఆవు-కొండ-చిలుక-ఎత్తు-తీపి-

సూ—నామవాచకమునకు బదులుగా వాడఁబడునది సర్వనామవాచకము 22

ఉదా—అతఁడు-వాఁడు-అది-ఆమె-వారు-వీరు- మొద—

సూ—నామవాచకముయొక్క-గుణమును దెల్పునది విశేషణము 23

ఉదా—సుందరుఁడు-మంచి-తెల్ల-తియ్యని- మొద—

సూ—లింగవిభక్తివచనశూన్య మవ్యయము 24

పుంలింగము స్త్రీలింగము నపుంసకలింగము కానిది డు- ము- వు-లు- ఎను-రి మొదలగు విభక్తిప్రత్యయములు లేనిది అయినశబ్దము అవ్యయము

ఉదా—ఏమి-మఱి-అక్కట-ఏల-ఔరా- మొద— సహజములు

క్త్వార్థకములు——వచ్చి-చేసి-ఉండి-చదివి-వెళ్ళి —
వ్యతిరేకక్త్వార్థకములు—చూడక-వినక-చెరక —
శత్రర్థకములు—పోవుచున్-పాడుచున్-కనుచున్ —
తుమున్నర్థకములు—వండన్-మెచ్చన్-కొనన్-తినన్ —
చేదాద్యర్థకములు—తెచ్చినన్-ఇచ్చినన్-ఉన్నన్-అయితేన్ —
ఆనంతర్యార్థకములు—అనుడున్- అనవుడున్- నావుడున్- చేయుడున్— ఇట్టివి ధాతువులనుండి పుట్టినవి

సూ—ఒకప్రాణియొక్క-గాని ఒకవస్తువుయొక్క-గాని, వ్యాపారము దెలుపుచు వాక్యార్థము పూర్తిచేయునది క్రియ 25

ఒక వాక్యములో కర్త చేయుపనిని దెలియఁజేయుచు ఆవాక్యమును పూర్తిచేయునది క్రియ యని యర్థము

ఉదా—మిత్రుడు వచ్చెను. ఆవు పాలిచ్చును మొద—

ఇది సంజ్ఞాప్రకరణము

విభక్తి ప్రకరణము

సూ—డు-ము-వు-లు-మొదలైనవి నామవిభక్తులు [1] ౧

డు-ము-వు-లు	ప్రథమావిభక్తి
ని-ను	ద్వితీయావిభక్తి
చేతన్-చేన్-తోడన్-తోన్	తృతీయావిభక్తి
కొఱకున్-కై	చతుర్థీవిభక్తి
వలనన్-వల్లన్-కంటెన్	పంచమీవిభక్తి
కిన్-కున్-యొక్క-లోన్-లోపలన్	షష్ఠీవిభక్తి
అందు-నన్	సప్తమీవిభక్తి

సూ—సంబోధనమునఁ బ్రథమైకవచనమునఁ గడను తుది ఉకారమునకు అకారము బహువచన లు వర్ణమునకు ఆర, ఆగమములగును ఇదే సంబోధనప్రథమావిభక్తి. ౨

---

1 నన్నయభట్టునాడు కొఱకున్ వలనన్ లోపలన్ అనునవి కొఱ-వలను-లోపల-అనుశబ్దముల విభక్త్యంతరూపములు గాని విభక్తిప్రత్యయములు కావు ఆనాడు తోడన్-అందు ఇవి యవ్యయములు వారలయుం గోడెఱ-అందులోయి అని నన్నయ అతని నాటికి అందు కడ యైన విభక్తిప్రత్యయమైనది తక్కిన విభక్తిప్రత్యయము లర్వాచీనములు ఆంధ్రశబ్దచింతామణి నన్నయభట్టు రచియించినది కాదనుట కివిషయము చాలును

చతుర్థియందును షష్ఠియందును-కిన్-కున్-ప్రత్యయములే ఆనాడు వాడఁబడెడివి-వీనికి ఐ చేరఁగ వచ్చిన-కై-తరువాత చతుర్థీవిభక్తిప్రత్యయమైనది కేతన కవి వలసినప్పుడు-చేత-కై-వలన-యొక్క-అందు-అననవి యగుఁ దృతీయాదులందు అని లక్షణము చెప్పెను గాని ప్రయోగమున-కై-చూపలేదు యొక్క ను చేర్కొనెను గాని యుదాహరణమీయలేదు విగ్రహమునందే దీనియుపయోగము

కేతన వలన కుదాహరణ మిచ్చుటను బట్టి యతనినాఁటికది విభక్తియైనదన వచ్చును అర్వాచీనసంప్రదాయమును బట్టి స్థిరపడినవి గావున వీనిని వీనియపాంతరముల నిందు చేర్చితిని

ఉదా—రాముఁడు + అ = రాముఁడ   రాములు + ఆర = రాములార

ఇట్లే గురువ - మృగమ - చిలుక - తరుణులార - మొద -

సూ—సంబోధనమున నామము మొదట ఓ కారమును పిలువఁదగినవా రినిబట్టి దానికి యి - సి - రి - వర్ణములును వైకల్పికముగా ఆగమములగును 3

పురుషులో నీచత్వమిత్రత్వ ప్రేమలారావము లుండును

ఉదా—ఓకృష్ణ ఁడ - ఓయికృష్ణుఁడ - కృష్ణ ఁడ   ఓరిశాల - ఓసి బిడ్డ - దేవ - పంకజనాభ - మొద -

అ - ఆర - చేర్పకుండఁ బ్రయోగింపవచ్చు - నెమ్మ ది భగవానులూ - విద్యుచ్చాలకులు - మొద - విశేషములు శబ్దప్రకరణమునఁ గన నగును

సూ—డు - ము వు - ని - నన్ - ఇవి యేకవచనములు

ఒక ప్రాణినిగాని ఒకవస్తువునుగాని చెప్పునది యేకవచనము

ఉదా—రాముఁడు - ధనము - తరువు - తల్లిని - జనమునన్

చదువునట్టి వాడుకనుబట్టి ద్రుతమునీఁది యచ్చును విడిచిచెని గాని చేతను - తోడను - కిని - కును - అనుకిని నివి అజంతములుగానే యుండును

అందు ద్రుతాంత మని పూర్వులు కొందఱు అనిరి కాని ప్రా ప్తిశాసనాదులందిది కళగానే యున్నది స్వార్థమున ను వర్ణము చేరినపుడును సముచ్చయమైన ఉను - చేరినపుడును ఇది ద్రుతాంతమై అందును అందున్ - అగుచున్నది. దీని విషయము ముందు తెలియును

సూ—లు - ఇది బహువచనము 4

అనేక ప్రాణులను అనేకవస్తువులను జెప్పునది బహువచనము -

ఉదా—రాములు—ఆవులు—మేడలు—తరువులు

సూ—తక్కినవి ఉభయములు

ము॰ లిం—ను—చేతన—మొదలైనవిభక్తులు ఏకవచనములు—బహువచనములు నగును.

ఉదా—సీతను—సీతలను రామునిచేతన్—ప్రజలతోన్—నీకొఱకు—మీకొఱకు—ఇంటియందు—ఇండ్లయందు—తక్కినవి ఊహ్యములు

సూ—నామముతోఁ గలసినప్పుడు, డుప్రత్యయమువెనుక బిందువు చేరును

ఉదా—మగఁడు—మగండు—సూర్యుఁడు—సూర్యుండు—

సూ—విభక్తిప్రత్యయముల యంత్యస్వరము వైకల్పికముగా లోపించును నాను - ఉన్నాను - ల తుదియచ్చు లోపింపదు

నామ- క్రియా- విభక్తుల యంత్యస్వరమును ఆదిశబ్దముచే- అను- ఇను-ఉను-మొదలగువాని తుదియచ్చును వైకల్పికముగా లోపించును

ఉదా—రామునిని - రామున్ సీతను - సీతన్ - వచ్చెను - వచ్చెన్ - చేయను - చేయన్ - చెప్పినను - చెప్పినన్ అదియును - అదియున్ - ఇత్యాదులూహ్యములు చేసినాను - వచ్చుచున్నాను - ఇత్యాదులందు రాదు

సూ—చేన్ - తోన్ - వల్లన్ - లోన్ అనునవి చేతన్ - తోడన్ - వలనన్ - లోపలన్ - అనువాని రూపాంతరములు.

ఉదా—హరిచేతన్ - హరిచేన్ - నావలనన్-నావల్లన్ - మొద-

(బాలురు విభక్తులు గుర్తు పట్టుటకుఁ గొన్ని శబ్దములు)

అకారాంతము పుంలింగము రామశబ్దము

ఏకవచనము	బహువచనము
ప్ర రాముఁడు	రాములు
సం ప్ర॥ ఓయిరాముఁడ - ఓరాముడ	ఓరాములార
రామ - రామా -	రాములారా
ద్వి రాముని - రామున్ -	రాములను-రాములన్
తృ॥ రామునిచేతన్ - రామునిచేన్ -	రాములచేతన్-రాములచేన్
రామునితోడన్ - రామునితోన్ -	రాములతోడన్ - రాముల తోన్

చ రామునికొఱకున్-రాముకొఱకున్-రాములకొఱకున్—రామునికై

రాముకై - రాములకై

పం॥ రామునివలనన్-రామునివల్లన్ - రాములవలనన్ - రాములవల్లన్

రామునికంటెన్-రాముకంటెన్-రాములకంటెన్

ష॥ రామునికిన్-రామునకున్	రాములకున్,
రామునియొక్క-రాముయొక్క	రాములయొక్క

స॥ రామునియందు - రామునందు - రాముయందు - రాములందు

ఇట్లు, కృష్ణ-గోవింద-సుందర- ధీరాదిశబ్దములు.

ఇకారాంత పుంలింగము-హరిశబ్దము.

ప్ర హరి-హరులు, సం ప్ర॥ ఓహరి-ఓహరీ-ఓహరులార,

ద్వి॥ హరిని-హరులను, తృ హరిచేతన్-హరిచేన్-స॥ హరియందు—

ఇట్లు, కవి-గిరి-నది- సిరి-మొదలైన 'ఇ' కారాంతములు తత్సమాచ్ఛికములు నైనమూఁడులింగములశబ్దములును చెప్పనగును.

ఉకారాంతము పుంలింగము గురుశబ్దము.

ప్ర	గురువు-గురుడు-	గురువులు-గురులు
సం	ఓగురువ-గురుఁడ-గురూ	ఓగురువులార-గురులారా
ద్వి॥	గురువును-గురుని-	గురువులను-గురులను
తృ	గురువుచేతన్-గురునితోడన్-	గురువులచేతన్, గురువులతోడన్
స॥	గురువునందు - గురునియందు - గురునందు -	గురువులయందు-గురులందు.

ఇట్లు శంభు-విష్ణు-బంధు-విభు-ప్రభు-విధ్వాదిశబ్దములు-

ఋకారాంతము పుంలింగము విధాతృశబ్దము

ప్ర విధాత-విధాతృఁడు విధాతలు- సం ఓవిధాత-ఓవిధాతృఁడ.

ద్వి విధాతను-విధాతృని విధాతలను తృ విధాతచేత-విధాతృనిచేత.

ఇట్లు సవితృ-నేతృ-ధాత్రాదిశబ్దములు

ఆకారాంత స్త్రీలింగము సీతాశబ్దము-తెలుఁగున సీత

ప్ర॥ సీత-సీతలు సం ఓసీతా-ఓ సీతలారా

ద్వి సీతను-సీతలను, తృ సీతచేతన్-సీతలచేతన్

స సీతయందు-సీతలందు-సీతలయందు.

ఇట్లు, అకారము తుదఁగల మూఁడులింగముల తత్సమశబ్దములు ను, ఆచ్ఛికశబ్దములును, చెప్పనగును

ఉదా — బ్రహ్మ-పిత, రమ-కాంత, లత-కర్మ అయ్య-అన్న, అమ్మ-మగువ, కోట-గోడ మొద—

అకారాంతనపుంసకలింగము జలశబ్దము.

ప్ర జలము-జలములు- స జలమునన్-జలములందు

ఇట్లు ధన-వన-కనకాదిశబ్దములు మొగము-అర్థము-మొ-

ఉకారాంత నపుంసకలింగము కొలువుశబ్దము

ప్ర కొలువు-కొలువులు ద్వి కొలువును-కొలువులను స కొలువునన్-కొలువునందు-

ఇ॥ చెఱువు-బరువు-ముక్కు-కనుపు- మొద-

ఎకారాంతస్త్రీలింగము కన్నెశబ్దము

ప్ర కన్నె-కన్నెలు ఓకన్నె -ఓకన్నెలార

స కన్నెయందు-కన్నెలందు

ఇట్లు పెట్టె-వన్నె-కోడె-తీఁగె-మొద-

ఊకారాంతస్త్రీలింగము వధూశబ్దము తెలుగున-

ప్ర వధువు-వధువులు సం ఓవధువ-వధువులార

స వధువునందు-వధువులందు

ఔపవిభక్తికాంతములు కొన్ని -

సూ—కొన్ని నామములతుదనుండు-లి-లు-ల్లు-డు-రు-ఋ ను-న్న-యి-మొదలగు వర్ణములకు, ఇ-టి-ంటి-తి-అనెడివర్ణములలో నేదైన యథాప్రయోగముగా నాదేశ మగును ౧౧

అది ద్వితీయాదుల యేకవచనమందే తెలుచుగాఁ గనవచ్చును. కొన్నిటి ప్రథమారూపములును, ద్వితీయా తృతీయాసప్తముల యేకవచనరూపములను జూపఁబడును.

ప్ర నాఁగలి-నాగళ్ళు ద్వి నాఁగటిని తృ నాఁగటిచేన్-నాఁగటన్,
నాగటియందు-నాఁగటన్-

ఇట్లు కోఁకిలి-కుప్పిలి-ఆఁకలి-కొడవలి-కాఁగిలి-మొద-

ప్ర కాలు-కాళ్ళు కాలిని-కాలిచేన్ కాలన్- కాలియందు

ఇట్లు ప్రేఁగు-నూలు-మోఁకాలు-మొద-

ప్ర ఇల్లు-ఇండ్లు ఇంటిని-ఇంటికోన్ ఇంటన్-ఇంటియందు-

ఇట్లు ముల్లు-ఇల్లు-పల్లు-మొద-

ప్ర త్రాఁడు-త్రాళ్ళు త్రాటిని-త్రాటిచేన్ త్రాటన్-త్రాటియందు.

ఇట్లు గూఁడు-కూడు-ఏఁడు-నాఁడు-పీఁడు-మొద-

తృతీయాసప్తములందన్నిటికిని అకారమురాదు విశేషము గ్రంథ
విస్తరభయమున విడిచితిమి

ప్ర నీరు-నీళ్ళు నీరిని-నీటిని నీరిచే-నీటిచే నీటియందు-నీరియందు-

నీటన్- ఇట్లు గోరు-నోరు- మొద-

ప్ర పేఁగు-పేళ్ళు పేఁగుని-పేటికోన్ పేటన్-పేటియందు-

ప్ర చేను-చేలు చేనిని, చేనిచేన్-చేనియందు-ఇట్లు పేను-మేను-

ప్ర మ్రాను-మ్రాఁకులు మ్రానిని ఇట్లు కలను-తాలును-కొలను-మొ-

ప్ర కన్ను-కన్నులు కంటిని-కంటిచేన్ కంటన్-కంటియందు

ఇట్లు మిన్ను-మన్ను-జున్ను-మొ-

ప్ర గోయి-గోతులు గోతిని-గోతన్-ఇట్లు నూయి-చేయి-

వాక్యము

సూ—కర్తృకర్మక్రియాపదములుగల వాక్యము ౧౧

అవిపదములచే విశేషణములు అవ్యయము మొదలైనవి గ్రహింపఁ
బడును

సూ—వాక్యమున స్వతంత్రముగా నుండునది కర్త[1] ౧౨

ముఖ్యమైనధాత్వర్థమున కాశ్రయ మగుట స్వాతంత్ర్యము క్రియయందట్టిస్వాతంత్ర్యముచే వివక్షింపఁబడినయర్థము కర్తయగు

ఉదా—రాముఁడు రావణుని సంహరించెను

ఇచ్చట సంహారక్రియయందు స్వతంత్రముగా వివక్షింపఁబడినది రామశబ్దార్థము అందుచే దానిని దెల్పెడి రాముఁడు అనుపద మీ వాక్యమునఁ గర్త యగుచున్నది అనఁగా ధాత్వర్థవ్యాపారమున కేది యాశ్రయ మగునో అది కర్తయని భావము

సూ—ధాత్వర్థఫలాశ్రయము కర్మ[2]

క్రియ చెప్పెడియర్థమువలనఫలము పొందునది కర్మయగు.

ఉదా—శ్రీరాముఁడు సీతను పెండ్లాడెను

ఇందు పెండ్లాడుధాతువునకు వివాహముచేసికొనుట యర్థము దానిఫలము పొందినది సీత అమెను దెలుపుసీత యనుపదము కర్మ

సూ—కర్త్రాదులలో నొకటి లేనిదియు వాక్య మగును ౧౩

కర్త కర్మ క్రియలలో నేదేని యొకటి లేకున్నను అది వాక్య మగును. కాని ఆలేనిది అధ్యాహార్యమగును

ఉదా— వరమునఁ బుట్టితిన్ భరతవంశముఁ జొచ్చితిని'

'నీవు చెప్పితివి, నేను వింటిని'

ఆంజనేయుఁడు శ్రీరామునిదూత."

---

1 ధాత్వర్థవ్యాపారాశ్రయః కర్తా క్రియాయాం స్వాతంత్ర్యేణ వివక్షితోఽర్థః కర్తా స్యాత్ ప్రధానీభూతధాత్వర్థాశ్రయత్వం స్వాతంత్ర్యమ్

2 ధాత్వర్థఫలాశ్రయం కర్మ అనుచు కర్తృకర్మపదములయర్థమును పాణినీయము వివరించినది బాలురకు సులభముగాఁ దెలియుటకై యీయర్థమును ద్వైవిధముగా సూత్రించి వివరించితిని

పై వాక్యములలోఁ గ్రమముగా, కర్త-కర్మ-క్రియ-లేవు. అవి తెచ్చిపెట్టుకొనవలెను అయినను ఇవి వాక్యములే

సూ—భూతార్థకాదిభేదమునఁ గ్రియ నాలుగువిధములు ౧౫

భూతార్థకము - వర్తమానార్థకము - భవిష్యదర్థకము - తద్ధర్మాద్యర్థకము - అని

సూ—జరిగినకాలమును దెలుపునది భూతార్థకము ౧౬

సూ—జరుగుచున్నకాలమును దెలుపునది వర్తమానార్థకము ౧౭

సూ—జరుగబోవుకాలమును దెలుపునది భవిష్యదర్థకము ౧౮

సూ—తఱచుగా మూఁడుకాలములను దెలుపునది తద్ధర్మాద్యర్థకము.

ఆదిపదముచే ఆశీరర్థాదులు గ్రహింపఁదగును క్రమముగా నుదాహరణములు

వచ్చెను-వచ్చుచున్నాఁడు-రాఁగలఁడు-వచ్చును-

సూ—ప్రథమపురుషాదిభేదమునఁ గ్రియ మూఁడువిధములు

ప్రథమపురుష-మధ్యమపురుష-ఉత్తమపురుష-అని.

క్రియాపదములతుద నుండెడి-ఎను-తివి-తిని-మొదలగు క్రియా విభక్తులకు పురుషములని పేరు వానితోఁగూడిన వగుటచేఁ గ్రియా పదములకుఁ గూడ అపేర్లే వచ్చినవి.

ఉదా—ప్ర పు రాముఁడు వచ్చెను.

మ పు నీవు వచ్చితివి.

ఉ పు నేను వచ్చితిని

సూ—నీవు-మీరు-పదములు కర్తలగుచోఁ గ్రియ మధ్యమపురుష ౨౧

ఉదా—నీవు వచ్చితివి-మీరు వచ్చితిరి

సూ—నేను-మేము-మనము ఇవి కర్త లగునపుడు క్రియ యుత్తమ పురుష యగును ౨౨

ఉదా—నేను చేయుదును-మేము చేయుదుము-మనము చేయుదము

సూ—తక్కినవి కర్త లగునపుడు క్రియ ప్రథమపురుష ౨౩

ఉదా—వాఁడు వచ్చెను-అది పోవుచున్నది-వీఁడు చూచెను-ఇది చను వును-సూర్యుఁ డుదయించుచున్నాఁడు మొ॥-

[ఇచ్చట భూతవర్తమానాద్యర్థక క్రియారూపములు మహదాది భేదములతోఁ జూపబడుచున్నవి విశేషములు క్రియాప్రకరణమునఁ దెలియును]

ఇచ్చు ధాతువు-భూతకాలము

		ఏక	బహు
మహత్తు	ప్రథమ పురుష	ఇచ్చెను	ఇచ్చిరి
		ఇచ్చినాఁడు	ఇచ్చినారు
మహతి		ఇచ్చెను	ఇచ్చిరి
		ఇచ్చినది	ఇచ్చినారు
అమహత్తు		ఇచ్చెను	ఇచ్చెను
		ఇచ్చినది	ఇచ్చినవి
మహత్తు	మధ్యమ పురుష	ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు
మహతి		ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు
అమహత్తు		ఇచ్చితివి	ఇచ్చితిరి
		ఇచ్చినావు	ఇచ్చినారు
మహత్తు	ఉత్తమ పురుష	ఇచ్చితిని	ఇచ్చితిమి
		ఇచ్చినాను	ఇచ్చినాము

మహతి	ఇచ్చితిని	ఇచ్చితిమి
	ఇచ్చినాను	ఇచ్చినాము
అమహత్తు	ఇచ్చితిని	ఇచ్చితిమి
	ఇచ్చినాను	ఇచ్చినాము

ప్రథమపురుష క్రియారూపములలో మాత్రము కొంచెము భేదము గనఁబడును. మధ్యమోత్తమపురుష క్రియారూపములు మూఁడింటియందును సమానముగానే యుండును ఇట్లే వర్తమానకాలాదులఁ గూడ నుండునని తెలియునది

పలుకుధాతువు-వర్తమానకాలము

మ	ప్ర	పు	పలుకుచున్నాఁడు	పలుకుచున్నారు
మతి			పలుకుచున్నది	పలుకుచున్నారు
అమ	,		పలుకుచున్నది	పలుకుచున్నవి
మ	మ	పు	పలుకుచున్నావు	పలుకుచున్నారు
మతి			పలుకుచున్నావు	పలుకుచున్నారు
అమ			పలుకుచున్నావు	పలుకుచున్నారు
మ	ఉ	పు	పలుచున్నను	పలుకుచున్నాము
మతి	,	,	పలుకుచున్నాను	పలుకుచున్నాము
అమ			పలుకుచున్నాను	పలుకుచున్నాము

*చేయుధాతువు భవిష్యత్కాలము

మ	ప్ర	పు	చేయఁగలఁడు	చేయఁగలరు
మతి	,,		చేయఁగలదు	చేయఁగలరు
అమ	,		చేయఁగలదు	చేయఁగలవు

* భవిష్యదర్థమునందు ధాతువునకు కల అనుబంధముగాఁ జేయనట్టి యా చారమాంధ్రశబ్దచింతామణినాఁటినుండి వచ్చినది నన్నయాదులనాఁడు చేయును-చేయుదురు-వంటివే భవిష్యదర్థకక్రియలు అర్వాచీనసంప్రదాయమునుబట్టి యీరూపములుంచి చూపించిన క్రియాప్రకరణమున నీవిషయము విమర్శింపఁబడును

మ	మ పు.	చేయఁగలవు	చేయ గలరు
మ తి	,	చేయఁగలవు	చేయఁగలరు
అమ	,	చేయ గలవు	చేయఁగలరు
మ	ఉ. పు.	చేయఁగలను	చేయఁగలము
మ తి	,	చేయఁగలను	చేయఁగలము
అమ	, ,,	చేయఁగలను	చేయఁగలము

కోరుధాతువు-తద్ధర్మము

మహత్తు	ప్ర పు	కోరును	కోరుదురు
మహతి	,,	కోరును	కోరుదురు
అమహత్తు	,	కోరును	కోరును
	మ. పు	కోరుదువు	కోరుదురు
	ఉ పు.	కోరుదును	కోరుదుము

కోరుధాతువు-వ్యతిరేకతద్ధర్మార్థకము

మహత్తు	ప్ర. పు	కోరఁడు	కోరరు
మహతి	,, ,	కోరదు	కోరరు
అమహత్తు	,	కోరదు	కోరవు
	మ పు.	కోరవు	కోరరు
	ఉ. పు.	కోరను	కోరము

ప్రార్థనార్థకము-మధ్యమపురుషము - నీవు చేయుము - మీరు చేయుఁడు

వ్యతిరేకప్రార్థనార్థకము-నీవు చేయకుము మీరు చేయకుఁడు.

ఉభయప్రార్థనార్థకము-మనము చేయుదము.

విధ్యర్థకము-నీవు చేయునది మీరు వ్రాయునది.

ఆశీరర్థకము-మేలు కలిగెడున్-కలుగుతన్.

ఇది విభక్తి ప్రకరణము.

నామవాచకప్రకరణము

సూ—నామవాచకము పంచవిధము ౧

తత్సమాచ్ఛికరూపమయిన నామవాచకము-సంజ్ఞావాచకము-సామాన్యవాచకము- సముదాయవాచకము- ద్రవ్యవాచకము - గుణాదివాచకము-అని యైదువిధములు

సూ—అభిజ్ఞానార్థకనామధేయము సంజ్ఞత లేక ద్యోతకము సంజ్ఞావాచకము ఒకప్రాణినో,ఒకవస్తువునో గుర్తుపట్టుటకై పెట్టినపేరు సంజ్ఞ. దానిని తెలుపునట్టిశబ్దము సంజ్ఞావాచక మనంబడు.

ఉదా—శివుండు-వాల్మీకి-నన్నయభట్టు-గోదావరి-తిరుపతి-మొ-

సూ—సంజ్ఞావాచకము లేక వచనములు 3

స్పష్టము కృష్ణరాయలు విద్యారణ్యులు, అని 'లు వర్ణకము చేర్చి పలుకుట గౌరవార్థ మనియు శ్రీరాముండు శ్రీరాములు ననుట విభక్త్యర్థ మనియుం దెలియునది

సూ—అందఱి నన్నిటిని సమానముగాం జెప్పునది సామాన్య వాచకము-

ఉదా—దేవతలు-మనుష్యులు-మృగములు-మొ-

సూ—ఒక్కొక్కజాతిని దెల్పునదియు సామాన్యవాచకమే-

ఉదా—హిందువులు-మహమ్మదీయులు- గోవులు-హంసలు - వరి-కంది

పైవానిలో నొక్కప్రాణిని ఒకవస్తువును తెలియంజేయునపుడు మనుష్యుండు-కొండ-హిందువు-పురుషుడు-అని యేకవచనమే ప్రయోగింపవలెను అపుడైనను అది సామాన్యవాచకమే సామాన్యనామము సంజ్ఞవలె నిరర్థకము గాదు కొంతవిశేషమును దెల్ప గలదు

ఉదా—నది. ఇది నదుల కన్నిటికిని జెప్పిన మఱియు కొండల
యందు పుట్టి సముద్రములోఁ గలియు నీటివెల్లువ నది యనఁ
బడు ననెడి విషయమును దెలియ జేయును

సూ—కొండలయొక్క లేక కొన్నిటియొక్క మొత్తమును జెప్పునది
సముదాయవాచకము ౬

ఒక్కజాతికిఁ జెందిన యనేక ప్రాణులను గాని అనేక వస్తువులను
గాని ఒకరాశిగాఁ జెప్పునది యని యర్థము

ఉదా—సేన-మూఁక సభ-రచ్చ గుంపు-దండు బడి-మొద-

సూ—సమూహవాచక మొకప్పుడు సామాన్యవాచకము నగును ౭

ఉదా—నాలుగుసేనలొక్కచోఁ గలిసెను మూఁడుమందలు వచ్చినవి

ఇందు సేనలు-మందలు-అనుపదములు సామాన్యవాచకములు-
ఒకజాతికి సంబంధించిన గుంపును జెప్పుపద మేకవచనమగునపుడు సము
దాయవాచకము బహువచనమై యితర సముదాయములను గూడఁ
దెలుపునపుడు సామాన్యవాచకము.

సూ—వస్తువిశేషములను జెప్పు పదములు ద్రవ్యవాచకములు

పదార్థములలోఁ గొన్ని వానికనుబట్టి నేయొక నామవాచక
జాతిలోఁ జేరినట్లు కనఁబడుచున్నవి వానికి మనభాషలోఁ బెట్టబడిన
యొకపేరు లేదు కావున నట్టి విందు ద్రవ్యము • వంబడెను ద్రవ్య
ములపేళ్ళు చెప్పునవి ద్రవ్యనామవాచకములు

సూ—ద్రవ్యవాచక మేకవచనమై యాజాతిద్రవ్యమును బోధించును.

ఉదా—బంగారము-గాలి-నీరు-మంచు-రాయి-పాలు-బియ్యము- తేనె
కలు-ఉప్పు-పొగాకు-దూది-నేయి-మొద-

ద్రవ్యమున కనేకత్వము లేదు. కాని కొన్నిటికి బహువచనము
•కలదు. అయినను, అవి ద్రవ్యవాచకములే

ఉదా—నీళ్ళు - రాళ్ళు - మొద - క్షీర - మనునర్థమున 'పాలు ఏకవచనము కాని యిది నిత్యబహువచనమని కొందఱందురు పాలు కాఁగినవి. పై యుదాహరణములనుబట్టి ద్రవ్యవాచకములను బరిశీలించునది.

సూ—గుణాదులను జెప్పునది గుణాదివాచకము ౧౦

ఆదిపదముచే స్వభావము-అవస్థ-భావార్థకము-ధాత్వర్థము-గ్రహింపనగును ఇవి యన్నియు నొకప్రాణినో యొకవస్తువునో యాశ్రయించి యుండును. గావున నొక తరగతిలోఁ జేరినవి

ఒక్కొక్కవస్తువు నాశ్రయించి యనేకగుణము లుండును. దాని స్వభావము బహువిధముగా నుండును దాని కనేకము లయిన యవస్థ లుండును. వానిలో నొక్కొక్కదాని కొక్కొక్కపేరు గలదు వానిని జెప్పునదే గుణాదినామవాచకము.

ఉదా—తామరపువ్వు ఎఱుపు లేక తెలుపు-మెత్తఁదనము-చక్కఁదనము - తావి - దానిగుణములు. గుండ్రన - దానియాకారము - ముడుచుకొనుట-వికసించుట - దానిక్రియలు - సంకోచవికాసము లవస్థలు కూడ నగును.

గుణములు —తీపి-మంచి-తెల్లన-తెలివి-కినుక-ఔదార్యము- మొ-

స్వభావములు —ఎత్తు-పొడుగు-వంకర-సన్నన-చిక్కన-మొద -

అవస్థలు —బాల్యము-మెలఁకువ-సుఖము-చావు-వెఱ్ఱి-మొద-

భావార్థకములు—కన్నెఱికము-చెలిమి-మగఁటిమి- ధీరత్వము-రాజ్యము-గొప్పతనము. వీనిలోఁగొన్ని గుణము లగును.

ధాత్వర్థములు—చేయుధాతువునర్థము చేయుట ఇదే ధాత్వర్థము అనగా క్రియ లేక పని ఇది వ్యతిరేకముగాఁ గూడనుండును

ఉదా—చేయమి-కోయమి-మొద-

చేఁత-రాక-ఓరిమి-నవ్వు మొదలయిన దేశ్యకృదంతములును ధాత్వర్థనామవాచకములలోఁ జేరును ఇట్టివానిలోఁ గొన్ని గుణస్వభావాదులలోఁ జేరవచ్చును కావుననే సమూహముగా గుణాదినామవాచక మనుపేరు పెట్టఁబడినది ఇట్లే గుణాదులను ఒరిశీలించినది గుణాదినామవాచకములు తఱుచుగా నేకవచనములు

మఱికొన్ని నామవాచకములు

నిత్యైకవచనాంతములు

పైఁడి	కేలు[1]	నిన్న	మొన్న
రేపు	వరి	పెసర	పాఁడి

నిత్యబహువచనాంతములు

[2]ఇరులు	పాలు	వడ్లు	కందులు
కురులు	మనము	అన్ని	అందఱు

సూ—సస్యవాచకములు నిత్యైకవచనములు, ధాన్యవాచకములు నిత్యబహువచనములు ౧౧

ఉదా—వరి-కంది-పెసర-జొన్న-మినుము-జనుము-మొదలయినవిచేలను దెలుపును వడ్లు-కందులు-పెసలు-జొన్నలు-మినుములు-మొదలయినవి గింజలను దెలుపును.

---

1 మూఁడుకాళ్ళు రెండుమూఁడు కేల్గు' హరి ఉత్తరభా-8-107 ఇట్టివి వేఱొండు దొరకలేదు

2 ఇరులు ప్రాచీనభాషలో నేకవచనమే ఇరులునట-చీకటిలో— లు వర్ణము బహువచనప్రత్యయభ్రాంతి కలిగించిన దర్వాచీనులకు-

నామవాచకముల లింగములు

సూ—స్త్రీ పురుష జడభేదము లింగము ౧౨

ఈమె స్త్రీ-వీడు పురుషుఁడు-ఇది యచేతనము- అనుభేదమును తెలియఁజేయునది లింగ మనఁబడును

సూ—అది సంస్కృతమున, పుమాదిభేదమునఁ ద్రివిధము ౧౩

ఆలింగము సంస్కృతభాషలో పుంలింగము-స్త్రీలింగము-నపుంసకలింగము క్లీబము) అని మూఁడువిధములు

సూ—సంస్కృతమున లింగము తఱుచుగా నర్థాశ్రయముగాదు ౧౪

దేవభాషలో లింగము శబ్దము నాశ్రయించి యుండును గాని తఱుచుగా నర్థము నాశ్రయించి యుండదు అందుకుఁ గొన్ని యుదాహరణములు

సంస్కృ	లిం.	అర్థ	సంస్కృ	లింగ	అర్థ
తరుః	పుం	చెట్టు	లతా	స్త్రీ	తీఁగ
దారాః	పుం	భార్య	కళత్రం	న	భార్య
మిత్రం	న	స్నేహితుఁడు	పాకః	పుం	వంట

సంస్కృతశబ్దముల లింగము లీవిధముగా నర్థము నాశ్రయింపక తాఱుమాఱు అయి కనఁబడుటచేతనే మహాభాష్యకారులు 'లింగమశిష్యం లోకాశ్రయత్వా ల్లింగస్య' లౌకికశబ్దజాలము నాశ్రయించి యుండుటవలన లింగము శాసింపశక్యము కాదనిరి అందుచే దాని ననుసరించి తెలుఁగున లింగములను నిర్ణయింప వలనుపడక పూర్వలాక్షణికులు స్త్రీతిర్యగ్జడవాచకములు వాని విశేషణములు అమహత్తులు, తక్కినవి మహత్తులు' అనిరి ఇటీవల గొందఱు స్త్రీవాచకమునకు మహతి యను పేరు పెట్టిరి కాని యీమహదాది సంజ్ఞలు పులింగాదులకు సరిగా వని యీక్రింది యుదాహరణములవలనఁ దెలియుచున్నది.

౧ తరువు-మూర్ధము-ఇవి, అమహత్తులు-పులింగములు.

౨ మహతీవాచక మైనదారశబ్దము పుంలింగము-కళత్రము నపుంసకము.

3. నదీ-లతా-శబ్దములు అమహత్తులు స్త్రీ లింగములు.

౪ మిత్రము-మహద్వాచకము నపుంసకలింగము క్లీబము).

సంస్కృతమున లింగజ్ఞానమునకు విభక్తిప్రత్యయములు తోడ్పడు నట్లు తెలుఁగునఁ దోడ్పడవు ప్రథమావిభక్తి యంతయుఁ జెప్పి నప్పటికి సంస్కృతశబ్దలింగము సాధారణముగాఁ దెలియును తెలుఁగున నట్లు తెలియదు. డుప్రత్యయము మొకటి పుంలింగమును దెలుపును గాని యదియైన నంతటఁ దెలుపదు ఇందు కుదాహరణములు.

కన్నెలు - తిన్నెలు, నరులు - నారులు, భ్రాతలు - మాతలు గున్నలు - అన్నలు గురువు - బరువు, కళత్రము - లవిత్రము ఈజంటలలో లింగభేదము దెలియ విభక్తిప్రత్యయము తోడ్పడునా ? తత్సమపదము ల లింగము తెలియ మఱియు భ్రాంతికలుగును ఇందుకుదా-

రాముఁడు-పర్వతము-సంస్కృతమున నీరెండును పుంలింగములు. ము ప్రత్యయమునుబట్టి పర్వతము నపుంసకలింగ మందురు.

వాతాయనము-గవాక్షము రెంటికిని కిటికీ యని యర్థము. సంస్కృతమున మొదటిది నపుంసకము, రెండవది పుంలింగము. ప్రత్యయభేదము లేదు గావున గవాక్షము గూడ నపుంసకమే తెలుఁగులో.

పైని జెప్పినదానింబట్టి సంస్కృతవిభక్తులు లింగజ్ఞానమునకుఁ దోడ్పడునట్లుగాఁ దెలుఁగువిభక్తులు తోడ్పడ వని తెలియుచున్నది గావునఁ దెలుఁగున లింగనిర్ణయమున కర్థమే గతి యని తేలినది.

అర్థమునుబట్టి లింగమును నిర్ణయించుటలోఁ గూడఁ గొన్ని వైషమ్యములు రాకపోవు. ఎట్లయినను, ఆంధ్రశబ్దజాలమునకు లింగ

ములయేర్పాటు లేకపోవుట యుచితముగాదు కావున నీక్రిందివిధముగా మహదాది సంజ్ఞలతో లింగములు నిర్ణయింపఁబడుచున్నవి. లింగములకంటె మహదాదిసంజ్ఞలే వ్యాకరణకార్యముల కెక్కువగా నుపయోగపడును గావున వానిని జక్కఁగాఁ బరిశీలించునది.

సూ—లింగ మర్థాశ్రయమై స్త్రీపున్నపుంసకవిభాజక మగును. ౧౫

లింగ మర్థమునుబట్టి ఆఁడువారిని ఆఁడుజంతువులను, మగవారిని మగజంతువులను మగతనమును ఆఁడుఁదనమును లేనిపదార్థములను వేఱుపఱచునది యగును.

సూ—దేవమానవాది పురుషవాచకములును వాని విశేషణములును
పుంలింగములు మహత్తులు ౧౬

ఆదిశబ్దముచే విద్యాధరాది దేవయోనివిశేషులును దైత్యవిశేషులును గ్రహింపఁదగుదురు. ఈ దేవాదిజాతులలో మగవారిని జెప్పు శబ్దములును వానివిశేషణములును, పుంలింగములు మహత్తులు నగును.

ఉదా—అమరుఁడు-నరుఁడు-ధీరుఁడు-అయ్యా-నేర్పరి-మొద-

సూ—పురాణప్రసిద్ధము లయిన యన్యజాతి పురుషవాచకములు వాని
విశేషణములును బుంలింగములు మహత్తులు నగును. ౧౭

పూర్వసూత్రమునఁ జెప్పఁబడిన దేవాదులకంటె వే ఱయిన జాతులలోనివారై పురాణప్రసిద్ధులైన పురుషులను జెప్పునవి గూడఁ బుంలింగములై మహత్తు లగును.

ఉదా—హనుమంతుఁడు-వాలి-జాంబవంతుఁడు-గరుత్మంతుఁడు-సంపాతి-జటాయువు-వాసుకి-తక్షకుఁడు మొద-

సూ—తిర్యగ్వాచకములు కొన్ని మహద్వివక్షయందు పుంలింగములు
మహత్తులు నగును.

తిర్యక్కులనఁగా మృగపక్షిసరీసృపములు ఇట్టివి తత్సమములై యుండును వివక్షకుఁ గ్రియాపదము లోకి గుర్తు

ఉదా—వానరుఁడు - నాగుఁడు - వృషభరాజు - గజేంద్రుఁడు మొదలగు రాజేంద్రవల్లభాదిశబ్దములు తుదఁగలవి గూడ నిందు చేరును వివక్ష లేనిచో వానరము - నాగము - అని యగును. అప్పుడవి అమహత్తులు ఉభయలింగములు నగును కైరఁడు- కత్తళఁడు - జన్నఁడు - మొదలయిన దేశ్యమృగవాచకములు పుంలింగము లగును గాని గాని మహత్తులుగావని యెఱుఁగునది

సూ—అప్రాణివాచకములైన కొన్ని తత్సమములు మహద్వివక్షయందు పుంలింగములు మహత్తులు నగును ౧౯

ఉదా—అనిలుఁడు - అనలుఁడు - సముద్రుఁడు - మేఘుఁడు - హిమవంతుఁడు - మైనాకుఁడు - మొ॥—వివక్ష లేనిచో, అనిలము- అనలము - సముద్రము - అనురీతి నుండును. అపుడవి అమహత్తులు నపుంసకలింగములు నగును తత్సమము లనుటచే, గాలి- నిప్పు - కడలి - మొగిలు - మున్నగు నాచ్ఛికపదము లెన్నఁడును పుంలింగములును మహత్తులును గావు

సూ—పురుషమృగాది వాచకములు పుంలింగములు అమహత్తులు

మృగపక్షిసరీసృపములలో మగవానిని జెప్పు శబ్దములు పుంలింగము లగును గాని మహత్తులు గావు

ఉదా—ఐరావతము - ఉచ్చైశ్శ్రవము - కరి - వృషభము ఎద్దు గిత్త - పుంజు - పొట్టేలు - ఆఁబోతు - మొ—

మేషము-హరిణము - మున్నగు కొన్ని తత్సమములును, ఎనుము- గొఱ్ఱె - మొదలగు కొన్ని యాచ్ఛికములును, ఉభయలింగములుఁ అన్నియు నమహత్తులు.

సూ——దేవమానవాది స్త్రీవాచకములును వాని విశేషణములును
స్త్రీలింగములు మహతులు ౨౧

ఉదా——దేవి- దేవేరి- పెండ్లము- యువతి- కళత్రము - కన్య - రక్కసి-
కిన్నరి - నేర్పుకత్తె - చాకిత - మొ—

సూ——పురాణప్రసిద్ధము లయిన యన్యజాతి స్త్రీవాచకములును వాని
విశేషణములును స్త్రీలింగములు మహతులు ౨౨

దేవమానవాది జాతులకంటె వేఱయిన జాతులలోని స్త్రీలను
జెప్పునవి స్త్రీలింగములు మహతీసంజ్ఞకలవియు నగును

ఉ——అంజన - వినత - కద్రువు - ఉలూచి - రమ - తార - సరమ- మొ—

సూ——మహతీవివక్షయందు కొన్ని తత్సమపదములు స్త్రీలింగములు
మహతులు నగును

ఉదా——గంగావసుంధరలు కుశలవులను బెంచిరి

మురళా తమసలు సీతను గాపాడిరి

రోహిణి చంద్రునికి మిక్కిలి ప్రియురాలు మొద—

వివక్ష లేనిచో గంగాయమునలు కలిసినవి రోహిణీకృత్తికలు
కనఁబడుచున్నవి అపు డివి స్త్రీలింగములు మహతులు గూడఁ గావని
యెఱుంగునది.

సూ——స్త్రీమృగాదివాచకములు స్త్రీలింగములు అమహత్తులు ౨౪

మృగపక్షి సరీసృపములలో, ఆఁడువానిని జెప్పునవి స్త్రీలింగము
లగును గాని మహతులు గావు అవి అమహత్తులు

ఉదా——తురగి - హరిణి - ఆవు - పెట్ట - పెంటి - మొద——

సూ——దేవమానవాది స్త్రీపురుషసామాన్యవాచక ముభయలింగము
అది యథాప్రయోగముగా మహదాదిసంజ్ఞలను జెందును ౨౫

ఏశబ్దము స్త్రీపురుషులను సమానముగాఁ జెప్పునో, అది ఉభయ లింగమగును. అది వాడుకనుబట్టి మహత్తు మహతి గూడ నగుచుండును. ఆభేదము విశేష్య విశేషణ క్రియాపదములవలన గ్రహింపనగును.

ఉదా—దేవత-ప్రజ-జనము-అపత్యము-బందుగు-చుట్టము-మానిసి-బిడ్డ-పిల్ల-శిశువు-కవి-గొల్ల-వేలుపు-రక్కసి-మొ—

ఇంద్రుఁడు దేవత, గౌరి దేవత-ఆమె నీకు బందుగు అతఁడామెకు చుట్టము. అతఁడు కవి ఆమె కవి. ఇట్టి యుదాహరణముల వలన మహదాదిభేదము గ్రహించునది. ఇవి పురుషవిశేషణములగు చోఁ బుంలింగములును, స్త్రీవిశేషణము లగుచో స్త్రీలింగములు నగును

సూ—మృగపక్షి సరీసృపస్త్రీపురుషసామాన్యవాచకములు ఉభయలింగములు, అమహత్తులు ౨౬

ఏశబ్దము ఆఁడు మగభేదమును వివరింపఁజాలదో, దేనిని ఆఁడు మగభేదము తెలిసియు రెంటికిని వాడుదురో. అట్టివి యుభయవాచకములు ఉభయలింగములు-ఉదా—తేలు-చిలుక కుక్క-కోడి-గుఱ్ఱము ఏనుఁగు-గజము-మేఁక-మొద — ఏది జాతివాచకముగా వాడఁబడునో అది యుభయలింగము. ఉదా—మృగము-పిట్ట-మొద—

సూ—తక్కినవి నపుంసకలింగములు అమహత్తులు. ౨౭

పైని జెప్పిన యేతరగతిలోను జేరని వని యర్థము. అవి తరుగుల్మలతావాచకములు కేవలజడవాచకములు అవయవవాచకములు గుణాదివాచకములు భూతాదివాచకములు మున్నగునవి.

ఉదా—తరువు-పర్వతము-ఇల్లు-కాలు-చేయి-చదువు-జ్ఞానము దయ-మొద—

ఇంతకు మున్ను జేసిన నాలుగువిధములైన లింగనిర్ణయమును బట్టి బాలురయభ్యాసమునకై పుంలింగాదిభేదములతోను మహదాది

భేదములతోను కొన్ని తత్సమాచ్ఛికపదము లుదాహరింపబడును
ఇందు పుం-పుంలింగము స్త్రీ-స్త్రీలింగము, ఉభ-ఉభయలింగము న-
నపుంసకలింగము మ-మహత్తు మతి-మహతి అమ-అమహత్తు-అగును

౧ తత్సమములు-ప్రత్యయభేదము కలవి

పుం మ	స్త్రీ మతి	పుం మ	స్త్రీ మతి
జనకుడు	జనని	నాయకుడు	నాయిక
పతి	పత్ని	కర్త	కర్త్రి

౨ తత్సమములు-రూపభేదము కలవి

పురుషుడు	స్త్రీ	మాతులుడు	మాతులాని
పిత	మాత	భ్రాత	స్వస
పుత్రుడు	దుహిత	జామాత	స్నుష

3 తత్సమములు-ప్రత్యయభేదము కలవి మృగాది—

పుం అమ.	స్త్రీ అమ	పుం అమ	స్త్రీ అమ
హరిణము	హరిణి	మయూరము	మయూరి

తురగము-హంస-మొదలగు పెక్కు-శబ్దము లుభయలింగములు

౪. పరస్పరవ్యతిరేకార్థకములు. తత్సమ-అమ-నపుం.

పుణ్యము	పాపము	గుణము	దోషము
రాగము	ద్వేషము	తేజస్సు	తిమిరము

౫ అచ్ఛికములు-ప్రత్యయభేదము కలవి

పుం.మ	స్త్రీ.మతి	పుం మ.	స్త్రీ మతి
దేవర	దేవేరి	కొమరుడు	కొమరిత
రక్కసుడు	రక్కెస	మాలడు	మాలెత

బిడ్డ-పిల్ల-మొదలైనవి కొన్ని వాడుకలో నుభయవాచకములై
యుభయలింగములైనవి మగబిడ్డ-ఆడుబిడ్డ-

౬ అచ్ఛికములు—రూపభేదము కలవి

తండ్రి	తల్లి	కొడుకు	కూఁతురు
అయ్య	అమ్మ	పెనిమిటి	పెండ్లాము

౭ అచ్ఛికములు—రూపభేదము కలవి మృగాది—

ఎద్దు	ఆవు	గోడా	గోడిగ
దున్న	గేదె	పుంజు	పెట్ట

గొఱ్ఱె-మేక-మొద లగుకొన్ని యుభయవాచకములై యుభయలింగము లైనవి కొన్ని యుభయలింగ శబ్దములకు పోతు-పెంటి-శబ్దములు చేరి పుంలింగ స్త్రీలింగభేదము తెల్పును—ఉదా-ఎనుబోతు-నుపెంటి పోతుటేనుఁగు-పోతుటీగ-మేఁకపోతు-మొద—

ఇట్లే పుంజు-పెట్ట మగ-ఆడు శబ్దములుచేరి కొన్ని యుభయవాచకముల పుంలింగస్త్రీలింగభేదమును దెలుపుచున్నవి

ఉదా—కోడిపుంజు- కోడిపెట్ట, మగగుఱ్ఱము- ఆడుగుఱ్ఱము- మొద-

కొన్ని మండలములలో, ఆఁడేనుగును పిడియేనుఁ గందురు

౮ అచ్ఛికములు పరస్పరవ్యతిరేకార్థములు అమ-నపుం-

ఒప్పు	తప్పు	వెలుఁగు	చీకఁటి
కలిమి	లేమి	పగలు	రేయి

౯ మానవాదివాచకములలోఁ గొన్ని యుభయలింగములకు స్త్రీపురుషశబ్దములను, ఆఁడు-మగ-శబ్దములను జేర్చుట కలదు

ఉదా—స్త్రీసంతానము-పురుషసంతానము ఆఁడుశిశువు-మగశిశువు మొ-

నామవాచకముల వాడుక.

సూ—ఎల్లనామవాచకములు కర్తృకర్మవిశేషణము లగును. ౨౮

ఇంతకు మున్ను చెప్పినయైదువిధము లైననామవాచకములును వాక్యములందు కర్తలు కర్మలు విశేషణములునై వాడఁబడును. కాని సంజ్ఞావాచకము లరుదుగాను, తక్కినవి తఱుచుగాను విశేషణములగును.

౧ సంజ్ఞావా—భోజరాజు విదర్భదేశమును బాలించెను. ఇందు, భోజ-విదర్భ-శబ్దములు సంజ్ఞావాచకములు అయినను క్రమముగా రాజు-దేశము అనువానికి విశేషణములైనవి ఇట్లే వాల్మీకిమహర్షి-కైలాసాద్రి-తెలుగుభాష-నన్నయకవి-ఇత్యాదులలోని మొదటి పదములు సంజ్ఞలయ్యును విశేషణములైనవి

౨ సామాన్యవా—బ్రాహ్మణకవి-మామిడిచెట్టు-మొద పైపదము లన్నియు సామాన్యవాచకములు కాని మొదటివి విశేషణములు తరువాతివి విశేష్యములు వేఱుగా నున్నవో పైని జూపిన సంజ్ఞాసామాన్యవాచక విశేషణము లన్నియు విశేష్యములే యగును భోజుడు-బ్రాహ్మణుఁడు-మొ

3 సముదాయ—మంద మందాలన్ న్యర్బుదషట్కమిచ్చె విభుఁడుద్యద్వైదికశ్రేణికిన్" భాగ—


౪ ద్రవ్యవా—వెండిపళ్ళెము-మంచునీరు-ఉప్పురాయి- మొద—వీనిలో మొదటపదములు విశేషణములు-కడపటి రెంటిలోని తుదిపదములుగూడ ద్రవ్యవాచకములు ఇక్కడ విశేష్యములైనవి

౫ గుణాదినామవాచకములు —

నల్లకలువ	వేఁడినీళ్లు	నేఁతబట్ట	మేలుపని
ఎత్తుగోడ	పంటనేల	తియ్యమామిడి	సుఖనిద్ర

అన్నిటిలోను మొదటివి విశేషణములు—నల్ల-తెల్ల-మొదలైనవి విశేష్యముల నంటియుండును ఎఱుపు-నలుపు మొదలైనవి వేఱుగాఁ బ్రయోగింపఁబడును-వాఁడెఱుపు-వీఁడు నలుపు-అనుచో విశేషణములై వేఱుగా నున్నవి మొత్తముమీఁద అచ్చికగుణాదినామవాచకములు తఱుచుగా విశేషణము లగును వాడుకనుబట్టియు ప్రయోగములను బట్టియు విశేష్యవిశేషణధర్మము లెఱుఁగునది

ఇది నామవాచకప్రకరణము...



సర్వనామవాచకప్రకరణము

నామవాచకమునకు బదులుగా వాడఁబడునది సర్వనామవాచకము అని మున్ను లక్షణము చెప్పఁబడినది కాని అన్ని-ఎంత-కొందఱు-రెండు-ఇద్దఱు-మొదలైనవి యట్లు వాడఁబడవు ఇట్టివి వాక్యములందు కర్తలైనను, అధ్యాహార్యములైనవిశేష్యములకు విశేషణములే యగును గాని పూర్వవాక్యమందలి నామవాచకములను జెప్పఁజాలవు. అయినను ఇట్టివి నామవాచకములను సూచించును గావున వాఁడు-అతఁడు-మొదలగువానివలె సర్వనామవాచకము లగుచున్నవి- దేశ్యముయొక్కవైచిత్రి యంతయు[1] సర్వనామములయందును అవ్యయములందును గనవచ్చును

సూ—దేశ్యసర్వనామవాచకమైదు విధములు * ౧

పురుషసర్వనామము- నిర్దేశకసర్వనామము - సంబంధసర్వనామము -ప్రశ్నవాచకము-సంఖ్యావచకము-అని పంచవిధము తత్సమ

---

1 భాషేషు మమితా దేశ్యా తత్ర చిత్రస్వభావయుక్ తచ్చిత్రతా తు ద్రష్టవ్యా పూజ్యపాదసుభాషితే అధర్వ-

* సర్వనామవాచకమే యింగ్లీషు సర్వనామ మన బడుచున్నది ఇది యితర సంజ్ఞలవలెనే సంస్కృతమునుండి వచ్చినది సర్వాదీని సర్వనామాని అనుపాణిని సూత్రమును అన్నిప్రభృతులు సర్వనామంబులు అని తెలిఁగించినంతమాత్రంబున నర్థము విశదము కాలేదు అన్ని-అంత మొదలైన వెట్లు సర్వనామము లైనవో తెలియరాదు అందుచే సర్వనామ=ఎల్లనామములను వాచకము=బదులుగా వాడఁబడియో సంబంధము కలిపియో చెప్పునది సర్వనామవాచక మని యొకవిధముగా నర్థము చెప్పికొనవలసి యున్నది రాముఁడు సీత మొదలైనవానికి అతఁడు ఆమె మొదలైనవి బదులుగా నుపయోగింపఁబడి సర్వనామవాచకము లైనవి ఇట్లే సాదృశ్యముచుబట్టి- అన్ని-అంత-అందఱు-మొదలయిన విశేషణాదిధర్మములు గలశబ్దములు గూడ సర్వనామవాచకము లన బడిన వని యూహింపఁ దగును

తద్భవ సర్వనామములు గూడఁ గొన్ని తెలుఁగునఁ గలవు అవి కొన్ని ముం దుదాహరింపఁబడును

కృత్స్న-సర్వము-విశ్వము-ఉభయము-ఇతరుఁడు-అన్యుఁడు-ఏకము-శతము-సహస్రము-ద్వితయము మొద - త్వత్ - మత్ - మొదలైనవి శబ్దాంతరములతోఁ గలిసి తెలుఁగునఁ జేరును

ఉదా—త్వదాజ్ఞ-మత్కులము-యుష్మత్కీర్తి-అహమిక- మొ-
శద్భ - ఎక్కటి-ఏకము-సత-పనస- మొదలగు సంఖ్యావాచకములు కొన్ని తెలుఁగునఁ గనవచ్చును. ఇఁక దేశ్యసర్వనామములు —

సూ—మధ్యమోత్తమపురుషక్రియలకు, కర్త లగునట్టి నీ-మీ-నా-మా-మన-శబ్దములు పురుషసర్వనామములు. ౨

మధ్యమపురుషక్రియలకుఁ గర్తలగు నీవు మీరు, ఉత్తమపురుషక్రియలకుఁ గర్తలగు నేను మేము మనము, అనునవి పురుషసర్వనామము లనఁబడును వీని కిది ప్రత్యేకసంజ్ఞ

మనము-అనునది నీవు నేను పదముల కేకముగా వాడఁబడు నిత్యబహువచనాంతమైన సర్వనామము. ఇందు మొదటి యంశము నీవు. రెండవయంశము నేను. రెండవయంశమునుబట్టి దీనిక్రియ యెప్పుడును ఉత్తమపురుషమే యగును. నీ-మీశబ్దములు మధ్యమ పురుషసర్వనామములు నా-మా-మన-శబ్దము లుత్తమపురుష సర్వనామములు. ఇవి యన్నియును మహదర్థకములు మహత్యర్థకములు అమహదర్థకములుగూడ నగును.

ఉదా—నీవు చెప్పితివి-నేను చేసితిని - మేము వచ్చితిమి-మనముపోవుదము, మొద—

స్రూ—తక్కినవి ప్రథమపురుషసర్వనామములు నగును 3

వాఁడు- ఆమె- అందఱు-ఒకటి- ఇద్దఱు- మొదలయిన యితర సర్వనామములన్నియుఁ ప్రథమపురుషక్రియలకు కర్తలగుటచేఁ ప్రథమపురుషసర్వనామము లని చెప్పఁదగును గాని, యిది వీనికిఁ ప్రత్యేక సంజ్ఞ కాదు సముచ్చయమునుబట్టి వీనికి నిర్దేశకసంబంధాదిసంజ్ఞలు గూఁడ గలుగును ప్రథమపురుషసర్వనామములు కొన్ని మహదాది భేదములతో నుదాహరింపఁబడును పుంలింగ స్త్రీలింగములందు బహు వచనరూపములు సమానముగా నుండును

ఏక మ	ఏక మ-తి	బహు-మ-మతి.	ఏక-అమ-బహు-
వాఁడు-అతడు	అది - ఆమె	వారు	అది-అవి
వీడు-ఇతడు	ఇది-ఈమె	వీరు	ఒకటి ఒకట్లు

పుం స్త్రీ బహువ—అందఱు- ఇందఱు- ఎందఱు- కొందఱు_ పెక్కండ్రు-పలువురు-మొద—

నపుం బహువ-అన్ని-ఇన్ని-ఎన్ని-కొన్ని-పెక్కు-పెక్కులు-మొ-

సూ——తాను-శబ్దము త్రిలింగము, సంశ్లిష్టవాక్యమున నుత్తమపురుష క్రియకుఁగూడఁ గర్తయగును. ౪

ఉదా——ఏక తాను. బహు తాము- తారు- తమరు.

ఇవి మూఁడులింగములు నగును రెండువాక్యములు కలిసిన వాక్యమందు ఉత్తమపురుషక్రియలకును గర్తలగును సాధారణముగాఁ బ్రథమపురుషక్రియలకుఁ గర్తలగును

ఉదా——సీత తాను బంగారు లేడిని జూచితి నని రామునితోఁ జెప్పెను. ఇందు, చూచితిని అనుక్రియకు తాను కర్త

తాను వచ్చెను-తాము చెప్పిరి-ఇందు ప్రథమపురుషక్రియలకుఁ గర్తలైనవి.

సూ——అతఁడు మొదలయినవి యీషద్గౌరవార్థకములు, ఆయన-ఆమె మొదలయినవి గౌరవార్థకములు, వారు మొదలయినవి స్త్రీపురుషసామాన్య బహుత్వబోధకములు గౌరవార్థకములును వాండ్రు మొదలయినవి స్త్రీపురుషసామాన్యనీచత్వ మిశ్రత్వ బోధకములు, వాఁడు-అది - మొదలయినవి వేఱుఁగా బ్రయోగించునపుడు నీచత్వమిశ్రత్వబోధకములు

క్రమముగా నుదాహరణములును ఎవఁడు మున్నగువాని రూపాంతరములును చూపఁబడును

ఉదా——౧. అతఁడు-ఆతఁడు-అతగాఁడు-ఆతగాఁడు-

ఇతఁడు-ఈతఁడు ఇతగాఁడు-ఈతగాఁడు-

ఎతఁడు-ఏతఁడు- (ఎవఁడు-వేఁడు - ఏఁడు - ఏవాఁడు -

ఎవ్వఁడు - ఎవ్వాఁడు.) అతను - ఇతను - శిష్టులవాడుక లోనివి

౨ ఆయన-ఈయన-ఏయన

ఆమె-ఆయమ-ఆపె-ఆయప-ఆకె-ఆయక-ఆబిడ-ఆవిడ

ఈమె-ఈయమ-ఈపె- ఈయప-ఈకె-ఈయక- ఈబిడ-ఈవిడ

ఏమె-ఏయమ-ఏపె-ఏయప-ఏకె-ఏయక-ఏబిడ-ఎవతె

3. వారు-వారలు, వీరు-వీరలు, వేరు-ఏరు-ఏవారు- ఏవారలు. ఎవ్వారు-ఎవ్వారలు

౪. వాండ్రు-వీండ్రు-ఎవండ్రు- ఏవాండ్రు ఎవ్వాండ్రు-ఎవ్వండ్రు

౫. వాఁడు-వీఁడు-ఎవఁడు,- అది-ఇది-ఎవతె

ఆయన్న-ఆయమ్మ- ఆయప్ప-ఈయక్క- ఏబిడ్డ- మొదలగుశబ్దములే, ఆయన-ఆయమ- మొదలగు రూపములనుజెంది స్వార్థములను విడిచి గౌరవార్థకములైన సర్వనామములైనవి ఆవిడ-ఈవిడలు-, ఆబిడ

ఈబిడల రూపాంతరములు కొన్ని యెడల వకారబకారములు పరస్పర
మాదేశము లగును

అది మొదలగు సమహదర్థకముల రూపాంతరములు —

ఏక	బహు
అది-అద్ది-ఆయది-అయ్యది	అవి-అవ్వి-ఆయవి-అయ్యవి
ఇది-ఇద్ది-ఈయది-ఇయ్యది	ఇవి-ఇవ్వి-ఈయవి-ఇయ్యవి
ఎది-ఎద్ది-ఏయది-ఏయ్యది	ఎవి-ఎవ్వి-ఏయవి-ఎయ్యవి

3-౬-౫-సూత్రములక్రింద నుదాహరించిన వన్నియుఁ బ్రథమ పురుషక్రియలకుఁ గర్తలగునుఁ

సూ— ఏమి 'ఏది యనునర్థమున సర్వనామము నిత్యైకవచనము ఔప విభక్తికాంతము

ఉదా—ఏమిటి-ఏటికిన్-ఏటిమాట-ఏమికులము మొద—

సూ—పలు-శబ్దమునకు మహన్మహత్యర్థముల బహువచనము కలదు అమహదర్థమున వ్యస్తప్రయోగము లేదు

ఉదా—పలువురు పలువిధములు-పలు తెగలు- మొద-

సూ—ఒక ప్రాణినిగాని ఒకవస్తువునుగాని నిర్దేశించి చెప్పునది నిర్దేశక సర్వనామము

ఉదా—వాఁడు-అతఁడు-వీఁడు-ఇతఁడు-ఆమె-ఈమె అది-ఇది-మొ-

వీని రూపాంతరములు బహువచనములు గూడ గ్రాహ్యములు వాఁడు వచ్చెను వీడు పోవుచున్నాఁడు అను వాక్యములలోని వాఁడు వీఁడు పదములు క్రమముగా విషయమునకు సంబంధించిన దూరస్థుని సమీపస్థుని నిర్దేశించి చెప్పుచున్నవి. ఇట్లే యూహించునది.

సూ—అల్ల-ఇల్ల-ఉల్ల-ఇవియును నిర్దేశక సర్వనామములు.

ఇందు మొదటిది దూరస్థుని రెండవది సమీపస్థుని మూఁడ వది దూరము దగ్గఱగాక నడుమ నున్నవానిని నిర్దేశించి చెప్పును. ఇవి నామవాచకాదుల నంటియుండును గాని వేఱుగా నుండవు

ఉదా—అల్లవాఁడు-అల్లఁడుగో-అల్లది-మొద—

'మనవార లెల్ల నల్లాయెడ నున్నవారు పదమాయిని" చంద్రభా-ఇల్లిఁడుగో-ఇల్లిదిగో-ఇల్లవీఁడు ఇప్పటిపండితులు ప్రయోగించిరి ఉల్ల యనుటకు భారతప్రయోగములు అర-6-4 55

ఉల్లకాంచనరథముపై నున్నవాఁడు- ఉల్లపద్మాకరము పొంత నుండి నిన్ను' ఇది యిపుడు వాడుకలో లేదు.

సూ—తదాద్యర్థకములతో సంబంధించు యదాద్యర్థకములు సంబంధ సర్వనామము లనఁబడును ౧౦

తత్- సర్వ-మొదలగువాని యర్థ మిచ్చు-వాఁడు-అన్ని-మొద లయినవి తదాద్యర్థకములు యత్-కియత్ - మొదలగువానియర్థ మిచ్చు నట్టి ఎవఁడు- ఎంత-మొదలయినవి యదాద్యర్థకములు ఒకవాక్యము నందు వాఁడు మొదలగువానితో సంబంధము గల ఎవఁడు మొదలయి నవి సంబంధసర్వనామము లనఁబడును

ఉదా—ఎవఁడు-ఎవతె-ఏది-ఎందఱు-ఎన్ని--ఎవరు- మొద—

ఎవఁడు చేసికొన్న కర్మము వాఁడె యనుభవించును ఎన్ని చె ప్పిన నన్నియుఁజేయును ఎంతయున్న నంతే చాలును ఎవతె చెప్పె నో దానినే యడుగుము —

ఎవతెశబ్దమున కిరువదిరెండు రూపములు కలవు —ఎవతె-ఎవ్వ తె-ఎవరిత-ఎవ్వర్త-ఎవ్వత-ఎవత-ఎవ్వరితి- ఎవ్వర్తి-ఎవ్వతి-ఎవ్వరితి-ఎవ ర్తి-ఎవతి-ఎవ్వరితె-ఎవ్వర్తె-ఎవరితె-ఎవర్తె-ఎవ్వర్తుక-ఎవ్వతుక-ఎవర్తు క-ఎవతుక-ఎవరిత-ఎవర్త-

సూ—కిమాద్యర్థకములు ప్రశ్నవాచకములు ౧౧

సంస్కృతమున కిమ్-కియత్ మొదలగు శబ్దములయర్థములిచ్చునట్టి ఎవఁడు-ఎవతె-ఎది-ఎందఱు-ఎన్ని-ఎంత-మొదలయినవి యదాద్యర్థకములుగా, పూర్వసూత్రమునఁ జెప్పఁబడినది అవి కిమాద్యర్థకములగుచోఁ బ్రశ్నవాచకములగును సంస్కృతమునందున్న యదాది కిమాదిభేదము తెలుఁగున లేదు యదర్థమునందును కిమర్థమునందును గూడ ఎవఁడు-అనుపదమే వాడఁబడును. 'ఎవఁడు వచ్చెనో నాకుఁదెలియదు' ఇందు ఎవఁ డనుదాని కేపురుషుఁడని యర్థము గావున నిది యదర్థకము "వచ్చినవాఁడెవఁడు" ఇది ప్రశ్నయగుటచే ఎవఁడు కిమర్థకము-ఎందఱో వచ్చిరి-వచ్చినవారెందఱు? అందుచే నిట్టివి యత్కిమర్థకములని కొంద అనిరి

సూ—యదర్థమునందును కిమర్థమునందును గూడ ఏకవచనమునకు బదులుగా గౌరవార్థకమై ఎవరు పదము వాడఁబడును ౧౨

ఉదా—నేఁటిసభ కధ్యక్షుఁడెవరో? అతఁ డెవరు నీవెవరు? మొ-

కరుణా, శాలివి నీ వెవ్వరు నా, పాలింటను గల్గు రంగపతివో తండ్రీ' విప్రనా— నీ వెవ్వ రేమిపనికై, యేవలనికిఁ బోవుచునికి-

భార-విరా-1-297

సూ—సంఖ్యను జెప్పునవి సంఖ్యావాచకములు. ౧3

ఇవి సంఖ్యార్థకములు సంఖ్యేయార్థకములు అని రెండువిధములు లెక్కనుమాత్రము తెలుపునవి సంఖ్యార్థకములు అనఁగా, ఒకటి-రెండు-మూఁడు-పది-నూఱు-వేయి-మొదలైన యంకెలు

సూ—కేవల సంఖ్యావాచకములును, అమహదర్థకములు నయిన ఒకటి మొదలు తొమ్మిదివఱకుఁ గల శబ్దములకు సంఖ్యావాచక విశేషణములతో నన్వయించునపుడు బహువచనము బహుళము.

అనఁగా ఎక్కాలు చెప్పునపుడు గుణించునపుడు సంఖ్యలకు బహువచనము కల దనుట.

ఉదా—రెండొకట్లు రెండు. రెండు రెళ్ళు నాలుగు. మూఁడు మూళ్ళు తొమ్మిది-మొద-తక్కినప్పుడు బహువచనము రాదు

ఉదా—గజ మొకటి అశ్వములు రెండు మొద—ఒక్కశబ్దమున కమహదర్థమునందును బిందుపూర్వక దువర్ణకము వచ్చును.

ఉదా— మృగ మొక్కండు కంటఁ బడియె''

సూ—పది మొదలగువానికి బహువచనము గలదు. ౧౫

ఉదా—పదులు-నూఱులు-వేలు-పదివేలు-వందలు-మొద—

సంఖ్యావాచకము లమహదర్థకము లగు నపుడు ఏకవచనమం దున్నను బహుత్వమునే తెల్పును అపుడు విశేషణక్రియాపదములు బహువచనము లగును,

ఉదా—ఆబండిగుఱ్ఱములు రెండున్ను బలము గలవి. ఆవులు నాలుగు వచ్చుచున్నవి అవి యైదు మొక్కలు-మొద-

కావున రెండు-మూఁడు-మొదలయినవి సంఖ్యేయార్థము లగు నపుడు బహుత్వబోధకములే యగుచున్నవి

సూ—తిర్యగ్జడములను స్త్రీపురుషులను లెక్కించునపుడు చెప్పఁబడు సంఖ్యావాచకములే సంఖ్యేయార్థకము లనఁబడును. ౧౬

అమహత్తులను లెక్కించునపుడు సంఖ్యారూపము మాఱదనియు మహతీమహత్తులను లెక్కించునపుడు మాఱు ననియుఁ దెలియునది.

ఉదా—అమ-బండ్లు రెండు వచ్చినవి గుఱ్ఱము నాలుగు వెళ్ళినవి మ-తీ-స్త్రీ లిద్దఱు వచ్చిరి మహ-పురుషులు నలుగురువెళ్ళిరి.

సూ— ఒక్కశబ్దముతక్కఁదక్కిన సంఖ్యేయార్థకము లన్నియు నుభయ లింగములు నిత్యబహువచనాంతములు నగును ౧౭

'ఒక్క' శబ్దమునకు మహదాదిభేదమునఁ బెక్కురూపములుకలవు. ఒక్కఁడు-ఒక్కతె-ఒక్కటి-మొదలగుమూఁడు లింగముల బహురూపములు నిఘంటువుల గననగును ఇద్దఱు-ముగ్గురు-మొదలగుసంఖ్యేయార్థకములకు గొన్నిరూపాంతరములు కలవు గాని, స్త్రీపురుషసామాన్యవాచకము లగునవి యుభయలింగములు

మహన్మహతీవాచకమైన ఒక్కశబ్దమునకు బహువచనమందు-ఒకరు-ఒకండ్రు-ఒక్కళ్లు-మొదలగురూపములు సమానముగానుండును

ఒక్కటికి బహువచనము లేదని చిన్నయసూరి వ్రాసెను గాని ఎక్కాలు చెప్పునపుడు రెండొకట్లు రెండు-అనురీతి నుండును

ఒక్కశబ్దము రూపాంతరము లనేకములు పూర్వకావ్యముల గణయతిప్రాసలఁ గనవచ్చునుగాని యవి యన్నియు నిపుడు వాడుకలో లేవు.

నిరూపణము లేనపుడు ఒక శబ్దము వెనుక 'ఒకాను చేరును ఒకానొకఁడు-ఒకానొకతె-ఒకానొకటి. ఒకానొకఁ డమహదర్థకమును.

సూ—ఒండు-రెండు-మొదలగు సంఖ్యావాచకము లర్థవిశేషద్యోతకములుగా మాఱినవి ౧౫

ఒండు-ఏకార్థకమైనదీనియౌపవిభక్తికరూపము-ఒంటి-యనువిశేష్యమైనది ఒంటి=ఏకాకిత్వము అది కలవాడు ఒంటరి.

ద్వయార్థకమైన రెండుశబ్దము భేదార్థమునకు మాఱినది పతియెడ రెండు లేక కులభామలు- రా-అ—రెండగుట యను నర్థమున నౌపవిభక్తికరూపము రెంట=ద్వైధము-ఇక్లే ప్రయోగములఁ గాంచునది

పరస్పరార్థమున నిపు డొండొరులు ప్రయోగించుచున్నారు గాని ఒండొరున్-ఒండొరులన్, అనునవియే ప్రాచీనరూపములు.

సూ—కొన్నియాచ్ఛికముల యనాద్య గకారము వైకల్పికముగా వకారమగును. ౧౯

ఉదా—ఇరుగురు-ఇరువురు ముగ్గురు-మువ్వురు తొగ-తొవ పగలు-పవలు ఈగి-ఈవి నగ-వగ- మొగము-రాగి-ఇత్యాదుల రాదు అనాద్య మనుటచే, గాలి-గుమ్మము-ఇత్యాదుల రాదు. ఈయాదేశము వాడుకనుబట్టి యూహించునది. ఒకానొకచో, వకారము గకార మగుటయుఁ గనవచ్చును ఉదా—పవడము-పగడము.

'ఒక్క' రూపాంతరములను ప్రయోగముల నెఱుంగునది.

అమ	మ-మతి	అమ.	మ-మతి-
రెండు	ఇద్దఱు-ఇరుగురు	పదునొకటి	పదునొకరు
	ఇరువురు		పదునొకండ్రు
మూఁడు	మూఁగురు-ముగ్గురు	పదనొకండు	పదనొకండ్రు
	మువ్వురు-ముగురు	◆పదకొండు	పదకొండుగురు
నాలుగు	నలుగురు-నలువురు	పండ్రెండు	పన్నిద్దఱు
అయిదు	అయిదుగురు		పన్నిరుగురు
ఏను	ఏగురు-ఏవురు	◆పన్నెండు	పన్నెండుగురు
ఆఱు	ఆఱుగురు-ఆర్వురు	పదుమూఁడు	పదుమూఁగురు
ఏడు	ఏడుగురు-ఏడ్వురు		పదుముగ్గురు
ఎనిమిది	ఎనమండ్రు		పదుముగురు
	ఎనమండుగురు◆	◆పదమూఁడు	పదముగ్గురు
తొమ్మిది	తొమ్మండ్రు	పదునాలుగు	పదునలుగురు
	తొమ్మండుగురు◆		పదునల్వురు
పది	పదుగురు-పదురు-	పద్నాలుగు	పద్నాలుగురు
	పదుగుండ్రు	పదునేను	పదునేగురు
	పదుండ్రు-పదిమంది		పదునేవురు

పదునైదు	పదునైదుగురు	♦నలభై	నలభైమంది
పదేను	పదేవురు	ఏఁబది	ఏఁబండ్రు
పదియైదు	పదియైదుగురు	♦ఏఁభై	ఏభైమంది
పదునాఱు	పదునాఱుగురు	అఱువది	అఱువండ్రు
పదియాఱు	పదియాఱుగురు	♦అఱవై	అరవైమంది
పదాఱు	పదాఱుగురు	డెబ్బది	డెబ్బండ్రు
పదునేడు	పదునేడుగురు	డెబ్బై	డెబ్బైమంది
పదియేడు	పదియేడుగురు	ఎనుబది	ఎనుబండ్రు
పదేడు	పదేడుగురు	ఎనుభై	ఎనుభైమంది
పదునెనిమిది	పదునెనమండ్రు	♦ఎనభై	ఎనభైమంది
	పదునెనమండుగురు	తొంబది	తొంబండ్రు
పందొమ్మిది	పందొమ్మండ్రు	తొంభై	తొంభైమంది
	పందొమ్మండుగురు	నూఱు	నూఱుగురు
ఇరువది	ఇరువండ్రు		నూర్వురు
ఇరువై	ఇరువైమంది		నూఱుమంది
♦ఇరవై	ఇరువైమంది	వంద	వందమంది
ముప్పది	ముప్పండ్రు	వేయి	వేగురు-వేయిమంది
ముప్పై	ముప్పైమంది	పదివేలు	పదివేగురు
నలువది	నలువండ్రు		పదివేలమంది

ఇరవై-ముప్ఫై-నలుభై-ఏఁభై-అరవై-డెభై-ఎనభై- మొదలగు రూపములు-ప్రాచీనశాసనములం దున్నవి

పువ్వుగుర్తు గలవాని రూపసిద్ధికి సూత్రము లనావశ్యకము.

[ఇంతటినుండి-ప్ర సూ-అన్న చోట్ల ప్రయోగవిశేషప్రకరణములోని యాసూత్రమును దానిక్రిందియుదాహరణములను జూడఁదగునని తెలియునది]

పూర్వకవులును లాక్షణికులును వాడిన-ఇరువై-(ప్ర-సూ ౧)-మొదలగువానివలెఁ జిరకాలముక్రిందటనే శిష్టులవాడుకలో మాఱిన వానిరూపాంతరము లగు-ఇరవై-ఇత్యాదులు సాధువులు. ఎనమండ్రుగురు-తప్పు కాని, ఎనమండుగురు-తప్పు కాదు. పదిమంది-యన్నట్లు కొన్ని మండలములవారు అయిదుమంది-తొమ్మిదిమంది-యందురు

ఎనిమిది తొమ్మిది పదియుఁ ఒదనొకం డ్పం్రడెంకు గాఁగఁ దగ నేర్పడుచున్" ప్రబంధరా-౧౬౭

ద్విత్వం చ క్వచి దిష్టంస్యాదత్వ మాపవిభక్తితా అథర్వ-
ఉదా—ముప్పది-పదమూఁడు-ఒంటరి-పదముగ్గురు-

కొన్ని సంఖ్యల విశేషరూపములు

రెండు+పన=ఈరేను రెండు+ఆఱు=ఇరాఱు ఈరాఱు
రెండు+పడు=ఈరేడు రెండు+నూఱులు=ఇన్నూఱు ఆఱును+ఒకటి=ఆఱునొకటి-మొద—

సూ—కొన్ని సంఖ్యావాచకములు మహన్మహతీవిశేషణము లయ్యు నమహద్రూపము లగును ౨౦

ఉదా—బ్రాహ్మణు లతిథులయ్యె లెనిమిదివేలు, అబ్జనాభులు నూఱు నైదుపదులు భార. పిల్లలు పెండ్లిపందలు స్త్రీలు నాలుగు వందలు-కాని, యిట్టిప్రయోగము లిందు లేవు పదికి లోపల నుండు సంఖ్యలు పూర్వము నిట్లు విశేషణములు కావు బ్రాహ్మణు లెనిమిది, స్త్రీలు నాలుగు, అనునవి యెందునులేవు.

సూ—అంత-ఇంత-ఎంత-కొంత-పరిమాణ కాలార్థకములు ౨౧

ఇవి విశేషణధర్మము గలవయ్యు విశేష్యసూచకము లగుచు సందర్భోచితముగాఁ గర్త లగుచున్నవి.

ఉదా—అంతయున్నది. ఇంతచాలును-ఎంత కలదు? కొంతపోయెను

పరిమా- నీయోగవిభవ మింత యం తని పొగడ నే నెంత

దాన?-కొంతద వ్వరిగి చూచెన. కాలా-వాసు దేవుఁడు వచ్చునంతకు-

కుంతి యింతకుం బదుగయి-ఎంతకుఁ గాచి యుండెదను?-నిరీక్షించినంతఁ

గొంతకు వచ్చెను' భార

సూ—ఇంత-ఇన్ని-ఇందఱు-సర్వార్థకంబులు నగును. ౨౨

ఉదా— ఇంత నిక్కువం బెబ్బంగిన్-ఈచెప్పిన దంతయు -కళా-

ఇన్నియు నిచ్చితిని-అపు డిందఱు నున్నారు అనుచోట్ల సము

చ్చయసంయోగమున సర్వార్థకత్వము

సూ—అంత-ఇంత-క్రమముగా అది ఇది యర్థములను జెప్పును ౨౩

ఉదా— అంతకంటె నెగ్గు కాంతాదులతోడి పొందు-ఇంతకంటెఁ బెం

పెయ్యది? భార-

సూ—ఎంతకు, ఉన్-ఏని-ఓ-చేరినపుడు మిక్కిలి యనునర్థము వచ్చున

ఉదా— అంతిపురముచుట్టుటికం బెంతయుఁ గీడు-నీ కెం తేనియాప్తుఁడు-

ఎంతో సంతోషము నొందెను.' భార-

అంత-ఇంత-ల కింకను విశేషార్థములు కలవు- పై మూఁడింటికి

బహువచనరూపములు గనవచ్చును.

ఉదా—అంతలు చేసి పోనడిచి-ఇంతలేపెదొర లీధై న్యంబు-ఎంత లాప

దలయ్యెను-భార-కొంత లనెడిప్రయోగము కనఁబడ లేదు

సూ—అన్ని-ఇన్ని-ఎన్ని-కొన్ని-శబ్దములు సంఖ్యాద్యర్థకములు అమ

హాదర్థకములు నిత్యబహువచనాంతములు. ౨౪

అంత - మొదలగు శబ్దముల కివి బహువచనాదేశము లయిన

రూపములని ఏకవచనములని శబ్దరత్నాకరము చెప్పుచున్నది

కాని యది సరికాదు అంత-ఇంత అన్ని-ఇన్ని-ఇవి సర్వార్థమున సరి. మచున్నను తక్కినయర్థములందు వానికిని వీనికిని సంబంధము లేదు అవి యన్నియు విశేషముగా కాలార్థమును జెప్పును ఇవి యన్నియు సంఖ్యార్థమును జెప్పును. ఇది మిక్కిలి విలక్షమైన యర్థభేదము పై వానికి అంతలు-ఇంతలు-ఎంతలు-అని బహువచనరూపములు గనంబడు చుండఁగా నివి వానికి మరల బహువచనాదేశరూపము లనుట యు సమంజసము గాదు. ఏకవచనములే యై వానికి బహ్వర్థమును జెప్పు చున్న వని తలంత మన్న, ఏకవచనమునందే యర్థభేదముతో నొక శబ్దమునకు రెండురూపము లున్నవనుట యుక్తము గాదు ఇంకనో అన్ని-మొదలగువానికి అందఱు-మొదలగువానికి సంబంధ మున్న మాట నిజము అర్థవిశేషములతో నుదాహరణములు —

అన్ని=అంత సంఖ్యగలవి అన్నియున్=అవియెల్ల ఇన్ని=ఇం త సంఖ్యకలవి- ఇన్నియున్=ఇవియెల్ల ఎన్ని=ఎంతసంఖ్యకలవి అవి యెన్ని ? కొన్ని=కొంత సంఖ్యకలవి

వీని కన్నిటికిని క్రియ బహువచనమునఁ బ్రయోగింప బడుటయు విని బహువచనాంతత్వమును విశదపఱచుచున్నది

ఉదా—అన్ని యున్నవి ఇన్ని లేవు ఎన్ని వచ్చినవి కొన్ని పోయినవి ఇత్యాదులు కావున నివి నిత్యబహువచనాంతము లనుట యుక్తము కొన్నిమండలములలో ఎన్నిమంది ఇన్నిమంది యనువాడుకయుఁ గలదు.

సూ—అందఱు - ఇందఱు - ఎందఱు - కొందఱు శబ్దములు, అన్ని మొదలగువాని మహతీమహదర్థకరూపములు నిత్యబహువచ నాంతములు. ౨౬

ఉదా—అందఱు=అంత సంఖ్య కలవారు, అందఱున్ = వారెల్లరు, ఇందఱు=ఇంత సంఖ్యకలవారు, ఇందఱున్=వీరెల్లరు, ఎందఱు=

ఎంతసంఖ్యకలవారు- ఎంతమంది? కొందఱు=కొంత సంఖ్యకల వారు.

సర్వనామముల వాడుక.

సూ—సర్వనామములకు సంబోధనప్రథమావిభక్తి తప్పఁ దక్కిన విభక్తులు నామవాచకములకుంబోలె యథాప్రయోగముగా నుండును.

ఉదా—వారు-వీరు-నిన్నున్ - నాచేతన్-ఎవరికొఱకున్ - దానివలనన్-అంతకంటెన్-అందఱికిన్-అన్నిటియందు.

ఇతరశబ్దములతోఁ జేరియున్నపుడు, వాఁడు- అది- శబ్దములకు మాత్రము సంబోధనప్రథమావిభక్తియు వచ్చును

ఉదా—ఓచిన్నవాఁడా ఓచిన్నదానా? ఇత్యాదులు

సూ—పురుషసర్వనామములును నిర్దేశక ప్రథమపురుషసర్వనామములఁగొన్నియు-కర్తకర్మలును తక్కిన వన్నియు, కర్తృకర్మవిశేషణములు నగును 28

నీవు-నేను-తాను- వాఁడు- ఆమె- వీఁడు -ఈమె- ఎవఁడు- ఎవతె-ఏది-అది-ఇది-ఈశబ్దములు వాక్యములందు కర్తలు కర్మలు మాత్రమగును. విశేషణములు కావు వాఁడు- అది- శబ్దములు మాత్రము విశేషణపదములతోఁ జేరి విశేషణము లగును

ఉదా—పెద్దవాఁడు-పెద్దది-ఇత్యాదులు

తక్కిన వనఁగా ఒక్కఁడు-ఒక్కతె-రెండు-ఇద్దఱు-అంత-అన్ని-అందఱు - మొద లయినవి విశేషణములు గూడ నగును

ఉదా—నీ వొక్కఁడవు- ఒక్కవనము- రెండునదులు- ఇద్దఱురాజులు-ఇన్ని మాటలు- అంతపని- మొద—

సూ—ఆ-ఈ-ఏ- విశేషణములు నగుచున్నవి.

ఉదా—ఆమాట-ఈబాలుఁడు-ఏకథలు-మొద—

ఇది సర్వనామవాచకప్రకరణము.

విశేషణప్రకరణము

నామవాచకముయొక్క గుణమును దెలుపునది విశేషణ మని మున్ను లక్షణము చెప్పఁబడినది కాని నామవాచకములకే కాదు క్రియలకును విశేషణములు గలవనియు విశేషణము గుణములనే కాక ద్రవ్యములను క్రియలను (వ్యాపారములను) కూడఁ జెప్పుననియు నీప్రకరణమునఁ దెలియును

సూ—విశేష్యము భేద్యము విశేషణము భేదకము. ౧

విశేష్య మనఁగా నామవాచకము. గుణాదులచే భేదింపఁదగినది విశేష్యము గుణాదులను భేదించునది విశేషణము.

నామవాచకప్రకరణమునఁ జెప్పఁబడిన గుణవాచకములు, తెలుపు-శౌర్యము-తెలివి-మొదలగు గుణములను జెప్పును. ఇందు చెప్పఁబోవు గుణవాచకములు- తెల్లని-బల్లిదుఁడు-ప్రాజ్ఞుఁడు-అనుచు విశేష్యముల గు ములను విశదీకరించును.

నామవాచకములును కొన్ని సర్వనామవాచకములును గొన్ని యెడల విశేషణములుగూడ నగు ననుటకు కొన్ని యుదాహరణములు వెనుకటిప్రకరణములందు కలవు ఇం దెక్కువగా విశేషణధర్మముకలవి యుండును. అక్కడక్కడ విశేష్యధర్మము గలవియు నుండవచ్చును.

సూ—విశేషణము లాఱువిధములు

గుణాదివాచకములు ద్రవ్యావాచకములు, క్రియావాచకములు సంఖ్యావాచకములు క్రియాజన్యములు క్రియావిశేషణములు- అని

ఇఁదు, జాతిసంజ్ఞావాచకవిశేషణములు చేరవు బ్రాహ్మణ మంత్రి యనుచో బ్రాహ్మణపదము మంత్రియొక్కజాతిని దెలుపుచు జాతివాచకవిశేషణ మయినది 'గంగానది యనుచో గంగాపదము

నదియొక్క పేరు చెప్పుచు సంజ్ఞావాచకవిశేషణమైనది తక్కిన వన్ని యు గుణద్రవ్యాదివాచకములలోఁ జేరును మఱియు గుణాభావమును జెప్పునది గుణవాచకములలోను ద్రవ్యాభావమును జెప్పునది ద్రవ్యావాచకములలోను జేరి విశేష్యములనుబట్టి లింగవచనాదులయెడ మార్పు చెందును. ఇందుకుఁ గొన్ని యుదాహరణములు

బుద్ధిహీనుఁడు-బుద్ధిహీన-బుద్ధిహీనము-మొదలయినవి గుణవాచక విశేషణములలోఁ జేరును. నిర్ధనుడు-నిర్ధన-నిర్ధనము మొదలయి నవి ద్రవ్యవాచకములలో జేరును గుణాది యన్నచోట ఆదిపద ముచే-స్వభావము-అవస్థ-శక్తి-సామ్యము-మొదలైనవి గ్రహింపనగును

సూ—విశేషణముల లింగవిభక్తివచనములు విశేష్యములనుబట్టి మాఱును. 5

కొన్ని అమహదర్థకవిశేష్యములు బహువచనమం దున్నను వానివిశేణము లేకవచనమం దుండవచ్చును. ఈయంశములు కారక ప్రకరణమునఁ దెలియఁగలవు ఇట్లు మాఱునట్టివానికి విశేష్యనిఘ్నము లని పేరు- అనగా లింగాదులయెడ విశేష్యములకు లోబఁడియుండు నవి యని యర్థము ఈసూత్రము తత్సమశబ్దముల కెక్కువగాను అచ్ఛికములకుఁ దక్కువగాను వర్తించును

ఉదా—గుణాదివాచక విశేషణములు తత్సమములు

మ	మతి	అమ
సుందరుఁడు	సుందరి	సుందరము
ప్రియుఁడు	ప్రియ	ప్రియము

మహతీవిశేషణములకు ఆలుశబ్దముచేరుట కలదు ప్రియురాలు

తత్సమములు-సమాసములు-అమహద్విశేషణములు.

సితపద్మము	మధురవచనము	శీతమారుతము
కఠినహృదయము	నీలోత్పలము	దివ్యమందిరము

పై కర్మధారయసమాసములలోని మొదటిపదము లన్నియు విశేషణములు మఱియు నీక్రింది సమస్తపదములు వ్యస్తపదములు విశేషణములే యగును.

మహానుభావుఁడు	దయాళువు	సిద్ధసంకల్పుఁడు	సంతుష్టము
సత్త్వవర్తనుఁడు	భయశీలుఁడు	భీరువు	కాతరుఁడు

ఈక్రిందివి అభావవిశిష్టవాచకవిశేషణములు.

నిర్గుణుఁడు	ఉస్థిరుఁడు	మందబుద్ధి	అప్రాజ్ఞుఁడు
విరక్తము	అసత్యము	అభయము	నిర్మోహము-మొ

ఆచ్ఛికములు-ఏకపదములు

అందగాఁడు	అందకత్తె	నేర్పరి	నేర్పుకత్తె
బల్లిదుఁడు	బల్లిదురాలు	వన్నెలాఁడు	వన్నెలాఁడి మొ-

ఆచ్ఛికములు-సమాసపదములు.

తెల్లతామర	పిఱికిబంటు	ఎల్లప్రాయము	పెద్దయిల్లు
తియ్యనిమాట	వట్టిమాట	చిన్నవాఁడు	చిఱునవ్వు

పై సమాసములలోని మొదటిశబ్దము లెల్ల విశేషణములు వాఁడి- వేఁడి- చలి- తీపి- మున్నగువిశేష్యములును సమాసములయందు విశేషణము లగును ఉదా— వాఁడికత్తి-వేఁడినీళ్లు-చలిగాలి-తీపిమాట-వేఁడివెలుఁగు-చలివెలుఁగు మొదలయినవి మఱియు పోటరి-ఒయారి-కల్లరీఁడు-మొదలగునవియు, వెరవిఁడి-వీఱిఁడి-సిగ్గిఁడి-మున్నగు గుణాభావబోధకములును గుణవాచక విశేషణములే యగును కాని, తియ్య-తియ్యని-తెల్ల-తెల్లని-వట్టి-మొదలయిన యనేక విశేషణములకు స్వాతంత్ర్యప్రయోగము లేదు. వీనికే కాదు, కొన్ని కృత్తద్ధితాంతములకును బల్లిదాదులు కొన్నిటికిని దప్పఁ దక్కిన యాచ్ఛికవిశేషణములలో సహజములైన పెక్కింటికి స్వాతంత్ర్యప్రయోగము లేదనియే చెప్పవచ్చును. ఈవిషయము వాడుకనుబట్టియుఁ బ్రయోగములనుబట్టియుఁ దెలి

యనగును. ఇందుకుఁ గొన్ని—శక్తిస్వభావాదులను నిర్దేశించునవియు, లేక సూచించునవియునగు-అట్టి-ఇట్టి-ఎట్టి-శబ్దములును, పోలిక యర్థము గల-వంటి-బోఁటి-శబ్దములును సర్వదా విశేష్యముల నంటి యుండును ఇందు బోటి శబ్దమునకు విభక్తిగనవచ్చును గాని తక్కినవానికిఁ గన రాదు వానికి విభక్తి వివక్షించునపుడు వాఁడు-అది-శబ్దములు చేరును.

ఉదా—అట్టిశూరుఁడు ఇట్టిదాత-ఎట్టినరుఁడు - అట్టివాఁడు - అట్టిఁడు- ఇట్టిది-ఎట్టిదానికి ఇత్యాదు లూహ్యాములు

కమలజునట్టిండు-ఇట్టిఁడగుట-ఎట్టిఁడు నాని జేసుఁడు- అని ప్రయోగ ములు వంటి-బోఁటి-శబ్దము లింకొకపదము తుదఁ జేరియే ప్రయోగిం పఁబడును ఉదా—అటువంటిపనులు- ఇటువంటిధీరుడు- నీబోఁటియో గ్యుఁడు-మీబోంట్లకు-రామునిబోఁటిమహావీరుడు ఇత్యాదులు

అట్టి శబ్దము తఱచుగా క్రియాజన్యవిశేషణముతోనుండును ఉదా—వచ్చినట్టి- చేయుచున్నట్టి- ఇత్యాదులు ఇట్లే గుణాదివాచక విశేషణములను బరిశీలించునది.

ద్రవ్యవాచకవిశేషణములు.

సూ—విశేష్యములకు సంబంధించినద్రవ్యములను జెప్పునవి ద్రవ్యవా చకములు ౮

ద్రవ్య మనఁగాఁ బదార్థము నామవాచకప్రకరణమునఁ జెప్ప బడిన ద్రవ్యవాచకములు కేవలము వెండి-రాగి-మంచు-రాయి-మొద లగు పదార్థములను మాత్రమే చెప్పునవి అవి విశేష్యములు. ఇందు చెప్పబోవునవి ధనవంతుడు- కనకమయము- అనుచు, విశేష్యములకుఁ జెందియుండుద్రవ్యములను దెల్పునవియై ద్రవ్యవాచకవిశేషణము లగు చున్నవి ఇట్లే ముక్కంటి-తమ్మికంటి-నెలతాల్పు-మొదలగు సమాస పదములును వ్యుత్పత్తిని ట్టి ద్రవ్యవాచకవిశేషణము లగును

ఉదా—తత్సమములు

మహా	మ-తి-	అమ
ధనవంతుఁడు	ధనికురాలు	శ్రీమంతము
ఆయుధపాణి	అరుణచేల	పుష్పితశాఖము

పైనుదాహరించిన సమస్తపదములు వ్యస్తపదములును ద్రవ్య వాచకవిశేషణము లగును

శిలావిగ్రహము-పూములికి-మంచుకొండ-రాతిబొమ్మ-కందదుంప కఱ్ఱపెట్టె-పట్టుబట్ట-వెండిపళ్లెము-మొదలైన సమాసములలోని మొదటిపదము లన్నియు విశేష్యములయ్యు నిందు విశేషణధర్మము నాశ్రయించినవి మఱియు, కాణుఁడు-గుడ్డి-చీఁకు మూఁకుడు-మూఁగ పంగువు-కుంటి ఖంజుఁడు-విగ్రుఁడు విగతనాసిక-ముక్కిఁడి బధిరుఁడు-చెవిటి లేవడి-లేబరము-మొదలయిన యభావశిష్టవాచకములును విశేషణము లగును. దీర్ఘసమాసములయందు గుణవాచకములు ద్రవ్యవాచములును గలిసి యుండును ఒకప్పుడు జాతిసంజ్ఞావాచకములును గలియును. వానిని బైలక్షణములనుబట్టి గ్రహింపఁదగును

ఉదా—మహోన్నతదివ్యహార్మ్యప్రాసాదరమ్య మగుపురము

ఇందు మొదటిమూఁడుపదములు గుణవాచకములు హార్మ్యప్రాసాదములకు విశేషణములు. హార్మ్యప్రాసాదరమ్యము ద్రవ్యవాచకము. పురమునకు విశేషణము ఇక్లేతక్కినవి యూహించునది

క్రియావాచకవిశేషణములు

సూ—విశేష్యములకు సంబంధించినక్రియలను జెప్పునవి క్రయావాచకములు. ౫

క్రియ యనఁగా వ్యాపారము ఈక్రియావాచకవిశేషణములు విశేష్యములనుబట్టి లింగవిభక్తివచనములమార్పు చెందును ఉదా —

కృతజ్ఞుడు పారకుఁడు క్షేమంకరము పాపఘ్న

అచ్చతెలుఁగునఁ గూడ, కృదంతములైన పదము లన్నియు క్రియావాచకములే యగును కాని అవి చాలావఱకు విశేష్యము లుగాఁ బ్రయోగింపబడుచున్నవి. అందు కొన్ని పదములు సమాస ములయందు విశేషణము లగుట కలదు కాని కృత్ప్రత్యయములు భావకర్తృకర్మాద్యర్థముల వచ్చుటంజేసి వానిలో నేవి కర్తర్థకములో యవిమాత్రమే క్రియావాచక విశేషణము లగు నని తెలియునది మఱియు నీకర్తర్థకపదములు సమాసములందు మాత్రమే యిట్టివిశే షణము లగు ననియు, ప్రత్యేకముగా నున్నచో విశేష్యము లగు ననియు గ్రహించునది. విశేషణత్వసిద్ధికై యర్థములు గూడ వ్రాయఁ బడుచున్నవి.

ఉదా— దేశక్రియావాచక విశేషణములు

చూపుడుఁవ్రేలు=చూపించునట్టివ్రేలు

పంటకాఁపు—పండించునట్టికాఁపు

పంటభూమి=పండునట్టిభూమి

కాపుమామిడి=కాచునట్టి మామిడి

వంటబ్రాహ్మణుఁడు=వండునట్టి విప్రుఁడు

పూతకొమ్మ—పూచునట్టికొమ్మ

పై సమాసములలోని మొదటిపదములు విశేష్యముల వ్యాపార ములను దెల్పుచుఁ గ్రియావచక విశేషణము లగుచున్నవి ఈక్రింది సమాసములలోని మొదటిపదములు తాము సమసించువిశేష్యముల వ్యాపారములను దెల్పక యితరవిశేష్యములవ్యాపారములను జెప్పుచు న్నను, సమాసములందు క్రియావాచకములై విశేషణములే యగు

ఉదా— పెంపుడుకూఁతురు=అన్యులు పెంచుకొన్నపిల్ల

దాఁపుడుధనము=ఇతరులు దాఁచినసొమ్ము

వేఁపుడుకూర=వంటకత్తె వేఁచినకూర

నేఁకబట్ట=సాలీఁడు నేసినబట్ట
దిగుడుబావి=జనులు దిగునట్టిబావి

సంఖ్యావాచకవిశేషణములు.

ఇందు సంఖ్యార్థకములును సంఖ్యేయార్థకములును విశేషణములు గూడ నగు ననుటకు సర్వనామప్రకరణమునఁ గొన్ని యుదాహరణము లీయఁబడినవి. ఇందు పూరణార్థకములు మాత్రమే చెప్పఁబడును. ఇవి యెల్లయెడల విశేషణములే యగును అందు తత్సమపూరణార్థకములు విశేష్యములనుబట్టి లింగవిభక్తివచనములను బొందును

	మ	మ-తి	అను
ఉదా—ద్వితీయుఁడు		ద్వితీయ	ద్వితీయము
తృతీయుఁడు		తృతీయ	తృతీయము మొ—

చతుర్థాదిశబ్దములు మహత్యర్థమందును తిథులు విభక్తులు సర్థమగునపుడును, ఈ కారాంతములగును తెలుఁగున, హ్రస్వము వచ్చును

ఉదా—చతుర్థి కన్య పంచమి తిథి సప్తమి విభక్తి-మొ—

సూ—'అవ తోఁ జేరినయంకెలు విశేషణములై విశేష్యముల నంటియుండును ౬

ఉదా—రెండవవాఁడు-మూఁడవయిల్లు - వందకు అవ చేరదు

సంస్కృతమునందు ఏకశబ్దమునకు ప్రథమశబ్దమువలెనే తెలుఁగునందు ఒక్కశబ్దమునకు 'మొదటి శబ్దము పూరణార్థకరూపము ఒకటవయిల్లనుటకు మొదటి యిల్లని వాడుదురు కాని యిప్పుడు ఒకటి శబ్దమునకు 'అవ చేరిన ప్రయోగములు వాడుకలోనికి వచ్చినవి ఒకటవతరగతి ఒకటవపారము. ఒకటవరకము మొద— కాని ఒక్కమీఁదనే అవ చేరిన డెబ్బదియొక్కవ- ఇరువదియొక్కవ- మొదలగు నేఁటివారి ప్రయోగములు సాధువులు గావు

భారతాది ప్రాచీనగ్రంథములందు పదుమూఁడవయేఁ డనునర్థమందు, పదుమూఁ డగునేఁ డని అగుధాతువుయొక్క తద్ధర్మార్థక క్రియాజన్యవిశేషణము కనవచ్చును అది క్రమముగా-అవు-అవ-ఓ-అనురీతిని మాఱిసది.

ఉదా—మూఁ డగుజాము - మూఁడవుజాము - మూఁడవజాము - మూఁడోజాము (ప-సూ-౨)

క్రియాజన్యవిశేషణములు

సూ—ధాతువులవలనఁ బుట్టినవి ధాతుజవిశేషణములు ౭

వీనినే క్రియాజన్య విశేషణము లందురు వీని రూపనిష్పత్తి క్రియాప్రకరణమునఁ గనవచ్చును ఇవి భూతార్థకాదిభేదమున నాలుగు విధములు వీనికి వ్యస్తప్రయోగముగాని విభక్తులు గాని కలుగవు

ఉదా—భూ-క్రి-వి-వచ్చిన రాముఁడు-ఇచ్చినగోవు-చేయనిపని—
వర్త-క్రి-వి-చేయుచున్నపని-చెప్పుచున్నమాట—
భవి-క్రి-వి-పెట్టఁగలపాదు-కొనఁగలగేదె—
తద్ధ-క్రి-వి-కోరువరము-రోరెడువరము-కోరెడివరము-మొ—

వీనికిని విభక్తి వివక్షించునపుడు - వాఁడు-అది-శబ్దము లనుప్రయుక్తము లగును ఉదా—వచ్చినవాఁడు-వచ్చినది-చేసినదానిని-మొ-

మఱియు వీనికి అట్టి యనుపదము వైకల్పికముగఁ జేరును చేసినట్టిపని-వచ్చుచున్నట్టి బాలుఁడు-వచ్చునట్టి బాలుఁడు

క్రియావిశేషణములు

సూ—క్రియాపదములధర్మములను దెలుపునవి క్రియావిశేషణములు ౮

క్రియల కనుప్రయుక్తములై వానియర్థములను విశదీకరించెడి నామ సర్వనామ విశేషణావ్యయములు క్రియావిశేషణము లనఁబడును-

అవి స్వతంత్రముగాను కాన్-ఉను-ఏని-' మొదలగువానితోఁ గల
సియు నుండవచ్చును—

ఉదా—యిందు వచ్చెను-వెనుక వెళ్లెను-వడిగాఁ బోయెను-ఎంతేని సత్క
రించెను - పెద్దయు మెచ్చెను-చాలా సంతోషించెను - పాడుచు
నేగెను-ఈయ కొంటెను-ఎంతో చింతించె-దిగ్గన లేచె-చయ్యనఁ
దెచ్చెను-తెలివిగా నున్నది- మొద—

సూ—క్రియావిశేషణ మగునపుడు 'చక్క' శబ్దమునకు నకారము నిత్య
ముగా నాగమ మగును— 2

ఉదా—చక్కఁజేసెను- చక్కఁగా నున్నది—చక్కఁబడెను

ఇది విశేషణప్రకరణము.

అవ్యయ ప్రకరణము

లింగవిభక్తివచనశూన్య మవ్యయ మని లక్షణము

సూ—సాంస్కృతి కాంధ్రభేదమున నవ్యయము రెండు తెలుఁగులు

సంస్కృతమునుండి యథోక్తముగా నిందు చేరినవి సాంస్కృతిక ములు అవి —

స్వస్తి-సదా-అథవా-వృథా-సర్వదా-చిరము-సాయము-మృషా-మిథ్య-అతి-ప్రతి-మొద ఇందు గొన్ని విశేష్యవిశేషణధర్మము లయ్యుఁ గనవచ్చును. ఇందుకుఁ గొన్ని —

స్వస్తి జగత్త్రయీభువనశాసనకర్తకు' భాగ.
వృథా శపియింతురె? మను
నీప్రతి లే రీభువనత్రయంబున ' (సాటి) ఉ హరి
వీరుఁ డిల లేఁడు ప్రతి రఘువీరుఁ డొకఁడు- ' విజ-
నీప్రతిగ నర్చన చేసెద-' (బదులుగా) జై మి-
ఈపుస్తకముప్రతి నావద్ద నున్నది- ' (నకలు)

చిర మయ్యె-సాయ మైనది ఇహాముచెమును-ప్రతిది-ప్రతి వాఁడు-ప్రతియిల్లు- మొదలైన వ్యాహ్యాములు—

సూ— స్వరాదులును, ప్ర పరా ద్యుపసర్గలును నిపాతములును శబ్దాంత రంబులం గలసి యిందు చేరును ౨

ఉదా—స్వర్లోకము-దివాస్వాపము- ప్రాత కాలము- పునర్జన్మము-అలంకారము - సద్యోగర్భము - అంత పురము - నమస్కారము - ప్రదేశము - ఉపకారము - మొ ద—

ప్రత్యేకప్రయోగార్హత లేమింజేసి యీస్వరాదులయవ్యయత్వము తెలుఁగున గణనీయము కాదు

సూ—ఉపసర్గవశమున ధాతువు లనేకార్థకము లగును. 3

ప్ర- పరా-దులసంబంధమున ధాతువులయర్థములు బహువిధముల మాఱును.

ఈప్రయోగముల యర్థవిశేషము లరయునది.

'హృ' ధాతురూపములివి

ప్రహారము.	ఉపహారము.	విహారము.
ఆహారము	అపహారము	నిరాహారము
సంహారము	సమాహారము	పరిహారము.

ఇతరధాతురూపములు కొన్ని :—

పరాజయము	పరాభవము	పరాక్రమము.
అనుమానము	అవమానము	అపవాదము.
ఆహ్లాదము.	ఆదేశము	ఆహ్వానము
సంభవించు.	సందేహించు	సంతోషించు

సూ—ఆంధ్రావ్యయములు ప్రతిపదోక్తములు లాక్షణికములు నని రెండువిధములు ౪

అందు, ప్రతిపదోక్తములు —

౧ అచ్చులు కొన్ని శబ్దాంతరములతోఁ జేరియు, చేరకయు, అర్థవిశేషములఁ దెల్పును

ఉదా—అతఁడు రాముఁడా ? రాముఁడ.

ఆఁ -రాముఁడే ? ఊఁ-రాముఁడే ఏమిటీ వచ్చునో రాఁడో అనుకొన్నాను వచ్చాఁడే నేను చెప్పలేదూ ? ఔ. సరే.

ఇత్యాదులలోనిస్వరముల యర్థవిశేషము లూహించునది

౨ నామ సర్వనామ క్రియ లనేకములు వాడుకలో సహజార్థములను విడిచి యితరార్థములందు స్థిరపడినవి—

ఉదా—అన్నా అమ్మమ్మా అయ్యో అబ్బే అబ్బో ఆయలే
ఔరా - ఆహా అక్కటా బోరన-కాఁబోలు-కాఁబట్టి-అరే-
ఇక-ఏని-ఏసి-ఇంచుక-వెంటన్-ఏల- ఇట్టిప్రతిపదోక్తావ్యయము
లసంఖ్యాకములు —

సూ—భిన్నార్థములైన యవ్యయములు రెండుకలిసి విశేషార్థమిచ్చును
ఉదా—ఎంతేని తెచ్చెను ఇంతేనా? మొద—
వినిపించిన నింతేనా? యని యందఱు-శుక-

సూ—కాని కానీ, విశేషార్థకములు నగును.
ఇవి కానిమ్ము రూపాంతరములు
ఉదా—నీవుగాని వాఁడుగాని రండు కానీ అందఱును రండు
ననుఁగానీ శంభుఁగానీ చూ ప్ర. సూ 3

సూ—చాలా-కూడా-నిపాతములు
ఇవి చాలు-కూడు-ధాతువుల తుమున్నర్థకావ్యయము లైన
చాలన్-కూడన్-అనువానిలోని తుది నకారమునకు లోపమును దాని
వెనుకటియచ్చునకు దీర్ఘమును వచ్చుటచేఁ గలిగిన రూపములు. ఇవి
కళలై నిపాతములై ప్రతిపదోక్తములలో జేరినవి ఇవి, చాలన్-
కూడన్-అనువాని యర్థమును విశేషార్థమునుగూడఁ దెల్పును చాలా
అధికార్థకము కూడా సముచ్చయార్థకము
ఉదా—చాలా చెప్పితిని వానినికూడా రానీ
అచ్చు పర మగునపుడు వీనిపై ను చేరుటయుఁ గలదు
ఉదా—కూడా + ను + ఉండుదము=కూడా నుండుదము చాలా.
ను+ఏ- చాలానే యిచ్చెను ప్ర-సూ-4

సూ—సేనా- తలా- సెబాసు- కావ్యవ్యవహారసిద్ధములు.
ఉదా—సేనామాటలు- తలా- యొకటి- ప్ర- సూ- 2.

సెబాసు ఆశ్చర్య ప్రశంసార్థకము రూపాంతరము శేబాసు

సెబాసుర యోరిజయంత ఉ-రా- మెచ్చించెదవే సఘను

నిన్ను సేబా సందున్ ' హరవి—

సూ— మా జే సుప్రసిద్ధనిపాతములు

ఇందు మొదటిది మహాచ్ఛబ్దమునపభ్రంశరూపము ఒకీ-
మిక్కిలి-గొప్ప-యనునర్థముల స్థిరపడినది ఇందుకు ప్రయోగములు

మామ యిచ్చెను మా యని మహి నతింప ' నైష

మనమున మెచ్చునాయకుడ మానెఱజాణవు హం.

ఇట్టి ప్రయోగము లింకను గలవు మామ్మ (కంద్రీతవి-తల్లి కంటె గొప్పది) యనుచో గొప్పయనెడియర్థము గోచరించును
మిక్కిలి యర్థమున మా బాగు- మామంచివాడు

రెండవది జయశబ్దవికృతరూపము లలో నొకటి ఇది గ్రామ్యమే
డిశ మగును జేజే- తక్కిన రూపాంతరములు జా జై-

దీని కాశీర్వాదనమస్కారము లర్థము ఇందుకు ప్రయోగములు

చేదోయి మోడ్చి జే యనుచు సమ్మత్కృతు లలర శేష-
జేజే యని జగ మెంచగ ఉ-రా జా పరమేశ్వరా యనుచు జంతు
వులన్నియు బోయె మాయమై వరాహ-రావుగారికి జై-వాఘుక

సూ—ఇంకన్- దాకన్ - అనువాని తుది సకారమునకు లోపమును
దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును వైకల్పికము ౧౦

ఉదా—ఇంకన్- ఇంకా దాకన్- దాకా వీనిమీద న వర్ణము
చేయుటయు గలదు

ఉదా—ఇంకానా- అందాకానా- ప్ర- సూ- ౬

సూ—మాచిసన్- అయిసన్- మొదలగు చేదర్థకావ్యయములతుది

నకారమునకు లోపమును దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును
వైకల్పికము. ౧౧

ఉదా—చూచినన్- చూచినా- అయినన్- అయినా- చేసినన్-చేసినా-
చెప్పినన్- చెప్పినా- మొద- ప్ర- సూ- ౬

సూ—కొన్ని నామసర్వనామములమీఁది సముచ్చయమునకు లోప
మును పూర్వస్వరంబునకు దీర్ఘంబును గనవచ్చు ౧౨

ఉదా—చల్లయున్=చల్లా, వెన్నయున్=వెన్నా ఏమియున్=ఏమీ,
అంతయున్=అంతా, ఇట్లే ఇంతా మొద—ప్ర. సూ. ౭

సూ—సమానధాతువునుండి పుట్టినవ్యతిరేకార్థకముగాని వ్యతిరేక
భూతార్థక క్రియాజన్య విశేషణముగాని వ్యతిరేకభావార్థకము
గాని పర మగుచో, క్త్వార్థకముమీఁది సముచ్చయమునకు లోప
మును దత్పూర్వస్వరమునకు దీర్ఘమును వైకల్పికము ౧౩

ఉదా—కూడియున్+కూడని=కూడీకూడని—ఇట్లు వినీవినమి-నమ్మీ
నమ్మక- ప్ర. సూ. ౭

సూ—కూర్చి మొదలయినవి విభక్తిప్రతిరూపకావ్యయములు ౧౪
విభక్తులవలె నుండి వానియర్థ మిచ్చునవి యని యర్థము
కూర్చి-గుఱిచి-గుఱించి-ద్వితీయావిభక్తి ప్రతిరూపకములు మెయిన్-
మైన్-చేసి-తృతీయావిభక్తి ప్రతిరూపకములు. కోసము -కోసరము-
పొంటెన్-చతుర్థీవిభక్తి ప్రతిరూపకములు-ఉండి-ఉంచి-పట్టి-పంచమీ
విభక్తి ప్రతిరూపకములు

సూ—అంద్వాదులు విభక్త్యంత ప్రతిరూపకావ్యయములు. ౧౫
అనఁగా, డు-ము-వు-లు మొదలగు సప్తవిభక్తులతోఁ గూడిన
విశేష్యాదులవలె నుండునట్టి వని యర్థము. ఈక్రింద నుదాహరింపఁబడు
వానితుదను విభక్తిప్రత్యయములవంటి వర్ణములు కనఁబడును గాని

యవి విభక్తులు గావనియు, అవ్యయముల స్వరూపములే యట్లుండు ననియు గ్రహించునది. ఇట్టివి సంస్కృతమునందును గలవు పోలిక తెలియుటకై సంస్కృతావ్యయ మొకటి-

చిరమ్-చిరేణ- చిరాయ-చిరాత్ - చిరస్య- అనునవి, రామమ్- రామేణ- రామాయ- రామాత్ - రామస్య అనువిభక్త్యంత నామ రూపములవలెఁ గనవచ్చుచున్నవి కాని చిరమ్ మొదలైనవి యవ్యయములే వానిలోఁ గొన్నిరూపములకు విభక్తులయర్థము గోచరించుటయుఁ గలదు అయినను, అవి యవ్యయములె కావుననే వానిని విభక్త్యంతప్రతిరూపకములని సంస్కృతవ్యాకరణకర్తలు నిర్ణయించిరి అట్లే తెలుఁగునఁ గూడ విభక్త్యంతప్రతిరూపకములు గల వనుటకై యింత వ్రాయవలసి వచ్చినది

అర్థభేదము గలవాని కయ్యాయర్థములను గూడ నెదురుగా వ్రాయుచు నట్టి యవ్యయములను ముందుగా నుదాహరించి పిదప వాని యవ్యయత్వము నిరూపించెదను

౧ * అందు=అచ్చోటను అందుండి=ఆ చోటినుండి

ఇందు=ఇచ్చోటను- ఇచ్చోటికి ఇందుండి=ఈచోటినుండి

ఎందు=ఎచ్చోటను- ఎచ్చోటికి ఎందుండి=ఏచోటినుండి

అందునుగూర్చి=దానినిగూర్చి ఎందునుగూర్చి=దేనినిగూర్చి

ఇందునుగూర్చి=దీనినిగూర్చి అందుచేన్=అందువలనన్=ఆకారణమున

ఇందుచేన్, ఇందువలనన్=ఈ కారణమున

ఎందుచేన్=ఎందువలనన్=ఏకారణమున

అందుకున్ / అందుకోసము } =దానికోసము, అందులోన్=దానియందు

* కళలైన యీ అందు పిదప సప్తమీవిభక్తియొక్క రూపాంతరమైనది

ఇందుకున్ } =దీనికోసము, ఇందులోన్=దీనియందు
ఇందుకోసము

ఎందుకున్ } =దేనికోసము, ఎందులోన్=దేనియందు
ఎందుకోసము

అందులకున్=దానికి, ఆ చోటికి అందునకున్=దానికి

ఇందులకున్=దీనికి, ఈచోటికి ఇందునకున్=దీనికి

ఎందులకున్=దేనికి, ఏచోటికి, ఎందునకున్— దేనికి

౨. అప్పుడు=అపుడు=ఆసమయమందు (ఆ+ప్రొద్దు=అప్పుడు) అప్పటి కంటెన్. అప్పటికిన్. ఇప్పుడు- ఇపుడు=ఈసమయమందు (ఈ + ప్రొద్దు=ఇప్పుడు) ఇప్పటికంటెన్- ఇప్పటికిన్ ఎప్పుడు- ఎపుడు=ఏ సమయమునందు (ఏ+ప్రొద్దు=ఎప్పుడు) ఎప్పటికంటెన్-ఎప్పటికిన్

సమాసమునందు,'అప్పుడు యొక్క యర్థము మాఱును-అనఁగా 'ఆ' యను సర్వనామముయొక్క యర్థము వినరాదు.

ఎల్లప్పుడు=సర్వకాలములయందును, విన్నప్పుడు=విన్న సమయమునందు, అన్నప్పుడు=ప్రతిసమయమునందు.

అందులన్- ఇందులన్- ఎందులన్- అనురూపములును ఉత్తర హరివంశాదులఁ గలవు.

'నీవిందుకుఁదగు యత్నము గావింపుము జైమి—ఇందుకు రాఁ జెల్లునె' వసు—విరావంబుసలిపి తందువలన రావణుఁ డనుపేర' ఉ-రా- తెలుపుదు నిందు కోసమె రాధా—ఇందున కేమి కొఱంత' ఉ-రా— నాస్తియు ననవొల్ల రందునం గల విప్రుల్' విప్రనా— తనువెత్తినందునకు"నరసిం— 'చొక్కుచుఁజెప్పి రందులకుఁ జూచినయందుకు హంస— 'అందుపై నెక్కి యతఁడు తారాద్రి కరిగె' ఉ-రా— తా ముదయించి నందుకు నిదర్శనమాఁగద' కవిరా—

అందు- ఇందు- ఎందు- అపుడు- ఇపుడు- ఎపుడు- ఇవి యవ్యయములని చెప్పి వీనికి విశేష్యములకు వలెనే విభక్తులు వచ్చునని చెప్పవచ్చును గాని అట్లయిన వీనికి విశేష్యత్వ మెక్కువ యారోపించినట్లగును విభక్త్యంత ప్రతిరూపము లన్నచో నవ్యయత్వము స్థిరపఱచినట్లగును ఇదియే భేదము.

బాలవ్యాకరణము శబ్దరత్నాకరము గూడ అప్పు డిప్పు డెప్పుడను శబ్దములు విశేష్యములని చెప్పుచున్నవి గాని యది సరిగాదు ఇవి వాక్యములందు కర్తలుగాని కర్మలుగాని కాకపోవుటచే విశేష్యములుకావనుట స్పష్టము ఇంక నివి సర్వనామములు విశేషణములు కావనుట విదితమేకదా కావున వీనియవ్యయత్వమును గూర్చి విశేషచర్చ యుండనావశ్యకము ఇక నిట్టివే మఱికొన్ని విభక్త్యంత ప్రతిరూపకావ్యయములు.

౧ ఎల్ల-ఇది కళ. ద్రుత ప్రకృతికము కాదు.

ఎల్ల-ఎల్లరు- ప్రథమావిభక్త్యంతరూపములు. ఎల్లన్-ద్వితీ—

ఇక్లే- ఎల్లరతోను- ఎల్లకంటెన్- ఎల్లరకున్- ఎల్లయందు- మొదలయిన రూపములును గలవు ఇందు రేఫముతోఁగూడిన రూపములు మహన్మహతీవాచకములు తక్కినవి మహదాదిసామాన్యవాచకములు

చిన్నయసూరి 'ఎల్ల ద్రుతాంతంబైన యవ్యయంబు దీని కసమాసంబున విశేష్యంబునకు ముందు ప్రయోగంబులేదు'' అని సూత్రించుట పొరపాటు.

ఉదా—బాలు రెల్లరు వచ్చిరి బాలికల నెల్లరఁ జూచితిని, వా రెల్ల చదువుదురు. ఆవులెల్ల పాలిచ్చును. ఎల్లయర్థములు- ఎల్లకలుషములు పెద్దల నెల్ల నడిగితిని గ్రామముల నెల్లఁ జూచితిని- ఎల్లన్ శిష్యులఁ గొంచు వత్తునా'' భీమఖం- ఇందు, ఎల్లన్ ద్వితీయావిభక్త్యంతము వారెల్లన్- అనుచో సముచ్చయాంతము.

అనుమాదర్థమున సప్తమీరూపమునకు—

ఎఱిఁగె సకలశాస్త్రంబుల నెల్లయందు- భార- ఆది.

ఎల్లయందును దా వసియించు నెల్ల యదియుఁ దనయందు వసియించు టంద్రు భార-ఉ-ఇందలి ఎల్లయందు రూపమే 'ఎల్ల' కళ యనుటకుఁ దగిన తార్కాణము

ఎల్లవారు' రూపాంతరము 'ఎల్లరు అని కొంద అందురు కాని యది సరిగాదు ఇవి పెక్కురువంటిది పెక్కు బహ్వర్థకము.

సర్వార్థకము

౧ అట-ఇట-ఎట- ఇవి క్రమముగా అక్కడ ఇక్కడ ఎక్కడ యను నర్థము గల యవ్యయములు కళలు ప్రథమావిభక్త్యంత ప్రతిరూపకములు అటన్- ఇటన్- ఇవి సప్తమ్యర్థ మిచ్చు ద్వితీయాంత రూపములు వీనికిఁ గ్రమముగా, అటు తరువాతన్ ఇటు తరువాతన్ అనునర్థములు కలవు అటనుండి- అటకున్, ఇటనుండి- ఇటకున్ ఇటవట్టి-యను రూపములు భారతాదులఁ గలవు ఇటఁ బట్టి యని కొన్నిటఁ గలదు. శబ్దరత్నాకరము వీనిని విశేష్యము లనుట సరిగాదు

౨ ఆ-ఈ-లతోఁ గలిసి వలను శబ్దము, ఆవల-ఈవల-యై ఆప్రక్క- ఈ పక్క-యను నర్థములం దవ్యయ మైనది. ఈ రెండును కళలు- ఆవలన్-అటుపిదప-ఈవలన్=ఇటు పిదప, అను నర్థములందు 'ను చేరఁగా ద్రుతాంతము లైనవి వీనికి సమాసమందు ఇకారమం తాదేశ మగును

ఆవల నేమయ్యెనో యెఱుఁగను హిమాచలంబు నావల హేమకూటమును 'ఇంక భువనంబునం దిటవట్టి రాత్రిలేని' భార, విరా ౧ అవ్వలివృత్తాంతము వినిపింపుము '' ఇత్యాదులు.

సూ—కొన్ని యవ్యయములకు నామవాచకములకు వలెనే సంధిసమాసకార్యములును ఔప విభక్తిక కార్యమును గలుగును. ౧౬

ఇది దేశ్యవైచిత్ర్యమని తలంపక కొందఱట్టివానిని విశేష్యములనిరి కాని విశేష్యధర్మము పై వానికిని చెప్పఁబోవువానికిని గూడ నెందును గానరాదు భా షేయ మమితా, దేశ్యా తత్ర చిత్రస్వభావయుక్ అని యథర్వణుఁడు చెప్పినట్లుగా దేశ్యమందలి వైచిత్ర్యములలో నిది యొకటి యని గ్రహించునది

ఉదా—ఇచ్చినపిదప- వచ్చినపుడు- చేసినయెల్లపాపములు- మొదలగు చోట్లఁ గ్రియాజన్యవిశేషణములతోఁ గలియుచున్నవి.

ఏమికులంబు- కట్టెదురు- ఎల్లకలుషము- మిక్కిలిచేతులు-ఇత్యాదులందు విశేషణము లగుచున్నవి.

పిదపటివృత్తాంతము-వెనుకటికథ-అప్పటిమాట- ఎప్పటిమాట- ఇత్యాదులం దౌపవిభక్తికకార్యము నొందుచున్నవి. అందలివారు- ఇందలిజనులు- అవ్వలిమాట- తోడికోడలు- ఇత్యాదులందు సమాసకార్యము గాంచినవి

కొన్ని నిపాతముల వివరణము

౧ చూడుము-చూడుఁడు- అను మధ్యమపురుష క్రియారూపములు చుము మొదలగురూపములఁ జెందినవి

ఉదా—చుము-చుమ్మీ-చుమ్మా-చూ-చుమీ- చుమి, చుండీ-చుఁడీ- చుఁడి మొ—

౨ ఏఁడు- ఏరు- అను సర్వనామములు 'ఈ యను నవ్యయముతోఁ గూడి క్రమముగా ఎక్కడ నున్నాఁడు? ఎక్కడ నున్నారు? అనెడి యర్థములందు స్థిరపడినవి

'ఏఁడీ నాకన్నతండ్రి ? — వా రేరీ ? సిరి మూట గట్టికొని పోవం జాలిరే ? ' భాగ—

3 వాఁడు- వీఁడు- అను సర్వనామములు గో అను నవ్యయముతో కలిసి అఁడుగో- అడుగో- ఈఁడుగో- ఇఁడుగో- అయినవి అదిగో- ఇదిగో- యనువానివలె నివియు సాధువు లగును కొన్ని దక్షిణమండలములందు- వాఁడుగో- వీఁడుగో- రూపములు వాడుకలో నున్నవి అడుగో- ఇఁడుగో- ఉత్తరమండలముల వాడుకలో నున్నవి.

౪. ఇదిగో తీసికొనుము అనెడి యర్థమున- ఇందము- ఇంద వీనికి బహువచనమునందును- గౌరవార్థమునందును- ఇందండి- అను క్రియారూపములు నిపాతము లైనవి

ఇంద మని యింద మనుమని కందర్ప పవరుభీతి ' కకుత్స — ఇంద- మొదలగురూపముల నేవ్యాకరణమును సాధించలేదు పూర్వకవిసమ్మతము లయిన యివి యసాధువులు గావు కావున నిపాతములను వ్యాకరణవిధులు బాధింపఁజాలవనియు, అవి వాడుకలో నున్నట్లే ప్రయోజ్యము లగుననియుఁ దలంచునది. ఇట్టి నిపాతములు తెలుఁగున నింకను గలవు. ఇందు కొక యుదాహరణము

ఆ+వెనుక=ఆనక- ఇది మిక్కిలి మార్పు చెంది కొంచెము సేపున్న తరువాత ' ననెడియర్థమున స్థిరపడినది ఇట్లే యూహించినది.

సూ—లాక్షణికావ్యయము లాఱువిధములు ౧౭

ధాతువునుండి పుట్టిన యవ్యయములు క్త్వార్థకములు వ్యతిరేకక్త్వార్థకములు శత్రర్థకములు తుమున్నర్థకములు చేదాద్యర్థకములు ఆనంతర్యార్థకములు అని యాఱువిధములు ఈపేళ్ళు సంస్కృతము నుండి వచ్చినవి

ధాతువు లన్నియు-వచ్చు- చేయు- ఉండు- తిను- పోషించు అను నట్లుగా ఉకారాంతములై యుండును

సూ—ఒకవస్తువు నాశ్రయించి యున్నపనులలో ముందుగా జరుగు దానిని దెలుపుచు ధాతువునకు ఇ ప్రత్యయ మాగమ మగును ఇదియే క్త్వార్థకము. ౧౭

ఉదా—వచ్చు+ఇ=ఉకారసంధి వచ్చి ఇట్లు ఉండి-చూచి-తిని మెచ్చి-చొచ్చి- మొద – 'చొచ్చు' క్త్వార్థకరూపము చొరి గా నేఁటికృతులలోఁ గనవచ్చినది అది లక్షణప్రయోగవ్యవహారవిరుద్ధము-అపశబ్దము

నొడివిన నాతఁ డట్లు చొరి నోయుచునుంటివినాఁ గచుండనున్ అం, చుఁగడున్‌వడిఁ బిలిచె వనము చొరి మ్యారో్మయన్ '(శ్రీ) కృ-ఘార-ఆది-4-188 5-41.

బాలుఁడు పారము చదివి వెళ్ళెను. ఇందు చదువుట వెళ్ళుట యను రెండుపనులును ఒక బాలునివి సమాపక్రియ యేకాలమందున్నను ముందు జరిగినపనిని తెల్పు ధాతువునకు ఇ ప్రత్యయము చేరును.

ఉదా—ఈశ్వరుఁడు లోకము సృజించి పోషించుచున్నాఁడు

రాముఁడు నేఁడు వచ్చి రేపు వెళ్లును మొ—

సూ—ఇకారాదులు ఎకారాదులు నైనప్రత్యయములు పరమగునపుడు ధాతువులతుదనుండు యకారమునకుఁగాని ఉపధాయకారమునకుఁ గాని సకారము వచ్చును ౧౯

ఉదా—చేయు+ఇ=చేసు+ఇ=చేసి ఇట్లు మేసి-కోసి-వ్రాసి-మొ—

సూ—ఒకవస్తువు నాశ్రయించి యున్నపనులలో ముందు జరుగుదానిని దెలుపుధాతువునకు వ్యతిరేకార్థమునందు అక ప్రత్యయ మాగమ మగును. ౨౦

ఉదా—విను+అక—వినక (ఉకారసంధి) ఇట్లు, చేయక-వెళ్లక- మొద ఇదియే వ్యతిరేకక్త్వార్థకము.

సూ—అకారాదిప్రత్యయములును మధ్యమపురుష- ము-మ-ప్రత్యయములును పరమగునపుడు కొన్ని ధాతువుల ఉపధాచకారమునకు వకార మాదేశ మగును. ౨౧

ఉదా—పిలుచు+అక=పిలువు+అక=పిలువక-ఇట్లు నడవక- కొలువక- మొలవక- మొద- కొన్ని యనుటచే గుచ్చు మొదలగు కొన్నిటికి వైకల్పికము- గువ్వక- గుచ్చక-హెచ్చు మొదలగు కొన్నిటికి రాదు హెచ్చక- మెచ్చక నొచ్చు- చొచ్చు- మొదలగువాని యాదేశములను - చూ- కి- ప్ర 22—౨౨

తత్సమధాతువుల చకారమున కిట్టి సందర్భములందు పకారము వచ్చునని క్రియాప్రకరణమునఁ దెలియును పోషింపక- భరింపక మొ-

సూ—శత్రంతవిశేషణముల యర్థమందు ధాతువునకు 'చును ప్రత్యయ మాగమ మగును ఇదియే శత్రర్థకము ౨౨

సంస్కృతమందు కుర్వన్- గచ్ఛన్- మొదలగు శత్రంతముల యర్థమందు చేయు- పోవు- మొదలగువానికి చున్- చేరు నని యర్థము

ఉదా—చేయు+చున్=చేయుచున్ ఇట్లు పాడుచున్-పోవుచున్-

సూ— చును పర మగునపుడు, అను- మొదలగు కొన్ని ధాతువుల ఉకారమునకు లోపమును నకారమునకు నిండుసున్నయు వైకల్పికముగా నగును. ౨౩

ఉదా—అను+చున్=అన్చున్- అంచున్, ఇట్లు, విను- తిను- కను-కొను- ధాతువులకు వచ్చును

సూ—శత్రర్థకము లైన యవ్యయములు క్రియలకు విశేషణములగును

ఉదా—చూచుచుఁ బోవుచున్నాఁడు పాడుచు వచ్చి కూర్చుండెను క్రియ యేవస్తువు నాశ్రయించి యుండునో యిదియు దానినే యాశ్రయించును

సూ—ఒకపనికి నిమిత్తమైనపనిని దెలుపుధాతువునకు 'అను ప్రత్యయ మాగమ మగును ఇదియే తుమున్నర్థకము ౨౫

ఉదా—చదువు+అను=చదువను- ఉకారలోపము- బాలుఁడు చదువఁ బోయెను ఇందు పోవుట యను క్రియకు చదువుట నిమిత్తము అందుచే చదువు ధాతువునకు అనుప్రత్యయము చేరినది. ఇందు రెండు క్రియలును ఒకవస్తువు నాశ్రయించి యుండవలెనన్న నియమము లేదు.

ఉదా—రాముఁడు హనుమంతుని సీతను వెదకఁ బంపెను మొ—

సూ—ఒకపని జరుగుసమయమును దెలియఁజేయు మఱియొక పనిని బోధించుధాతువునకును 'అను ప్రత్యయమాగమ మగును ౨౬

ఉదా—కోడికూయఁగా రాముఁడిల్లు వెడలెను ఇందు వెడలుట యనుపని జరిగినకాలము కోడి కూతచేఁ దెలియుచున్నది గావున కూయుధాతువునకు అను ప్రత్యయము వచ్చినది అనఁగా కోడికూఁతవేళ వెళ్ళెనని యర్థము

సూ—కాలము-ఇచ్ఛ-సామర్థ్యము- మొదలగువానిని దెలియఁజేయు పదములు పరమగునపుడు 'అను ప్రత్యయము వచ్చును ౨౭

ఉదా—బడికిఁబోవ వేళయైనది. తినఁగోరెను చదువఁ దలఁచెను కొట్టఁగలఁడు-చెప్పఁజాలును మొ—

సూ—కార్యకారణభావము మొదలయినవి తోఁచునపుడు కారణ వాచకమైనధాతువునకు 'ఇనను ప్రత్యయ మాగమ మగును. ఇదియే చేదాద్యర్థకము ౨౮

ఉదా—ఇచ్చు+ఇనన్=ఇచ్చినన్-ఇట్లు, కోరినన్- చూచినన్- మొ— ౧౯ సూత్రముచే యకారమునకు సకారమువచ్చును వ్రాయు+ఇనన్=వ్రాసినన్- చేయు+ఇనన్=చేసినన్ మొ—

వానలు కురిసినఁ బంటలు పండును. ఇందు, పంటలు పండుటకు వాన కురియుట కారణము కావున, కురియుధాతువునకు 'ఇనన్' చేరినది. 'ఆది' యనుటచే పక్షము మొదలగు నర్థములందును ఈప్రత్యయము వచ్చును.

ఉదా—సత్య ముండినఁ దప స్సేల? ఉన్న పక్షమున—

సూ—ఐతే వంటి నిపాతములును, చేదాద్యర్థకములు ౨౯

ఐతివి ఉంటిరి-వంటి భూతార్థక మధ్యమపురుషక్రియాపదములు ఏని తోఁ గలిసినపుడు-వి-రి- వర్ణకములును, ఏనిలోని ని వర్ణము లోపింపఁగా ఐతే-ఉంటే- వంటి రూపములు వాడుకలో నేర్పడినవి ఇట్టి నిపాతములును చేదాద్యర్థకము లగును

ఉదా—ఐతివి+ఏని=ఐతే- ఉంటిరి+ఏని—ఉంటే

సూ—వీనితుద 'ను' వర్ణము చేరుటయుఁ గలదు ౩౦

ఉదా—ఐతేను- ఉంటేను

సూ—వీనికిఁ బ్రథమోత్తమపురుషంబులందును వాడుక కలదు ౩౧

ఉదా—వాఁడైతేనేమి - నేనైతేనేమి - అయితే కానీ - పోతే పోనీ-ప్ర-సూ- ౮

సూ—'కోరుడున్' వంటి నిపాతము లానంతర్యార్థకములు ౩౨

కోరుట- చేయుట-వలెనే కోరుడు- చేయుడు- వంటి డుప్రత్యయాంతములును భావార్థకనామవాచకములుగా నన్నె చోడాదుల కావ్యములఁ గనవచ్చుచున్నవి అవియే 'ఉను' అనెడి సముచ్చయావ్యయముతోఁగలసి నిపాతములై, ఆనంతర్యార్థకములైనవి. కోరుడు+ఉన్=కోరుడున్. అనుటయున్, వంటివి గూడ నిట్లే యేర్పడినవి-

ఆనంతర్య మనఁగా వెనువెంట నని యర్థము.

ఉదా—చంద్రుడు- పొడముడుఁ గలువలు వికసించె-మొ-

సూ—'ḍun' పర మగునపుడు, 'అగు నకు కావు, 'అను నకు అనవు-
నావు- విభాష నగును 33

*ఉదా—అగుడున్- కావుడున్ అనుడున్-అనవుడున్- నావుడున్-

సూ—ప్రతిపదోక్తములు లాక్షణికములు గూడఁ గొన్ని వాక్యముల
యందు కర్తృకర్మవిశేషణంబు లగును. 3౪

విశేషణ క్రియావిశేషణము లగుట కుదాహరణములు మున్నె
చూపబడినవి అట్టివి కవిప్రయోగసిద్ధములును

కర్త లగుటకు—నీవిచ్చినది మిక్కిలియయ్యె- 'ఆహా వుట్టెను
లాఁతిచూపఱకు '- అవ్వన మెల్ల గూలె-మొ— ఇందు, మిక్కిలి మొద
లయినవి కర్తలు కర్మలగుటకు —

చదువులలో మర్మ మెల్ల చదివితిఁ దండ్రీ''- ఆహా వుట్టింపదె-
హోయను - మొద— ఇందు, ఎల్ల మొదలయినవి కర్మలు

లాక్షణికములు కర్తలగుటకు— అతని గుణములు వర్ణింప
నగునె యిపుడు' - ఆబాలుని జదివింపఁ దగును మొ— ఇందు వర్ణింపన్-
చదివింపన్- కర్తలు

సూ—కొన్ని యవ్యయములు శబ్దాంతరములను గూడి విశేషార్థవాచ
కము లగుచున్నవి. 3౫

ఉదా—ఎల్లి+ఉండి=ఎల్లుండి=రేపటికి తరువాతిరోజు- ఇది విభక్త్యంత
ప్రతిరూపకము- ఎల్లుండికి.

ఇంత+దాఁకన్=ఇందాక (ఇంతకు మునుపు) ఇందాఁకటిమాట
ఇట్లు, అందాఁక- ఎందాఁక- ఇవి రెండును విశేషణములు కావు. ఇట్లే
అవ్యయములను బరిశీలించునది

ఇది అవ్యయప్రకరణము.

---

* ఒకానొకలాక్షణికుఁడు నావుండు-అనవుండు - అని డుప్రత్యయము వెనుక
బిందువు చేర్చెను

సంధి ప్రకరణము

పలుకుబడిలో శబ్దము లొకదానితో నొకటి కలియుట సంధి యనఁబడును సంహిత యున్నపుడే పదము లట్లు కలియును. పలుకుబడిలో వర్ణములు మిక్కిలి దగ్గఱగా నుండుట సంహితయనఁబడును [1] ఈనియమము ఏకపదమునందును ధాతూపసర్గలయెడను, సమాసము విషయమందును, నిత్యముగా వర్తించును. వాక్యమునం దీనియమము వివక్షనుబట్టి యుండును. అనఁగా వాక్యములోనిపదముల నొకదానికి నింకొకదానికి నెడము గలుగునట్లు పలికినను బలుకవచ్చును వ్రాసినను వ్రాయవచ్చును. ఇట్లు పాణినీయము చెప్పుచున్నది.* ఇందు కుదాహారణములు

రాముఁడు అని యొక పదమందలి వర్ణముల నెడముగాఁ బలుకరాదు వ్రాయరాదు ప్ర- కాశించు, అని, ఉపసర్గను ధాతువును వేఱుపఱచి పలుకరాదు ఇట్లే, రాముని- బాణము అని సమాసమునందలి పదముల నెడముగాఁ బలుకరాదు. పై మూఁడు విధము లయిన స్థలముల యందును సంహిత నిత్యము.

నేఁడు ఆదివారము అగుటవలన బాలురు బడికి పోక అందఱును ఆటలు ఆడుచున్నారు అని వాక్యము వ్రాయవచ్చును గాని యీపద్ధతి స్వభావవిరుద్ధము మనభాషలో విసంధిగా నుచ్చరించువాడుక లేదు సరిగదా, పైగా పదాదియందలి హల్లునుగూడ విడిచి, సంధిచేసి (బొట్టెట్టి పిలిచెను-అక్కడికెళ్లు) అని యుచ్చరించుటయే వాడుక. అయినను బాలురకు శబ్దస్వరూపము సులభముగాఁ దెలియుటకై చిన్నతరగతులలోఁ

1 పరస్సన్నికర్షస్సంహితా.

* సంహితైకపదే నిత్యా నిత్యా ధాతూపసర్గయోః
నిత్యా సమాసే వాక్యేతు సా వివక్షా మపేక్షతే

జదువఁదగిన వచనగ్రంధములను వ్రాయునపుడు విసంధి పాటింపవచ్చును. అర్థసందేహము గాని అపార్థము గాని కలుగునపుడు విసంధిగా వ్రాయుటయే యుచితము

ఇంతకు మున్ను చెప్పిన దానినిబట్టి రాముఁడు అతఁడు అను పదములు మిక్కిలి దగ్గఱగా నుండుట సంహిత యనియు, రాముఁడతఁడని కలియుట సంధి యనియుఁ దేలినది ఇట్లు రెండచ్చులు కలియునపుడు వచ్చుపరరూపము మాత్రమే సంధి కాదు. ఏ రెండువర్ణములు దగ్గఱగాఁ జేరునపు డయినను వచ్చునట్టి ఆగమము ఆదేశము వర్ణలోపము తుదకు సంశ్లేషము గూడ సంధిశబ్దవాచ్యమే యగును. ఆదేశ లోపములు మొదటిపదము తుదివర్ణముననేకాదు, రెండవపదము మొదటివర్ణమునకును సంభవించును. అదియు సంధిశబ్దవాచ్యమే యగును, ఇందుకు ముందుగాఁ గొన్ని యుదాహరణములు.—

మీా+ఇల్లు మీా+య్+ఇల్లు=మీాయిల్లు-ఆగమసంధి

నిద్ర+పోమెన్=నిద్రవోమె- వకారమాదేశము- ఆదేశసంధి

నా+అది=నాది-అకారలోపము-లోపసంధి

వచ్చెన్గోపులు- అంత నతఁడు- సంశ్లేషసంధి

వెనుకటిపదముతుదిహల్లు మీాఁదిహల్లుతోఁ గాని, అచ్చుతోఁ గాని, కలియుట యిందు సంశ్లేష మనఁబడును.

సూ—మొదటిపదము తుదియచ్చునకు రెండవపదము మొదటియచ్చాదేశ మగుట సంధి

పూర్వులమతమున నీయచ్ సంధి పరరూపసంధి యనఁబడును.

అకారసంధి —

సూ—అకారమునకు అచ్చు పర మగునపుడు సంధిబహుళము * ౨

---

* క్వచిత్ప్రవృత్తిః క్వచి దప్రవృత్తిః క్వచి ద్విభాషా క్వచి దన్యదేవ విధేర్విధానం బహుధా సమీాక్ష్యం చాతుర్విధం బాహుళకం వదన్తి-కారికా-

ఉదా—మేడ+ఎక్కెను=మేడెక్కెను రాక+ఉండెను- రాకుండెను

సూ—సంధిరానిచో పరాచ్చుముందు యకారముచేరును

ఉదా—మేడ+య్+ఎక్కెను=మేడయెక్కెను. ఇట్లు, రాకుండెను- రాకయుండెను, వెలెంత- వెలయెంత చేసినట్టి-చేసినయట్టి- మొద- బహుళ మనుటచే ఆకు- అంత- ఏసి- పర మగుచోటను, మేన మొదలైనవానికి అత్త మొదలైనవి పర మగుచోటను సంధి నిత్యము

ఉదా—చింతాకు- తామరాకు- గంపంత- అంతేసి- మేనత్త- మేనల్లుఁడు- పెద్దత్త- దొడ్డమ్మ- ఎఱ్ఱావు- చుక్కెద్దు- చిన్నయ్య- మొద- చింత మూకంతైనన్ పాంచు- మేనయత్త- భార- ఆది- 5- 7 వంటి ప్రయోగములు కొన్ని గలవు గాని యవి శిష్టవ్యవహార సమ్మతములుకావు వెలయాలనుచో సంధిరామియు తామరపాకను చో, పువర్ణాగమను వచ్చుటయు బాహుళకముచేతనే యని తెలియునది

సూ—ఆరకుఁ దప్ప సంబోధనాంతమునకును నిశ్చయాద్యర్థకాకారమునకును సంధి రాదు
౮

ఉదా—రాముఁడ+ఇదిగో=రాముడ యిదిగో- నీవ+ఇచ్చితివి=నీవ యిచ్చితివి- ఆరకు— పాతకులారని- ఆముక్త- 7- 13- ఎటుఁగరె జైనులారెన్నఁడు- బస- పు- 186- అమ్మలారక్కలారని బస- పు- 5-83— ఇట్టివి కొలఁదిగాఁ గనవచ్చును.

సూ—స్త్రీవాచకములయు తత్సమములయు అకారమునకు నొక్కొకచో సంధి యగును
౯

ఇట్టియెడ సంధి రాదని చిన్నయసూరి చెప్పెనుగాని, అథర్వణుఁడు తత్సమాచ్చుల కొక్కొకచో సంధి యగుననియే చెప్పెను.

క్వచిత్సంస్కృతీయోఽపి ప్రాణోఽప్యత్ర చ్యుతో భవేత్"

ఉదా—నెలఁత+ఇచ్చెను నెలఁతిచ్చెను భర్త+అంచు=భర్తంచు
ధరెంత- వేళయినది. వాడుకలోనివి (ప్ర- సూ- ౯

సూ—షష్ఠీసమాసమునందు అకారమునకు అచ్చు పరమగునపు డెల్ల
యెడల సంధి బహుళము. ౯

సమాసమునందు విభక్తి ప్రత్యయము (యొక్క) లోపించును.

ఉదా— 'కురువృద్ధరాజులొద్ద-రాజులాజ్ఞ- బాహులందము'' మొద—
(ప్ర-సూ-౧౦

సూ—అయ్యాదులు పరమగుచో సంజ్ఞావాచకముల యొలయచ్చులకు
సంధినిత్యము ౭

ఉదా—రామయ్య- సీతమ్మ- జానకమ్మ- సుబ్బప్ప- గౌరక్క-మొద-

సూ—కొన్ని సంజ్ఞావాచకముల ఇకారమునకును అయ్య అమ్మ అన్న
శబ్దముల అకారమునకును ఎకార మాదేశ మగును ౮

ఉదా— చిట్టి+అయ్య=చిట్టెయ్య- ఆది+అమ్మ=ఆదెమ్మ- బుల్లి+
అన్న-బుల్లెన్న- ఇట్లు బులెయ్య సోదెమ్మ- మొద— కొన్ని
యనుటచే లక్ష్మయ్య- భారతమ్మ- బుచ్చన్న- ఇత్యాదులందీ
కార్యము గలుగదు. ఇది వాడుకనుబట్టి తెలియఁదగినది

సూ—దీర్ఘాచ్చులకు సంధిలేదు

పరరూపసంధి లేదుగావున యకార మాగమ మగును

ఉదా—మీ+ఇష్టము = మీయిష్టము - పల్లకీ+ఎక్కెను = పల్లకి
యెక్కెను. తలా+ఒకటి=తలాయొకటి-మొద—

సూ—మా-మీ- లకు అమ్మ మొదలగు కొన్ని శబ్దములు పర మగు
నపుడు యకారాగమము వైకల్పికము ౧౦

ఉదా—మాఅమ్మ-మీఅయ్య- మీఅన్న- మాఆవు- మొద— ఇట్టివి
శిష్టులవాడుకలోనివి పామరజాతులందు మాయమ్మ - మా

యాపు- మొదలగునవి వినఁబడును. అమ్మ- అయ్యా- అన్న- అక్క-అప్ప-అమ్మాయి- అబ్బాయి- ఆయన- ఆవిడ- ఆవు- మొద- అమ్మాదులు.

నా-నీ- శబ్దములమీఁద భార్య-భర్త-పెండ్లాము-పెనిమిటి మొదలగువానివలె, అమ్మాదులు వాడుకలోఁజేరవు మాఅమ్మ-మీఅయ్యా- ఇత్యాదులే వినవచ్చును. నీపెండ్లా మన్నట్లు నీయావిడ యనియు, మా ఆయన యన్నట్లు నాఆయన యనియు, వినఁబడవు ఇట్టి వైచిత్ర్యములు దేశ్యములో నెన్నోకలవు

ఏవిధమైనసంధియు రాకపోవుట ప్రకృతిభావ మనఁబడును ఇది శబ్దసంస్కారములలోనిది

ఉదా—సప్తఋషులు. దేవఋణము మొ (అమూఆసాతే) సంస్కృ-

ఇకార సంధి —

సూ—మధ్యమపురుషక్రియల ఇకారములకు అచ్చు పర మగునపుడు సంధి నిత్యము. ౧౧

ఉదా—చేసితివి+అపుడు=చేసితివపుడు వకారము లోపించుచో, చేసితపుడు. చూచితిరి+ఎల్ల=చూచితిరెల్ల- మొద—

సూ—ప్రథమోత్తమపురుషబహువచనక్రియల ఇకారమునకు సంధి వైకల్పికము. ౧౨

ఉదా—వచ్చిరి+ఎల్లరు=వచ్చిరెల్లరు - వచ్చిరియెల్లరు.

ఉంటిమి+అచ్చట=ఉంటిమచ్చట- ఉంటిమియచ్చట- మొ—

సూ—ఏమ్యాదులయు, కొన్ని యాచ్ఛిక నామసర్వనామ వాచకములయు, వ్యతిరేకభూతార్థకక్రియాజన్య విశేషణాదులయు, ఇకారమునకు సంధి బహుళముగా నగును. ౧౩

ఉదా—ఏమి+అంటివి=ఏమంటివి-ఏమియంటివి ఇట్లు కొంతెచ్చు-కొం
తెచ్చు- అదేమి- అదియేమి - చేయునట్టి - చేయునియట్టి- మొ
దమి- మఱి- ఏని- మొద— దమ్యాదులు ఆవలి-పెండ్లి-పండి -
వెండి- పైండి- నింగి- అంకిలి-రాత్రి- ప్రొయ్యి- తెలివి- తిత్తి- మనవి-
ఒంటి- చీకటి- నెయ్యి- సెట్టి- తండ్రి- పని- పడంతి- బండి- చెఱి- వాయి
మొద- అచ్ఛికనామములు అది- ఇది- ఏది- ఒకటి- ఎనిమిది-తొమ్మిది-
దోయిలి- పది- అవి- అన్ని- వేయి- మొద—సర్వనామములు పోషిం
పని- రాని- అట్టి- ఇట్టి- మొద— క్రివిశేషణాదులు ప్ర- సూ ౧౧

ధారతాదులయందే యీసంధి కనఁబడుచున్నను అచ్ఛికనామముల ఇకారమునకు బాలవ్యాకరణము సంధి విధింపలేదు

బహుళ మనుటచే, పురుటాలు- కట్టావు- గంగెద్దు- మగనాలు- మున్నగు కొన్నిచోట్ల సంధి నిత్యము 'ఆసమయంబునన్ మగనియాం ప్రమన ఉ రామా- ఇది యప్రాయ్యము సాహసికము

మఱియుఁ దత్సమములందును షష్ఠీసమాసమందునుగూడ ఇకార సంధి కలదు

ఉదా—కౌరిచ్చు- ఎప్పనింటు- మొద— ప్ర- సూ- ౧౨ ఈసంధికి
ప్రయోగముకంటెను వాడుకయే యెక్కువశరణము

సూ—అకు పర మగునప్పుడు ఇకారమునకు సంధి బహుళము ౧౪

ఉదా—తాటాకు- తాటియాకు మఱ్ఱాకు-కొబ్బరాకు- మామిడాకు-

సూ—క్త్వార్థకమైన ఇకారమునకుఁగొన్ని యెడల సంధివైకల్పికము ౧౫

ఉదా—చూచి+ఇటు=చూచిటు- చూచియిటు ఇట్లే అందిమ్ము-
చించిచ్చు-అనవలసంది వి- మొద— ప్ర- సూ- ౧౩

కడఁగ వచ్చిన ల్యప్పుపై సిత్వసంధి మాత్ర మొక్కొక్క చోటను కవిసం-

ఆమ్రేడితము పర మగునపు డచ్చునకు క్త్వార్థక మైనను సంధి నిత్యమని యహోబలుడు వ్రాసెను.

ఉదా- అదిగడిగి-ఇచ్చిచ్చి-మొ-శ్రావ్యమగుచో నీసంధి చేయవచ్చును

సూ—పరిమాణార్థకమైన ఎడు వర్ణకము పర మగునపు డెల్లయచ్చులకు సంధి నిత్యము ౧౬

ఉదా—పుట్టి+ఎడు=పుట్టెడు వీసె+ఎడు=వీసెడు [illegible] గోనెడు బానెడు తూమెడు చాటెడు మొ—

సూ—సంధి యగుచో దోసిల్యాదులతుదివర్ణమునకు లోపము నిత్యము. ౧౭

ఉదా—దోసిలి+ఎడు=దోసెడు దోసిలి- చిప్పిలి పిడికిలి- సందిలి- గుప్పిలి-విస్తరి-కంచము- కుంచము దోసిల్యాదులాకృతిగణము

ఉకారసంధి —

సూ—డు-ము-వు-లు- అందు- విభక్తుల ఉకారమునకును, నామవాచకాదుల తుదియుకారమునకును సంధి నిత్యము ౧౮

ఇది యనుట కున్-నకున్- మొదలగువాని కీవిధివర్తించ దనుటకు—

ఉదా—రాముడు+అతడు=రాముడతడు పుస్తకమిచ్చెను గురువన్ను- ఏను లందఱు- ఇంటియందుండె నామవాచకాదులకు—(నామ)- చెప్పికొనెను ఎవ్వనా - వా రున్నారు (విశే)- తలఁచయ్యే (అవ్య)- ఎందేని అట్లుండె (క్రియ)- లేడిక్కడ ఇచ్చినా నంటివి- ఉన్నానంటిని మొద— నాను ఉన్నాను లను యచ్చు లోపించును గావున నివి యిం దుదాహృతములు

సూ—నామక్రియావిభక్త్యాదు ద్రుతప్రకృతములకు సంధి నిత్యము ౧౯

నామవిభక్తులు—ని ను కును. మొదట— క్రియా విభక్తులు
తిని- దను- ఎను- ఎదరు-

ఉదా—రాముని + అడిగెను=రాముఁడడిగెను సీతను+అర్చించి=సీతన
ర్చించి, వచ్చితిని+ఇప్పుడు=వచ్చితినిప్పుడు చేసెను+అతఁడు=
చేసెనతఁడు ద్రుతస్వరము లోపించినప్పుడు ఉకారము మీఁది
యచ్చుతోఁ గూడును. అట్లును గూడమి లిప్తే యుండును
రామున్+అడిగె-రాముఁడడిగె-ము-ఆదిగ్రముచే, కాఁబోలును
ఉదా—మొదలగు విద్యాయము ద్రుతస్వరము గ్రాహ్యము
కాఁబోలు నని నా మనమునందెను

*చిన్నయసూరి ప్రథమేతర విభక్తిశత్రర్థక చువర్ణకంబులం
దున్న ఉకారమునకు సంధివైకల్పికము అని చెప్పి, ననడిగె-నాఁడి
కెచ్చె-మొదలయిన వుదాహరించెను కాని, కొఱకును-కున్- అనునం
నిలోని ఉకారమువలె నన్నులోనిఉకారము విభక్తిసంబంధమె ది
కాదు నా శబ్దమునకు దేశ్యముగా వచ్చినది-నన్ను దీనిమీఁది విభక్తి
ను. దీనిఉకారము లోపించునప్పుడు- నన్నున్-అగును దీనిలోని ఉకా
రము ప్రకృతిసంబంధమైన దనుటచేఁ బైసూత్రము వచ్చుట వర్తింపదు
అట్లువర్తించెనేని రామున్+అడిగెన్=రాముఁడిగెన్- అని వేలకాఁబో
దు కావున ద్వితీయావిభక్తియందు వచ్చుట నుండు ఉకారమునకు
సంధి వచ్చునో యిప్పుడు నిర్ణయింపఁబడుచున్నది ఈచెప్పవచ్చు
నాయభిప్రాయమున ద్వితీయావిభక్తియందు ప్రకృతిసంబంధమైన ఉకార
మునకు సంధిరాదు

అనాదిపు విభక్తిషూ కో నాంత -చిం ఈ యాత్రిభావము ను గ్రహించి
నకవి-నన్ను-నిన్ను--తన్నులమీఁద విభక్తి వచ్చు పదమగునప్పుడు లోపించుననిఅం-
ఘా- 3- 1-పద్యములందు చెప్పెను నిక్కట్టి ఇహవచనమందు వచ్చు మున్ను
మొదలయినవి గ్రాహ్యము తన్ను-నన్ను-నిన్ను-అని కవిలని ప్పంది చెప్పెను
ద్వితీయావిభక్తి సంబంధమైన ప్రకృతులని తెలియుచున్నది

సూ—నీ-నా- తన-శబ్దముల ద్వితీయావిభక్తి రూపముల ఉకారముఁ
కును చతుర్థ్యాదివిభక్తి ప్రత్యయకచువర్ణముల ఉకారముఁకును
సంధి వైకల్పికము ౨౦

సూ—అచ్చులకు సంధి వచ్చునప్పుడు నకార ద్రుతమున్నచో నది
లోపించును ౨౧

ఉదా—నిన్నున్+అడిగె=నిన్నడిగె నిన్నునడిగె

మిమ్మున్+అరసి=మిమ్మరసి మిమ్మునరసి

నన్నున్+ఆదరించి=నన్నాదరించి నన్నునాదరించి

మమ్మున్+ఎంచి=మమ్మెంచి మమ్మునెంచి

తన్నున్+ఎఱిఁగి=తన్నెఱిఁగి తన్నునెఱిఁగి

తమ్మున్+అట్లు=తమ్మట్లు, తమ్మునట్లు

వానికొఱకున్+ఇచ్చె=వానికొఱకిచ్చె వానికొఱకునిచ్చె

నీకున్+ఎదురు=నీకెదురు నీకునెదురు

పాడుచున్+ఏగెను=పాడుచేగెను పాడుచునేగెను. మొ —

చెట్టెక్కెను వన మరసెను ఇత్యాదులలోని సంధి ప్రథమా విభక్తిరూపములకేకాని ద్వితీయావిభక్తిరూపములకుఁ గాదని తెలియు నది. ఒకవేళ ద్వితీయావిభక్తియే వివక్షించినచో సంధిరాదు.

చెట్టున్+ఎక్కెను=చెట్టునెక్కెను. కాని, యిట్టి ప్రయోగ ములు మిక్కిలి యరుదు వాడుకలో లేనేలేవు

సూ—నిన్ను మొదలగు వాటింటికి ద్విత్వలోపమున సంధిరాదు ౨౨

ఉదా—నినున్+అడిగె నినునడిగె-తమున్+ఎఱిఁగి తమునెఱిఁగి మొ-

సూ—అందు-ఇందు-ఎందు-లకు సమాసమందు అలి ఆగమమగును

ఉదా—అందు+అలి+వారు. ఉకారసంధి అందలివారు ఇట్లు,

ఇందలిజనులు- ఎందలికోట-మొ—

అంమి సామ్యమున అందు విభక్తి గ్రాహ్యము

ఉదా—నాయండలికరణ- ఇది యలుక్సమాస మనంబడును భారత కాలమందు అలి కి బదులుగా 'ఉల' వాడ బడినది-ఉదా— ఎండులదానవు-భార-

విశేషసంధులు —

సూ—కిషష్ఠికిని ఇకారాదులకును సంధి వైకల్పికము. ౨౪

ఉదా—రామునికిన్ + ఇచ్చె=రామునికిచ్చె రామునికి నిచ్చె ఇకన్ + ఎప్పుడు=ఇకెప్పుడు ఇక నెప్పుడు-ఇకన్-ఇంకన్-ఎట్టకున్-ఎట్ట కేలకున్-అందుకున్-అప్పటికిన్-మొదలైన వికారాదులు.

సూ—తక్కిన ప్రథమప్రకృతికములకు సంధిరాదు ౨౫

పూర్వసూత్రముల రాందగినవానికిం గాక మిగిలిన ప్రథమాంత ముల యచ్చులకని యర్థము


ఉదా—రాముఁడు + అడిగె=రాముఁడడిగె- ఇట్లు- చేయుచున్నాడు - చూడ నయితి-అనుమనిఁ-మొదల యచోట్ల నకారముమీఁది యచ్చు కలియును ఉకారసంధిరాదనట-

సూ—అచ్చుల గ్రామ్రేడితము పరమగునపుడు సంధి ప్రాయికము ౨౬

రెండుమారులు లుచ్చరించు మాటయొక్క రెండవరూపము మ్రేడిత మనంబడు దీనికి దీర్ఘ త్రివాచకాదినిషేధములేదు.

ఉదా—ఓహో + ఓహో=ఓహోహో-ఇట్లు ఆహాహా-అయ్యయ్యో-అమ్మమ్మా-ఔరౌరా-మొ— ప్రాయికమనుటచే ఏమేమి-ఇత్యాదులు కొన్నిట వైకల్పికము

సూ—కర్మధారయమునందు మున్నగు విశేషణములకు పుంప్వాలు విభాగముగా నగును ౨౭



ఉదా—సరసము + అలుక సరసపు + అలుక-వక్ష్యమాణసూత్రముచే
టకారమాగమము-సరసపు + ట్ + అలుక=సరసపుటలుక - విర
సము + వచనము=విరసంపువచనము- ముక్— ఇవాగమనుటచే
ఈకార్య మితరసమాసములయందును వచ్చును

ఉదా—సంగరంపు వేడుక-యుద్ధప్రభృతి-గుజ్జుపు తు-
షష్ఠీసమాసమందు పున్నాదేశము వచ్చిన భారతాదిప్రయోగ
ములు— కల్లుక్రీడికి య్యాపు వెరపెక్కుడై' కర్ణపు— లావుచేవక
య్యాపువెరవు శల్యపు— వే దముగలివేల్పు ఉ-హరి— ననవిల్తు
శాస్త్రంపు మినుకులు మను—పనుగయ్యాపుశకునంబు లెన్ని
యేనిగ టి—ఉద్యో-3-41

మఱియు ఈపున్నాదేశము మువర్ణకములకే కాక యొకా
నొకచో నామము తుది యితర వర్ణమునకును గలుగుచున్నది

ఉదా— మోదుగు + ఆకు = మోదుపాకు- నాగుగాకు-

సూ—కర్మధారయమునందు పేదాదిశబ్దములకు అలుశబ్దము పరమగు
నపుడు రేఫాగమ మగును. ౨౦

ఉదా—పేద + ర్ + అలు=పేదరాలు ఇట్లు పెద-ముద్ద-ముదుక-
ముగ్ధ-బాలెంత-అయిదువ-కొమ-సుమ-గొల్ల-విద్యాపు-
వియ్య-కు-జా-మో—ఇంపు జవ్వనిశబ్దమునకు అలు పరమగు
నపుడు జవ ఆదేశమగును. ఈసూత్రములంజూచెడి -లుశబ్ద
మునకు స్త్రీ యర్థము

సూ—అలుశబ్దము పరమగునపుడు తత్సమశబ్దముల అకారమునకు
ఉకారమును రేఫాగమము ను కర్మధారయమునందగును ౨౯

ఉదా—నీర + అలు + = ధీర + ర్ + అలు=నీరురాలు ఇట్లు గుణవంతు
రాలు-బుద్ధిమంతురాలు-సమర్థురాలు-సరసురాలు-ప్రియురాలు

సూ—సమాసములందు కొన్ని శబ్దముల ఉకారమునకు అజాదిశబ్దములు కొన్ని పరమగునపుడు టకారాగమము బహుళముగా నగును ౩౦

ఇతరసమాసములందు గూడ నీయాగమము రానవచ్చునటచె కర్మధారయములం దనేకి చిన్నయసూరినియమము చాలదు

ప్రయోగములనుబట్టియు వాడుకనుబట్టియు నెపు డెచ్చట వచ్చునో గ్రహించునది.

ఉదా—కలకు+ట్+అమ్మ=కలకటమ్మ సరసపు+ట్+అంకె= సరసపుటంకె, ఇట్లే, ముక్కుటుంగరము-చెక్కుటద్దము-నిగ్గుటద్దము- పోతుటనగు- మదపుటేనుగు- కొమ్ముటనగు- పోతుటేగ- పెంకుటిల్లు- వన్నెపుటలుగు- ఇత్యాదులందు నిత్యము

పొదరుటిల్లు- పొదరిల్లు చిగురుటాకు- చిగురాకు తమలపుటాకు- తమలపాకు పేరుటురము పేరురము చదరపుటెత్తు-చదరపెత్తు వేల్పుటావు- వేల్పావు ఇల్లటపుటల్లుడు- ఇల్లటపల్లుడు- పట్టపుటేనుగు- పట్టపేనుగు ఇత్యాదులందు వైకల్పికము

బహుళ మనుటచే తేనెటీగ- ముక్కెర- పల్లెటూరు-పడకటిల్లు- వెల్లటేనుగు- ఇత్యాదులందితరాచ్చులకుం గూడ నీయాగమము కలుగుచున్నదని తెలియుచున్నది

ఇతర ఉకారాంతభిన్న పదములకును దీటముగ టగాగమంబు కొన్నిటికి గల్గు వెల్లటేనుగులన మిద్దెటిల్లనంగ కృష్ణ—

కొన్ని శబ్దములనుటచే- ఎత్తరుగు- కలకడవి- తోటకిల్లు-బెల్లపమ్ము-ఆముదపాకు- ఇత్యాదులందీయాగమము రాదు దీనికి వాడుకయే శరణము

సూ—షష్ఠీసమాసమందు ఉకారాంతపదములకు అచ్చు పర మగునపుడు నకారాగమము బహుళముగా నగును

సమాసమునందు విభక్తిప్రత్యయము లోపించును.

ఉదా—రాము+న్+ఆజ్ఞ=రామునాజ్ఞ ఇట్టి చెఱువునొద్ద- మొ—
బహుళ మనుటచే- గట్టురాళ్లు కు- మొగమందము- వెన్నని
యన్నక్క- బచ్చింట- ప్రతుకాస- చెట్టాకు- మొద లగుపూర్వ
ప్రయోగము లెన్నో రక్షితము లైనవి ఆగమశాస్త్రమనిత్యముకదా

సూ—షష్ఠీసమాసమునందు ఋకారాంతములకు అచ్చు పర మగు
నప్పుడు నకారాగమము నియతము 32

ఉదా—విధాతృ+న్+ఆజ్ఞ=విధాతృనాజ్ఞ- మాతృనాగరము[1] మొ—

సూ—తద్ధర్మార్థకవిశేషణముల ఉపకారమున కచ్చు పర మగునప్పుడు
నకారాగమము నిత్యము 53

ఉదా—చేయు+న్+అతడు=చేయునతడు- తెచ్చెడు ధర్మము మొ—
వెడలగ్ని వంటి ప్రయోగములు ప్రామాదికములు

సూ—సమాసమునందు అది అవి శబ్దముల అకారమునకు లోపము
బహుళముగ నగును 54

ఉదా—నా+అది=నాది, నాయది నా+అవి=నావి, నాయవి
చేసినది-చేసినయది- మొ—బహుళమనుటచే అకారాంతాదులు
కొన్నిటిమీద ఈ లోపము నిత్యము

ఉదా—అప్పువ్వు తెల్లది- ఈపద్య మాకవిది- ఈగ్రంథము లితనివి-
బోగముది వానిది- గట్టివి- మొ—

సూ—ఉకారాంత తద్ధర్మవిశేషణములమీది అది- అవి- శబ్దముల
అకారమునకు లోపము రాదు ఇకారాంతతద్ధర్మవిశేషణముల
మీద లోపము నిత్యము

---

1 మాతృడు=కొలమువాడు

ఉదా—వచ్చునది- వచ్చెడునది చేయునవి- చేసెడునవి చూచెడిది- చూచెడివి

సూ—కొన్ని నామములమీఁది అదిశబ్దముయొక్క అకారమునకు లోపము వైకల్పికము 36

ఉదా—కాఁపు+అది=కాఁపుది ఆఁడు+అది=ఆఁడుది కా పది- అఁడది- యనుచోట్ల అకారలోపము రాలేదు. ఉకారసంధి వచ్చిన దని తెలియునది ప్రయోగములు—

* అదియాఁ డది యని చూడకుము మిగుల డాయఁగ వచ్చెన్ యయాతి- దీని రూపాంతరము, ఆఁటది ఆస్యగంబుల శూద్రుఁడు నాఁటదియును" కాశీఖం

సూ—నా-మా-శబ్దములకుఁ గ్రమముగాఁ బరమైన-అన్న- అమ్మశబ్దముల అకారమున కర్థవిశేషములందు లోపము నిత్యము 37

ఉదా—నా+అన్న=నాన్న తండ్రి ఉత్తరమండలములలోని శూద్రులు నాన్నశబ్దమును జ్యేష్ఠసోదరుని యెడ వాడుదురు

మా+అమ్మ=మామ్మ తండ్రితల్లి ఇందలి మాశబ్దము గొప్ప యర్థమున నవ్యయము

సూ—అచ్చు పర మగునపుడు సమాసమునందు కుఱుచాదుల తొలి యచ్చుమీఁదివర్ణముల కెల్ల ద్విరుక్తటకారమాదేశమగును 38

ఉదా—కుఱుచ+ఆవాలు కుట్ట్+ఆవాలు = కుట్టావాలు - కుట్టుసురు. కడున్+అలుక=కట్టలుక- కట్టెదురు- కట్టాయితము నడుము+అడవి=నట్టడవి- నట్టిల్లు-నట్టేఱు నిడుద+ఊరుపు= నిట్టూరుపు, చిఱు+ఎలుక=చిట్టెలుక-ఇత్యాదులు

---

* ఆఁడది- కాఁపది- అను శబ్దములలోని డవర్ణ- పవర్ణములు ఉభయవళులలోఁ జేరును

సూ—ఆమ్రేడితము పర మగునపుడు కడాదుల తొలియచ్చుమీఁది
వర్ణముల కెల్ల ద్విరుక్త టవర్ణ మాదేశ మగును ౩౯

ఉదా—కడ+కడ=కట్టకడ ఎదురు+ఎదురు=ఎట్టయెదురు ఇట్లు
కొట్టకొన-చిట్టచివర-తుట్టతుద-పట్టపగలు-తెట్టతెన్ను-తెట్టతె
రువు-నట్టనడుము-పిట్టపిడుగు-బట్టబయలు-మొ—

సూ—అందదుకు మొదలయినవి యథాశ్రుతముగ గ్రాహ్యములు ౪౦

అందదుకు-ఇట్టింకులు-ఇల్లిగ్గులు-చెల్లచెదరు-చెల్లాచెదరు-
తుత్తుమురు-తుత్తునియలు-తుత్తునుకలు-మిఱుమిట్లు-దాదవ్వులు-బెం
బేలు-కంగారు-చెచ్చెర-మొ—

సూ—ఆమ్రేడితము పర మగునపు డాచ్ఛికములవిభక్తికి లోపము
బహుళముగా నగును. ౪౧

ఉదా—అడుగునకున్+అడుగునకున్=అడుగడుగునకున్-అడుగున కడు
గునకున్ ఇట్లు అక్కడక్కడన్-అక్కడనక్కడన్, వారివారి
కిన్-వారికివారికిన్ మొ—

బహుళ మనుటచే అంతన్ మొదలగు నవ్యయముల తుది హల్లును 'అప్పటికిన్ ఇత్యాది విభక్త్యంత ప్రతిరూపకముల తుదివర్ణములును లోపించునని తెలియునది అంతంతన్-అప్పటప్పటికిన్ మొ—

మఱియు ఏఁటేఁటన్ మొదలగు కొన్నిచోట్ల విభక్తిలోపము నిత్యము

సూ—ఆమ్రేడితము పర మగునపుడు ఇంచుక మొదలగు కొన్నిటి
తుదివర్ణము వైకల్పికముగా లోపించును ౪౨

ఉదా—ఇంచుక+ఇంచుక=ఇంచించుక-ఇంచుకించుక, ఇట్లు, కొంచె
కొంచెము-కొంచెముకొంచెము నానాఁడు-నాఁడునాఁడు, వేవేగ-
వేగవేగ, మొ- 'దాదావుల నిల్చి మధ్యనగదా' జైమిని—

సూ—ద్రుతప్రకృతికములమీఁది పరుషములకు సరళము లగును. ౪౩

ఉదా—రామునిఁ+గొలిచితిని=రామునిగొలిచితిని

వచ్చెను+చంద్రుఁడు=వచ్చెనుజంద్రుఁడు

చూచితిని+చుట్టమును=చూచితినిజుట్టమును

చేసెను+టక్కులు=చేసెనుడక్కులు

తల్లిని+తిట్టకు=తల్లినిదిట్టకు

చదువుమను+పారము=చదువుదునుబారము

సూ—ఆదేశసరళమునకు వెనుక నున్న ద్రుతమునకు బిందువుగాని సంశ్లేషము గాని వైకల్పికముగ నగును. ౪౪

ఉదా—పూచెనుగలువలు-పూచెఁగలువలు-పూచెంగలువలు- పూచెన్గలువలు, చేసెనుదపము, చేసెఁదపము- చేసెందపము-చేసెన్దపము, మొదలగునవి

పద్యకావ్యముల గణయతిప్రాసల యానుకూల్యమున కేర్పడిన పూర్ణబిందుసంశ్లేషములతోడి రూపములు వచనకావ్యముల నీకాలమున రుచింపవు.

సూ—ద్రుతమునకు సిద్ధసరళములు స్థిరవర్ణములు పరమగునపుడు లోపము గాని సంశ్లేషము గాని బహుళముగ నగును.[1] ౪౫

శబ్దముపుట్టుకతోనేయున్న గ. జ డ. ద బ లు. సిద్ధసరళములు.

---

1 అచ్చు పర మగునో ద్రుతము లోపింపదు కాని అట్టిప్రయోగములు మూఁడు కనఁబడినవి

ఇంతవట్టును సైరించితీవు గాన నింక నీమాట లుడుగుము కంకభట్టు" తిక్కన-విరా- 5- 250

ఇది విరటునిమాట – ఈక్రిందిది ధర్మరాజుమాట

గాండివి నొవ్వఁ బల్కి- తిటు కర్ణుని జంపక వచ్చితేని తమ్ముండవు గావు నాకు నని – శాంతి- 1- 14

ఉదా—వచ్చెను గోవులు వచ్చె గోవులు-వచ్చెన్గోవులు.
ఇచ్చెను ధనము ఇచ్చె ధనము-ఇచ్చెన్ధనము

బహుళ మగుటచేఁ గొన్ని చోట్లఁ బూర్ణ బిందువులు గలుగునని తెలియునది

ఉదా—పాడెను గంధర్వుఁడు-పాడెం గంధర్వుఁడు వచ్చెను ధాత్రీపతి-
వచ్చెం ధాత్రీపతి కన్‌దోయి-కందోయి.

సూ—దీర్ఘముమీఁది ద్రుతమునకు నిండుసున్న రాదు తాను నేను శబ్దముల ద్రుతమునకు సంశ్లేషమును రాదు. ౪౬

ఉదా—పూర్తిగాన్ + చేసె=పూర్తిగాఁజేసె-పూర్తిగాన్జేసె
తాను+చదివె=తాను జదివె-తాఁ జదివె
నేను+చెప్పితి=నేను జెప్పితి-నేఁ జెప్పితి మొ—

సూ—సమాసమునందును అసమాసమునందును హల్లు పర మగునపుడు కొన్ని శబ్దముల ద్విత్వమునకు లోపము బహుళము ౪౭

ఉదా—కన్నుదోయి - కనుదోయి కల్లుత్రాగి - కలుత్రాగి ఇట్లు
విల్లు-పల్లు-ముల్లు-మున్ను-వెన్ను-విన్ను-మిన్ను- మొద—

సూ—సమాసమం దన్వాదులఉకారమునకు లోపమును, అచ్చు పర మగుచో నకారమునకు ద్విత్వము వైకల్పికము ౪౮

అను- చను- కొను- ఇత్యాదితద్ధర్మార్థకక్రియాజన్యవిశేషణము లన్వాదులు. ఇట్టివానిలోని నకారము ద్రుతము కాదు.

ఈరెండును లేఖకదోషములు-ప్రమాదమున వచ్చిన కక్కూర్తి వన దగును-
ఇంతవట్టు సైరించితి నీవు గాన- గాండివినొవ్వఁబల్కు-తిని గద్దని- అనిన సరి పోవును గదా- ఇవి తిక్కనదోషము లనరాదు- ఇట్టిదే ఎఱ్ఱనది-
వేనుఁ(ఁ) సన్నుఁడ నగు దనుపమసర్వార్థదాయి— ? హరి— ఉత్త- 8- 244-
వేను ప్రసన్నుండన యనుపమ- అనుచో సరిపోవుదీనిని తప్పుగా నెఱ్ఱన ప్రయోగించి యుండఁడు ఇదియు లేఖకదోషమే

ఉదా—అను + పురము=అన్నురము. అను+ఎడ=అన్నెడ-ఈకార్యము లేనిచో, అనుపురము- అనునెడ ఇందుకుఁ బ్రయోగములు—

దనుయంత్రి యనుకూతుదమదాంతదనును లన్నుతులను."

అన్నిష్టసఖ గిరిమ్రజ మన్నురంబు చన్ద్రోవ-జడికొనోన్కర్కులు" భార—

సూ—అన్యంబులకు పైకి మిక్కార్య మొకానొకచోఁ గనంబడు ४८

ఉదా—పెను+అరదము=పెన్నరదము పెన్గద. వృత్తిలో పెనుపులోని పువర్ణము లోపించును-ఇందలి నకారము ద్రుత మగును. పెందల కడ- పెం దెరువు

సూ—హల్లుపరమగుచో కను- మున్నాదుల ఉకారమునకులోపమును నకారమునకు ద్రుతత్వమును బహుళము. ౫౦

ఉదా—కను + చీఁకటి=కస్జీఁకటి- ముంగొంగు- పొందామర- బహుళ మనుటచే కన్గవ-కనుఁట్టు-కన్గొనలు- ఇత్యాదుల ద్రుతకార్యము రాదు ఇట్లే ప్రయోగములనుబట్టి యూహింపనగును.

సూ—శబ్దము మొదటిహ్రస్వాచ్చుపై నర్థబిందువును ద్రుతమునకు లోపమును గలుగవు. ౫౧

ఉదా—పొందామర పొఁదామర, కాదు. కన్దోయి. కదోయి కానేరదు

సూ—పదాంతనకారమునకు నొక్కొక్కచో నచ్చు పర మగునెడ ద్విత్వమగు ౫౨

ఇట్టిది ద్రుతద్విత్వసంధి యనఁబడును. ఈసంధి త ప్పన్న భ్రాంతితో పూర్వకావ్యములలోని ప్రయోగముల నచ్చులో దిద్దిరి.

ఉదా—ఇంద్రసమాను న్నింద్రయశు-నావుడు న్నయ్యతి-సర్వము న్న తని-ఒనర్చున్న పరిమిన్పిష్ఠా-మొద-కొన్ని నిలిచినవి. ప్రసూ.౧౪.

వీనినిబట్టి ఒకటిన్నర-అఱున్నొకటి-మొదలగునవి సాధువులగు చున్నవి చెవి కింపగుచోట నీసంధి చేయఁదగును. సన్న చ్యుతః-పశ్య న్నితి ' ఇత్యాది నకారద్విత్వసంధులు సంస్కృతమందును గలవు.

సూ—ఒకానొకచోఁ బదాంతమందలి నకారమునకు మకారము పర మగుచో మకారమగును ౫౩

ఉదా—కమ్మనిలతాంతములకు మ్మొనసి-వృష్టిఁజేసె మ్మహానది- భార అర-3-114 ఇట్టివి మిక్కిలి తక్కువ.

సూ—సమాసమునందు ఉకారాంతములైన స్త్రీసమములకును పు-ంపు-లకును పరుషసరళములు పరము లగునపుడు నకారాగమము బహుళముగా నగును. ౫౪

నకారము విధించిన చోట్ల పూర్వసూత్రములనుబట్టి ద్రుతకా ర్యము లూహించునది.

ఉదా—చిగురు + న్ + కైదువు=చిగురుఁగైదువు-చిగురుంగైదువు సర సపు + న్ + పలుకు=సరసపుఁబలుకు - సరసపుంబలుకు బహుళ మనుటచే స్థిరము పరమగు నపుడును ఈయాగమ మొక్కొ కచో నగును. ఉదా—గరువపున్మరువు- మొ—ఈయాగమము నిత్యమని పూర్వమతము కాని, యిది రానిప్రయోగములు గన వచ్చును.

ఉదా—కొలువుకూటము-మంచుచినుకు - గోరుచుట్టు - ముదురుటేకు - టేకుతలుపు - బంగారుపళ్ళెము - పూర్వకాలపుచరిత్ర - మొ — కావునఁ బద్యరచనయందు గణయతిప్రాసల కుపయోగించు పట్టుదల నీయాగమము చేయవచ్చునుగాని ,వచనరచనయం దిది యావశ్యకము కాదు. ఆగమశాస్త్ర మనిత్యమని యార్యోక్తి.

సూ—ఉకారాంత స్త్రీసమములకను పు-ంపు-లకును, అకారాంత

గుణవాచకములకును, తనము పర మగునపుడు నకారము బహు
ళముగా నాగమ మగును. ౫౫

ఉదా—పడుచుఁదనము - పడుచుందనము - పడుచున్దనము సరసంపుఁద
నము-సరసంపుందనము-సరసంపున్దనము చక్కఁదనము-చక్కం
దనము - చక్కన్దనము పడుచు - సొగసు - దుడుకు - చుఱుకు -
దురుసు - కఱకు - ఆఁడు చక్క - చల్ల - కమ్మ - ఫుల్ల - తెల్ల -
విన్న - చప్ప - తియ్య మొద -

సూ—సమాసమందు ప్రాఁతాదుల తొల్లియచ్చుమీఁది వర్ణములకు
లోపము బహుళము ౫౬

ఉదా—ప్రాఁత + ఇల్లు ప్రాయిల్లు రాచ + అంచ=రాయంచ ఇట్లు
లేఁతదూడ, లేదూడ తనదుప్రాయందలమున్ స్థానికుఁ డొసంగి
పనుపన్ -ఆముక్త.

సూ—లుప్తశేషమునకుఁ బరుషములు పర మగుచో నకారాగమము
బహుళము. ౫౭

ఉదా—ప్రా+న్+చదువు=ప్రాఁజదువు క్రొ+న్+పసిఁడి క్రొంబసిఁడి
ఇట్లు-కెంపు-కెందామర. చెన్ను-చెంగలువ మీఁదు-మీఁగడ
పది, పందొమ్మిది సగము-సంగోరు మొద—బహుళ మను
టచేఁ గొన్నిట 'న కారము రాదు. రాచ+కొమరుఁడు=రాకొ
రుఁడు=రాచిలుక, రాతరుణి మొ— కొన్నిట సంశ్లేషమురాదు
వెల్ల+చామర=వెంజామర. ఇది యచ్చులో 'వింజామర
మైనది వెల్ల+చామర=వింజామర శ=ర అఱవములో 'వెణ్ శామర

సూ—క్రిందు మొదలగువాని లుప్తశేషమునకుఁ గొన్ని శబ్దములు పర
మగుచో దీర్ఘము వచ్చును. ౫౮

ఉదా—క్రిందు, క్రీఁగాలు- క్రీఁదొడ- క్రీఁగడుపు- క్రీసీడ- సామేను

సూ—క్రొత్తాదుల లుప్తశేషమున కొకప్పుడు నకారము రాదు. కొన్నిటి మీఁది హల్లులకు ద్విత్వము వచ్చును. ౫౯

ఉదా—క్రొత్త, క్రొత్తావి-క్రొక్కారు నెఱ, నెత్తఱి పొన్న పొత్తామర. క్రేవ క్రేగన్ను. చేఁద, చేత్రాడు-మొద- పొత్తామరనిమెడి నెత్తమ్మి కొలని' కాశ-

త్రాఁత-త్రాడు-మొదలగు వానిలోని రేఫము వైకల్పికముగా లోపించును. అందుచే, చేత్తాడు-అనుద్విత్వము వచ్చినది.

చేఁదు + త్రాడు=చేఁత్రాడు-అని శబ్దరత్నాకరము ఇది చేఁద యొక్క త్రాడుగాని, చేఁదునట్టి త్రాడు కాదు ఈపక్షములో సర్థ పుష్టి లేమియేకాదు. 'చేఁదు' తద్ధర్మవిశేషణ మగుటచే దువర్ణమే లోపింపదు.

సూ—నెఱాదుల తొలియచ్చుమీఁది వర్ణములకు లోపమును మీఁది హల్లునకు ద్విత్వము నగును ౬౦

ఉదా—నెఱ + వడి=నెవ్వడి నిండు + వెఱ=నివ్వెఱ, నిఱు + పచ్చ= నిప్పచ్చ ఇట్లు నెన్నడుము- నెమ్మది- క్రొవ్వాడి- మొద-

సూ—రెన్నెల్లాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు ౬౧

ఉదా—రెన్నెల్లు-రెణ్ణెల్లు-రెణ్ణాళ్లు-రెన్నాళ్లు-వేన్నీళ్ల-వేణ్ణీళ్లు-మూణ్నెల్లు వెణ్నాఱు,పట్టు+నేల=పన్నెల-చన్నీళ్లు-మొ-ప్ర సూ ౧౫

సూ—అవసానంబున ద్రుతస్వరమునకేని ద్రుతమునకేని లోపము బహుళము. ౬౨

ఉదా—నేను వచ్చెదను-నేను వచ్చెదన్' నేను వచ్చెద

పద్యరచనయం దీలోపము గణానుసారముగ నుండును

సూ—కాలవాచకమైన నాళ్లు పర మగునపుడు అన్ని-ఇన్ని-ఎన్ని-కొన్ని-శబ్దముల తుది నివర్ణము వైకల్పికముగాను లోపించును

ఉదా—అన్ని + నాళ్ళు=అన్ + నాళ్ళు= అన్నాళ్ళు-ఇన్ని ఇన్నాళ్ళు
ఎన్నాళ్ళు-కొన్నాళ్ళు

సూ—అంత-ఇంత-ఎంత-లకు దనుక-దాక-లు పరమగునప్పుడు తవర్ణము వైకల్పికముగా లోపించును ౬౩

ఉదా—అంత + దనుక = అందనుక అంతదనుక అంత + దాక = అందాక అంతదాక ఇట్లు, ఇందనుక-ఇందాక

సూ—అచ్చు మొదట గల కొన్ని శబ్దములు పరమగునప్పుడు పదిలోని దివర్ణమునకు నకారద్వయము బహుళముగా నాదేశమగును ౬౪

ఉదా—పది + ఇద్దఱు=పన్న్ + ఇద్దఱు-పన్నిద్దఱు-ఇట్లే పన్నిరువురు-
పన్నిద్దము- పన్నిల్లము- మొద—

గా—ప్రెండు-పన్నెండు-వ్యవహారసిద్ధములు ౬౫

గసడదవాదేశము

ఈ యాదేశము మిక్కిలి చిక్కైనది ఇది భారతకాలమునుండి నేటివఱకును బహువిధములు మాఱుచునే యున్నది. ఇందుకుముందు ప్రాచీనమతము *

సూ—ప్రథమమీది పరుషములకు గ-స-డ-ద-వ-లు, నిత్యము ౬౬
ఇది తత్సమాచ్ఛికముల కిట్లు చెల్లును

ఉదా—శ్రీ + పాలింపఁగ=శ్రీవాలింప గ- భార—
వీరక్ + కోపించిన=వీరగ్గోపించిన- ఉ-హరి—
పెంపు + పరీక్షింపమె=పెంపు వరీక్షింపమె- వసు—

* యుద్ధమల్లుని శాసనము నాఁడును భారత కాలమందును ప్రథమమీఁదియేపరుషము లకైనను గసడదవాదేశము నిత్యము-వికృతిశబ్దములమీఁది సాంస్కృతికపరుషములకు గసడదవలు రావు తత్సములమీఁది యేపరుషములకైనను నిత్యముగా వచ్చును— ఉదా—చిం ప్రథమమీదియాచ్ఛిక పరుషములకు దైయాదేశము వైకల్పికము తత్సమపరుషములకు రాదు అథర్వ శృంగారభూషణాదులమతము లింకను వేఱు

ఎవ్వాండు + పరించెను=ఎవ్వాండువరించెను-		కాశీఖం——
వీరులు + చూచి విరులు సూచి-		భార——
ఈ గారణము క్రియావ్యయములమీఁ దను గనవచ్చు
-నట్లు + తపంబు=నట్లు దపంబు-		నిర్వచ——
ఎట్లు + చూచి=ఎట్లు సూచి-		భార——
ఎందు + పోయెదు=ఎందువోయెదు-		భార——
ఇంకు + ప్రత్యక్షమై=ఇంకు బ్రత్యక్షమై-యు-		శాస——
రాదు + కదా=రాదుగదా——ఇత్యాదులు

కొన్ని ప్రాచీనశాసనము దేనాక భారతాదుల ప్రాతప్రతు స్త కములలోను గూడ నిట్లు గసడదవాదేశము నిత్యమై కనవచ్చును అచ్చు లోఁ బ్రాస్థలములమాత్ర మీయాదేశము నిలిచినది తక్కినచోటఁ బోయినది కొన్నిచోట్ల ఛందోదోషము గలిగించుటయే కాక శ్రుతిర మ్యము గూడఁ గాకపోవుటచేతనే అచ్చికములమీఁ ది తత్సమపరుషము లకు గసడదవాదేశ మాంధ్రశబ్దచింతామణికాలమందె పోయినది దానిలోని సూత్రమునుబట్టియే పూర్వలిఖితపుస్తకములలోఁ గనవచ్చె డి యాయాదేశ మచ్చులోఁ బ్రాసేతరస్థానములఁ బోయినది

ఇక సర్వాచీనమతము ——

గా——ప్రథమమీఁది అచ్చికపరుషములకు గసడదవలుబహుళము ఉది ఉదా——రాముడు+కదలె=రాముఁడుగదలె - రాముఁడుకదలె ఇట్లు అతఁడుసేసె-అతఁడుచెసె వాఁడు సనియె-వాఁడు చనియె, వీఁడు డక్కరి-వీఁడు టక్కరి, సీత దెచ్చె-సీత తెచ్చె, చెట్టువడె-చెట్టు పడె మొద——బహుళ మనుటచే కళలైన కొన్నిక్రియాపద ములమీఁదను అవ్యయములమీఁ దను ఉన్న యాచ్చికపరుష ములకుఁ గూడ నిక్కార్యము వైకల్పికముగ నగునని దెలియునది

ఉదా —వత్తురు + పోదురు=వత్తురు -పోదురు-వత్తురు పోదురు.

లేనుదలప లేనుతలంప అనుకుపోయి-అనుకుపోయి ఏమిచెప్పు దున్-ఏమిచెప్పుదునా, ఆహాపుట్టింపదే-ఆహాపుట్టింపదే-మొద—

ఇందయినను అపార్థము చునపుకును ప్రతికటువుగా నుండు నపుడును ఈయాదేశము చేయుట యుచితము గాదు

ఉదా—ఆపిల్లగోడలు-ఆమె సీరకట్టినది-అదిఁ కుర్చు - అనుపుదోఁచె న-రెండువాటలు-అనుసట్లు గసడదవాదేశము చేయుట తగదు

సూ—తాను-నేను-శబ్దములమీఁది పరుషములకు గసడదవలు రావు-నవి ప్రథమాంతము లైనను ప్రమతప్రకృతికములు గావున రతేవ సూత్రముచే గజడదబలే వచ్చును 22

ఉదా—తాను చెప్పె నేను జదివితిని

సూ—ప్రథమమీఁది తత్సమపరుషములకు గసడదవలు రావు 22

'రాముఁడు కరుణాభిరాము డనుట యుచితమైనను, రాముఁడు సాధకు డు-సౌమిత్రి సిరంజీవి- ఇత్యాదులు ప్రకృతికటువులే యగును. అదిగాక ఈ యాచారము పూర్వమే పోయినది

సూ —ద్వంద్వసమాసమునం దాచ్ఛికములమీఁది యాచ్ఛికపరుషము లకు గసడదవలు బహుళముగా నగును. 20

ఉదా—కూర + కాయ=కూరగాయలు కాళ్లు కాలుసేతులు - టక్కు-టెక్కు-లు-తల్లిదండ్రులు-ఊరుపలెలు మొద —

ద్వంద్వమునం దీయాదేశము నిత్యమని హరికవి చెప్పెనుగాని రాకపోకలు-అక్క-చెల్లెండ్రు-అందచందములు-మొ-సిద్ధములు

సూ—ఎవార్థక క్త్వార్థక సంబోధనాంతాములమీఁది యేపరుషముల కును గసడదవలు రావు 20

ఉదా—తా, నకిడంకన్- ఏ, కెక్కి-కడున్- చో, చ్చితగన్- త, ల్లీ కృప

చెసి- దాఁచనే లాకనకాఁరి- ర మ్మాచూతము- అది గోనా నఁడిమొ- ఇత్యాదిబహుప్రయోగములందు ప్రాసస్థానముల నీయాదేశము కినఁబడదు ఇది గో బురుషాహ్వాయము- కా పూ- ఇచ్చట గో మీఁద న వర్ణము పెరిగెది గో క॥

యూ—కాన్ లోని కకారమునకుఁ దప్ప వచనరచనయం దీగసడదవా దేశ మైచ్ఛికము 22

పద్యరచనయందు యతిప్రాసముల కీయాదేశమావశ్యకమైనను వచనరచనయం దావశ్యకము కాదు కాని యాచ్ఛికములైన-క-త-వర్ణ ములకు గ-ద-లా దేశ మగుట కొన్నిచోట్ల శ్రావ్య మగును. మొత్త ముమీఁద నీయాదేశ మిష్టమున్నఁ జేయవచ్చును లేకున్న మాన వచ్చును ఇకనో, కాన్‌లోని కకారమునకు మాత్రము గకారము నిత్యము ఉదా—చిన్నగాఁబొమ్ము వడిగా పోగెను

సూ—వాక్యముతుద ద్రుతస్వరమునకేని ద్రుతమునకేని లోపము బహుళముగ నగును. 23

ఉదా—పారము చదివెన్- పారము చదివె- పారము చదివెను- మొ—

బహుళ మనుటచేఁ బద్యపాదాంతమందు నిరు పొడవలసినచోట ద్రుతస్వరము మాత్రమే లోపించును

ఉదా—సత్యమువలనన ములు నూపు గౌరవంబున పేర్మెన్.

సూ—పద్వాయలు పర మగునపుడు కర్మపదముల మువర్ణకమునకు లోపముగాని నిండుసున్నగాని బహుళముగా వచ్చును 24

ఉదా—భయము+పడె=భయపడె- భయంపడె-భయముపడె-అదిపద ముచే, పఱుచు- పాటు- పట్టు- పెట్టు- మొ—

బహుళ మనుటచే స్పష్టపఱుచు-భంగపాటు-శ్రమపెట్టు-మున్న గు కొన్నిచోట్ల ములోపము మాత్రమే తెలుచుగ నగును పంతము

పట్టు-పంతంపట్టు-మున్నగు కొన్ని చోట్ల ములోపము రాదు[1] కర్మపదము లగుటచే ఫలము పడెను-కప్పను నాగముపట్టెను- మొదలగుచోట్ల కర్తృ వాచిముపర్ణకమున కీకార్యమురాదు.

సూ—కొన్ని సమస్త పదములలోని- ము- మి- మ- వర్ణములకును బూర్ణబిందువు వచ్చుచున్నది ౨౫

ఉదా—వేలము + పాట = వేలంపాట (ఏలము-హిం) బెల్లము + కొండ = బెల్లంకొండ, నడిమి+పల్లి = నడింపల్లి పందెము + పుంజు=పందెంపుంజు- మొద—

సూ—కొన్ని సమాసములందు మువర్ణకలోపము గనవచ్చును ౨౬

ఉదా—ప్రాణము + గొడ్డము=ప్రాణగొడ్డము ఇట్లు జీవగఱ్ఱ-కపిల కన్నులు-దినవెచ్చము-దినబత్తెము- నిత్యకడి-అందచందములు- మొదలగునవి భారతాదులందు గలవు వీనినిబట్టి మువర్ణక లోపము నొంది వాడుకలో స్థిరపడి గ్రాహ్యములైనవిమాత్రమే ప్రయోగార్హములు ఉదా—జీతబత్తెములు- మొ—

సూ—సమాసమందు చేతన్-తోడన్-వలనన్-అనువిభక్తుల తుదిఅకా రమునకు ఇకార మాదేశ మగును ౨౭

ఇట్లు విధించుటచేతనే విభక్తియొక్క నకారము లోపించును.

ఉదా—నీచేతన్ + పోరు=నీచేపోరు ఇట్లు నాతోడిచెలిమి- వానివలని నేరము- మొద—

సూ—హల్లు పరమగునపుడును అవసానమందును మధ్యమపురుష మువర్ణకము వైకల్పికముగ లోపించును ౨౮

ఉదా—చదువుము పాఠము-చదువు పాఠము, పని చేయుము - పని చేయు, అచ్చు పరమగునపుడు లోపింపదు. చూడుము మిటు.

---

1 అన్నంపెట్టు ఆయుధంపట్టు – వాడుకలోనివి

గా—వ్యతిరేకమధ్యము మువర్ణకమునకెల్ల మొదల లోపము వైకల్పికముగ నగును.

ఉదా—చూడక కిటు - కటు చూడకు - చూడకున్న - పక్షంబున- చూడకు మిటు- మొద-

—ఆమ్రేడితము పర మగునపో మధ్యమపురుష-ము ము- ప్రత్యయములకు లోపమును తత్పూర్వస్వరమునకు దీర్ఘమును బహుళముగను.

ఉదా—ఉండుండుము- ఉండుముండుము వినువినుము- వినుము వినుము

బహుళ మనుటచే రమ్మురమ్ము- రారమ్ము పొంపొమ్ము- పో పొమ్ము ఇత్యాదులందు ద్విత్వవర్ణాదులలోపమును దీర్ఘము కలిగినవి అను మనుము ఇత్యాదుల నేకార్యమునులేదు.

సూ—అనుకరణాన్తములు యథాప్రాప్తముగ [illegible] ౮౧

[illegible] గొబ్బగొబ్బ [illegible]

[illegible] మిటి-మిట్టు [illegible]

[illegible]

[illegible] ఇత్యాదులు [illegible]

[illegible]

[illegible]

సూ—[illegible] ౮౨

ఉదా— [illegible] గీటు [illegible] జలజల [illegible]

జలజల [illegible] మొద-

[illegible] ఉదా—[illegible]

[illegible] చీర—మొద—

సూ—[illegible] విభక్తి [illegible] ౮౩

ఉదా—వెకవెకలు-చెకచెకలు-కడబిడలు-గడబిడలు-మొ—
అనుధాతువుగోఁ జేరి యివి శబ్దపల్లవము లగుచున్నవి.

ఉదా—గిజగిజలాడు-లలలలాడు-కతకతలాడు-మొ-వీటినిబట్టి వీనికి
విశేష్య విశేషణాదిధర్మము లన్నియుఁ గలవని తెలియవచ్చెడి.

సూ—అనుకరణమందు విసర్గము లోపించును. ౮౪

అనుకరణ మనఁగా అనుధాతువును జేర్చి చెప్పుట.

జయతు మహారాజః+అనిరి=జయతు మహారాజ యనిరి.

వర్ధతాం శ్రీః+అనిరి=వర్ధతాం శ్రీ యనిరి.

సూ—విసర్గ లోపించుచోఁ గొన్నిటి యందుండు అకారమునకు ఓకా
రము వైకల్పికముగ నగును.

ఉదా—రామరాయణమో యనిరి. గతానుగతికోలోకో యనుచున్-
పాతుమా మీశ్వరో యని మొ—

సూ—అనుకరణమందు హల్లులకు ద్విత్వ మగును. ౮౬

ఉదా—పాయత్+అనుచు, పాయాత్తనుచు-ఆత్మార్థం పృథివీం త్యజే
త్తనెను-మొ—

సూ—హ్రస్వైక స్వరశబ్దముల మకారమునకు ద్విత్వము నిత్యము.౮౭

ఉదా—కస్త్వమ్+అనిరి=కస్త్వమ్మనిరి "జ్ఞాతిశ్చేదనలేనకిమ్మ
నెడివాచారూఢి" యను- హ్రస్వమనుటచే రక్షతు మామనె.

సూ—ద్విస్వరశబ్దముల మకారమునకు ద్విత్వము వైకల్పికము. ౮౮

ఉదా—దాసోఽహమ్+అనె=దాసోఽహమ్మనె-దాసోఽహమనె.

సూ—అనుకరణమం దుకారముమీఁది విసర్గకు 'వు' ఆదేశ మగును.౮౯

ఉదా—అయంగురుః+అనె=అయంగురువనె- ఇయంధేను వనె.

సూ—అనుకరణమునందు తుదిదీర్ఘమునకు హ్రస్వమురాదు. ౯౦

ఉదా—పాతు మాం పరమేశ్వరీయని- దుర్బలస్య బలం రాజా యనె

౧— [illegible] అర్థ[illegible] [illegible]
[illegible]
[illegible] చేయుట [illegible] గాదు. [illegible]

ఉదా— [illegible]
[illegible] కన్యలు.

౨— ఋ- ౠ- వర్ణములు [illegible] లకారము [illegible]. [illegible]

అనఁగా, [illegible] [illegible].

[illegible] [illegible] చేయును.

ఉదా— [illegible]

సంస్కృత సంధులు.

[illegible] [illegible].
[illegible] గ్రహింపవలెను.

సవర్ణదీర్ఘసంధి.

సూ— అ- ఇ- ఉ- ఋ- వర్ణములకు సవర్ణములు పరమగునపుడు [illegible]
[illegible] దీర్ఘము ఏకాదేశమగును. [illegible]

ఉదా— [illegible] + [illegible] = [illegible] - [illegible] - [illegible]
[illegible] - శ్రీ[illegible] - [illegible] - [illegible] - [illegible]
[illegible] - [illegible] - [illegible] - [illegible] ఏకాదేశమగుటచేత,
[illegible], [illegible], [illegible] [illegible]
తెలియును.

ఉదా— [illegible] - [illegible].

[illegible] సంధి.

సూ— [illegible] ఏకాదేశమగును.

ఉదా—[illegible]+[illegible]ము=[illegible]ము [illegible]+అలు=[illegible]లు, [illegible]+
[illegible]ము=[illegible]ము, బింబ+ఓష్ఠము=బింబోష్ఠము- మొ—
[illegible] బింబోష్ఠము
[illegible] గలుగును.

గుణసంధి

సూ—అవర్ణము ఇవర్ణము కలిసి ఏకారమగును. ౯౨

ఉదా—పరమ+ఈశ్వరుడు=పరమేశ్వరుడు. ఉమా+ఈశ్వరుడు=ఉమేశ్వరుడు. దేవ+ఇంద్రుడు=దేవేంద్రుడు. మొ—

సూ—అవర్ణము ఉవర్ణము కలిసి ఓకారమగును. ౯౩

ఉదా—సూర్య+ఉదయము=సూర్యోదయము మహా+ఉదధి=మహోదధి సీతా+ఊర్మిళలు=సీతోర్మిళలు మొ—

సూ—అవర్ణమునకు ఋవర్ణమునకు అర్ ఆదేశమగును. ౯౪

ఉదా—దేవ+ఋషి=దేవర్షి [illegible]+ఋషులు=[illegible]ర్షులు [illegible]

వృద్ధిసంధి

సూ—అవర్ణమునకు ఏ ఐ లలో నేది పరమైనను ఐకారమాదేశమగును. ౯౫

ఉదా—కరుణా+ఏకనిలయుడు=కరుణైకనిలయుడు సకల+ఐశ్వర్యములు=సకలైశ్వర్యములు మొ—

సూ—అవర్ణమునకు ఓ-ఔ-లలో నేది పరమైనను ఔకారమాదేశమగును. ౯౬

ఉదా—గంగా+ఓఘము=గంగౌఘము మహా+ఔన్నత్యము=మహౌన్నత్యము మొద—

యణ్ సంధి

సూ—అచ్చు పర మగునపుడు ఇవర్ణమునకు యకారము వచ్చును సవర్ణముకాని యచ్చని యర్థము ఇట్లేముందును గ్రహించునది

ఉదా—పతి + ఆజ్ఞ పత్ య్ + ఆజ్ఞ = పత్యాజ్ఞ-ఇట్లు అతి + ఉత్సాహము = అత్యుత్సాహము-మొ—

సూ—అచ్చు పర మగునపుడు ఉవర్ణమునకు వకారము వచ్చును. ౧౦౧

ఉదా—గురు + ఆజ్ఞ గుర్-వ్ + ఆజ్ఞ = గుర్వాజ్ఞ-ఇట్లు మను + అంతరము = మన్వంతరము-వధూ + ఆకృతి = వధ్వాకృతి-మొ—

సూ—ఋకారమునకు రేఫము వచ్చును ౧౦౨

ఉదా—మాతృ + ఆదరము-మాత్ ర్ + ఆదరము = మాత్రాదరము-పితృ + ఆనందము = పిత్రానందము-మొద—

హల్సంధులు

సూ—సకార తవర్గములకు-శవర్ణ చవర్గములు పరమైనయెడల క్రమముగా శవర్ణ చవర్గములే వచ్చును ౧౦౩

ఉదా—మనస్ + శీలము = మనశ్శీలము తత్ + చిత్రము = తచ్చిత్రము

సూ—అచ్చులును గ-జ-డ-ద-బ-మొదలగు కొన్నిహల్లులును పరమగునపుడు క-చ-ట-త-ప-లకు క్రమముగా - గ-జ-డ - ద-బ-లాదేశమగును. ౧౦౪

ఉదా—వాక్ + ఈశుడు = వాగీశుడు - దిక్ + గజము - దిగ్గజము - అచ్ + అంతము = అజంతము -అచ్ + జాతి = అజ్జాతి-

తురాషాట్ + ఆజ్ఞ- తురాషాడాజ్ఞ-రాట్ + డంబరము = రాడ్డంబరము

చిత్ + ఆనందము = చిదానందము-తత్ + దేశము = తద్దేశము-కకుప్ + అంతము = కకుబంతము- అప్ + బిందువు = అబ్బిందువు-

ఇట్లు, ప్రత్యగాత్మ-అజ్వర్ణము-తటిద్భీతి-మరుద్గణము-అబ్ధి-విద్వ ద్బృందము-మొ॥—

ఇట్లువచ్చినదకారమునకు-జ-ఝ-పరమగుచో జకారమువచ్చును

ఉదా—సద్ + జన్మము=సజ్జన్మము- తద్ + ఝరము=తజ్ఝరము-ఈవిధిలో ననేక భేదములు గలవు

సూ॰—అనునాసికవర్ణములు పరము లగునపుడు క-చ-ట-త-ప- లకు ఆయావర్గులలోని యను నాసికవర్ణములు వచ్చును. ౧౦౫

ఉదా—వాక్ + మయము=వాఙ్మయము అచ్ + మధ్యము=అఞ్మధ్యము విరాట్ + మహిమ=విరాణ్మహిమ జగత్ + నాటకము= జగన్నాటకము అప్ + మయము=అమ్మయము.

సూ—క-చ-ట-త-ప-లకు పరమైన శవర్ణమునకు వైకల్పికముగా ఛకారము వచ్చును. శవర్ణము పరమగునపుడు తకారమునకు చకారము నిత్యముగ నగును ౧౦౬

ఉదా—త్వక్ + శోభ=త్వక్ఛోభ- త్వక్శోభ అచ్ + శబ్దము=అచ్ఛబ్దము-అచ్శబ్దము విట్ + శూద్రులు= విట్ఛూద్రులు= విట్శూద్రులు, విద్యుత్ + శక్తి=విద్యుచ్ఛక్తి-విద్యుచ్శక్తి అప్ + శీలము =అప్ఛీలము-అప్శీలము.

సంస్కృతములం దీవిధి వైకల్పికమైనను తెలుగున విద్యుచ్ఛక్తియే సాధ్యము

సూ—పదాంతమందలి సకారమునకు క-ఖ-పరమైనచో జిహ్వామూలీయమును ప-ఫ-పరమగుచో ఉపధ్మానీయమును వచ్చును.

ఉదా—యశస్ + కాయము = యశఃకాయము, అయస్ + ఖడ్గము = అయఃఖడ్గము, మనస్ + పద్మము = మనఃపద్మము తేజస్ + ఫలము=తేజఃఫలము.

కాము-కాంత-కుంభ-పాత్రాదులు కొన్ని పరమగునప్పుడు [illegible]ర్యము రాదు శ్రేయస్కాముఁడు-అయస్కాంతము-ఇత్యాదులు మఱియు ఓకారము పరమగునపుడు సకారమునకు విసర్గమే నిత్యము-మనఃక్షోభము-మనశ్శాంతి-యశః-మొ—

సూ—మనస్ మొదలగువాని అస్ నకును దానికిం బరమైన అకారమునకును ఓకారము ఏకాదేశమగును ౧౦౮

ఉదా—మనస్+అభిరాముఁడు=మనోఽభిరాముఁడు, శ్రేయస్+అభిలాష=శ్రేయోఽభిలాష వయస్+అంతరము=వయోఽంతరము పయస్+అబ్ధి=పయోఽబ్ధి-మొ- ఽ ఈగుర్తు అకారమును దెలుపుచుండును

సూ—కొన్ని హల్లులు పరమగునపుడు పదాంతమందున్న అస్ నకు ఓకారము వచ్చును ౧౦౯

ఉదా—మనస్+నాయకుఁడు=మనోనాయకుఁడు ఇట్లు అయోమయము-పయోముఖము-తపోధనులు-శ్రేయోవృద్ధి-

సూ—అజంతములైన ఉపసర్గలమీఁదను సిద్ధసమాసమందును ఛకారము పరమగునపుడు అచ్చునకు చకారాగమమగును ౧౧౦

ఉదా—ప్ర+చ్+ఛన్నము=ప్రచ్ఛన్నము మేఘ+చ్+ఛాయ=మేఘచ్ఛాయ ఇట్లు విచ్ఛిత్తి-తరుచ్ఛాయ-స్వచ్ఛందము-

ఇది సంధిప్రకరణము

ఇది

శ్రీ చన్న బ్రహ్మయశాస్త్రి గురువరకరుణాధీన వాణీనిలయుండగు
ముళ్లాది సూర్యనారాయణశాస్త్రిచే రచియింపఁబడిన
సూర్యనారాయణీయంబను ఆంధ్రభాషాను
శాసనమందు ప్రథమభాగము.



సూర్యనారాయణీయము

ఆంధ్రభాషానుశాసనము

ద్వితీయభాగము

శబ్దప్రకరణము

డుప్రత్యయాంతముల రూపనిష్పత్తి

విభక్తి ప్రకరణమునఁ జూపఁబడిన నామ విభక్తులలో నేవి యేజాతిశబ్దములకంటె వచ్చునో, అవి వచ్చునపు డెట్టియాగమాదేశములు వచ్చునో, ఆవిషయ మీశబ్దప్రకరణమునఁ దెలుపఁబడును. విడిచినవిభక్తులను విభక్తుల రూపాంతరములను విభక్తిప్రకరణమున నుదాహరించినశబ్దములనుబట్టి గ్రహించునది. ప్రాతిపదికము నామ మని మున్ను చెప్పఁబడినది.

సూ—డుప్రత్యయార్హములైన తత్సమాచ్ఛికనామములును డువర్ణాంతములైన కొన్ని సర్వనామములును డుమంతము లనఁబడును ౧

ప్రథమైకవచనమున 'డు' ప్రత్యయము రాఁదగిననామము లని యర్థము.

తత్స—అకారాంతములు మహద్వాచకములునైన రామ- కృష్ణ- సుందర- రాజపురుష- మొ—

ఆచ్ఛిక—మహద్వాచకములైన బల్లిదాదులు బల్లిద-కావల-మొక్కల
ఉక్కివ-మొద- తమ్ముఁ-అల్లు ఒడయ-రాయ-మొ- మగ-
మనుమ-రంగ-మొద-మత్స్యర్థాదుల- వచ్చు- ఆ-ఈ-కా-గా-
ప్రత్యయములు తుదఁగలవియు- అమహద్వాచకములైన-కొయిర -
కర్తృ-మొద- వాఁడు-వీఁడు-ఎవఁడు-ఒకఁడు-అనెడి సర్వనామ
ములును, ఇందు 'డు మంతము లని వ్యవహరింపఁబడును

సూ—డు-ము-వు-తుద లేని ప్రథమాంతశబ్దములు స్త్రీసమములు— ౨

స్త్రీ సమము లనటచే నట్టివానికి స్త్రీ లింగశబ్దములకుం బోలె, వ్యాకరణకార్యము లగు ననియు కొన్ని పుంలింగములై అకారాంతములుగాఁ గనవచ్చుచున్నను వానికి ఉత్వ డుప్రత్యయాదులు రా వనియుఁ దెలియునది-ఉదాహరణములు ముందుముందు గనవచ్చును

సూ—మహద్వాచకము లయిన తత్సమనామములయొక్కయు బల్లిదా
దులయొక్కయు చివరనున్న అకారమునకు ఉకారము బహుళ
ముగా నగును ౩

ఉదా—రామ-రాము ధీర-ధీరు రాజపురుష-రాజపురుషు బల్లిద-
బల్లిదు ఇత్యాదులకు ఉకారము నిత్యము

బహుళ మనుటచే మిత్రాదులకు దూతాదులకు ఒడయుండులకు ఉకారము వైకల్పికము. మగాదులకు, కయిరాదులకు, ఉకారము రాదు

సూ—మహద్వాచకములై డుమంతము లయిన నామములకును
కయిరాదులకును ప్రథమైకవచనమున 'డు' వచ్చును, ౪
వి ధ-ప్ర-౭ సూత్రముచే డుప్రత్యయమువెనుక బిందువువచ్చును.

ఉదా—రాముఁడు-మిత్రుఁడు-దూతుఁడు-గురుఁడు- విధాతృఁడు - బల్లి
దుఁడు-తమ్ముఁడు-ఒడయుఁడు మగఁడు-మనుమఁడు - బాపఁడు-

రంగఁడు-లింగఁడు-పాపఁడు - బిడ్డఁడు - పిల్లఁడు - కుఱ్ఱఁడు - గరు డఁడు - మూలఁడు - గొల్లఁడు - ప్రేఁడు - ఱేఁడు - వన్నెలాఁడు - మూవటీఁడు-చెలికాఁడు- ఎల్లిగాఁడు - అందగాఁడు - ఇత్యాదులు మగాదులు

ఆయిరఁడు - కత్తెరఁడు- జన్నఁడు- సీలఁడు- బొల్లఁడు- నడగఁడు - మొదలయినవి కయిరాదులు.

సూ—బహువచనమున 'లు వర్ణక మగును

ఉదా—రాములు-బల్లిదులు-మగలు-కయిరలు

సూ—ఒడయాదులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు— ౬

ఉదా—ఒడయఁడు-ఒడయుఁడు. ఒడయలు-ఒడయులు- యువతిమండ లముల కొడయుఁడవుగమ్ము" జై. భా ఇక్కడ ఏకవచనమున- నాయఁడు-నాయుఁడు రాయఁడు-రాయుఁడు బహువచనమున- నాయలు లేదు రాయలు అన్నది. కృష్ణదేవరాయలు కృష్ణ రాయలతో దివి కేగె లేక పెద్దన-నాయుళ్లు రాయుళ్లు. వాడుక ఒడయురా లన్నరూపము నేఁడు వాడుకకు వచ్చినది. పదాంతరముతోఁ గలసినపుడు సుబ్బారాయుఁడు. వెంకటరా యుఁడు. ఇవి సంజ్ఞలు

ఇంతటనుండి రూపనిష్పత్తి కొఱకతత్సమశబ్దమును ఒకయాచ్ఛిక శబ్దము నుదాహరింపఁబడుచుండును విశేష మున్నచోట్ల నానాశబ్ద ములు నుదాహరింపఁబడును.

ప్ర- రాముఁడు- రాములు   రాయఁడు- రాయలు

విభ- ౨-3 సంబోధన సూత్రములచే ఏకవచనమున అ- బహు వచనమున అర-వచ్చును. ఓ-మొదలయినవి మొదలఁ జేరును.

సం-ఓరాముఁడ- ఓరాములార ఓరాయఁడ- ఓరాయలార
రాముఁడ- రాములార రాయఁడ- రాయలార

సూ—సంబోధనమునఁ దత్సమనామముల ఉకారముమీఁది ఁడు ప్రత్యయమునకు లోపము వైకల్పికముగా నగును అగుచో శాస్త్రముచే వచ్చిన ఉకారమునకు అకారము వచ్చును ౭

ఉదా—(ఓరాము + డు) ఓరామ-తత్సమము లనుటచే, ఒబల్లిదుఁడ- ఓతమ్ముఁడ ఇత్యాదులందు డులోపము రాదు 'ఉకారము మీఁది' యనుటచే ఓరాయఁడ ఓజేఁడా ఓవిధాతృఁడ ఇత్యాదులందు డులోపము రాదు శాస్త్రముచే వచ్చిన యనుటచే గుర్వాదుల ఉకారమునకు అకారము రాదు దీర్ఘము రాఁగా, ఓగురూ రాయఁడు శబ్దము సంజ్ఞలలోఁ జేరి సంస్కృతప్రాయ మగునపుడు, డులోపము వచ్చును. శ్రీకృష్ణరాయా?

సూ—ఓయి మొదలగువానికిఁ బ్రత్యేక ప్రయోగమును గలదు. ౮

ఉదా—రావోయి ఓరి పోరా ఓసి పోవే- ఇత్యాదులు

సూ—సంబోధనమునఁ బదములతుదనున్న అకార ఇకారములకు దీర్ఘము వైకల్పికము. ౯

సంప్ర ఓరాముఁడా- ఓరాములారా ఓరాయఁడా- ఓరాయలారా
ఓరాముఁడ-ఓరాయఁడ ఓహరి-ఓహరీ

సూ—మధ్యమపురుషక్రియాసంబంధమున 'అర' వైకల్పికముగా లోపించును. ౧౦

ఉదా—వినుఁడు బాలకులు. వినుఁడు బాలకులార వినుఁడు ప్రసిద్ధులైన పృథివీపతులు భార-ఆది.

సూ—డుమంతములకును ఇవర్ణాంతములకును ఐకారాంతములకును ద్వితీయైకవచనమున 'ని' ప్రత్యయమును వీనికి బహువచనము

నంమున తక్కిన యెల్ల శబ్దములకు రెండువచనములందును న-ప్రత్యయమును వచ్చును. ౧౧

ఉదా—భీముని-బల్లిదుని-మగనిని-కవిని-స్త్రీని - వైని- కైని, భీములను కవులను- స్త్రీలను, సీతను - సీతలను - వధువును - వధువుల ను - కన్నెను- కన్నెలను మొద—

సూ—మహద్వాచకము లైన సర్వనామములకును మగాములకును కయిరాదులకును ద్వితీయాదుల యేకవచనములందు నిత్యము గాను, తక్కిన మమంతములకు వైకల్పికముగాను నివర్ణ మాగమ మగును. ౧౨

ఉదా—వానిని-మునిసిని-కయిసిని వానిచేతన్ - ఘునిచేతన్ - చేసి చేతన్ - చెలికానిచేతన్ - మొద — భీమునిని-భీముని-భీమునిచేతన్- భీముచేతన్ తెమ్మెరనిని - తెమ్మెర- తెమ్మెరనిచేతన్ - తెమ్మెరచేతన్ విధాతృనిని-విధాతృని-విధాతృనిచేతన్-విధాతృచేతన్ గురునిని- గురుని - గురునిచేతన్ - గురుచేతన్ - మొద— ఇను కార్తవిభ క్తించెను గ్రా॰ ఇది -

సూ—ఏక నామములకును ద్వితీయాది బహువచన ప్రత్యయములు పరములగునపుడు నివర్ణ మాగము కాను ౧౩

ద్వి- రామునిని- రాముని రాములను. రాయనిని- రాయలను

తృ- రామునిచేతన్-రాములచేతన్-రాయనిచేతన్-రాయలచేతన్

సూ—ఏ- మీ- శబ్దములకు తప్ప ఇవర్ణముమీదను ఐకారము మీదను నన్ షష్ఠియు తక్కిన యచ్చులమీద 'కున్ షష్ఠియు వచ్చును. ౧౪

ఇవర్ణ మునకుచ నామముయొక్క - అగముయొక్క - ఆదేశము

-మో, - [illegible]ములు, ఉకారములు గాఁడ గ్రాహ్యములు. ఏ- మీఁ-
ఁది కన్ ప్రాయమే వచ్చు

ఉదా—రేకన్- మీఁకన్ హాకన్- క్రీకన్- [illegible]కన్- పాంచాలికన్ -
గోకుకన్- విధాతృకన్ గోవిందునకన్- విధాతృనకన్ -
లక్ష్మికన్- [illegible]కన్- సీతకన్- కన్యకన్ - మొద—

సూ—ఉకారాంతములకు మీఁది షష్ఠీవిభక్తియగు 'ని' వర్ణాగమము
బహుళముగా నగు ౧౫

౧౫ సూత్రమువలనవచ్చు నివర్ణము వైకల్పికముగావున అది
రానప్పుడు దీర్ఘ వర్ణమునకు వచ్చిన నివర్ణముమీఁద కన్, నివర్ణము
మీఁద కన్ వచ్చును

ఉదా—భీమునికిన్- విధాతృనికన్ చెట్టునికన్- కోఁతినికన్

సూ—బహుళగ్రహణముచే ఉత్తరదిక్కున - పరమహానాభక - క్రొత్తనాడు
పు- మొ- పూర్వప్రయోగములు సాధితములు-ప్ర-సూ- ౧౬

అయినను అనుమహద్వాచకములో అకారాంతములు ఉకారాం-
తములు నై - రేఫమహాచ్ఛికములకు (రామునికన్- వంతునకన్) నివర్ణా
గమము వైకల్పికముగఁ జేసినఁ జేయవచ్చును గాని భీమునకున్- విధా
తృనకన్- అని తెల్పునపాత్త్రమైన నవర్ణాగమము చేయకుండుట యుచి
తము కాదు శిష్టులగు రాయలయు ప్రయోగము దీనికి శరణము.

షష్ఠీ-రామునియొక్క-రాములయొక్క-రాయనియొక్క-రాయలయొక్క-
రామునికన్-రాములకన్-రాయనికన్-రాయలకన్-
రామునకన్-రాములలోపలన్-రాయలలోపలన్.

సూ—సప్తమికి [illegible] వాచకముమీఁద-అందు-వన్, కర్తృ
వాచకముమీఁద అందు- చేఁతన. ౧౬

ఉదా—రాముడందు- [illegible]ముకన్ తెలివునందు- తెలివునన్ దేవునందు-

మిత్రములందు-రీయందు- తలయందు- గోనెయందు-మున్నగు—

'పై' మున్నగు శబ్దములమీఁది- అందు- న్- లను

రావు. 'పైనన్' అని ప్రయోగించుట పొరపాటు 'పైని' అని వ్రాయ వలెను ఇది సప్తమ్యర్థమున స్థితిమాత్రము.

సూ—అందు ఏకవచనమునందు ఉకార ఋకారములకు నిత్యముగాను

ఆగమ ముకారణముమీఁదను అమహద్వాచకముల ఆగమ పూర్ణ

ముమీఁదను వైకల్పికముగాను, నకార మాగమ మగును. ౧౭

ఉదా—గోవిందు + న్ + అందు = గోవిందునందు-పితృనందు, మిత్ర

మునందు మిత్రమునందు, వనమునందు- వనమందు; తనువునందు-

తనువందు

అమహద్వాచకము లనుటచే, పశువు-గుఱ్ఱపు-మొదలగు మహతీ మహద్వాచకముల ఆగమ పూర్ణముమీఁద నకారము నిత్యముగా వచ్చునని తెలియునది పశువునందు-గుఱ్ఱమునందు.

ఆగమ [illegible] కందువర్ణకము పర [illegible] నగాగమంబు విభాష ౦" [illegible] చిన్నయసూరి వ్రాసెను గాని వన మందు-పథువందు-[illegible] ప్రయోగములు ప్రాచీనగ్రంథములం [illegible] రావు- [illegible] వర్ణాగమము వ్రాసియున్నను, అందుచే [illegible] నిత్యాగమము మగును.

[illegible] రాముని యందు-రాములయందు. రాయనియందు రాయని యందు రామునందు - రాములందు - రాయలందు.

అందు' [illegible] ఆగమ పూర్ణముల [illegible] వైకల్పికముని తెలియునది. [illegible] ధకర్తలను [illegible] రముల నూహింపుము [illegible], గోవిందునకు - పాత్రునకు - యోధునకు - [illegible] భునకు-కర్తృనకు [illegible] మునకు- [illegible] మునకు మొదలగునవి రామునకు

వలెను మగఁడు - మనుమఁడు-కయిఁడు మొదలయినవి రాయఁడు శబ్దమువలెను, విభక్తులను జెందును.

సూ—ఉకారాంతములు లైనతత్సమనామములకును గోశబ్దమునకును ప్రథమైకవచనమునఁ వుప్రత్యయము బహుళముగా నగును ౧౫

ఉదా—మనువు - తనువు - వధువు - ధేనువు - భానువు - గోవు - మొద—

బహుళ మనుటచే గుర్వాదులకు డుప్రత్యయము కూడ వచ్చును ఉదా—గురువు-గురుఁడు శంభువు-శంభుఁడు, విష్ణువు-విష్ణుఁడు

సూ—అకారాంతములు అమహద్వాచకములు నయినతత్సమనామములకును మిత్రాదికళత్రాదులకును ప్రథమైకవచనమునకు ముప్రత్యయము బహుళముగా నగును ౧౬

ఉదా—వనము-జలము-ధనము-విశ్వము-వ్యాఘ్రము-వృకము-మృగము-శార్దూలము-విహంగము-కీటకము-నాగము-మొద— కళత్రము మహతీవాచకము అపత్యము-సంతానము-జనము మొదలయినవి మహన్మహతీవాచకములు

బహుళ మనుటచే మహత్తులైన మిత్రాదులకు వైకల్పికముగ డుప్రత్యయము కూడ వచ్చును

ఉదా—మిత్రము-మిత్రుఁడు శరణము-శరణుఁడు, ప్రధానము-ప్రధానుఁడు, పాత్రము-పాత్రుఁడు జనశబ్దము వ్యక్తివాచకమగుచో జనుఁడు-జనులు

సూ—విధాత్రాదులు కొన్నిటికి డు ప్రత్యయము వైకల్పికము ౨౦

ఉదా—విధాతృఁడు డు రాని పక్షమున ౯౭ సూత్రముచే అత్వ్రత్రి త్వములు-విధాత-సవిత-నేత-మొ—కొన్ని యనుటచే దాతృ-పితృ ఇత్యాదులకు డుప్రత్యయము రాదు. దాత-పిత—

సూ—మహద్వివక్షయందు సముద్రాదులకు 'ఉ'వర్ణకము వచ్చును. నామము తుది అకార ముకార మగును. ౨౧

ఉదా—సముద్రుఁడు-**మేఘుఁ**డు-**హి**మవంతుఁడు-మైనాకుఁడు మొద-వివక్ష లేనిచో మువర్ణకము- సముద్రము

సూ—వృద్ధాదుల ఉవర్ణకము బ**హుళ**ముగ లోపించును. ౨౨

ఉదా—వృద్ధ-వృద్ధుఁడు. ఇట్లు నీచ-చార్వాక - దాస-గృహస్థ-మూర్ఖ-ధూర్త-బందుగ-మొద— బహుళ మనుటచే భట్టశబ్ద మునకు నిత్యము "మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్"

సూ—దూతాదులకు స్త్రీసమత్వము బహుళము. ౨౩

ఉదా—దూత-దూతుఁడు. ఇట్లు-యోధ - శంఠ - మొద — అమహ ద్విశేషణము లగునపుడు స్త్రీసమత్వము నిత్యము. "సింగంబు దూత యగు జంబుకంబు"

సూ—ప్రత్యేకప్రయోగమున దేవశబ్దమునకు బహువచనమును సుర శబ్దమున కేకవచనమును లేవు. సంస్కృతసమాసమందుండును. ౨౪

ఉదా— దేవుఁడు, సురలు, భూదేవులు-భూసురుఁడు. దేవుళ్లు అని వాడుక కలదు. "నెయ్యి దేవుళ్ళకు మ్రొక్కి—"

సూ—సురశబ్దము నిత్యముగాను అసురశబ్దము వైకల్పికముగాను స్త్రీసమము లగును. సిద్ధసమాసమునఁ గావు. ౨౫

ఉదా—సుర-సురలు; అసుర-అసురుఁడు; అసురలు-అసురులు; అవనీ సురుఁడు; బలాసురుఁడు-నిఖిలాసురులు.

సూ—మతుబంత వస్వంతముల ద్వితీయైకవచనరూపములు తెలుఁ గున నామము లగు నగుచోఁ దుదిమకారము లోపించును. ౨౬

ఉదా—శ్రీమంతమ్. శ్రీమంత. విద్వాంసమ్-విద్వాంస. శ్రీమంతో భగవంతో-గుణవంతో మొద — ప్రాకృతప్రథమైక వచనరూప

ములనుండి శ్రీమంతుఁడు మొదలగు మతుబంతములుపుట్టిన వనియుఁ దలంపవచ్చును.

సూ—మహద్వాచక తత్సమ మతుబంతాదినామములు రామశబ్ద తుల్యములు. ౧౭

ఉదా—శ్రీమంతుఁడు విద్వాంసుఁడు మొద - ఇవి మహతీవాచకము లగుచో, శ్రీమతి-శ్రీమంతురాలు, విదుషి-విద్వాంసురాలు-

సూ—కొన్ని మతుబంతముల ప్రథమైకవచనరూపమే వైకల్పికముగ నామ మగును. అగుచో దానికి ఉకార మాగమ మగును. ౧౮

ఉదా—భగవాన్+ఉ=భగవాను, హనుమాన్+ఉ = హనుమాను, రామశబ్దమునకు వలె ప్రత్యయాదులు వచ్చును

కొదా—భగవానుఁడు-హనుమానుఁడు-ఇత్యాదులు.

పక్షమున-భగవంతుఁడు, హనుమంతుఁడు.

దీనిరూపాంతరము హనుమ. 'పడగనున్న హనుము భయవిహ్వలుఁడు గాఁడు" హనుమఁ డనియు వాడుక గలదు.

సూ—కొన్ని సంస్కృతహలంతముల ప్రథమైకవచనాంతము లిందు నామము లగు నగుచోఁ దుదిహల్లునకు ద్విత్వమును ఉత్వమును బహుళముగా నగును- ౧౯

ఉదా—ఋత్విక్+క్-ఉ-ఋత్విక్కు-ఇట్లు, వణిక్కు-సమ్రాట్టు పరిషత్తు-కకుప్పు.

వాక్కు-వాకు, స్వరాట్టు-స్వరాటు, మరుత్తు-మరుతు-ఇత్యాదుల ద్విత్వము వైకల్పికము.

బహుళ మనుటచే, కొన్ని నామంబుల తుదిహల్లునకు లోపంబును గలుగవచ్చును.

ఉదా—ఇంద్రజి, జగము-పక్షమున నింద్రజిత్తు. జగత్తు.

సూ—సంస్కృత హలంతములు కొన్నిటి ద్వితీయైకవచనరూపంబులు నిజనామము లగు నగుచో వానితుది మకారము లోపించును. ౩౦

వీనికి 'మ'శబ్దమునకువలెనే నువర్ణకాదు లగును.

ఉదా—ఋత్విజమ్-ఋత్విజ-ఋత్విజుఁడు. ఇట్లు, వణిజుఁడు. ఇంద్రజితుఁడు-పరీక్షితుఁడు సుహృదుఁడు-దుర్హృదుఁడు-మొ॥ —

సూ—వేధశ్శబ్దమునకు నిత్యముగా పురోధశ్శబ్దమునకు వైకల్పికముగా సలోప స్త్రీసమత్వము లగును. ౩౧

ఉదా—వేధస్-వేధ; పురోధస్-పురోధ, పక్షమున ౨౯ విధిచే పురోధసుఁడు.

సూ—కొన్ని సకారాంతముల తుది సకారమునకు లోపమేని, ద్విత్వోత్వములేని బహుళముగ నగును.

ఉదా—శిరస్-శిర. వక్ష్యమాణవిధిచే, ము ప్రత్యయము రాఁగా శిరము. లోపించనిచో, శిరస్సు-శిరసు ఇట్లు, మనము-మనస్సు-మనసు; శ్రేయము-శ్రేయస్సు, తపము-తపస్సు, తేజము-తేజస్సు-మొ॥ — బహుళ మగుటచే, పయఃప్రభృతుల సకారమునకు లోపము రాదు. ద్విత్వోత్వములు నిత్యము.

ఉదా—పయస్సు-సరస్సు-సుమనస్సు-మఱియు, అర్చిస్-అర్చి. అర్చిస్సు ధనువు-ధనుస్సు. మొదలయినవి యథాప్రయోగముగా గ్రాహ్యములు.

సూ—మహద్వాచకము లయిన కొన్ని సకారాంతశబ్దముల సలోపరూపమేని ద్వితీయైకవచనరూపమేని తెలుఁగున బహుళముగా నామ మగును. అగుచోఁ దుదిమకారము లోపించును. ౩౩

రెండుపక్షములందును ప్రాతిపదికసంబంధమైన అకారమునకు ఉకారము వచ్చును.

ఉదా—అంగిరస్-అంగిర-అంగిర; అగిరసమ్-అంగిరస-అంగిరసుడు;

డు ప్రత్యయము రాఁగా నామశబ్దము వలెనగును. అంగిరుఁడు, అంగిరసుఁడు. ఇట్లు, ప్రచేతుఁడు-ప్రచేతసుఁడు, ఉగ్రశ్రవుఁడు- ఉగ్రశ్రవసుఁడు - ఊర్ధ్వరేతుఁడు - ఊర్ధ్వరేతసుఁడు- మొద— బహుళ మనుటచే బహువ్రీహిని కొన్నిటికి సలోపము నిత్యము. దిగ్వాసుఁడు దుర్వాసుఁడు - శ్రీవత్సవక్షుఁడు— మహాయశుఁడు- మొద— పురోధశ్శబ్దము ద్వితీయైకవచనరూపమే నామమగును- పురోధసుఁడు.

ఈ కార్యము సుమనశ్శబ్దమునకు రాదు. సుమనస్సు. ఉగ్రశ్రవస్సు అనియుఁ బ్రయోగము గలదు.

కొన్ని యనుటచే, నవయస్కుఁడు- లబ్ధయశస్కుఁడు- మొదలగుచోట్ల కప్రత్యయము వచ్చుచోఁ బై కార్యము రాదు. లబ్ధశ్రేయుఁడు-లబ్ధశ్రేయసుఁడు-స్థిరచేతుఁడు-దృఢచేతసుఁడు-అని ప్రయోగింపరాదు. ఈవిషయము ప్రయోగ. వ్యవహారముల నెఱుంగునది.

దుర్వాస శబ్దమును అకారాంతముఁగా గొందఱు వాడిరి.

"ఉర్వి కొప్పుగుదాని యుత్తరంబునను। దుర్వాసతీర్థ మొత్సకతమైఁజూడు" పండితా— దుర్వాసమహామునిపతి। పర్వాన దయ నటకు వచ్చె. ప్రభులిం— ఇట్టివి సాహసికములు.

సూ—విశ్వకర్మాదిశబ్దముల నకారము లోపించును. వానికి స్త్రీసమత్వము బహుళముగ నగును. 58

ఉదా—విశ్వకర్మన్, విశ్వకర్మ. స్త్రీసమము గానియపుడు, ఉకారము వర్ణకములువచ్చును. విశ్వకర్ముఁడు. ఇట్లు- ఆత్మ-దేవశర్మ-కృతవర్మ - పరమాత్మ- పూష- మొద— బహుళ మనుటచే సుధన్వ-సుత్రామ-సుపర్వ-సహజన్మ - అర్యమ-కృతకర్మ-ధృతి

వర్మ-మహామహిమ-మొదలగువానికి స్త్రీ సమత్వము రాదు. సుధన్వుడు-సుత్రాముడు-మొద- మఱియు ఋత్విగ్విప్ర చతురాస్య వాచక మైన బ్రహ్మశబ్దము నిత్యముగా స్త్రీసమము. బ్రహ్మ-బ్రహ్మలు.

సూ—మహద్వాచకము తత్సమము దీర్ఘపూర్వము లకారోపధము అకారాంత మైన నామముకంటెను, పగతు మొదలగు నాచ్ఛికములకంటెను పర మయిన- లు-ల- లకు, రు-ర-లు బహుళముగా నాదేశ మగును. 35.

ఉదా—బాలు + లు = బాలురు, బాలు + లను = బాలురను, పగతు + లు = పగతురు-పగతు + లను = పగతురను, మొద—

ఇట్లు లోకపాలురు-సుశీలురు-దయాళురు; అల్లురు- నెయ్యురు-బలియురు- మార్తురు- మొద- బహుళ మనుట దీర్ఘపూర్వములు కాని కొన్ని తత్సమములకుఁ గూడఁ బై కార్యము కలదనుటకు.

ఉదా—మలినురు- మల్లురు-మొద—

సూ—గండాదులమీఁది బహువచన లకారమునకు రేఫమును, దాని వెనుక నింపుసున్నతోఁగూడిన డకారమును బహుళము. 36.

ఉదా—గండఁడు + లు, గండ + ండ్ + రు = గండండ్రు- గండండ్రను - మిండండ్రు- మిండండ్రను. గండలు-మిండలు- అనురూపములు నరసింహవ్యాకరణమునఁ గలవు "మిండ లయ్యెడన్" కవికర్ణ— "నలకూబరాదులు ననుపుమిండలు" కాశీఖం—

సూ—మగాదులమీఁదను, కయిరాదులమీఁదను, ఈప్రత్యయాంతములమీఁదను, బహువచన లకారమునకు రేఫమురాదు. 37.

ఉదా—మగలు- మనుములు; కయిరలు- జన్నలు; సాలీలు- సంగడీలు-

మావటీలు- మొద- కాని, "తరలు నని మావటీండ్రు కొలువ లపడంగ" కువల-

సూ—కాప్రత్యయాంతములమీఁది ప్రథమాబహువచన లకారమునకు రేఫము గాని శకటరేఫముగాని బహుళముగా వచ్చును. రేఫమునకు వెనుకఁ బూర్ణబిందుపూర్వక డకార మగును. ౩౮

ఉదా—చెలికాఁడు-చెలికాండ్రు-చెలికాఱు; చెలికాఁడిని-చెలికాండ్రను, విలుకాండ్రు- విలుకాఱు. వేటకాండ్రు- వేటకాఱు- మొ — ఇట్లు కాప్రత్యయాంతముల కెల్ల నుభయరూపము లగునని పూర్వుల యభిప్రాయము. కాని, అందగాఱు- బేరగాఱు- వినరావు- కనరావు. 'కాఱు' మీఁద లువర్ణము చేర్చి తిక్కన ప్రయోగించెను "వేడుకకాఱులు జాలరులు చూచి క్రందు కొనంగన్" భార-

సూ—బహువచనము పర మగునపుడు తే మొదలగువానికి బిందుపూర్వక డు వర్ణముమాగమ మగును. ౩౯

ఉదా—తే + ఁడు + లు—తేఁడులు. ౨౨ సూత్రమున ఉలోపము. ౨౬. సూ. నిండుసున్న. తేండ్లు. సింగమనేఁడు- సింగమనేండ్లు- సింగమనేఁడులు-అమ్మినీఁడు- అమ్మినీండ్లు, ఈకార్యము ప్రే శబ్దమునకు రాదు. ప్రేఁడు- ప్రేలు. (గొల్ల)

సూ—హల్లు పర మగునపుడును అవసానమందును లు ప్రత్యయము యొక్క ఉకారము వైకల్పికముగ లోపించును, ౪౦

ఉదా—రాములు-రాముల్ ; పడఁతులు- పడఁతుల్, మొ—

'వారి దప్రతతుల్ పాల్పడి' 'తత్పాలు ర్భయం బందఁగన్'

సూ—ఈకార్యము శకటరేఫమునకు సంయుక్తములైన ఱు- లు- వర్ణకములకును గలుగదు. ౪౧

ఉదా—వేటకాఱు- విలుకాఱు; చెలికాండ్రు- తేండ్లు- త్రాళ్ళు-

సూ—సహజముగా ఉకారాంతము లైన తత్సమనామములమీఁది సంబుద్ధి ఉ వర్ణకము బహుళముగా లోపించును. అప్పుడు దాని వెనుక నున్న ఉకారము ప్లుత మగును. ౪౩

ఉదా—ఓ గురూ 3. ఓ విష్ణూ 3. ఓ శంభూ 3. ఇత్యాదులు: పక్షమున ఓ గురుఁడ-ఓ గురుఁడా- బహుళమనుటచే భగవానులూ 3. హనుమానులూ 8. రాముఁడూ 3. ఇత్యాదులు కొన్నిట సీకారము సిద్ధించును.

సూ—నీచత్వ మిత్రత్వములందు పురుష వాచకములపై 'గా' ప్రత్యయ మగును. అగుచోఁ గొన్నిటి తుదియచ్చున కికారము వచ్చును.

ఉదా—ఎల్లయ్యగాఁడు. ఎల్లిగాఁడు-సుబ్బిగాఁడు- మొద-

"ఈయశోద। గారి గోపాలిగాఁ డిట్లు కలదె జగతి" కా- వ్యా-

సూ—గా ప్రత్యయముమీఁద సంబుద్ధి డువర్ణకము రాదు. ప్రత్యయ దీర్ఘము వైకల్పికముగా హ్రస్వ మగును. ౪౪

ఉదా—ఎల్లిగాఁడు- ఎల్లిగ. "నాపాల నుండు మెప్పుడు గోపాలిగ! రమ్మటంచుఁ గొమరుం బిలిచెన్" కా- వ్యా-

సూ—అఁడు- గాఁడు- ప్రత్యయాంతములకు బహువచనము లేదు. ౪౫

ఉదా—వగలాఁడు- చిన్నెలాఁడు-సుబ్బిగాఁడు- అనేకులను జెప్పునపుడు, "ఎల్లయ్య పుల్లయ్యగాండ్లు" అనువాడుక కలదు.

ద్వి—వగలానిని, చిన్నెలానిని, గోపాలిగానిని. ఇత్యాదులు.

సూ—ప్రథమాంతరూపములపై ఏకత్వబోధకమగుచుఁ బూజ్యార్థమున- గారు- వారు- శబ్దములు బహుళముగా వచ్చును. 'వారు' పరమగుచో బహువచన లువర్ణకముయొక్క ఉకారమునకు అకారము వచ్చును. ౪౬

ఉదా—గురువుగారు- దేవరవారు. పంతులవారు- స్వాములవారు. మొ॥— వీనిలోఁ గొన్నిటికి 'లు' చేరును- అయ్యవార్లుగారు. కొన్ని మండలములలో 'గారు' బదులు 'వారు' వాడుదురు. వరద రాజువారు. మొ॥—

సూ—గార్వాదులకు సంబోధనమున 'ఊ' చేరును ౪౭

ఉదా—అయ్యగారూ! పంతులవారూ!

సూ—గారు- వారు- ఏకత్వబోధకము లైనను, విశేషణక్రియాపదములు తఱుచుగా బహువచనము లగును. ౪౮

ఉదా—గురువుగారు పుణ్యాత్ములు- అయ్యవారు దయచేసినారు- "చిత్ర మిది యయ్యవారిసంసేవవేళ, నమ్మగా రుగ్గడించిరో యనుచు నడిగె" కళా- తఱుచుగ ననుటచే నవి యేకవచనము లగుటయుఁ గలదు —

"పెట్టి దొడ్డగ నా మెత ప్రెగడగారు" శివరా—"తోడరి యయ్యగారు దోసెఁగులఁ బెట్టెనుఁ, బోవవలయు—" దశకు- "పోకార్చె సూరుసుగారేకాలమును" రుక్మా—

ముప్రత్యయాంతముల రూపనిష్పత్తి.

సూ—అకారాంతములు ఎకారాంతములు ముపర్ణక యోగ్యములు నైన యాచ్ఛికశబ్దములు జలశబ్దతుల్యములు. ౪౭

ముపర్ణక యోగ్యము లనఁగా, ప్రథమైకవచమున, 'ము' ప్రత్యయము రాఁదగిన వని యర్థము. అర్థసౌలభ్యమునకై ప్రత్యయవిశిష్టములే యుదాహరింపఁబడును.

ఉదా— మొగము- వియ్యము- బెల్లము- పల్లము- నెయ్యము- అల్లము- సున్నము- బియ్యము- కయ్యము- గుజ్జము- రొక్కము- మొదలయినవి. అకారాంతములు—

పున్నెము- అన్నెము- బల్లెము- కళ్లెము- బత్తెము- సత్తెము-
పద్దెము-విద్దెము-ఓరెము-కారెము-మొద- ఎకారాంతములు-
వీని కెల్ల క్లీబసమత్వ మతిదిష్ట మని తెలియునది.

ఎకార, అకారాంతములనుటచే, గీము-వాము*పాము-నాము-
ప్రేము- తినుము- ఇనుము- వేము- మొదలయినవి ముపర్ణాంతములు
కావు ము ప్రత్యయాంతములు కా వనియు, వానికి జలశబ్దమునకువలె
వ్యాకరణకార్యములు రా వనియుఁ దెలియునది. ఇపుడు చూపిన గీము
మొదలయినవి స్త్రీసమములు. ఇవియు నిట్టివియు ముందు చెప్పఁబోవు
చెఱువు శబ్దమును బోలును. రూపనిష్పత్తికి- జల, మొగ శబ్దము లుదా
హరింపఁబడును.

౧౯ వ సూత్రమునే జలశబ్దమునకును బైసూత్రముచే మొగ
శబ్దమునకును ప్రథమైకవచనమున ముపర్ణకము రాఁగా, జలము-
మొగము- అగును.

సూ—క్లీబసమంబులగు నామములకుఁ బ్రథమా బహువచనాదులు పర
మగుచో ము వర్ణ మాగమమగును. ౫౦

ఉదా—జల+ము+లు=జలములు, మొగ+ము+లు=మొగములు.

సూ—ము ప్రత్యయ ముపర్ణములకు ద్విత్వమేని పూర్ణబిందుపూర్వక
బువర్ణమేని విభాష నగును. ౫౧

ఉదా—జలమ్ములు-జలంబులు-జలములు; మొగమ్ములు- మొగంబులు- మొగ
ములు. ఇట్లు ము వర్ణకాంతము లన్నిటికి నన్నివిభక్తులయందు
నీకార్యము వచ్చునని తెలియునది.

సూ—ఈకార్యము ప్రత్యయాగమేతరముపర్ణమునకును వచ్చును. ౫౨

---

* పాంబు- వేంబు- ప్రేంబు- ఇనుంబు- మొదలగు రూపములు ప్రాచీనభాష
యందు కనఁబడును.

ఉదా—అనయము-అనయమ్ము-అనయంబు-కరము-కరమ్ము- కరంబు-
ఇవి యవ్యయము లైనను బై కార్యము వచ్చినది.

స—జలమునందు-జలమునన్- మొగమునందు- మొముగనన్.

౧౬ సూత్రముచే అందు-నన్-వచ్చెను. ౧౭ సూత్రముచే 'అందు' పర మగునపుడు నకారము వైకల్పికము. ఇట్లు, మిత్రము-కళత్రము-ధనము-వనము-మొదలగు తత్సమములును, బియ్యము-అద్దము-అందము-ముత్తెము-పళ్ళెము-పళ్లెరము-మొదలగు నాచ్ఛికములును, వైకల్పికముగా మువర్ణకము విధింపఁబోవు శబ్దములును, జెప్పఁదగును.

సూ—చరిత్రాదులకు ము వర్ణకము వైకల్పికము. ౫౩

ఉదా—చరిత్ర-చరిత్రము. అభిలాష-అభిలాషము, ఇట్లు, చిహ్న-
ప్రశ్న-నిమ్నగ-ప్రయాగ-ప్రాస-విసర్గ-హంస-వధ-వేగ-ఘోష-
సర్గ (కావ్యభాగము) పురుష (ప్రథమమధ్యమోత్తమ) మాం
జిష్ఠ-స్ఫురణ-గద్య-కర్మధారయ-విమర్శ-పరామర్శ-భ్రమ-
శ్రమ-తత్పురుష-విజృంభణ-మధ్య- మొద— ము వర్ణకము రాన
పుడు స్త్రీసమము లగును. వీనిలోనఁనేకములు కావ్యములనున్నవి.

"మంగళసూచక చిహ్న చేర్పడన్, రామా—మీా రాసక్తితోఁ బ్రశ్న చేసిన దీర్ఘలోకహితంబు, వేంక—నిమ్నగ గావించి—ఇం పారఁగ నిరువదిసర్గలు, ఉదా—పూష మకరస్థుఁ డైనయప్పుడు ప్రయాగ, కాశీ—మీా రీ మొద లెఱుఁగ రిదియె మీాదు విమర్శల్ భోజ—ఉద్ధతుల మధ్యఁ బేదల కుండఁ దరమె, కవిక—మూఱుగా వైచినమాంజిష్ఠ తెర మెత్తి, హరవి"

సూ—ము లోపము వచ్చినప్పుడు కొన్ని నామములతుది అకారము ఉకార మగును. ౫౪

ఉదా—బీభత్సు-బీభత్సము, రూపు-రూపము, శరణు-శరణము మొ-

"పంచముఖియింటఁ గలుగుబీభత్సు నెఱిఁగి, శివరా—లతాంగి రూపు కన్నారఁగఁ జూచి వచ్చితి, వసు—వరదు నగ్ని దేవు శరణుఁ జొత్తు, మార్కం—మనుష్యవర్గు-దేవవర్గు కోశములలో—

సూ—ఆత్మశబ్దమునకు అమహద్వాచకములైన నకారాంతశబ్దములకును దెలుఁగునందు నకారము లోపించును, ముప్రత్యయము బహుళముగా నగును. ౫౫

ఉదా—ఆత్మ-ఆత్మము; మహిమ-మహిమము, ఇట్లు-గరిమ-లఘిమ-అణిమ-జన్మ-కర్మ-ప్రేమ-రాజయక్ష్మ-మొద— కర్మశబ్దమునకే యర్థమందైనను మువర్ణకము వైకల్పికము. కర్తకర్మక్రియలు. జన్మ-కర్మలని వాడుక. "చెలఁగి పూఁచు నేకర్మ పంచిన లతాంగి" శివరా—ఇట్లు ములోపము వచ్చిన నకారాంతము లాత్మాదిగణములోఁ జేరును.

తత్త్వతపోయోగవాచకమైన బ్రహ్మశబ్దమునకు ము లోపము లేదు. బ్రహ్మము. పరమాత్మవాచక మగుచో బ్రహ్మ, బ్రహ్మము.

సూ—శుభాహః ప్రభృతుల తుదిసకారమునకు లోపమును, మువర్ణకమును నిత్యము. ౫౬

ఉదా—శుభాహస్-శుభాహము. ఇట్లుపుణ్యాహము సుదినాహము.

సూ—అమహద్వాచకములైన మఱికొన్ని సంస్కృతహలంతముల ద్వితీయావిభక్తిరూపములు తెలుఁగున నామము లగును. అగుచోఁ దుదిహల్లునకు లోపమును మువర్ణకమును బహుళముగా నగును.

ఉదా—ముత్-ముదమ్-ముదము, స్రక్-స్రజమ్-స్రజము. ఇట్లు-ఉపానహము-నీవృతము-బలవంతము-మధులిహము-అనడ్వాహము-శ్వానము-మొద— బహుళమనుటచేఁ గొన్నిటికి మువర్ణకము రాదు. ఆపద-సంపద-మొద—

సూ—కంధరాదులకు మువర్ణకము బహుళము. ౫౮

ఉదా—కంధరము-కంధర-, ఇట్లు- నాసిక-భిక్ష-దంష్ట్ర-గ్రీవ - ఉల్క-పాదుకలు-మొద—బహుళమనుటచే విధశబ్దమునకు మువర్ణకము నిత్యము. విధము.

సూ—రచనాదులకు మువర్ణకము బహుళము. ౫౯

ఉదా—రచనము-రచన, ఇట్లు-గణన-పాలన-విజ్ఞాపన-విమర్శన భజన-బోధన-శోధన-ఆలోచన-యోచన-యోజన-సృజన-సంతర్పణ-పోషణ స్మరణ-వర్ణన-మొద—

"సృజన చేసి గౌతమముని కొసంగె, సమీర-శౌండాస్ఫోటనచేసె, రామా-వారిగురించి కొంతవడి వర్ణనచేయుచు, మీయుపకృతు నాలోచనసేయందగు, ఉ.రా.-పోవలసినవనములందు పోషణచేయున్, మున్ను నేను విప్రముఖ్య సంతర్పణాలందు, ని-వి-రా-ఆప్తజనపోషణకు నెపు, ఆముక్త-పర్యుషితమును నర్పణ చేయఁజాల, పాండు—"

సూ—లు-ల-నన్-న-ని-పర మగునపుడు పెక్కు శబ్దములఁ ఆగమమువర్ణమునకు లోపమును దానివెనుకటి యచ్చునకు దీర్ఘమును బహుళముగా నగును. ౬౦

ఉదా—గోపురములు-గోపురాలు, గోపురాలను-గోపురానన్ "ఈకార్యమునకుఁ బ్రయోగవైరళ్యము సూచింపఁబడెను" అన్న చిన్నయసూరి మాట సరి కాదు. ప్ర. సూ. ౧౭

ఈకార్యము కలుగునపుడు కొన్నిచోట్ల 'కు' ప్రత్యయమునకు 'కి' చేరుటయు దానికి 'ని' ఆగమమగుటయుఁ గలదు. ఉదా—చెక్కడమునకు- చెక్కడానికి. ఇట్లు త్రవ్వటానికి- అందానికి- నిజానికి- శిష్టుల వాడుకలో—

సూ—అమహద్వాచకములైన ఋవర్ణకాంతములకు-కంటెన్-అందు- పర మగునప్పుడు నవర్ణాగమము గనవచ్చును. ౬౧

క్రతుశతంబులకంటె సుతుండు మేలు-అనఘచరిత్రములకంటె నధికం బగుటన్-ఉరమునయందు గన్నులు-మానుగ దైవంబునయందు-దేహంబునయందు - మనంబునయందు - గోలోకమునయందు - ఇత్యాది భారతాదులు—

ఈకార్యము 'వు' వర్ణముమీఁదను గనవచ్చును. "మునిప్రవరుని తనువునయందు-జంబువునయందు—" భార—

సూ—'లు' ప్రత్యయము పర మగునప్పుడు మీసాదుల తుది మువర్ణము నకు లోపమును దత్పూర్వస్వరమునకు దీర్ఘమును బహుళము. ౬౨

ఉదా—మీసము+లు=మీసాలు, మీసలు-మీసములు- చుట్టాలు చుట్టలు - చుట్టములు. బహుళ మనుటచే, 'ము' లోపమునం దత్సమములకు దీర్ఘము నిత్యము-వేదము+లు=వేదాలు. వేదములు, వ్రతాలు-వ్రతములు- మఱియు నీ లోపకార్యము ప్రాతిపదికము తుది 'వు-ము' వర్ణవర్ణములకుఁగూడ నొక్కచోఁ గన వచ్చెడిని.

ఉదా—ఆవు+లు=ఆలు. జాము+లు=జాలు. "మంచాలన్" భాగ- "ఇట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్." మను. నాయ రయు నీచుట్టాలకుం గావునన్—కొమరు మీసలు దీర్ఘనేత్రములు మెఱయ. చెలులుం జుట్టలు దేశంబులరాజులు, భార—సేయుచుగ నేతా లెత్తఁగ, కాశ-వేదాలఁ గన్నతల్లి-కాశీ—

సూ—మువర్ణకము పరమగునప్పుడును, అవసానమందును, ఇయుగ రము బహుళముగా నగును.

ఉదా—పల్లియము-పల్లైము, ముత్తియము-ముత్తైము; కన్నియ-కన్నె వన్నియ-వన్నె, ఇట్లు జన్నియ-దివ్వియ- మొ॥— బాహుళకమున టచే సందియము- కాటియ-ఇత్యాదులం దీకార్యము రాదు. తేనియ మొదలగుచోట్ల నేకవచనమున 'య' వర్ణము లోపించును. తేని-నూని-పెట్టి-మొ—

సూ—మువర్ణకము పరమగునపుడు కొన్నిటి 'ఇయ' లోని ఇకారమును ఉన్నచో ద్విత్వమును వైకల్పికముగ లోపించును.

ఉదా—కల్లియ+ము=కల్యము. ఇట్లుముత్యము-పల్యము; మిర్యము మొ-

వుప్రత్యయాంతముల రూపనిష్పత్తి

౧౮ సూత్రముచేఁ బ్రథమైకవచనమున వుప్రత్యయము రాఁగా-గురువు-వధువు-ధేనువు-తరువు-ఇత్యాదిరూపము లగును.

సూ—గోవధ్వాదులకు నిత్యముగా ఉకారాంతతత్సమనామములకు బాహుళముగాఁ బ్రథమాబహువచనాది విభక్తులు పర మగునపుడువువర్ణ మాగమ మగును.

ఉదా—గోవులు-వధువులు-మనువులు - ఆదిపదముచే - సుభ్రు-సుతను పునర్భు- మొదలయినవి గ్రాహ్యములు.

వుప్రత్యయమును వువర్ణాగమమును ఏశబ్దములకు నిత్యములో వేనికి వైకల్పికములో పూర్వులు నిర్ణయించలేదు. కావునఁ బూర్వప్రయోగములనుబట్టి కొంతవఱ కానిర్ణయము చేయుచున్నాను.

౧. గుర్వాదులకును-శతక్రతు-శతమన్యు-మధు-ప్రభు-విధు-చిత్రగు-

---

* చింతామణిమతమున గుర్వాదులకుఁ దక్కఁ దక్కినే ఊకారాంతముల కెల్ల 'వు' వర్ణాగమము నిత్యము, ఆథర్వణమతమున స్త్రీవాచకములకు నిత్యము. తరువాతఁ గొందఱిమతమున ఉకారాంతముల కెల్ల 'వు' వైకల్పికము. కాని యీమతమునకుఁ దగినట్లు ప్రయోగములు కనరావు.

ప్రభవిష్ణు-భాను-భృగు-జిష్ణు-రోచిష్ణు- ఆజానుబాహు - మొదలగు పుంలింగములకును- ము-వు-ప్రత్యయములు రెండును వచ్చును.

౨. పాండు-కురు-పూరు-శంతను- అభిమన్యు - కంతు - మొదలగు కొన్నిటికి వుప్రత్యయము రాదు. 'ము' మాత్రమే వచ్చును.

సూ—మహత్తు లయినమన్వాదులకును, ధేన్వాదులకుఁగాక అమహత్తు లయినమధ్వాదులకును వుప్రత్యయవువర్ణాగమములు నిత్యము. ౬౬

ఉదా—మనువు-మనువులు, స్వయంభువు- స్వయంభువులు, దనువు-దనువులు, ఇట్టివి మన్వాదులు, మధువు-మధువులు, పటువు-కటువు-మృదువు-మేరువు-ఇట్టివి మధ్వాదులు - ధేను-కరేణు-రజ్జు-చరు- వాయు- తరు- దారు-వస్తు- మొదలగువానికి బహువచనముల వువర్ణము వైకల్పికము.

ఉదా—ధేనువు- ధేనువులు- ధేనులు.

సూ—రాహ్వాదులకుఁ బ్రథమైకవచనమున వుప్రత్యయమును, తక్కిన యెల్లవచనముల వువర్ణమును వైకల్పికముగ నగును. ౬౭

ఉదా—రాహు-రాహువు, రాహులు-ఇట్లు, కేతు-సాధు-బాహు-బిందు-మొ — సాధుసాధుమహాబుద్ధిబోధమహిత! కాశీ. 3.143

కొన్ని యాచ్ఛికములకును ప్రథమైకవచనమున వుప్రత్యయము వైకల్పిక మగుచున్నది.

ఉదా—పుట్టు-పుట్టువు, అన్ను-అన్నువు, మొద —

ప్రథ—మనువు- మనువులు, తరువు- తరువులు- తరులు. సంబోధన సూత్రములను; ముప్రత్యయ లవర్ణాగమాదిసూత్రములను సమన్వయించునది. ౧౫ సూ— షష్ఠిని నవర్ణము. ౧౭ సూ— సప్తమిని నకారము ఆగమములు.

ష——మనువునకున్-తరువునకున్-తరునకున్-

స——మనువునందు, తరువునందు- తరువందు- తరువులన్- విడిచిన విభక్తులను రూపాంతరముల నూహించునది.

సూ——ధర్మాదులకు వువర్ణకము వైకల్పికము-అగుచో, తుది అకారము ఉకార మగును. ఉ.ర.

ఉదా——ధర్మము, ధర్మువు, ఇష్టు, కర్మువు- వర్మువు- అఘ్ఘువు- వస్తువు- మొద — ఇవి వుప్రత్యయము వచ్చినపుడు మనువుశబ్దమును, 'అందు' పర మగునపుడు తరుశబ్దమును బోలును. వీనికి నన్-విభక్తియు వచ్చును. ఉదా —— ధర్మువందు, ధర్మువునందు, ధర్మువునన్.

బందువుడు-నట్టువుడు- మొదలగువానికి ప్రథమైకవచనము నుప్రత్యయ మున్నను, వీని తక్కిన రూపములు మనువుశబ్దమునకువలెనే యుండును, ఉదా-బందువుడు-బందువులు, బందువున్-బందువులన్,

మఱియు, ఉకారాంతము లయిన యాచ్ఛికశబ్దములలో - జడవాచకములు కానివన్నియు మనుశబ్దమువలెను, జడవాచకములు తరుశబ్దమువలెను జెప్పందగును. కాని, జడవాచకములలో చెఱువు మొదలుగా వువర్ణముచివరం గలశబ్దములకు 'అందు' పర మగునపుడు నకారాగమము నిత్య మని తెలియునది. చెఱువునందు-ఇందలి వువర్ణము సహజము కాని, ఆగమ వువర్ణము కాదు. వుప్రత్యయమురాని ఉకారాంతములకు రెండు ఉదాహరించెదను.

ప్ర——కొడుకు-కొడుకులు, చెఱువు- చెఱువులు.

స——కొడుకునందు, చెఱువునందు-చెఱువునన్.

ఈ రెండింటికిని భేదము జడవాచకమునకు సప్తమిని 'నన్' ప్రత్యయము వచ్చుట యొకటియే. ఇట్లు, రాజు-రాతు-పోతు-బందువు-

మొదలైనవి కొడుకు శబ్దమువలెను, కొలువు-గొడుగు-తలుపు-పెచ్చు-నరువు-ఎత్తు-తాలు-మొదలైనవి చెఱువు శబ్దమువలెను జెప్పనగును-

సూ—మధ్య నివృత్త్యర్థకములైన కల్గు పల్గు.శబ్దములు చెఱువుశబ్ద తుల్యములు. ౬౯

సూ—కొన్ని యాదృచ్ఛికపదముల నడుమ నుండెడి అ-ఇ-ఉ- వర్ణములు బహుళముగా లోపించును. ౭౦

ఉదా—మొలక-మొల్క,కలికి-కల్కి-చిలుక-చిల్క-ఇట్లు, ఉంగరము-కరిమి- కోరిక- కూరిమి- పేరిమి- కాలువ- అడుగు- తూరుపు-ఇరువురు- కపురము- మొదలగువాని కీకార్యము వైకల్పికము. బహుళ మనుటచే, మునగ-పొలము-చిటిక-ఇరుగు- మడత-ఇత్యాదుల లోపమురాదు., అప్పుడు-ఇప్పుడు- ఎప్పుడు- మొదలగువాని ద్విత్వముగూడలోపించును-అప్డు-మొ.

సూ—హల్సంయోగమున శకటరేఫము సాధురేఫ మగును. ౭౧

ఉదా—చెఱువు-చెర్వు, నూఱుగురు - నూర్వురు-గొఱితి-గొ్రతి-

సూ—కొన్ని యాదృచ్ఛికముల ద్విత్వహల్లు బహుళముగ లోపించు. ౭౨

ఉదా—నను-నన్ను. మిము-మిమ్ము. అచట- అచ్చట- బహుళమనుటచే సంధియందీకార్యమురాదు. ఉదా—కన్నెత్తి-నన్నడిగె-మమ్మెఱిఁగి- మొద- మఱియు, పిల్లి- చెట్టు- మెప్పు- ఉప్పు- బెల్లము-మొదలగు పెక్కుశబ్దములకీసూత్రము ప్రవర్తింపదు. ఈకార్యమునకు ప్రయోగమేశరణము. "అక్కటాదుల జడ్డకు లోపంబు విభాష నగు" నన్న బాలవ్యాకరణసూత్రము చాలదు.

శబ్దములబహువచనమున వచ్చు మార్పులు

సూ—కొన్ని శబ్దముల బహువచనరూపముల తుదనుండెడి-ండ్రు-ండ్లు-

డులు-లులు-రులు-ఱులు-ళ్లులు-లు-అనువానికి బహుళముగా, 'ళ్లు' వర్ణమాదేశ మగును. ౨౩

ఇది భాషాసంప్రదాయము ననుసరించిన సామాన్యసూత్రము. బహువచనమందు ళకారమును విధించుసూత్రములు కొన్ని వేఱుగా నున్నను, వానికిఁ గాని దీనికిఁ గాని పునరుక్తిదోష మాపాదింప రాదు. పై వాని కొక్కొక్క యుదాహరణము క్రమముగా.

ఉదా—ఒకట్రెండ్లు- ఒకట్రెళ్లు, గూండ్లు- గూళ్ళు, దడులు- దళ్లు, కాలులు-కాళ్ళు. నీరులు-నీళ్ళు, ఏఱులు-ఏళ్ళు, ఇల్లులు-ఇళ్ళు, రాలు-రాళ్ళు.

సూ—లు-ల-పర మగునప్పుడు-ట-డ-ర-ల-అను హల్లులమీఁది ఉకారము బహుళముగా లోపించును. ౨౪

ఈసూత్రముచే వచ్చులోపము ప్రయోగముల ననుసరించి నిత్యముగాను వైకల్పికముగాను గూడ నుండును.

ఉదా—పాటులు-పాట్లు, పోటులు- పోట్లు, తూఁటులు- తూంట్లు, కోమటులు-కోమట్లు, తుంటులు-తుంట్లు, బంటులు- బంట్లు, చోటులు-చోట్లు, గుండులు-గుండ్లు, బండులు-బండ్లు, బారులు- బార్లు, మొగిలులు- మొగిళ్ళు- మొసలులు- మొసళ్ళు. వీనికి వక్ష్యమాణసూత్రముచే ళకారము వచ్చును.

బహుళ మనుటచే నొక్కొక్కచో అకారమును లోపించును

ఉదా—చాలలమెకము-చార్లమెకము. మఱియు, పిల్లులు-పులులు-గిల్లులు-నల్లులు-గాలులు-ఇత్యాదులందు ఉకారలోపము రాదు.

మఱియుఁ గొన్ని తత్సమముల ఉకారమునకును లోపము వచ్చును. ఉదా—కోటులు కోట్లు, పిప్పలులు-పిప్పళ్ళు.

సూ—లు-ల-వర్ణములతోఁ గలిసినను లేక ఉకారముతో వ్యవధాన

మున్నను-ర-ల-ఱ-లను హల్లులకు ళకారము బహుళము. ౨౫

౨౪ సూత్రముచే ప్రయోగములు సమర్థించి ఉదాహరించెదము.

ఉదా—గోరు+లు=గోళ్లు. గోరులు, కాలు+లు=కాళ్లు. కాలులు, ఏఱు+లు=ఏళ్లు-ఏఱులు. ఇట్లు పందిళ్లు - ఊళ్లు - నోళ్లు - చెమళ్లు- కదుళ్లు- విస్తళ్లు-కొమాళ్లు-దోసిళ్లు-రోకళ్లు-. మొ—

ఈ ళకారాదేశమును ప్రయోగవ్యవహారములనుబట్టి గ్రహించునది. బహుళ మనుటచే, నీరులు-ఏఱులు-కొమారులు-మున్నగు ప్రయోగములును కలవని తెలియునది. పేరులు-పేర్లు (సంజ్ఞ) నేఁటివాడుక.

"మున్నీరులయేట నయ్యానఁటి నిట్టలపై" కవిక — "సెలయేఱులలోఁ జిల్లులు చిలుకులు నాడుమురు" హర—కొమాళ్ళువలెనే తత్సమమైన కుమాళ్ళుపదమును గ్రంథములందున్నది. "శుభము నిమ్ము లే వయస్సకుమాళ్ళతండ్రివయి" కువ— "అపజయం బెఱుఁగని యచటిరాచకొమాళ్లు" రాధా—"లోకమందుం గొమా ళవిగా కెవ్వరిమ్మ కావలయువేళన్" సారం—కుమాళ్లు-హంస-శుక—

బహుళ మనుటచే- తేరులు-దారులు- బారులు- గాలులు- కాఱులు- మొదలగువానిలోని ర-ల-ఱ-లకు ళకారము రాదు.

సూ—ఏకపదమునందు టకార డకారములు- లు-ల- వర్ణములతోఁ గలిసినపుడు దీర్ఘముమీఁది అరసున్న నిత్యముగా నిండుసున్న యగును. ౨౬

ఉదా—తేఁటులు- ఉకారములోపించినపుడు తేఁట్లు-తాట్లు-కోట్లు. గూండ్లు-తూండ్లు-పండ్లు-కాండ్లు-గసోండ్లు- తెరిండ్లు- మొ- అనఁటులు - పనఁటులు- మొదలగునవోట్లు. సూ. ప్ర. ౨౭ సూత్రముచే నిండుసున్న. అనఁటులు-'ఉ' లోపమున్న అనఁట్లు.

చిన్నయసూరిసూత్రమం దీయర్థము విస్పష్టముగా లేక పోవుటచే దీర్ఘముమీఁది యరసున్న యని చెప్పఁబడినది.

సూ—బహువచనమందు ఉకారము లోపించునప్పుడు పండు మొదలగు కొన్ని శబ్దముల డకారమునకు ళకారమును దానివెనుక నుండుసున్నకు లోపమును బహుళముగా నగును. 22

ఉదా—పండులు-పండ్లు-పళ్ళు, ఇట్లే-ఏండ్లు-ఏళ్ళు-, తూండ్లు-తూళ్ళు, (మూండ్లు) మూళ్ళు మొద—మూఁడునిర్బంధమువని కొందఱు-

"ఏండ్లు కాండ్లి త్యాదులందు డాకు ళాదేశము కొందఱువక్కాణించిరి. తెలుఁగున బిందుపూర్వకస్థిరంబు లేమింజేసి యది గ్రాహ్యంబు గాదు" అనుచిన్నయసూరి మతము సరికాదు. పూర్వులిట్టి శబ్దములను నిండుసున్నతోఁ గలిపి పలికెడివారు, వ్రాసెడివారు. అది తెలిసియే గురుమూర్తి శాస్త్రి, పంళ్ళు-పుంళ్ళు-ఇంళ్ళు-కంళ్ళు - మున్నగు సబిందురూపములను గూడఁ దన వ్యాకరణమున నుదాహరించి యున్నాఁడు. ఇదిగాక, కొడవలి-రోఁకలి-మొదలగు శబ్దములకు మొకటి బహువచనరూపములు కొడవండ్లు- రోఁకండ్లు- మొదలగునవియైయుండగా డకారమునకు ళకారము వచ్చినదని చెప్పక, కొడవల్లు కొడవళ్ళుగా మాఱునని వేఱుసూత్రమును చిన్నయసూరి రచియించినను, కొడవల్లు-రోఁకల్లు-ఇల్లులు-అనెడివాడుక యెప్పుడునులేదనుట ధ్రువము. అట్టియెడ కొడవండ్లులోని డకారమే ళకారమయిన దనుట శాస్త్రవ్యవహార సమ్మతము. దీనిలోనిబిందువు క్రమముగా వాడుకలోఁ బోయినట్లే ఏళ్లు మొదలగుచోట్లను బోయినది. కావున బిందు లోపము వచ్చిన గూళ్ళు-నాళ్లు- మూళ్లు-మొదలగువానివలెను రోఁకళ్లు మున్నగువానివలెను ఏళ్లు-కాళ్లు- మొదలయినవియు సాధువులే.

పళ్లు- ఏళ్లు- తూళ్లు- తాటాకుపుస్తకములలో నున్నవి. ఇప్పటి కృతులలో నున్నవి "లేళ్లుం దుప్పులు లోనుగా నగు మృగాళింగూడి

యేఁదుంపలో తూళ్ళో తిండికిఁ గా వగంబొగలు" శ్రీ కృ. భా—ఈయసా ధురూపము దీనిచే సాధితము.

సూ—లు-ల-పర మగునపుడు-లి-ల్లు-న్ను-వర్ణములు తుదఁగలకొన్ని శబ్దముల తుదివర్ణములకు నిండుసున్న వెనుకఁగల డకారము బహుళముగా నగును. ౭౫

ఉదా—కొడవలి+లు— ౧౦౫ సూత్రముచే ఇకారమునకు ఉకారము. కొడవలులు. దీనిచే 'ంన్' కొడవండ్లు. కొడవండ్లను. ఇట్లు, రోఁకండ్లు, తిరుగండ్లు, వాకిండ్లు, లోఁగిండ్లు. మొ—

విల్లు+లు=విండ్లు. ఇట్లు, పల్లు-పండ్లు, ముల్లు-ముండ్లు, ఇల్లు-ఇండ్లు, కల్లు (రాయి) కండ్లు- మొద— కన్ను+లు=కండ్లు. ఇట్లు వక్షోజవాచకమునకు నగును. 23 సూత్రముచే, ళ్ళ వర్ణ మాదేశము. కొడవళ్లు- ముళ్లు-కళ్లు- మొద—

బహుళ మనుటచే అంబలి- కంబలి- దోసిలి- మొదలగు పెక్కు-లివర్ణాంతములకును, కల్లు (మద్యము) పల్లు (పల్లము) తెల్లు-వెన్ను-జున్ను- మున్నగువానికిని పై కార్యము (ంన్) రాదు. ఈరెండుసూత్రములలోను బహుళ మనుటచే, కొడవళులు, ఇండులు-కన్నులు- మొదలగురూపములును ప్రయోగానుగుణముగా నగును. రాయి యర్థముగల కండ్లు 'కళ్లు' కాదు. ఇట్లేయూహించునది. నయనార్థమున కండ్లుశబ్దమును బూర్వకవులు వాడిరి.

"ఏవేల్పు తలపంగ నినచంద్రులను బండికండ్లుగాఁ గండ్లుగా ఘనతఁజేసె" భల్లా— ఇందలికండ్లుశబ్దము కన్నుశబ్ద బహువచనరూపములలో నొకటి యనుట క్లిష్టములేక శబ్దరత్నాకరకారులు కల్లుశబ్దమునకు నేత్రమనెడి యర్థమున నీప్రయోగ మొకటియే కనఁబడుచున్నదని చెప్ప సాహించిరి. 'కల్లు' బహువచనము కండ్లు. 'కన్ను' బహువచన

ములు-కిన్నెలు-కంట్లు-కళ్లు. ఇట్టి-ండ్లు-ళ్లు-వర్ణాంతరూపము లనేకములు శిష్టవ్యవహారానుగుణముగాఁ దెలుఁగువ్యాకరణమున నున్నవి. కండ్లు-కళ్లు-వీనికి ప్రయోగములు "బొట్టు దిద్ది యంజనమును గండ్లఁ దీర్చి" కవి-కడగండ్లఁబడువారిఁ గడగండ్ల కీడ్చి "ని-వి. రా-కడువడిఁ దా నొక్కొక్క ప్రయోడఁ గండ్లఁజేయుచు" రా.శే-ముండ్లకట్టె నొకనికండ్లపెట్టెను "సాం-ఈ బాలికమందముసగాని యాబిడ తన కండ్ల గట్టె" కండ్లు మీఁదిం. గాలివిండ్లు బొమలు "హం.స-కలిగెఁ జూడఁగళ్లకు అవు దీఱ" ని-వి—"

సూ—కోడల్లాదుల బహువచన లకారమునకు రేఫము వైకల్పికముగాను, గాలివెనుక నుండు లువర్ణమునకు నిండుసున్న పూర్వమందు గల డకారము బహుళముగాను ఆదేశము లగును. ౨౯

ఉదా—కోడలు+లు=కోడండ్రు-కోడండ్లు-ఇట్లు, మఱదండ్రు-మఱదండ్లు, చెల్లెండ్రు-చెల్లెండ్లు, ఆండ్రు-ఆండ్లు. 'ఆండుర' అను రూపమును నన్నెచోడుఁడు ప్రయోగించెను.

సూ—కాంతా-ప్రత్యయాంతము లయిన కొన్ని శబ్దములకు లు-ఱు-పరమగునపుడు పూర్ణబిందుపూర్వక డకారము బహుళముగా నాగమ మగును. ౩౦

ఉదా—చెలికాండ్రు-అంకగాండ్లు-కోడెగాండ్లు, లంచగాండ్లు-జీతగాండ్లు-పందెగాండ్లు-కొండెగాండ్లు, బాలిగాండ్లు గోపాలిగాండ్రు. మొ- బహుళ మనుటచే ౨౯ సూత్రముచే, చెలికాండ్రు-చెలికాఱు-రూపములును ప్రయోగానుగుణము గా నగును.

పై రెండుసూత్రములచే నయిన-ండ్లు-డ్రు-వర్ణములకు 23 సూత్రముచే ళ్లువర్ణము బహుళముగా నగును.

ఉదా—కోడళ్లు-చెల్లెళ్లు-అంచగాళ్లు 'ఆండ్రు' అళ్లు కాదు.

కోడండ్లు-ఆండ్లు-మఱదండ్లు - మొద—లై. వ్యా—చెల్లెండ్లపై—

విజయ — కోడండ్లకున్ - శివ - కోడండ్లపై - నక - "బహువచనే గండ్లన్యాత్, అథోక్షు. గాండ్లు ర్బహూ" ఆం-కా — కొండెగాండ్లు-కొండెగాండ్లు నాన — అందగాండ్లు- లంచగాండ్లు. హంస — ఎనయ నచ్చిరి పంచెగాళ్ళిపుడు చేరి" హంస —

సూ — కూతుశబ్దమునకుఁ బ్రథమైకవచనమున నిత్యముగాను తక్కిన వచనముల వైకల్పికముగాను, రువర్ణమంతాగమమగును. ౮౧

దీనికిఁ బ్రథమైక వచనప్రయోగము వేఱుగా లేదు.

ఉదా — కూతురు- కూతురులు - కూతులు-ఇది యౌపవిభక్తికము. కూతురిని- కూతురిచేతన్; కూతును- కూతుచేతన్- మొ—

దీనికిఁ బ్రథమైకవచనమునం దప్పం దక్కిన యెల్లవచనములందును రువర్ణ ముండ దని కేతన్న ద్వితీయాద్యేకవచనములందు రువర్ణము వైకల్పిక మని పెద్దన్న. కాని, బహువచనములందును, రువర్ణము ప్రయోగములం గనంబడుచున్నది. ఇది తొలుత ననౌపవిభక్తికము కాలక్రమమున నౌపవిభక్తికమైనది. కూతుండ్రు-కూతురన్-కూతురికి-మొద—చూ-ప్ర—సూ— ౧౮

సూ — కూతు- అల్లు-శబ్దములమీఁది బహువచనలకారమునకు రేఫాదేశమును దానివెనుకఁ బూర్ణబిందుపూర్వక డకారాగమమును బహుళముగా నగును. ౮౨

కూతుశబ్దమునకు రువర్ణము రాదని తెలియునది.

ఉదా — కూతు + లు — కూతుండ్రు- కూతుండ్రను- అల్లు + లు = అల్లుండ్రు- అల్లుండ్రను. రేఫము బహుళమనుటచే కూతులు- అల్లుండ్లు, మొద— 'ండ్' బహుళమనుటచే కూతులు. 31సూత్రమున - అల్లుడు - మొదటి రెండు పక్షములందును 23 సూత్రముచే ళ్లు వర్ణ మగును. కూతుళ్లు-అల్లుళ్లు—

"రాచకూఁతుండ్రు సుతుల సంగ్రామనిరతహృదయులగు వారిఁ గాంచఁ గోరుదురు కాదె" భారత-స్త్రీ 2-165 [1863-1901 ముద్రణములు] కంసభార్య లిద్దఱు తనకూఁతుండ్రు గావున" ఉ-హరి — పెండ్లి కూఁతుండ్రచందాన వెడలివచ్చు" పార్వ—పెంపుడు కూఁతుండ్ర పెద్ద పిఱుఁగు" శుక—అనుఁగుఁగూఁతుళ్లు "ని-వి - రా - పెండ్లి కానికూఁతుండ్రున్న పక్షమున" హిం. ధర్మ—"దక్షునల్లుండ్ర మెడల సూత్రములు కట్టి" కాశీ—"సడయూన జోకొట్టి ననకంపుటల్లుండ్ర" కవిక. కదలి రత్యాశ్చర్య నల్లుండ్రు సోదరులున్" చంద్రభా — ఇట్లు వందలు.

కూఁతుండ్లు- అల్లుండ్లు, కొన్ని మండలముల వాడుకలో నున్నవి. కూఁతుళ్లు- అల్లుండ్లు-తె-వ్యా- తిక్కననాటినుండి వచ్చు కూఁతుండ్రు శబ్దమును దానుగూడఁ బ్రయోగించియుఁ జిన్నయసూరి దాని కనుశాసనము చేయకుండుట చిత్రము.

సూ—బహువచనము పర మగునప్పుడు త్రాఁడు మొదలగువాని డువర్ణమునకుఁ గాని డకారమునకుఁ గాని ళకారము బహుళముగా నగును. ౮౩

ఉదా—త్రాఁడు + లు = త్రాళులు. త్రాఁడులు - ౨౮ సూత్రముచే ఉకారలోపము. త్రాళ్లు-త్రాళ్లను-త్రాళ్లచేన్-మొద—
గుమ్మడి+లు- ౧౦౭ సూత్రముచే ఇకారమున కుకారము. గుమ్మడులు - గుమ్మళులు - గుమ్మడులు. ఉకారలోపము. గుమ్మళ్లు - గుమ్మళ్లను. మొద— ఇట్లు, తాఁడు-పోఁడు-కోఁడు-పేడు-కూఁడు-రాఁడు-చప్పుడు; లేఁడి-కావడి-ముడి-గుడి-సుడి-బడి మొద— బహుళ మనుటచే తోఁడు-చవుడు-మొదలగువాని కీకార్యము రాదు. జాడు-మాఁడు; తడి-దడి-మొదలగు కొన్నిటికి నిత్యము.

సూ—కొన్ని నామములయొక్కయు, ధాతువులయొక్కయు-డలు-రలు- కూడి బహుళముగా ళ్లువర్ణ మగును. ౧౪

ఉదా—ఒడలు- ఒళ్లు- బహువచనము ఒడళ్లు. ఇది విశేష్యము. వెడలు-వెళ్లు,సడలు-సళ్లు, మరలు-మళ్లు. మర్లు అనియుంగలదు. "ఒళ్లారక మున్న వచ్చి." కవిక—

ఒట్లు, దొరలు—దొర్లు, పొరలు-పొర్లు, అకారలోపము మాత్రమే. ప్ర-సూ-౧౧.

సూ—పెండ్లిశబ్దమునకు-లు-ల-పర మగునెడ నిండుసున్న వెనుకంగల డువర్ణ మాగమ మగును. ౧౫

ఉదా—పెండ్లి+ండు+లు=పెండ్లిండులు- ఉకారలోపము- పెండ్లిండ్లు- పెండ్లిండ్లను.

సూ—పెండ్లిరూపాంతరమైన పెళ్లికి- లు- ల- పర మగుచో ళకార మాగమ మగును. ౧౬

ఉదా—పెళ్లి+ళ్+లు=పెళ్ళిళ్లు- పెళ్లిళ్లను. ఈశబ్దము శుద్ధదేశ్య మని తెలి-వార్-అండఱు దీనినే వాడుదురు.

సూ—కొన్ని సంశ్లిష్టబహువచనాంతములమీఁద మరల బహువచన ప్రత్యయము నొక్కొక్కచో నగును. ౧౭

౭౪ సూత్రముచే ఉకారము లోపించినపుడు నామములుదిహల్లు బహువచన-లు-ల-వర్ణములతోఁ గలియును. అదియే సంశ్లిష్టము.

ఉదా—కోడవళ్లులు- కోడంట్రులయందు ఇల్లాండ్రులు- మొదలగు కొన్ని మాత్రమే ప్రాచీనకావ్యములఁ గలవు.

సూ—చెట్లు మొదలగువానిలోని టువర్ణముమాత్రము బహువచన మందు బహుళముగా లోపించును. ౧౮

ఉదా—చెట్టులు-చెట్లు-చెట్లను-చెట్లకన్-మొద— ఇట్లు, కొట్టు, కట్టు-బొట్టు-జుట్టు-తిట్టు-అట్టు-రట్టు-గట్టు- మొ— బహుళ మనుటచే ఒట్టు మొదలగు కొన్నిటి కీకార్యము రాదు.

సూ—గొడ్డు మొదలగువాని డువర్ణము బహుళముగా లోపించును. ౮౯

ఉదా—గొడ్డులు-గొడ్లు-గొడ్లను, ఇడ్లు, గ్రుడ్డు- తెడ్డు- ఒడ్డు- చెడ్డు- అడ్డు-బొడ్డు-మొద— వీనిలోని 'డ్డు' డువర్ణము కాదు.

సూ—ఎద్దు దకారద్వయము డకారద్వయ మగును. డువర్ణము తఱచుగా లోపించును. ౯౦

ఉదా—ఎద్దు+లు=ఎడ్డులు-ఎడ్లు-ఎడ్లను. ఎద్దులు-ఎద్దులను. మొద—
"దుత్వ మబ్బ నెద్దునకు వరికి నెడ్లు వడ్లు" కా—చూ—
"అందులోనిబండి కలవడ్డయెడ్లను విలిచి తెచ్చి" దశకు—
ఉత్తరమండలముల 'ఎడ్లు' రాయలసీమ 'ఎద్దులు'

సూ—చెయువుబహువచన లకారమునకు శకటరేఫము వైకల్పికము.

ఉదా—చెయువు+లు=చెయువుఱు. చెయువుఱను. మొద—

సూ—బహువచనము పర మగునపుడు చేను మొదలగువాని నువర్ణము లోపించును. ౯౧

ఉదా—చేను, చేలు, పేను-పేలు, మీను-మీలు-కాని, "చక్రయుగం బుల గండుమీనులన్" కవిక—

*సూ—కలను మొదలగువాని నువర్ణము ఏకవచనమున వైకల్పికము

---

* "కొలను కెలను నాఁగఁ గొలను నా వ్రాననఁ గలను గవను కెలను వలను నాఁగఁ బరఁగు శబ్దములకు బహువచనంబుల। నులకుఁ గులు విధించె నూన్నదండి." అని బహువచనమందు మాత్రమే కువర్ణము విధించెను. చిన్నకోట పెద్దనార్యుఁడు నిట్లే చెప్పెను. కొలఁకులు మొన్నగు బహువచనరూపములలోని కువర్ణాంతము ఏకవచనరూప మని భ్రాంతిపడి యర్వాచీను లట్లు ప్రయోగించిరి. దానినిబట్టి యేకవచనమందు కువర్ణము వైకల్పిక మనెడి వ్యర్థ సూత్రము పుట్టి స్థిరపడెను.

గాను బహువచనమున నిత్యముగాను, కవర్ణ మగును. అనుచో దానివెనుక ఁ వికల్ప చేయును. ౯3

ఉదా—కొలను-కొలఁకు-కొలఁకులు. ఇట్లే, కెలను-కొలను-కొఱను-గవను-కెఱను-ప్రానా. కలఁకు-కొలఁకు-ప్రాఁకు-వంటి యేకవచనరూపములు ప్రాచీనములు గావు. "కలనికిన్-కొలనుసొచ్చి-ప్రాని యొకలన్" ఇత్యాదులే కనఁబడును.

సూ—రేను-గోను శబ్దముల నువర్ణము గువర్ణ మగును. ౯౪

ఉదా—రేను-రేఁగు-రేఁగులు, గోను-గోఁగు-గోఁగులు. మొ—

సూ—విభక్తి పరమగునపుడును సమాసమందును 'రేయి' మొదలగు కొన్నిటి యివర్ణము యథాప్రయోగముగా లోపించును. ౯౫

ఉదా—రేయి, రే- రేలు- రేరాజు. వేయి, వే- వేలు- వేవెలుఁగు. మొ- యథాప్రయోగమనుటచే-రాయి, రాలు- రాకంబము. రోయి, రో-రోవెలఁది. వ్రాయి, వ్రాలు-వ్రాఁతపని- మొ—
ఈ కార్యము కొన్నిటి యితరవర్ణములకును గనవచ్చును.

ఉదా—మేను, మే-మేనులు-మేచెమర్పఁగా-కళా. విధి నామేఁ బ్రాణముల్ నిల్పె. భార. శ "రే నిద్రించుఁ బ్రభాతమైనను మేల్కొని పూజించు"-భార- రాముఁడు, రాచందము మానెఁ దపసిరాచానకు-రామా-మొగములు వే గలశేషుండు కవిక-

ఇట్లు బహువచనముల మార్పు చెందిన ఉకారాంతములు, కొడుకు-చెఱువు-శబ్దములవలెను, ఇకారాంతములు చెప్పఁబోవు హరి-తల్లి-శబ్దములవలెను యథాయోగ్యముగా విభక్తు లొందు నని తెలియునది. ద్వితీయాద్యేకవచనములందు మార్పు చెందునట్టి యాప్త విభక్తికాంతములు వేఱుగాఁ జూపఁబడును.

స్త్రీలింగములు-స్త్రీసమములు.

ఇంతకు మున్ను సందర్భవశమునఁ జెప్పఁబడినవిగాక తక్కినవి కొన్ని —

సూ—సంస్కృతదీర్ఘాంతములును, నవలాద్యాచ్ఛికదీర్ఘాంతములును బహుళముగా హ్రస్వాంతము లగును. ఏకస్వరములు కావు. ౯౬

ఉదా—సీతా-సీత. ఇట్లు, లక్ష్మీ- వధూ- సేనానీ- మొద- బహుళమనుటచే, అహో- సదా- అథవా-సర్వదా- మొదలైనవికావు. వసుమతిపై సధవా నన్నుఁ బుట్టింప-వరాహ- 2. 156. ధరణి- అవని- పురంధ్రి- మొదలైన కొన్ని సంస్కృతమందే హ్రస్వాంతములుగాఁ గూడ నున్నవి.

ఆచ్ఛిక- నవలా-నవల. నవలా- నేజా- లకోరీ- పల్లకీ- దుప్పటీ- తంబుటా- మొద—నవలాదులు. బహుళ మనుటచే మత్తా కిటికీ-చందా కావు. మరందపానమున మత్తాగొన్నరోలంబ- వరాహ 4-115. ఏకస్వరములు—శ్రీ-స్త్రీ- హ్రీ- జ్యా; భూ- గో మొద — సంస్కృ. మా- జే- మొ—ఆచ్ఛిక.

సూ—దాసీశబ్దము బహువచనమందును, మిశ్రసమాసమందునువైకల్పికముగ హ్రస్వాంతమగును. ౯౭

ఉదా—దాసీలు- దాసులు, దాసీది- అకారలోపము, దాసీదానికి - "ఆర్యవ్యవహారదృష్టంబు గ్రాహ్యంబు".

సూ—స్త్రీసమత్వము నిర్బాధకము. ౯౮

ప్రథమైకవచనప్రత్యయము లేనిది స్త్రీసమమని మున్ను చెప్పఁబడినది. వ్యాకరణకార్యనిమిత్తమైనదానిని మహదాదిభేదముగాని పుమాదిలింగభేదముగాని బాధింపదు. తత్సమాచ్ఛికములు రెంటను స్త్రీసమములు గలవు.

ఉదా—వేణి- ఇందిర- నిద్ర- హాని- రమణి-మతి-విశ్వకర్మ- ఆత్మ-మహిమ- దూతి- సంపద- నాల్క- రై-గ్లౌ-మొద—తత్స.
అయ్య- అమ్మ- మేడ- గని- కన్నె- ఏఱు-మొద—తద్భ.

సూ—ఋకారాంతముల తుది ఋకారమునకు అకార మగును. అవు డవి స్త్రీసమము లగును.

ఉదా—పితృ- పిత, మాతృ- మాత, ఇట్లు భ్రాతృ- జామాతృ- కర్తృ- స్రష్టృ-హర్తృ- గంతృ- త్వష్టృ-ఉద్గాతృ- దుహితృ- స్వసృ-మొద—

సూ—దర్భాదులు స్త్రీసమములు. ౧౧౦

ఉదా—దర్భ-పనస-కుశ-కుండ-మొద—

సూ—భూ-హ్రాత్-దివ్-స్రుచ్-నౌ-శబ్దములు క్రమక్రమముగా భువి-హ్రాది-దివి-స్రువు-నావ-లయి స్త్రీసమము లగును. ౧౧౧
అర్వాచీనరూపమైన 'స్రువ' ముద్రణమున కెక్కినది.

సూ—రై-గ్లౌ-ల యచ్చులకు ఓకారము వైకల్పికము. ౧౧౨

ఉదా—రై-రో, గ్లౌ-గ్లో. ఈనాలుగు స్త్రీసమములు. ఇవి తత్సమము లని చింతామణ్యాదులు కొన్ని. అందు కుదాహరణములు- రోయీవి- గ్లాయుడయించె ననునవి. రై 'రో' గా మాఱదని ధూర్వహుఁడు ఆమతమున 'రో' తత్సమము కాదు. రై-గ్లౌ- రూపములకుఁ బ్రయోగములు కనరావు. రై నుండి- రోయి- పుట్టినదనియు, దానిరూపాంతరము 'రో' అనియుఁ గొందఱు. ఈమతమే సముచితమని తోఁచుచున్నది.

సూ—అప్సరశ్శబ్దము ద్వితీయాంతరూపము మలోపమునఁ దెలుఁగున నామమై స్త్రీసమ మగును. ౧౧౩

ఉదా—అప్సరసమ్. అప్సరస-అప్సరసలు. అప్సరసతో—

సూ—అశ్వత్థామాదులు సలోపముగ దెలుగున నామములై స్త్రీ
సమములు లగును. ౧౦౪

ఉదా—అశ్వత్థామన్-అశ్వత్థామ; ఇట్లు కృష్ణవర్త్మ-యువ-యజ్వ-
బ్రహ్మ-(ధాత) భాగ్యశాలి, మనీషి- గుణి-కరి-శూలి- మొ—

ఇట్లు స్త్రీసమశబ్దములను బరిశీలించునది. వీనిలో, ఉకారము
తుదఁగలవానిలోఁ జేతనవాచకములు కొడుకుశబ్దమువలెను జడవాచ
కములు చెఱువుశబ్దమువలెను జెప్పఁదగు నని యింతకు మున్నే చెప్పఁ
బడినది. తక్కినయచ్చులు తుదఁ గలవాని కిఁక రూపనిష్పత్తి—

అ-ఆ-ఎ-ఓ-ఔ- ఈయచ్చులు తుదఁగలవి సీత అయ్యా-శబ్దముల
వలెను, ఇ- ఈ- ఐ-తుదఁగలవి, హరి-తల్లి-శబ్దములవలెను విభక్తులను
బెందును. సంబోధనాదికార్యముల కాయాసూత్రములు చూచునది.

ప్ర- సీత-సీతలు, అయ్యా-అయ్యలు, ద్వి. సీతను- అయ్యను-
ఏకవచనమున—కిన్ - నన్ - రావు. సీతకున్ - సీతయందు - అయ్యకున్-

సూ—ఇకారమునకు బహువచనము పరమగునపుడు ఉకారమగు. ౧౦౫

ప్ర-హరి-హరులు, తల్లి-తల్లులు, హరిని-తల్లిని, ఏకవచనమున-
కిన్-నన్-రావు. హరికిన్-తల్లికిన్-హరియందు-తల్లియందు.

సూ—బహువచనము పర మగునపుడు డాచ్ఛికశబ్దముల తుది ఇకార
మునకు వెనుక నుండెడిఇకారము ఉకారమగు. ౧౦౬

ఉదా—కలికి+లు. పూర్వసూత్రముచేఁ గడపటి ఇకారమునకును,
దీనిచే, దానివెనుకటి ఇకారమునకును ఉకారము వచ్చినది.
కలుకులు-అయినది. ఇట్లు, ములికి-ములుకులు, చెలిమి-చెలు
ములు, కలిమి-కలుములు, మానిసి-మానుసులు-మొ— వెనుకటి
ఇకార మనుటచే మొదటి ఇకారమున కీకార్యము రాదు. బిగి-
బిగులు, బిగి-బిగులు, మొద—

సూ—రి— లి— డి— వర్ణముల వెనుకటి ఇకారము ఉకారము కాదు.

ఉదా—పందిరి + లు = (పందిరులు) పందిళ్ళు. గుప్పిలి + లు= (గుప్పిలులు) గుప్పిళ్ళు. మామిడి+లు=(మామిడులు) మామిళ్ళు ఇట్లు పిడికిలి-రాపిడి-మొద—

తొమ్మిది మొద లగువాని కీకార్యము రా దని చిన్నయసూరి చెప్పెను గాని 'తొమ్ముదులు' వ్రాతప్రతులలో నున్నది. 'మొద లైనరెండుతొమ్ముదులు విద్యలలోన" అనుకాశీఖండపార మచ్చులో, మేలైనరెండుతొమ్మిదులు-అని తరువాత మారినది. ఎనిముదులు-ఎను ముదులు-వాడుకలో నున్నవి.

సూ—సంబోధనమునం దొకానొకచో స్త్రీసమములకు కానశబ్ద మను ప్రయుక్త మగును. ౧౦౮

ఉదా—నాయయ్యకాన, నాతల్లికాన, నాసామికాన, మొద—

'ధర్మ మేమటికుండుమీ తల్లికాన' నైష- "కాళ్ళుచాతురె యోవెఱ్ఱికాన వినుము" కవల- 2-38 ఇది యాచ్ఛికశబ్దములకు మాత్రమే చేరు నని యధర్వణాచార్యు లనిరి కాని, పాపజాతికాన, 'మద్వ్యభిచారకాపులారకాన మదాచారులారకాన వరాహ- 5- 52.

సూ—అక్కాదులపై సంబోధనమున లవర్ణము చేరుటయుం గలదు ౧౦౯

అక్కల. కన్యకాత్వ మిటు లాటుడివోవ నకారణంబ నీ కక్కలి చూలు వచ్చె. నిర్వచ- లాలలు దొరంగంగ నన్నలా యని యొర లున్' హరి—

సూ—స్త్రీవాచకములకు సంబోధనమున రోశబ్దము చేరును. ౧౧౦

ఉదా—అక్కరో-చెలియరో-దీనికి హ్రస్వమును వచ్చును. అమ్మరొ అన్నరొ-పనుంగురొ-యనియుం బ్రయోగములు కలవు.

సూ—సంబోధనమునకు నెడముగా ఓశబ్దము గానవచ్చెడి. ౧౧౧

ఉదా—ఓవినవీధి నున్న ఖచరోత్తములార అను- ఓ, తోయజనేత్రుం
గాంచిన వధూమణీ =విజయ

దీర్ఘాంతశబ్దములకు రెండుదాహరణములు.

ప్ర— శ్రీ-శ్రీలు లకోరీ-లకోరీలు

ద్వి— శ్రీని-శ్రీలను లకోరీని-లకోరీలను

శేషమూహ్యము. నవలాలు-పేజాలు-వంటి బహువచనప్రయోగములు కనబడలేదు

సర్వనామముల రూపనిష్పత్తి

సర్వనామవాచకశబ్దముల ప్రథమావిభక్తిరూపములును ఉన్న వాని రూపాంతరములును సర్వనామప్రకరణమునఁజూపఁబడినవి. ఆరూపముల సిద్ధికై యెన్ని సూత్రములు రచియించినను జాలవు కావున వాని నట్లే గ్రహింపఁదగును. ఇపుడు ద్వితీయాది విభక్తులయందు తెల్పఁదగిన విశేషాంశములను దెల్పుదును

సర్వనామములకు సంబోధన ప్రథమావిభక్తిలేదు. వీనిలో డువర్ణకము తుదఁగలవి డుమంతములలోఁజేరును.

డుమంతములకు ౧౧- సూత్రముచే ని' వర్ణకమును, ౧౨- సూత్రముచే 'ని వర్ణాగమమును వచ్చును. ఉదా—ఒకనిని, ఒకని చేతన్-వానిని-వానితోడన్- వీనిని-వీనికంటె-ఎవనిని - ఎవనికొఱకున్

సూ—వాడు మొదలగు డుమంతముల బహువచనరూపములకు ద్వితీయాదివిభక్తులు పరమగునపుడు ఇకారము బహుళము. ౧౧౨

సూ—రకారముమీఁది-ను-కున్-విభక్తుల ఉకారమునకు ఇకారమగు.

ఉదా—వారు+ను, పూర్వసూత్రముచే రేఫమీఁది ఉకారమున కికారము దీర్చి ప్రత్యయము యొక్క ఉకారమునకు ఇకారము.

వారిని ఇళ్లే వీరిని ఎవరిని, మొ— బహుళమనుట వాంఛ్రమ-
వారలను-ఇత్యాదుల నీకార్యమురాదు.

సూ—నీ-నా - తన - శబ్దములకుఁ బ్రథమారూపములు క్రమముగా
నీవు-మీరు-మీరలు, నేను-మేము, తాను-తారు-లగును. ౧౧౪

సూ—నీ-నా-తన - శబ్దములకు ద్వితీయైకవచన బహువచనముల
యందు క్రమముగా నిన్ను-మిమ్ము నన్ను-మమ్ము, తన్ను-
తమ్ము, లాదేశము లగును. ౧౧౫

వీనికి 'ను వర్ణకము చేర్చినచో నిన్నున్ మిమ్మున్- ఇత్యాది
రూపము లగును * తాము-తమరు" అనురూపము లిపుడు గ్రంథము
లకుఁగూడ నెక్కినవి.

సూ—'తమరు శబ్దమునకు ద్వితీయాదివిభక్తులు పర మగునపుడు
ఇకార మగును. ౧౧౬

ఉదా—తమరు+ను=తమరి+ను. ౧౧౦ సూత్రముచే విభక్తి ఉకార
మునకు ఇకారము. తమరిని-ఇటు తమరికిన్ మొద—

సూ—మిమ్ము-మమ్ము- లకు, ను ప్రత్యయము పర మగునపుడు 'ల
వర్ణము వైకల్పికముగా నాగమ మగును. ౧౧౭

ఉదా—మిమ్ములన్-మిమ్మున్, మమ్ములన్-మమ్మున్-

సూ—వీనికిఁ తృతీయాది బహువచనములందు క్రమముగా-మీ-మా
తమ-లాదేశము లగును ౧౧౮

ఉదా—నీచేతన్-మీచేతన్, నాచేతన్-మాచేతన్ - తనచేతన్ - తమ
చేతన్ - తక్కినరూపములు పూర్వోక్త సూత్రములనుబట్టి
యూహించునది—

తాము-తమరు అనునవి గౌరవార్థమునందు మీరు అనుటకు బదులుగా
వాడఁబడుచున్నవి

సూ—అమహదర్థకములైన, అది-ఇది-ఏది-శబ్దముల దివర్ణమునకుఁ ప్రథమాబహువచనమున 'వి' వర్ణము వచ్చును. ౧౧౯

ఉదా—అది-అవి, ఇది-ఇవి, ఏది-ఏవి, ఏది-ఏవి-మొద—

సూ—వీనికి ద్వితీయాద్యేకవచనములందు దాని-దీని-దేని, బహువచనములందు వాని-వాటి వీని-వీటి, వేని-వేటి, క్రమముగా నాదేశము లగును. ౧౨౦

ద్వితీయైక వచనము నందు ని ప్రత్యయము. దానిన్-దీనిన్-దేనిన్ - బహువచనమందు 'ను' ప్రత్యయము. ౧౧౩ సూత్రముచే దీని ఉకారమునకు ఇకారము-వానిని-వాటిని, వీనిని-వీటిని, వేనిని-వేటిని అగును. ఇట్లే తృతీయాదిరూపములు గ్రాహ్యములు.

వాటిని' మొదలగురూపములను అహోబలుఁ డంగీకరించి నట్లు కనఁబడును గురుమూర్తిశాస్త్రి యుదాహరించెను. అప్పకవి మున్నగువారు ప్రయోగించిరి. ఆర్యవ్యవహారదృష్టములు శ్రుతిరమ్యములు నయిన యీరూపములకుఁ బ్రయోగములు—

వాటి విడిపించుకోలేక నోటితాళవాద్యములచేత-శశిరేఖ, వాటివీటిలో నింత తాటోటు చేసి-సారంగ, వీటిలోపలనొకమాటిచే వడి లేని-అప్పక- రేఖలు వాటిం గదుమంగ-" కువల- ఇప్పటికృతుం దిట్టివి పెక్కు కలవు. యతిప్రాసస్థానముల లేని యిట్టిపూర్వకవి ప్రయోగము లనేకము లచ్చులో మాఱిపోయినవి.

సూ—అమహదర్థకమైన ఒకఁడు' శబ్దమునకు ద్వితీయాద్యేకవచనములందు 'ఒకటి యాదేశ మగును. ౧౨౧

ఉదా—ఒకటిని- ఒకటికంటెన్ - ఒకటికిన్- మొ—ప్రథమైకవచనరూపమైన ఒకటిశబ్దమునకు నిట్టే రూపములుండును.

సూ—అది-ఇది-ఏది శబ్దములకు మహదర్థమున ద్వితీయాద్యేకవచనములందు దాని-దీని-దేని-యగును. ౧౨౨

ఉదా—అది=ఆమె-దానిని, ఇది=ఈమె-దీనిని, ఏది=ఏవతె-దేనిని-
మొ॥—బహువచనమందు వారిని-వీరిని-ఎవరిని-

సూ—వారు-వీరు-పదములపై మరల-లు-ల-వర్ణములు చేరుటయుఁ గలదు. అప్పుడు వెనకనున్న ఉకార మకార మగును. ౧౨౩

ఉదా—వారు+లు=వారలు-వారలను- వీరు+లు=వీరలు-వీరలను-

సూ—ఒకరు మొదలగువాని రువర్ణమునకు వెనుకఁ బూర్ణబిందుపూర్వక డకారము బహుళముగా నగును. ౧౨౪

ఉదా—ఒకండ్రు ఒకరు, వాండ్రు-వారు, వీండ్రు-వీరు, ఎవండ్రు-ఏవరు- పెక్కులోని ఉకార మకార మగును. పెక్కండ్రు.

సూ—వాండ్రు-వీండ్రు-శబ్దములకు బహువచనమందు, ఉకారము లోపించును. అరసున్న నిండుసున్న యగును. ౧౨౫

ఉదా—వాండ్లు-వీండ్లు-

ఇవి, ఒకండ్రు-వాండ్రు-వీండ్రు- శబ్దములవలెనే మహతీమహదర్థకములు, నీచత్వమిత్రత్వబోధకములు. పన్నెచోడుఁడు, వాండు-వీండు-అను నేకవచనరూపములను ప్రాసస్థానమునఁ గూర్చియున్నాఁడు. వీనిపై లుప్రత్యయము, ఉకారలోపము చేసినను, వాండ్లు-వీండ్లు-అగును. ఆంధ్రకౌముది, తెలుఁగువ్యాకరణము, మున్నగు పూర్వలక్షణములందీరూపములు కలవు.

సూ—నీచత్వ మిత్రత్వములు తోఁచునపుడు ఒక్కండ్రు మున్నగువానిలో 'ండ్రు' వర్ణము బహుళముగా ళ్ళువర్ణ మగును. ౧౨౬

* నిత్యం జస్యసోః వాండ్లు ర్బహువచనే ఓ ఓ వా స్త్రీయాంచ ఆం- కౌ- వాండ్లు-వాండ్లను-వీండ్లు-వీండ్లను-మొ-తె-వ్యా-

ఉదా—ఒక్కళ్ళు-వాళ్ళు-వీళ్ళు-ఎవళ్ళు. బహుళ మనుటచే ఒక్కళులు ఇందు ఒకండ్రు- వాండ్రు వంటి రూపములు ప్రాచీన కృతులను, వాండ్లు-వీండ్లువంటి వర్ణ్యావిన కావ్యములు నున్నవి ఒకళ్ళు శబ్దము నన్నయ తిక్కన శ్రీనాథాదులయాదరము గాంచినది. ఇందుకు ప్రయోగములు - 'వసువులయుం దొకళ్లొకళ్ళ చతుర్దాంత ములు —భార. ఆది.

వడకుచు గోకళ్ళు పండము వడిచిన నొక్కళ్లు వెయ్య పసువ నలయునే' భార-ఉ— ఆవేళ గోళ్లు లేని సద్యోగమునొండ్' హరవి— సకలండైన గోవాళ్ళమహిమ్' మను—గోవ+వాండ్లు=గోవాళ్లు-శబ్దర- వాండ్లువీండ్లను" ప్రాసస్థానమున, రాధా—శ్రీపండిపడ్డా రొక, ళ్లీచందంబున' భాస్క— వాళ్లు- వీళ్లు- రూపములు తాళ పత్రపుస్తకములంగలవు కాని యతిప్రాసస్థానములం గానంబడలేదు. అయినను నన్నయాదులు వాడిన 'ఒకళు వలెనే యివియును భాషా సంప్రదాయమునుబట్టి సాధువులగుచున్నవి. ఇవి నేటివారి ప్రయో గములందుపరా, వేలు

సూ—ఇద్దఱు- అందఱు- మొదలగువాని తుదిఉకారమునకు ద్వితీయా దివిభక్తులు పర మగునప్పుడు అకారముగాని ఇకారముగాని యగును ౧౨౭

ఇకారము వచ్చునపుడు విభక్తిఉకారమునకు ఇకారము వచ్చును అందఱు మొదలగువానికి ఇకారము వైకల్పికమని తె. వ్యా. ఆంధ్రకౌ చెప్పుచున్నవి. కొందఱు కవులును బ్రయోగించిరి

ఉదా—ఇద్దఱును-ఇద్దఱిని అందఱును-అందఱిని అందఱికిన్. ఇట్లు, ఐదుగురు-మువ్వురు-పలువురు-పెక్కురు-ఇందఱు-ఎందఱు-ఎల్లరు మొద —

క. దనుజుఁ బరిమార్చి యందఱి కిని దానవబాధ తీర్చి కృత్యుండై. శృం. శా

సూ—ఎనమండ్రు మొదలగువానికి అకారమే వచ్చును ౧౨౮

ఉదా—ఎనమండ్రను-తొమ్మండ్రకు-పదుండ్రలోన్- మొ—
'గురు' చేరినచో, ఎనమండుగురని-ఇత్యాదు లగును

సూ—మన-శబ్దమునకు ద్వితీయావిభక్తి పర మగునపుడు లవర్ణము నిత్యముగా నాగమ మగును. ౧౨౯

ఉదా—మనను, మనలను- తృతీయాదులందు మాచేతన్ మాకున్.

ఔపవిభక్తికముల రూపనిష్పత్తి

సూ—నామవిభక్తులకు దగ్గఱగా వెనుక వచ్చునట్టి ఇ-టి-ంటి-తి- అనువర్ణము లౌపవిభక్తికము లనంబడును. ౧౩౦

ఇవి కలవి ఔపవిభక్తికములు, ఇవి యంశమునందు గలవి ఔపవిభక్తికాంతములు.

సూ—ఔపవిభక్తికములు కొన్ని యాచ్ఛికనామముల తుదనుండెడి లి-లు-ల్లు-ను-న్ను-కు-రు-ఱు- ట్టు-యి- మొదలగు వర్ణములకు ద్వితీయాద్యేక వచనములు పర మగునపుడును సమాసమందును బహుళముగా నాగమము లాదేశములు నగును. ౧౩౧

ఇవి యాయాశబ్దములకు దగినట్లుగా ఆగమములుగాఁగాని ఆదేశములుగాఁగాని నిత్యములుగాఁగాని వైకల్పికములుగాఁగాని వచ్చునని యర్థము కాని యెల్లనామముల తుదనుండెడి లి-లు-మొదలగు వర్ణముల కీప్రత్యయములలో నేదేని యొకటి తప్పక వచ్చునని తలఁపరాదు. మఱియుఁ గొన్నిటికి విభక్తి పర మగునపుడు వైకల్పికముగా వచ్చినను సమాసమందు నిత్యముగా వచ్చును. బహుళమనుటచేఁ గొన్నిటికిఁ గొన్ని యేకవచనములు పర మగునపుడే వచ్చును. మఱికొన్నిటికిఁ బ్రథమాదిబహు

వచనములు పర మగునపుడుగూడఁ బై కార్యము కలుగునని తెలియవది.

ఉదా—నూయి, నూతులు-నూతులన్ మొద—

ప్రథమైక వచనమునందే యీకార్యము కొన్నిటికిఁ గనవచ్చును.

ఉదా—ముక్కంటి- వెడవింటి- కడలిరాచూలి- ఇత్యాదులు. ఇవి సమాసాంతకార్యములని కొందఱిమతము.

పైసూత్రమందలి "ద్వితీయాద్యేక వచనములు పర మగునపు డును, సమాసమందును, బహుళము" అన్నమాటలు ముందు చెప్పఁ బోవుసూత్రముల కనువర్తించుచుండును.

ఔపవిభక్తికాంతము లుదాహరించుటకు ముందుగాఁ గొన్ని శబ్దములు పూర్వ మెట్లు వాడఁబడినవో తెల్పెదను

సూ—మన్ను మొదలయిన కొన్ని తొల్లియౌపవిభక్తికములు.౧౩౨

'వినయమున ద్రోణుమాపు మన్నున నమర్చి-ఆది.

"బలుపుటిరిఁ జిక్కి పేరాఁ కలితో-శాంతి-3-233

'మిన్ను ననుండి ధరంబున-పో, రున కరుదెంచె వేల్పుఁ గొమ రుండు-పారిజా-"ఈపేరునం బిల్వవే- కువలా- "మేనునన్- కేలునన్- చంద్రికా-

'బ్రూఁగన్న వడి వెడదూఁగు మేనున మింట-కవిక-

"తలిరుటరి గెలక్రిందున వెలయుచుండ-ఇందుమ—

'వీడునఁ గలమానికములు వివిధాంబరముల్-సర్వల—

'తొలితొలి యేగి భూరిజనధుర్యత యొప్పఁగ నింద్రువీటి వా కిలితలుపుల్ పగిల్చి హరి. ఉ. 4-ప్ర-సూ-3౧.

మిన్ను-వీడు-ప్రోలు-మేను-మొదలగు కొన్ని శబ్దము లౌపవిభక్తి కములైనట్లు భారతమువలనఁ దెలియునుగాని వీనిని దరువాతి వారు యతిప్రాసానుకూల్యమున కనౌపవిభక్తికములుగా వాడిరి.

ఉదా—మిన్ను ననుండి-పోరునకు-

సూ—పండు మొదలగు కొన్ని తొల్లి యాపవిభక్తికములు. ౧౩౩

అల్లోనేరేడుపంటి యాకృతి చూపెన్-కవిక — మారేడుపంటికై-ఉ-రా-చల్లని రేయిటి తెట్టుపున్గు-ఆము — పేరుకొని వైచు తెల్లటి చీరవోలె-ఉ హారి—జేలునీగిచేతఁ జేర్చిన మున్నింటి విత్తరాసులెల్ల హా-నర—నేరెళ్లేటియసల్-వసు. తంగెటిజున్ను-మను-పుంటిపై నుప్పు" ఇత్యాదులు.

ఇట్లు కొన్ని యనాపవిభక్తికము లాపవిభక్తికములుగాను, ఔపవిభక్తికము లనౌపవిభక్తికములుగాను, కొన్ని ద్వివిధముగాను మాఱిపోయినవి. కావున నిపుడు వ్యవహారమం దున్నరీతిని వీని నుదాహరించెదన.

లివర్ణాంతములు.

సూ—రోఁకలి మొదలగువానితుదివర్ణమునకు టివర్ణ మాదేశము.౧౩౪

ఉదా—రోఁకలి, రోఁకటిని- రోఁకటితోన్- రోఁకటిపోటు- ఇట్లు,
ఆఁకలి-నాఁగలి-ప్రక్కలి-చెక్కలి-కౌఁగిలి-దోసిలి-సందిలి- మొ—బహుళ మనుటచే గొడ్డలి మొదలగు కొన్నిటికి, ంటి-కూడ వచ్చును. గొడ్డంట నఱికెను. ఏదియు రాకపోవును. గొడ్డలితో నఱికెను. కొన్నిటికి, టి-ంటి-ఆగమము లాదేశములు గూడ నగును.

ఉదా—తొల్లిటికంటె-తొంటికంటె-తొల్లింటివారు- మొద—

కరువలి-కడలి-వేసలి- వావిలి- జోలి- కూలి- ముదుసలి- అంకిలి- ఇత్యాదుల లాపవిభక్తికములు కావు.

లువర్ణాంతములు.

సూ—కాలు మొదలగువాని తుదియచ్చునకు ఇవర్ణము వచ్చును ౧౩౫

ఉదా—కాలు, కాలిని-కాలితోన్-కాలిక్రింద- ఇట్లు, వ్రేలు-కోడలు-
ఒడలు- కేలు- ఆలు- మొ—

సూ—పగలు మొదలగుకొన్నిటికి-టి-ంటి-ఇంటి-ఇటి-యథాప్రయోగ
ముగా నాగమాదేశము లగును. ౧౩౬

ఉదా—పగటికి-పగలిటి-పగలింటి, పాలింటను అసటన్- కుందేటిని-
తాఁబేటిని-నోసటన్- ఱోటిని, మొదటికి- మొదలిటికి- మొద
లింటికి, బయటన్- మొద— డోలు-డాలు- జాలు-చాలు- తేలు-
మొదలయినవి యాపవిభక్తికములు కావు.

లువర్ణాంతములు

సూ—విలు మొదలగువానికి, ంటి యాదేశ మగును. ౧౩౭

ఉదా—వింటిని-వింటికోన, ఇంటిని-ఇంటికప్పు- ఇట్లు, ముల్లు పల్లు
(దంతము) కల్లు (చక్రము రాయి) ఒళ్లు- మొ— ఔల్లు-పొల్లు-
జల్లు-మొదలగువానికి రాదు.

సూ—ద్విత్వము లోపించినపు డాపవిభక్తికకార్యము రాదు. ౧౩౮

ఉదా—వినువీథి-ములుకంప-పలువరుస-కనుదోయి- మొ—

నువర్ణాంతములు.

సూ—చేను మొదలగువానికి ఇవర్ణము వచ్చును. ౧౩౯

ఉదా—చేనిని-చేనిచెంత చేను-పేను- మ్రాను-కొలను-మేను- మొ-
కొను-బోను-మీను- మొదలగువానికిరాదు.

న్నువర్ణాంతములు

సూ—కిన్ను మొదలగువానికి, ంటి ఆదేశ మగును. ౧౪౦

ఉదా—కింటిని-కంటితుద. ఇట్లు, మన్ను-జున్ను-మిన్ను-విన్ను- మొ—
కొన్నిటికి ద్విత్వలోపమునందు రాదు. కొన్నిటికి సమాస

మందు వైకల్పికము. ఉదా—వినువాక-కనుదోయి, జున్నుగడ్డ, మిన్నేఱు-మొ— ఎన్ను- తెన్ను- పొన్ను- పన్ను మొదలయిన వానికి రాదు. వెన్నుశబ్దము భారతకాలమున నౌపవిభక్తికము. దాని సప్తమీరూపము, వెంటన్- (వీఁపుమీఁద) ఇది వెంబడి యనునర్థమునఁ బిదప నవ్యయ మైనది.

డువర్ణాంతములు.

సూ—త్రాడు మొదలగువానికి టివర్ణ మాదేశ మగును. ౧౪౧

ఉదా—త్రాటిని-త్రాటికొన. ఇట్లు, వీడు-బీడు-నాఁడు-గూఁడు-పోడు-మూఁకుడు-తూఁడు-నేరెడు-తంగెడు- అప్పుడు-ఇప్పుడు-ఎప్పుడు. మొ— పుండుశబ్దమును, నేరేడు-తంగేడు- మొదలగు కొన్ని దీర్ఘమధ్యములును, ఇపు డనౌపవిభక్తికములు.

ఉదా—పుండుమీఁద- నేరేడుపండు- తంగేడుపువ్వు- మారేడుదళము. కీడు-జాడు-మాడు-పేడు-మోడు-ఇత్యాదులకు రాదు.

సూ—ఒండు-రెండు- మొదలగు సంఖ్యావాచకములకు-టి-ఇటి-ఇంటి-యథాప్రయోగముగా నగును. ౧౪౨

ఉదా—ఒండు, ఒంటిఁ జేసి పోయిరి, ఒకండు-ఒకంటికి. ఇట్లు, రెంటిని-మూఁటిని - నాలుగిటిని - నాలుగింటిని - ఏనిటిని - అయిదిటిని - ఏడింటిని- ఎనిమిదింటిని- తొమ్మిదింటిని- పదింటిని- నూటిని-నూఱింటిని- వేయింటిని-పెక్కిటిని-పెక్కింటిని-మొద—

రు-ఱు-వర్ణాంతములు.

సూ—ఊరు, నోరు-మొదలగువానికి, ఇ-టి, వర్ణములు యథాప్రయోగముగా నగును. ౧౪౩

ఉదా—ఊరిని-ఊరివారు. నోరిని-నోటిని. కూఁతురికి. ఇట్లు, నీరు-నెత్తురు-గోరు-ఎసరు-నుదురు-మొ—

సూ—కోనేత్యాదులకు 'టి' వర్ణాదేశము నిత్యము. ౧౪౪

ఉదా—కోనేటికి-కోనేటినీరు-ఏటికాలువ- మొ—

సూ—నల్లేర్వాదు లనౌపవిభక్తికములు. ౧౪౫

నల్లేరు-పల్లేరు-గన్నేరు కదురు-వెదురు-ముసురు-చూరు-కారు-పైరు-మొద—

ఉదా—నల్లేరుకాడ-పల్లేరుముళ్లు. గన్నేరుపువ్వు-వెదురుతడక-చూరునీళ్లు- మొ—

ఱువర్ణాంతములు.

సూ—అఱ్ఱు-మొదలగువానికి తివర్ణ మాదేశ మగు, నగుచో ద్విత్వము నిత్యముగా లోపించును. ఉకారమున కికార మగును. ౧౪౬

ఉదా—అఱితిని. అఱితికిన్-అఱుతన్- అఱితిమీఁద- గొఱ్ఱు-గొఱితిని-గొర్తిని- గొర్తికంప- ఇచ్చట, ఱువర్ణమునకే తివర్ణ మాదేశమైనది అఱ్ఱు-కఱ్ఱు, గొఱ్ఱు-మిఱ్ఱు, వఱ్ఱు-కొఱ్ఱు-కుఱ్ఱు- మొ—

సూ—సంయోగమునందు శకటరేఫము సాధురేఫ మగును. ౧౪౭

ఉదా—చెఱువు-చెర్వు. ఆఱుగురు ఆర్వురు-

కాని, మోడేకుత్తిని, మొగలతుత్తికి. మొద—శాసనరూపములుకలవు.

సూ—పాతటాదులౌపవిభక్తికములు. ౧౪౮

ఉదా—'పతిగల నేతినం గొలుచు పాఁతటికిం గలదే తలంపఁగన్''

ఉ-హరి—రా. పఱగ.

యివర్ణాంతములు.

సూ—చేయి మొదలగువానికిఁ బ్రథమాబహువచనాదులు పరమగునపుడును సమాసమందును తివర్ణము వచ్చును. ౧౪౯

ఉదా—చేయి, చేతులు- చేతిని- చేతులన్- చేతికట్టు- మొద— చేయి-
నూయి-గోయి- నేయి- వాయి- రాయి- మొద—వాయిశబ్దము-
బహువచనరూపమునకు— 'చిద్రుపలు చేరుఁ దశ్నతుల చేతులఁ
గాకకులంబు వాతులన్'' ఉ. హరి- రాయిశబ్దమునకు బహువచ
నము 'రాలు'. దోయి-కూయి-వ్రాయు- మొదలగు కొన్నిటికి,
తివర్ణము రాదు.

సూ—ఇతర వర్ణములకును ఔపవిభక్తిక కార్యము గనవచ్చును. ౧౫౦
లి-లు- మొదలగువానికే కాక వేఱువర్ణములకుఁ గూడ, ఇ-టి-తి
మొదలగు నాగమా దేశములు భాషలోఁ గనవచ్చును ఉదా—విస్తరిలో-
పందిటిలో- మొ- (విస్తరి-పందిరి)

సూ—అక్కడ మొదలగువానికి ఇప్రత్యయ మగును. ౧౫౧
ఉదా—అక్కడికి-అక్కడినుఁడి-ఇక్కడివారు-ఎక్కడియూరు- మొద—
అక్కడ- ఇక్కడ- ఎక్కడ- చోటు- మాటు (తడవ) ముందఱ-
మీఁదు-క్రిందు-పిఱుందు-పిమ్మట-కాని 'అక్కడనుండి'' ఇత్యా
దులుకొన్ని పూర్వాకృతులఁ గలవు.

సూ—క్రిందు మొదలగువానికి 'టి వర్ణ మాగమ మగును. అగుచోఁ
బూర్వమందున్న ఉకారము ప్రాయికముగా అకారమగును.౧౫౨
ఉదా—క్రిందు- క్రిందటికి- క్రిందటిమాట, ఇట్లు మీఁదు- ముందు-
మాపు- రేపు- సేపు-మునుపు, నిన్న-నిన్నటికి-నిన్నటిపని ఇట్లు
మొన్న-అంత-ఇంత-ఎంత-తొలుత-వెనుక-పిదప- మొ—

ప్రాయిక మనుటచే ప్రొద్దు మొదలగు కొన్నిటి ఉకార
మకారము కాదు-ఉదా—ప్రొద్దుటికి-ప్రొద్దువేళ-

సూ—ఔపవిభక్తిక మైన ఇ వర్ణ మాదేశ మగుచో నొక్కొక్క

యెడఁ బూర్వమం దున్న ఉకార మికార మగును. ౧౫౩

ఉదా —నడుము-నడిమికి-నడిమివాఁడు,

“దుస్ససేనువిల్ నడిమికిఁ ద్రుంచి—భార సరోజ గంధినడిమిఁ బేదటికంబు మానె—వరా నెన్నడిమిలేములు—శకుం, నెన్నడిమిపేఁ మింట—ప్రభా, కా నర్థమునఁ గొందఱు దీని ననోపవిభక్తికముగా వాడిరి. “కనకాంగినడుముపోలిక—కవిరాజ—

సూ—అన్ని మొదలగువానికి విభక్తిపరమగుచో టి-ంటి-వచ్చును. ౧౫౪

ఉదా—అన్నింటిని-ఇన్నింటిని-ఎన్నిటియందు-కొన్నింటికి-మొ॥—

సూ—మఱికొన్నిటికి టివర్ణమాగమము నాదేశముఁగూడ నగును ౧౫౫

ఉదా—ఏమి, ఏమిటి- ఏటికిన్- ఏటిమాట- మొద—

‘ఏమిటి’ ప్రాచీనకృతులలో లేదు ఏటికి- ఏటిమాట- ఇత్యాదు లిపుడు శిష్టవ్యవహారమున లేవు.

సూ—ఔపవిభక్తికముల తృతీయాసప్తమీ విభక్తులకు ‘అను’ బహుళముగా నాదేశ మగును. ౧౫౬

ఉదా—గోరిచేతను- గోరను ఊరియందు- ఊరను- ఇంట నున్నాఁడు చేతఁ బట్టెను- మొద— తక్కిన యౌపవిభక్తికవిశేషములు ప్రయోగములనుబట్టి గ్రహించునది.

ఇది శబ్దప్రకరణము.

కారక ప్రకరణము

వాక్య పద్ధతి

సూ—కర్తృకర్మ క్రియాదుల కూడిక వాక్యము ౧

పరస్పరసంబంధము గల కర్త్రాదిపదముల కూడిక యని యర్థము విభ. ప్ర. లోని ౧౧ సూత్రమునర్థమే యిట విశదీకరింపఁబడినది.

సూ—సంపూర్ణాసంపూర్ణ భేదమున వాక్యము ద్వివిధము ౨

భూతార్థకాదిక్రియాపదములలో నొకదానితో సమాప్తిచెందు నది సంపూర్ణవాక్యము రాముఁ డింటికి వచ్చెను మొ— క్త్వార్థకము మొదలగు లాక్షణికావ్యయములలో నొకదానితో సమాప్తి చెందునది యసంపూర్ణ వాక్యము. వాఁడు వచ్చి- నేనువెళ్ళఁగా-మొద—

సూ—సంపూర్ణ వాక్యము సామాన్యాది భేదమునఁద్రివిధము. 3

సామాన్యవాక్యము- సంశ్లిష్టవాక్యము- మహావాక్యము- అని.

సూ—ఒక్కసమాపకక్రియతోఁ గూడినది సామాన్యవాక్యము ౪

ఉదా—శ్రీరాముఁ డయోధ్య నేలెను, మొద—

సూ—అసంపూర్ణ వాక్యముతోఁ గాని అవాంతర వాక్యముతోఁ గాని కూడిన సంపూర్ణ వాక్యము సంశ్లిష్టవాక్య మనఁబడును. ౫

ఉదా—చంద్రుఁ డుదయింపఁ గలువలు వికసించెను నీవు సత్యము చెప్పితివేని దండనము నొందవు ఇందు మొదటి వాక్యము లోని మొదటిభాగ మసంపూర్ణ వాక్యము రెండవవాక్యము

లోని మొదటిభాగ మవాంతరవాక్యము. కావునఁ బై రెండు వాక్యములు సంశ్లిష్టవాక్యము లయినవి.

సూ—అసంపూర్ణములు అవాంతరములు సంపూర్ణములు నగు కొన్ని వాక్యములకూడిక మహావాక్యము ౬

ఉదా—మంథర చెప్పినమాటలకుఁ జెవి యొగ్గి లోకాపవాదము నకు వెఱవక కైక తన్నుఁ జూడవచ్చిన దశరథునితో శ్రీరాము నడవికిఁ బంపియు భరతునకు రాజ్యాభిషేకముగావించియుఁ 'దొల్లి నాకిచ్చెద నన్న రెండువరములు దీర్పు' మనియె.

వాక్యరచనకుఁ గొన్ని నియమములు.

౧. సంభాషణములో మాట లేవరుసను వచ్చునో వాని నట్లే వ్యాకరణయుక్తముగా వ్రాసిన వాక్యము సంప్రదాయసిద్ధ మగును ఏపద మెక్కడ నుపయోగించిన బాగుండునో తెలిసికొని యుపయోగించుట యౌచిత్య మనఁబడును. కావున సంప్రదాయము నౌచిత్యము నెఱిఁగి వాక్యము వ్రాయఁదగును.

౨ వాక్యమునందు పదములకూర్పున కొకనియమము లేదు గాని, అది సహజముగా నుండఁదగును.

ఉదా— 'పిల్లలన్నము తిని బడికి వెళ్లినా'' రన్నట్లు బడికి వెళ్లినా రన్నము తిని పిల్లలు'' అన్నది సహజముకాదు

3. ప్రాచీన పద్యకావ్యములయందలి ప్రౌఢ వాక్యపద్ధతి యిప్పుడు రుచింపదు.

"పితృసంకల్పము సేయఁగ సుతుల కవశ్యంబు వలయు'' ఉత్సవముల్ గొనియాడ నెవ్వరికి వచ్చునె'' నృపు లెట్లు గల్గి రిల యెల్లం గైకొనం గ్రమ్మఱన్' భార. చేయవలయు- కొనియాడవచ్చునె- కైకొనఁ గల్గిరి- అనురీతిని వ్రాయుటయే యిప్పు డుచితము

౪. పద్యమందును ప్రౌఢగద్యమందును వాడిన వాడవచ్చును గాని. రాముండు-మృగంబు-ఏఱుంగు-వెలుంగు- వంటివియు, అద్ది-ఎద్ది-వనమ్ము-నంటివియు, ఇలు-పలు-నిను-మిము- వంటిరూపములును సర్వజనసాధారణముగాఁ జదువుకొనఁదగిన వచనమందు శ్రావ్యములు కావు.

౫ ప్రత్యయ ప్రత్యయస్వరాదులను వచన రచనలో విడుచుట యనుచితము.

ఉదా— నీ వట్లు చెప్పి తంటి- చేయర్గదా- వాఁడున్వచ్చె- మొద-
నీవట్లు చెప్పితివంటిని అని వ్రాయఁదగును.

౬. అమహదర్థకములను వాడునపుడు ద్వితీయార్థమందు ప్రథమ వాడుటయే సముచితము.

ఉదా—ఆవు పాల నిచ్చును. వాఁడు చెట్టు నెక్కెను. అనుటకంటె,
పాలిచ్చెను—చెట్టెక్కెను అనురీతి యుచితము.

౭. అన్యభాషాసంప్రదాయము గ్రాహ్యము కాదు.

ఉదా—ఆయూర నేనొక్కయిల్లు గలిగియున్నాను. వాఁ డాహారము తీసికొనుచున్నాఁడు. నన్ను వినుము. అని యాంగ్లసంప్రదాయము ననుకరించుట తగదు ఆయూర నా కొక యిల్లున్నది—

౮. కొన్నిచోట్ల నుచితముగా నున్నను పెక్కుచోట్లఁ గర్మార్థక ప్రయోగము శ్రావ్యము గాదు ప్ర. సూ- ౨౧A

ఉదా—నన్నయార్యునిచే భారతము తెనిఁగింపఁబడియె ఇది శ్రావ్యమగును గాని, నాచే భారతము చదువఁబడినది. నేను వానిచేఁ జూడఁబడితిని, మొదలగు ప్రయోగములు శ్రావ్యములు గావు.

౯. ఏని మొదలగు వికల్పార్థకములతోఁ గూడిన కర్తృపదము లేకవచనము లైనను క్రియాపదము బహుళముగా బహువచన మగును

ఉదా—వాఁడేని నీవేని రండు అతఁడైన నేనైన వత్తుము—అన్నయో
తమ్ముఁడో వత్తురు. మొద— బహుళ మనుటచే నీవు నేను
శబ్దములు కర్తలు గానిచోఁ గ్రియ యేకవచనము నగును.

ఉదా—రాముఁడేని కృష్ణుఁడేని వచ్చును

౧౦ అనేకకర్తలలో 'నీవు' శబ్ద మున్నయెడలఁ గ్రియ మధ్యమపురుషము, నేను శబ్ద మున్నచో నుత్తమపురుషము, రెండునున్నయెడల నుత్తమ పురుషము నగును.

ఉదా—రాముఁడును సీతయు నీవును వచ్చితిరి. సీతయు సౌమిత్రియు
నేనును వచ్చితిమి రాముఁడును నేనును నీవును వచ్చితిమి.

ఇట్లు క్రియాపదము బహువచన మగుట యర్వాచీనసంప్రదాయము తఱుచుగా నేకవచన మగుట ప్రాచీనసంప్రదాయము

విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీనిషాదియున్, అతనిఁ బొందిన బ్రదుకు దీవు తమ్ముఁడు సుతులున్, భార—నేన నాసేనయు దాడివెట్టెద విశృంఖలతన్, హరి—రాఘవుండు నీవు నన్న, రణ్యభూములందు రక్షించి నేఁడు కా, అడవినెట్టులొంటి విడిచె దనిన, జైమి—తఱచుగ ననుటచే నొక్కొకచో, క్రియ బహువచనముగాను గనవచ్చును.
మోహాంధుండు భీష్ముండుఁ గేశవ నీవుం గడఁగుండు. భార—

౧౧ ఒకవాక్యములో నేకవచనము లైనకర్త లనేకములున్నను తానుశబ్ద మున్నచోఁ గ్రియాపద మేకవచన మగును.

ఉదా—శ్రీరాముఁడు సీతయుఁ దానును సౌమిత్రియుఁ జిత్రకూటము
చేరెను.

౧౨. తాను శబ్దముతో నున్న యనేక కర్తృపదములలో నొకటిగాని యంతకంటె నెక్కువగాని బహువచనపదము లున్నయె

వల సర్వసందర్భమునందట్టి క్రియాపద మేకవచనము బహువచనము కూడ నగుట కలదు

తాను ననుజుల్ శోకించెనో, తానుం దమ్ములుం జెనసు అను ప్రయోగవ్యవహారములను బహువచనములుగాం బరిష్కర్తలు దిద్దిరి ప్రాంతలో నివి నేకవచనములుగానే యున్నవి. 'పాండవాగ్రజుండు తానుం దమ్ములుం బాంచాలియుం బరివారంబును నుచితప్రకారంబున నిజావాసంబులకుం జనిరి.' ఇచ్చట బహువచనక్రియయే యున్నది. బహువచనకర్తృపదము కూడ నున్నచోం బెక్కండ్రర్వాచీనకవు లిట్టి చోట్ల బహువచనక్రియయే యుపయోగించియున్నారు ప్రాచీనార్వాచీనభాషాసంప్రదాయభేదముల కిది యొక తార్కాణము.

౧౩. ఏకవాక్యమునందు మహదాదివాచకములైన కర్తృపదములనేకము లున్న యెడలం గ్రియాపదము చివర నుండుదానిం బట్టి యుండును.

ఉదా— రథమును సారథియు వచ్చిరి. రౌతును గుఱ్ఱమును వచ్చెను.
రథమును సారథియు గుఱ్ఱములును వచ్చుచున్నవి.

విభక్త్యర్థములు.

వాక్యములు వ్రాయునపు డేవిభక్తి యేయర్థమున వచ్చునో యిందు వివరింపంబడును. వీనికే కారకములని వ్యవహారము గలదు. కారక మనంగా గ్రియతో నన్వయించునది లేక క్రియను బుట్టించునది యని యర్థము. అన్ని విభక్తులును క్రియలతో నన్వయింపవు. కొన్ని విభక్తులు కొన్ని యర్థముల నన్వయించును, కొన్ని యర్థముల నన్వయింపవు తెలుంగున నొక విభక్తికి మఱియొక విభక్తి వచ్చుట కూడ నిందుకుం గారణ మగును. సంబోధన ప్రథమావిభక్తియు, కంటెన్ - యొక్క - విభక్తులును ఏయర్థమునందును గ్రియతో నన్వయింపవు విశేషములు లక్ష్యలక్షణములం దెలియంగలవు.

సూ—కారకము లాఱువిధములు.

కర్మకారకము- కర్తృకారకము-కరణకారకము-సంప్రదానకారకము-అపాదానకారకము- అధికరణకారకము తెలుఁగు కారకములు సంస్కృతకారకముల వ్యంతము పోలవు.

ప్రథమావిభక్తి.

[ఇందు వాక్యములలో కర్తలగువానికే కాదు, ఇతరములైనవానికిఁ గూడ నెట్టి సందర్భములఁ బ్రథమ వచ్చునో తెలుపఁ బడును ఇట్లే తక్కినచోట్ల నూహించునది.]

సూ—అన్ని ప్రాతిపదికములకంటెను, వానివాని యర్థములకుఁ దగినట్లు ముందు ప్రథమావిభక్తి ప్రత్యయము లగును

ఉదా—రాముడు-వనము-గురువు-ధేనవు-మొద—

ఇందు డు-ము-వు-అనునవి యేనామమున కేయర్థము కలదో ఆయర్థమందే వచ్చిన వని గ్రహించునది ఈయర్థమునే ప్రాతిపదికార్థ మందురు

సూ—ప్రథమావిభక్తిప్రత్యయములు కనఁబడని కొన్ని నామవాచకాదులును, ప్రథమావిభక్త్యంతములే. ౯

ఆదిపదముచే విశేషణములు సర్వనామములు గ్రహింపఁదగును. ఇట్టి రూపములు శబ్దప్రకరణమునఁ జూపఁబడినవి. ఇందు కొన్ని—ధాత-కవి-సీత-నది-రమణి, అమ్మ-అన్న- కొడుకు- కూఁతురు-పెద-గోనె-పల్లకీ-నేను-అంత-అన్ని-ఇద్దఱు-అందఱు-మొ—

సూ—క్రియాపదముచే జెప్పఁబడునది కర్త యైనను కర్మ యైనను దానికిఁ బ్రథమ వచ్చును. ౧౦

ఉదా—హనుమంతుడు సీతను చూచెను. ఇందు ఎవఁడుచూచె నని ప్రశ్నించినచో, హనుమంతుఁ డని బదులు వచ్చునుగావున నిది

క్రియచేఁ జెప్పఁబడుచున్నది. సీతను జూచినవాఁడు గావునఁ గర్తయగుచున్నది అందుచే నిది ఉక్తార్థమందు ప్రథమ ఉక్త మనఁగాఁ క్రియచేఁ జెప్పఁబడుట. ఇట్లే

కిరీటిచే సైంధవుఁడు చంపఁబడెను అనుచో నెవఁడు చంపఁబడె నన్న ప్రశ్నకు సైంధవుఁ డని బదులువచ్చును గావున నిది క్రియచేఁ జెప్పఁబడుచున్నది క్రియాఫలములను జెందుచున్నది గావునఁ గర్మమైనది. అందుచే-దీనికిని ఉక్తార్థమందు ప్రథమ వచ్చినది. ఇదియే కర్మార్థకప్రయోగ మనఁబడును.

అసమాపకక్రియచేఁజెప్పఁబడినను గొన్ని సందర్భములందు కర్తృ పదమునకుఁ ప్రథమ వచ్చును.

ఉదా—వానలు కురిసి పంట పండెను. నేను రాక యాపని జరుగదు
నీవు చెప్పఁగా వింటిని మొద—

భావార్థకాదులకుఁ గర్త యగుదానికి ప్రథమ యగును.

ఉదా—నీవు వచ్చుట చూచితిని. రాముఁ డుండఁగా లోప మేమి
భగవంతుఁడు కరుణించినఁ జాలును మొ—

సూ—సంబోధనమునందు ప్రథమ వచ్చును, కాని యది క్రియతో నన్వయింపదు. ౧౧

ఉదా—ఓ రాముఁడా రక్షింపుము. ఇందు, అధ్యాహార్యమైన 'నీవు' కర్త యగును. అదియే క్రియతో నన్వయించును

సూ—పరిమాణార్థమునందును ప్రథమ వచ్చును

ఉదా—పంచదారవీఁసెడు, పాలు రెండుసేర్లు.

సూ—అగు మొదలగువానితోఁగూడిన విశేషణములకుఁ ప్రథమయగు
అగు-అయి-అయిన-అయినట్టి- మొదలయినవి.

ఉదా—మహావీరుఁడగు రామునకుఁ గన్య నిచ్చెను మొద—

సూ—విశేష్యమునకు దగ్గఱగా నుండు విశేషణమునకు-అగు-ఐ-లు చేరును, దానివెనుక నుండువానికి అయి చేరును. ఆవిశేషణములు ప్రథమాంతములే యగును ౧౪

ఉదా—ధీరుఁడై చతురుఁడై విద్యాశాలి యగుపురుషునకుఁ గార్యము సిద్ధించును- మొద-

సూ—అయి, చేరనిచోఁ దుదివిశేషణమునకేని విశేషణము లన్నిటికేని సముచ్చయ మైన 'ను' వర్ణము బహుళముగాఁ జేరును ౧౫

ఉదా—ఆద్యుఁ డప్రమేయుఁ డవ్యయుఁడు నగు పరమేశ్వరుని దలఁచెద అశుచియుఁ గష్టుఁడున్ లఘువు నైననిజాగ్రజుమేని తోఁడ మొద-

సూ—క్రియాజన్యవిశేషణముతో వ్యవధానము గలిగినేని విశేషణము లన్నిటికిని 'అయి' చేరును. ౧౬

ఉదా—నిత్యుఁడై శుద్ధుఁడై బుద్ధుఁడై ముక్తస్వభావుఁడై వెలయు సచ్చిదానందమయుని సంస్మరింతు. ఇట్లు విశేషణములకు అయి-అగు-ను-చేరుట ప్రయోగములందు విచిత్రముగాఁ గన నయ్యెడి. అయి రూపాంతము 'ఐ'.

సూ—ఒకానొకచో విశేషణములషష్ఠికిఁ బ్రథమ బహుళము. ౧౭

ఉదా—జగదేకవీరుఁడు రామునకు మ్రొక్కి—జగదేకవీరునకు రామునకు మ్రొక్కి, యుద్ధం బయ్యె రిపుభయదభుజావభీషున కపరిమితబలుండు కౌరవాధీశునకున్ మొద—బహుళ మనుటచే షష్ఠీసమాసములో నిమిడియున్న విశేష్యముయొక్క విశేషణములషష్ఠికిఁ బ్రథమ నిత్యము

ఉదా—"భయంకరుఁ డర్జునుకోపానలము." 'ఘనతపోధనుఁడు భార్గవునియొద్ద' భీ. ప్ర. మొద—

ఇచ్చటి విశేషణములకుఁ గావలసినయెడల అయి-అగు-చేర్ప వచ్చునుగాని షష్ఠీవిభక్తి చేర్చుటకు వలనుపడదు. సమాసము చేసినచో, భయంకరార్జున-తపోధనభార్గవు-ఇత్యాది రూపములే యగును.

"అహీనబాహుబలసారఘనుల్ మధుకైటభాదిదైత్యపతుల నెల్లఁ ద్రుళ్ళడఁచె మాతంౘడి పరాశరుచేతన్ బడసితి ననఘ్న", కృశోఘ్నుఁడు లక్ష్మణుతోడఁ జెల్మియున్" ఆద్యుఁడు హిరణ్యగర్భునం దంతకంచె".

ఈప్రయోగములలో విశేషణములద్వితీయకు తృతీయకు సప్తమికిని గూడఁ ప్రథమ వచ్చినది. కాని, యిది ప్రాచీనపద్ధతి ఘ డిచి పోయినది

సూ—జడవాచకము లైసకర్మపదములకుఁ ప్రథమ బహుళము ౧౮

ఉదా—సీత పువ్వులు కోసెను. పువ్వులఁగోసె ననవచ్చును.

బహుళ మనుట పద్యరచనలోఁ గావలసిన నెందైన ద్వితీయ రా వచ్చు ననుటకు. ప్రాణివాచకముల కరుదుగా నీకార్యము భారతాదులఁ గనవచ్చును. 'అమ్మదనాగ మెదిర్చి క్రమ్మఱించినపరికాఁడు వోలె' కాని, యిప్పు డీరీతి వాడుకలో లేదు.

సూ—ఒకానొకచో సమహద్వాచకముల యితరవిభక్తులకు బదులు గాఁ ప్రథమయు వచ్చును. ౧౯

ఉదా—రాజు గుఱ్ఱము దిగెను గుఱ్ఱమునుండి అతడు వేఁట వచ్చెను వేటకు. తేఁడు పేరోలగం బుండె, పేరోలగమునందు—

సూ—కాలవాచకములకు మార్గవాచకములకు సప్తమ్యర్థమునఁ ప్రథమ బహుళముగా నగును. ౨౦

ఉదా—వానిని నిన్న చూచితిని. ఇతఁడు రెండేండ్లు చదివెను. ఇచటికి మాయూరు నాలుగుక్రోసు లున్నది. వా రామడ వెళ్ళిరి.

మొద–బహుళ మనటచే ప్రొద్దుట పోయెను. రాత్రివేళ నింటికి వచ్చెను. అనియు ప్రయోగింపవచ్చును.

సూ—విశేషణము లయినసర్వనామసంఖ్యావాచకములలోన వాని విశేష్యములలోన నేది ముందు ప్రయోగింపఁబడునో దాని ద్వితీయాదులకు బదులుగాఁ బ్రథమ బహుళమగా నగును. ౨౧

ఉదా—అందఱు మిత్రులలోను-మిత్రు లందఱితోను రెండుగుఱ్ఱము లను కొంటిని-గుఱ్ఱములు రెంటిని గొంటిని. లక్షభటులక-భటులు లక్షకు- మొద–

బహుళ మనటచే మిత్రుల కందఱికి నిచ్చెను - అనవచ్చును గాని, మిత్రులతో నందఱితో వచ్చెను- అన్నిటికి గోవులకు మేఁత పెట్టెను-మున్నగు ప్రయోగము లుచితములుగావు వినరావు.

సూ—విశేష్యము ద్వితీయాంత మైనను విశేషణము-అని-కాన్-మొద లగువానితోఁజేరి ప్రథమాంతము నగును. ౨౨

ఉదా—వానిని సచ్ఛ్రోత్రుఁ డని విందుము. 'ఎవ్వనిన్ బ్రాహ్మణ ముఖ్యుఁ బురోహితుండుగాఁ జేకొనవారము' మొద–

ద్వితీయా విభక్తి.

సూ—క్రియచేఁ జెప్పఁబడని కర్మవాచకపదమునకు ద్వితీయ వచ్చును. ఇదియే కర్మకారకము. ౨౩

ఉదా—రాముఁడు రావణుని సంహరించెను. ఇందు సంహారఫలము చెందినవాఁడు రావణుఁడు గావున రావణపదమునకు ద్వితీయ వచ్చినది. ఇది క్రియచేఁ జెప్పఁబడదు. ఇట్లే గోపాలుఁడు గోవులను మేపెను. మొద–

సూ—కోరు మొదలగు ధాతువులకర్మపదములకు సంబంధించిన వాని కిని ద్వితీయ వచ్చును. ౨౪

ఉదా—యాచకుఁడు రాజును ధనము గోరెను. గొల్లవాఁ డావును
పాలు పితికెను. మొద— కోరు— వేఁడు— యాచించు— అడుగు—
పితుకు-కోయు-మొద—

సూ—ఉద్దేశార్థమందు ద్వితీయమీఁద - కూర్చి - గుఱించి - గుఱిచి-
చేరును. ౨౫

ఉదా—వర్షముఁ గూర్చి జపము. దేవునిగుఱించి తపస్సు-మొద—

సూ—జడవాచకములకుఁ దృతీయాసప్తమ్యర్థములందు ద్వితీయబహు
ళముగా నగును. ౨౬

ఉదా—రాముఁడు వాలి నొక్కకోలను గూల్చెను, కోలతో. వాఁడు
నేలను గూలెను, నేలమీఁద. బహుళ మనుటచే ఈకార్యము
ఉకారాంతములకు ఒహువచనమున మాత్రమే వచ్చును.

ఉదా—క్రీడి రిపులను వాఁడితూపుల నూపుమాపె. తూపులచే. ముని
లు వనంబుల నివసింతురు. వనములందు—మొద—

తృతీయా విభక్తి.

సూ—క్రియచేఁ జెప్పఁబడనికర్తకు చేతన్ ప్రత్యయ మగును. ఇదియే
కర్తృకారక మనఁబడును. ౨౭

ఉదా—హనుమంతునిచేత సీత చూడఁబడెను. ఇందు క్రియచే, కర్త
చెప్పఁబడలేదు. తృతీయ వచ్చినది. అందుచే నిది కర్తృకార
కము. క్రియచేఁ గర్మ చెప్పఁబడినది, ప్రథమ వచ్చినది. అందుచే
నిది కర్మార్థకప్రయోగ మనియుఁ బిలువఁబడును.

సూ—క్రియచేఁ జెప్పఁబడని కర్తృకరణములకు తృతీయ వచ్చును. ౨౮

ఉదా—రామునిచేత బాణముచేత వాలి కూల్చఁబడెను.

కార్యసిద్ధికి మిక్కిలి యుపయోగించునది కరణము-కర్త్రర్థకప్ర
యోగమందును, కరణమునకుఁ దృతీయ వచ్చును.

ఉదా—రాముఁడు బాణముచేత వాలిని గూల్చెను. బాణముతోఁడ వాలినిఁగూల్చెను. కుమ్మరి మట్టితోఁ గుండచేసెను. 'చేత తోఁడ లు యథావ్యవహారముగా నగును. ఇదియే కరణకారక మగున

సూ—హేతువునకును, కొనుట-వినుట-ఎఱుఁగుట-మొదలగు నర్థముల యందును చేతన్ ప్రత్యయము బహుళముగ నగును. ౨౯

ఒక ఫలము సాధించుటకుఁ దగినపదార్థము హేతువు.

ఉదా—ధనముచేత సౌఖ్యము గలుగును. బహుళ మనుటచే 'వలనన్ కూడ హేత్వర్థమున రావచ్చును. ధనమువలన సౌఖ్యము గలుగున ట్లు, రాజు ప్రజలచేఁ బన్ను గైకొనియె. ప్రజలవలనఁ గైకొనియె. మొద—

సూ—సహార్థమునందును తుల్యార్థకపదములు పర మగునపుడును 'తోఁడన్' బహుళముగా నగును ౩౦

ఉదా—తల్లి పిల్లలతో వచ్చినది. భోజరాజు కర్ణునితో సమానుఁడు. మొద—బహుళ మనుటచే తుల్యార్థకపదములు పర మగుచో షష్ఠియు వచ్చును.

ఉదా—అతని కతండె సాటి. రామునకుఁ దుల్యుఁ డయిన వీరుఁ డేఁడి? మొ—

సూ—'అనుట యర్థము గలక్రియలు ప్రయోగించునపుడు అప్రధాన కర్మకు 'తోఁడన్' బహుళముగా నగును. ౩౧

ఉదా—నేను వానితోఁడ నిట్లంటిని ఇందు 'ఇట్లు' కర్మ. 'వాఁడు' అప్రధానకర్మ. బహుళ మనుటచే షష్ఠియు రావచ్చును. నేను వాని కిట్లంటిని. అను - పలుకు-చెప్పు - విన్నవించు - మొద. వీఁడు వానితోఁ మాట్లాడఁడు. నీవేల నాతోఁబలుకవు. ఇత్యాదులందు ఉద్దేశించి యనునర్థమున 'తోన్' వచ్చినది.

సూ—జడవాచకముల ద్వితీయాదిరూపములమీఁద 'చేతన్ విభక్తి' యర్థమున 'చేసి' వచ్చుటయుఁ గలదు. 32

ఉదా—విప్రసంబోధనఁజేసి-గద్గదభాషితములఁజేసి-భక్తింజేసి, "ఇదుమ గుఱువ వలసెధర్మజేనూభవువలనఁజేసి"— ఒక్కట్రేటునంజేసి, మొన. భార—

సూ—అమహత్తులైన అది-ఇది-శబ్దముల కాదేశములగు దాని-దీని-యనువానిమీది 'చేతను' విభక్తికి 'అను' వర్ణకాదేశమును దానిమీఁద 'చేసి' యును ఒకాలుళముగా నగును. 33

ఉదా—దాని + అను=దానను. (ఇకారసంధి నిత్యము) దానన్-దాని చేతన్. దీనను-దీనన్-దీనిచేతన్. దానంజేసి-దీనంజేసి.

సూ—జడవాచకములమీఁది తోడన్ విభక్తికి బదులుగా మైన్-మె యిన్-అనునవి చేరుటయుఁ గలదు. 34

ఉదా—నేర్పుమైన్- నేర్పుతోన్, భక్తిమెయిన్- భక్తితోన్- మొ— తోడన్ అనుటకుఁ దఱుచుగా 'తోన్" వాడఁబడును.

పూర్వకావ్యములందు 'తోడుతన్' కనవచ్చును.

ఓర్చి యణఁకువతోడుత నునికి యరిది-భార, ప్రాణముతోడుతే నున్నవాఁడవే—భాగ 'తోడన్' అనుదానిని వేఱుపఱిచి ప్రయోగించు టయుఁ గనవచ్చును.

ఆపగాతనూజుఁ డఖిలబాంధవులయు బ్రాహ్మణులయుఁ దోడ భానవిభుఁడు. ధర్మజునలువురు తమ్ములు తమవస్త్రములయుఁ దమశ స్త్రవరూథమ్ములతోడ-భార, పై వాక్యములలో బాంధవులతోడ-బ్రాహ్మణుతోడ, తమవస్త్రములతోడ, అని యన్వయము.

సూ—నియమపూర్వక విద్యాభ్యాసము తోఁచునపుడు గురువాచక పదమునకుఁ బంచమ్యర్థమున 'తోడన్' వచ్చును. 35

ఉదా—'ఆ స్త్రీకుఁడు ప్రమతితోఁ జదివె సకలవేదవేదాంగములు" 'రామకృష్ణులు సాందీపనితోడ వేదంబులం జదివిరి" ఇట్టి ప్రయోగము లిపుడు వినరావు.

చతుర్థీ విభక్తి.

సూ—దానాదిక్రియలకు ఉద్దేశ్యమగుదానికిఁ జతుర్థివచ్చును. ఇదియే సంప్రదానకారక మనఁబడును. ౩౬

ఉదా—జనకుఁడు రామునికొఱకు సీత నిచ్చెను. బుద్ధుఁడు నిర్వాణముకొఱకు యత్నించెను. సన్యాసి భిక్షకై వెడలెను. మొద—ఇపు డిట్టిస్థలముల షష్ఠియే వాడఁబడుచున్నది.

ఉదా—వానికిఁ బిల్ల నిచ్చెను. పురుషార్థమునకు యత్నించెను.

సూ—నిమిత్తార్థమునందు చతుర్థ్యర్థమున- కోసము- కోసరము- పొంటెన్ -అనునవి వచ్చును. ౩౭

ఉదా—నీకోసము - దానికోసరము - లోకహితముపొంటెన్.

ప్ర-సూ ౧౯

సూ—కర్మపదముతో సంబంధ మున్నపుడు నిమిత్తార్థమందు చతుర్థిగాని షష్ఠిగాని వచ్చును. ౩౮

ఉదా—బొగ్గులకొఱకుఁ జెట్టు నఱికెను. బొగ్గులకుఁ జెట్టు నఱికె.

పంచమీ విభక్తి

సూ—ఎడఁబాటు-భయము-మొదలగువాని కేది యవధి యగునో దానికి 'వలనన్ వచ్చును. ఇదియే అపాదానకారకము. ౩౯

ఉదా—రాజ్యమువలన భ్రష్టుఁడయ్యె- దొంగవలన భయపడె- చదువువలన శ్రమపడె-ధర్మమువలనఁ బరాకుపడెను-ప్రజలవలనఁ బన్నుగైకొనియె-సూర్యునివలనఁ గుంతికిఁ గర్ణుఁడు పుట్టె-కృష్ణుడు తల్లివలన దాఁగె-రాజు శత్రువువలనఁ గాచె- నీవలన వింటిని.

రాముఁడు కౌశికునివలన విలువిద్య నేర్చె- మొద-ఇట్టియెడఁ గొన్నిటికి షష్ఠియు వచ్చును.

ఉదా—దశరథునకు రాముఁడు పుట్టె - చోరులకు జడిసెను మొద- వలనరూపాంతరము. వల్ల దీని కనేకపూర్వప్రయోగములు కలవు. ప్ర-సూ-౧౯

సూ—జడవాచకముల సప్తమీరూపముపై పంచమ్యర్థమున ఉండి ఉంచి-ఒహాళముగా నగును. ౪౦

ఉదా—వృక్షమునుండి-ఆకాశమునుండి - నీరిలోననుండి-మొదలయి నవి భారతాదులఁ గలవు ఒహాళ మనుట యాధునికులు ద్వితీయారూపముపై ఉండి ప్రయోగించుట సాధు వనుటకు—

ఉదా—ఇంటినుండి- ఊరినుండి - మొక—నానుండి - నీనుండి-యనియుఁ గొందఱు ప్రయోగించుచున్నారు. కాని యది శ్రావ్యము కాదు. 'ఉంచి' ప్రయోగ మసాధు వని కొంద అందురుకాని పూర్వలాక్షిణికులు దీనిని సమ్మతించిరి. కవులు దీనిని బ్రయో గించిరి. శాసనములలో నిది యున్నది.

'వలన వల్ల యనఁగా" ద్వి. కో - 'ఉంచి కుండా వల్ల వలన వంక యుం డీతి పంచమీ" అథర్వణవ్యా—ఉంచి కన్న పట్టి కంటె వల్ల వలన వం కోండ్యో జనిసః' ఆం-కా-"కాంచియమ్మంత్రి యచ్చోటనుంచి వచ్చె కృష్ణరా. న న్నుం చే యింతలు పుట్టె నంచు దయఁ దద్యోగంబునం గన్గొనం జంచద్దర్పక" ఇట్లు రంగారాయచరిత్ర-ఉత్తర రామాయణము మున్నగువానిలో 'ఉంచి' కనవచ్చును

అథర్వణుఁ డిచ్చిన 'కుండా' గుండా యైనది. (దానిగుండా) వలనన్ మీఁదనే ఉండి చేరుటయుఁ గలదు. ఉదా—హిమగిరివలననుండి

గంగ వాడమొ- మొద-కొన్ని యెడలఁ బంచమ్యర్థమునఁ దృతీయయు వచ్చును. ఉదా-కొడుకు తండ్రితో వేఱుపడెను. మొ-క్త్వార్థకము లైన-ఉండి-ఉంచి-నిపాతములై పంచమ్యర్థమున విభక్తిప్రతిరూపకావ్య యములైనవి.

సూ—అన్యపూర్వాదిశబ్దముల సంబంధమునందు 'కంటెన్'' బహుళముగా నగును. ౪౧

ఉదా—రామునికంటె నన్యుఁడు శూరుఁడు లేఁడు. వాఁడు వీనికంటె బూర్వుఁడు-లేమికంటె లాఁతి లేదు పీడ- మొ-

ఆదిశబ్దముచే ఇతరము- పెఱ- వేఱు-దక్షిణము- ఉత్తరము-ౘడమర-పరము-దవ్వు-దూరము-సమీపము- మొద- (ప్రాచీనలిఖితపుస్తకములందు 'పడుమటి' రూపము కనఁబడును.

సూ—నిర్ధారణార్థమందు కంటెన్ వచ్చును. ౪౨

ఉదా—మానహానికంటె మరణము మేలు. లేనిదాతకంటె నున్నలోభి మేలు. మొద-రెండువస్తువులను బోల్చి యిది యిట్టిదని నిశ్చయించుట యిక్కడ నిర్ధారణమున కర్థము. "ఎల్లధర్మంబులకంటెఁ గులంబు నిలుపుట మిక్కిలి ధర్మంబు'' భార-

సూ—కొన్ని విభక్తులపై పట్టి బహుళము. ౪౩

ఉదా—పెద్దకాలమునంబట్టి-చిరకాలమున-బట్టి-దానఁబట్టి-ఇత్యాదులు పూర్వకావ్యముల నున్నవి. జ్ఞానముంబట్టి మోక్షము- నీవు వచ్చుటంబట్టి ధన్యుఁడ నైతిని-మొదలయిన వాధునికములు. ఇట్టియెడ 'వలనన్' కూడ రావచ్చును. జ్ఞానమువలన ముక్తి కలుగును. 'పట్టి' కొన్ని యవ్యయములమీఁదను గనవచ్చును. ఇటువట్టి-అటువట్టి. భార-

షష్ఠీ విభక్తి

సూ—సంబంధార్థమున 'యొక్క' వచ్చును. ౪౪

ఇంతదనుకఁ జెప్పినకారకములకంటె వేఱయిన స్వస్వామిభావము జన్యజనకభావము గుణగుణిభావము మొదలయినవి సంబంధము లనఁ బడును. దీనిని శేషషష్ఠి యందురు. విగ్రహము చెప్పునపు డిది వాడఁ బడును. దీనికిఁ గారకత్వము లేదు.

ఉదా—రామునియొక్క-దూత-రామునిదూత

సూ—కొన్ని యెడల సంబంధార్థమున-కిన్-కున్-వచ్చును ౪౫

'రామునికిఁ దమ్ముఁడు-రామా. పార్థునకుఁ జెలికాఁడ-నీక నెచ్చెలి-కరుణానిపుణుఁడవై నీమఱఁదికి నపరాధశతంబు సైఁపుమయ్య ముకుందా" భార-

సూ—కిన్-కున్-విభక్తులకుఁ గారకత్వము కనవచ్చును. ౪౬

ఉదా—రామునికి భూమి యున్నది. గోవిందున కిల్లు లేదు. వాని కిమ్ము-నీకుఁ జెప్పుచున్నాను. మొద—

సూ—దిగ్దూరాన్తికాదివాచకములు పరమగునపుడు కిన్ కున్-వచ్చును

ఉదా—మాయి టికిఁ దూర్పుగా- వారి మేడకు దక్షిణమున- అతని తోఁటకు సమీపమున-ఏటికి దూరమందు మొ-

సూ—కొన్ని యెడల, అప్రేరణమునఁ గర్తలగువానికిఁ బ్రేరణమున కిన్-కున్-వచ్చును. ౪౭

ఉదా—రాముఁ డస్త్రరహస్య మెఱిఁగెను- విశ్వామిత్రుఁడు రామున కస్త్రరహస్య మెఱిఁగించెను, పిల్లవాఁ డన్నము తినెను- తల్లి పిల్లవాని కన్నము తినిపించెను. ఇట్టిచోట్ల ద్వితీయ- తృతీయ గూడ రావచ్చును తల్లి పిల్లవాని నన్నము తినిపించెను - పిల్ల వానిచే-మొ—

సూ—క్రియాజన్య విశేషణములకర్తలకుఁ గొన్ని యెడల సమాసమున
షష్ఠి యగును. ౪౯

ఉదా—"నేను రచించిన కావ్యము" అనుటకు నారచించిన కావ్యము-
అనుట ప్రాచీనసంప్రదాయము. ఇట్లే భీమునిచేసిన ప్రతిజ్ఞ.

సూ—నిర్ధారణార్థమున- లోన్-లోపలన్-అందు-వచ్చును. ౫౦

ఉదా—వీరులలో రాముఁడు మహావీరుఁడు- దానములలోపల నన్న
దానముగొప్పది. శిల్పకలలయందు చిత్రలేఖనము శ్రేష్ఠము.

సప్తమీ విభక్తి

సూ—అధికరణవాచకమునకు సప్తమి వచ్చును. ఇదియే అధికరణ
కారకము. ౫౧

అధికరణ మనఁగా ఆధారము ఒకవస్తువునకుఁ గాని కోరిక
మొదలగు గుణములకుఁగాని యాశ్రయమైనది యధికరణము.

ఉదా—సర్వమునం దీశ్వరుఁ డున్నాఁడు ఏటియందు జల మున్నది.
ముక్తియందు వాంఛ కలదు పాలయందు వెన్న కలదు. మొ

సూ—దిగ్దూరాన్తికార్థములకను సప్తమి వచ్చును. ౫౨

ఉదా—ఇంటి కుత్తరమున నుయ్యి-ఊరికిదూరమందే యున్నది ఏటికి
సమీపమందు పూలతోటయున్నది. మొద—

సూ—ఉకారాంతజడవాచకముల మీఁదఁ దృతీయకు బదులుగా 'నన్'
విభక్తియు వచ్చును. ౫౩

ఉదా—సత్యమున సకలార్థములు సిద్ధించును వాఁడు ధనమున మత్తుఁ
డయ్యె మిత్రుఁడు నన్నాదరమునఁ జూచెను మొ—

సూ—కొన్ని యెడల నొకవిభక్తికి మఱియొకవిభక్తియు నగును. ౫౪
మనభాషలో, కారకములకు సంపూర్ణమైనశాసన మింతకు

మున్ను లేదు. ప్రాచీన కారకములు కొన్ని యర్వాచీనకృతులందు మాఱినవి. అవియును మరల మాఱుచున్నవి. కొన్ని వివరించితిని. ఇంక మఱికొన్ని—

ప్రాచీన కారకములు	అర్వాచీన కారకములు
అతండు జేనికనియె	అతండు జేనితో ననియె
వారల నధ్యయనంబు సేయించును	వారిచే నధ్యయనంబు—
విలువిద్య నిన్నుఁగఱపుదును	విలువిద్య నీకుఁ గఱపుదును
అది వానికి వలచినది	అది వానిని వలచినది
వాఁడు నన్నలిగెను	వాఁడు నాపై నలిగెను
సుఖ మున్నారు.	సుఖముతో (గా) నున్నారు
నిన్నుఁ జేయించి.	నీచేతఁ జేయించి
ఇతనికిఁ గూర్తు వేని	ఇతనిని గూర్తువేని
నాకచ్చటికిఁ బోఁగూడదు	నే నచ్చటికిఁ బోఁగూడదు
ఇంట నున్నాఁడు	ఇంటిలో నున్నాఁడు
ఇంటనుండి వెడలెను	ఇంటిలోనుండి-ఇంటినుండి—

"విదితముగ నిన్నుఁ జేయించెదఁ గ్రతువు భార-అర 3. 189
క్రతువు లామోదంబుతో సమ్మహాత్ముని జేయింపరే. శం-1-287
ఇట్లు, ప్రయోగవ్యవహారంబులఁ గారకముల మార్పు తెలియఁగునది.

సూ—నీవు - మీరు - విశేష్యము లగునపుడు విశేషణములకు రెండు వచనములందు క్రమముగా వు-రు, నేను- మేము- విశేష్యము లగునపుడు-ను-ము అనునవి ఒహుళముగా నాగమములగును. అగుచోఁ బూర్వమందున్న ఉకార మకార మగును. 33

ఉదా—నీవు పూజ్యుఁడవు- మీరు పూజ్యులరు.
నేను ధన్యుఁడను- మేము ధన్యులము

సూ—వు-ను-పర మగునపుడు సంబోధనమున, అదిశబ్దమునకు దాన
ఆదేశ మగును. ౫౬

ఉదా—నీవు చిన్నదానవు. నేను చిన్నదానను. ఓచిన్నదాన, మొ—

సూ—ఇకారాంతములమీఁది-ను- వు-వర్ణముల ఉకార మికార మగు.

ఉదా—నీవు నేర్పరివి నేను సుకృతిని. మొ—

౫౫ సూత్రములో బహుళ మనుటచే వు-రు, ను-ము, రాని
ప్రయోగములు కలవని తెలియునది

ఉదా—మీరు పెద్దలు. మీరు మంచివారు. వాడుక. మీరు
పెద్దలరు - మంచివారరు - అనెడి వాడుకయుఁ బ్రయోగములు
గూడ నిపుడు లేవు. మునుపుకూడఁ దక్కువే. ఉదా 'నీవు
విద్యలఁ బ్రౌఢు డగుట-ధర్మజుఁ డైన నిన్ను-శిష్యులైన మిమ్ము
అవతంసం బైతిని-గోవిందుఁ డైతిని" మొద—ప్ర. సూ. ౧౯A

ఈ యాగమములు పద్యరచనయం దవ్యవస్థముగా నున్నను
సంభాషణమందును వచనరచనయందును, తొల్లి కూడ నిట్లుండియుండవు.
ఇప్పుడైనను, 'మీరు ధన్యులు' అన్నట్లు నీవు ధన్యుఁడు' అని యెవ
రును ప్రయోగింపరు. నేను కృతార్థుఁడను. మేము ధన్యులము -
అందురు గాని, నేను కృతార్థుఁడు - మేము ధన్యులు - అని యెవ్వరు
ననరు. ఈవిషయమున పెద్దల వాడుకయే ప్రమాణము.

సూ—విశేష్యమునకట్లు విశేషణమునకును లింగ విభక్తివచనములగు.

ఉదా—సత్యసంధుండు రాముండు శరణు మాకు దివ్యగుణధాము
రాము నుతింతు నెపుడు పుణ్యశీలను సీతను బొగడుచుందు
వరదులకు వారల కొనర్తు వందనములు

సూ—జడవాచకము లైనవిశేషణముల బహువచనమున కేకవచనము బహుళముగా నగును. ౮౯

ఉదా—పావన మైనశిరోజములు-పావనము లైన శిరోజములు, మాటలింపయెఁ-మాట లింపు లయ్యెఁ. మొద—

బహుళ మనుటచే నికార్యము తత్సమములకు వైకల్పికమనియు ఆచ్ఛికముల కరుదుగా నగు ననియు గ్రహించునది.

ప్రాచీనార్వాచీనకావ్యములను బహుకాలము పరిశోధించిన వారికిఁ గాని కారకతత్త్వము విశదముకాదు. వీనికి శిష్టవ్యవహారమే శరణము.

ఇది కారకప్రకరణము.

సమాసప్రకరణము

సూ—సమర్థము లైనపదము లేకపద మగుట సమాసము. ౧

వేఱువేఱర్థములయందు స్థిరపడియున్న రెండుగాని యంతకంటె నెక్కువగాని పదము లొక్కయర్థమును బోధించుచు నొక్కపద మగుట సమాస మగును.

సూ—సాంస్కృతికాది భేదమున సమాసము నాలుగు విధములు. ౨

సాంస్కృతికము-తత్సమము-ఆచ్ఛికము-మిశ్రము-అని.

సూ—కేవలము సంస్కృతశబ్దములసమాసము సాంస్కృతికము. ౩

ఉదా—రాజపుత్రుఁడు-పంకజాక్షుఁడు- సీతారాములు - మొ— రాజ్ఞః పుత్రః రాజపుత్రః అనునది సంస్కృతమందే సమాసమై తెలుఁగునకు రాజపుత్రుఁ డను తత్సమరూపమున వచ్చినది. ఇట్టిది సాంస్కృతికసమాసము ఇదే సిద్ధసమాసము.

సూ—సంస్కృతసమములసమాసము తత్సమము. ౪

ఉదా—పండితులసభ-సరసపువచనము. ఇదే సాధ్యసమాసము.

సూ—తద్భవదేశ్యములసమాస మాచ్ఛికము. ౫

ఉదా—తేనెసూనతి-చెఱువునీరు-నాల్గుదెసలు-మొ—

సూ—తత్సమాచ్ఛికములు కలిసినది మిశ్రమనఁబడును. ౬

ఉదా—తెల్లపద్మము-రాజలచెలిమి-మూఁడులోకములు-మొ—

సూ—ప్రథమావిభక్తి మువర్ణకము తప్పఁ దక్కిన విభక్తులు సమాసమందు లోపించును ౭

కర్మధారయసమాసమందు మువర్ణకము లోపింపదుగాని దానికి పు-ంపు-లాదేశ మగును. ఉదా—కపటపుఁ జెలిమి-విరసంపుమాట. ఈయాదేశ మితరసమాసములలో భారతాదులందును గనవచ్చును.

ఉదా—కయ్యపువెరవు-ఉద్యో. వేదపుగని-ఉ. హా. ధర్మము తెఱంగు- అనియుఁ గలదు. వీటిలోని దాగమ ము వర్ణము.

నాతోడిచెలిమి-నీచేతిపోరు-వానివలని నేరము- మొదలగుచోట్ల విభక్తి లోపింపదు. అందుచేతనే యివి యలుక్సమాసములైనవి 'తోడి'కి బదులుగా 'తోటి' యని యాధునికులు వాడియున్నారు. 'జారవనితోటిసఖ్యంబు మఱిదానిమాట నమ్మి'' శ్రీకృ జ—

సూ—ము-వు-ప్రత్యయాంతములు మీఁదిపదముతో సమసింపవు.

ఉదా—సుందరుఁడు రాముఁడు- మృదువుపలుకు- ఇవి సమాసములు కావు. గురువునానతి మొదలగువానిలోని వువర్ణ మాగమముగాని ప్రత్యయము గాదు.

సూ—ఆగమములైన-ము-వు-వర్ణములు సమాసమున లోపింపవు.

ఉదా—గృహమునొద్ద-ప్రభువుమాట-మొద—

సూ—కపిలకన్నులు మొదలైనవి పూర్వకవిప్రయోగసిద్ధములు ౧౦ ములోపము చెందిన యీక్రిందిమిశ్రసమాసములుభారతాదులగలవు

ఉదా—కపిలకన్ను-కపిలజడలు- జీవకఱ్ఱ- ప్రాణగొడ్డము-దినవెచ్చము- నిత్యపడి-ఉత్తరజందెములు-మొద—ఇట్టి వనింద్యగ్రామ్యము లనఁబడుచున్నవి. ఎల్లవిధముల వీనిని బోలి శిష్టవ్యవహారమున నాటుకొనియున్న శుద్ధతప్పు- అల్పసిరి- శుష్కదండుగ- అనేకసార్లు-అనేకమంది-ఇత్యాదులు గ్రామ్యము లగును.

సూ—శుద్ధ శుక్ల బహుళ శబ్దములకు పాడ్యమి మొదలగునవి పరమగునపుడు ములోపము సుప్రసిద్ధము. ౧౧

ఉదా—శుద్ధపాడ్యమి-శుద్ధతదియ - శుద్ధచవుతి-శుక్లపాడ్యమి- బహుళపాడ్యమి-మొద—

సూ—అపదూఱు మొదలయిన మిశ్రసమాసములు. ఇవి యాధునిక

కృతులం దెల్లెడఁ గనవచ్చు. ౧౩

ఉదా—అపదూఱు-అపపాడి- అపసిరి- అపకెపము- అపరాతిరి- అపస

మ్మికి-పంచవన్నెలు-వీనివలె అపనమ్మకము-దురలవాటు- మొ—

సూ—కేవలసంస్కృతశబ్ద మాచ్ఛికశబ్దముతో సమసింపదు

పూర్వోక్తప్రయోగసిద్ధములు శిష్టవ్యవహారసిద్ధములు తప్ప

దక్కిన సంస్కృతశబ్దము లని యర్థము. అవి యిట్టివి —

ఉదా—రక్తతామర-పదతమ్ములు-సువర్ణనగ- దుష్టపులి- స్వల్పడబ్బు

ఇట్టి వప్రయోజ్యములు.

సూ—తత్పురుషము బహువ్రీహి ద్వంద్వము అని సమాసములు

మూఁడు విధములు ౧౬

వీనిలోని యవాంతరభేదములు ముందు ముందు తెలియును

సూ—ఉత్తర ప్రదార్థప్రధానము తత్పురుషము. ౧౭

సమాసమందు రెండవపదమునర్థము ప్రధానమగుచో, అది

తత్పురుషము.

ఉదా—ఆవుపాలు పుష్టి గలిగించును. పుష్టిని జేయునవి పాలు గావున

అది యిందు ముఖ్యమైనది.

సూ—అన్యపదార్థప్రధానము బహువ్రీహి. ౧౮

ఉదా—ముక్కంటికి మ్రొక్కెను. మూఁడుకన్నులు గలవాఁడు శివుఁడు

అతనికి మ్రొక్కెను. ఇందు, మూఁడు-కన్ను-శబ్దములు ప్రధా

నములుగావు. వానికలయికచేఁ జెప్పఁబడిన వేఱొకశబ్దార్థమిందు

ప్రధానము. కావున 'ముక్కంటి' బహువ్రీహి.

సూ—ఉభయపదార్థప్రధానము ద్వంద్వము.

ఏసమాసమం దున్న రెండుపదములయర్థము ప్రధాన మగునో అది ద్వంద్వ మనఁబడును.

ఉదా—సీతారాములు వచ్చిరి. పెక్కుపదము లున్నది బహుపద ద్వంద్వ మనఁబడును. హనుమత్సీతారామలక్ష్మణులు.

కర్మధారయము — దానిభేదములు.

సూ—సమానాధికరణము వ్యధికరణము నని తత్పురుష సమాసము రెండువిధములు. ౧౭

సూ—విశేషణవిశేష్యముల కలయిక సమానాధికరణము, ఇదియే కర్మ ధారయ మనఁబడును. ౧౮

విశేషణవిశేష్యముల ధర్మము లొక్కవస్తు వాధారముగాఁ గలిగియుండుట సమానాధికరణ మని పాణినిమతము. ఇందు విశేషణ విశేష్యములు రెండు నొక్కవిభక్తియందే యుండును. ఇది విశేషణ పూర్వపదము ఉపమానోత్తరపదము ద్విగువు మొదలుగా ననేకభేద ముల విలసిల్లును. క్రమముగా నుదాహరణము.

ఉదా—సరసవచనము-సరసపువచనము-చక్కనిపలుకు-సరసపుఁబలుకు సాంస్కృతికతత్సమాచ్ఛికమిశ్రముల కుదాహరణములైన పై నాల్గుసమాసములందును మొదటిపదములు విశేషణములు, రెండవపదములు విశేష్యములు, సరసమైనవచనము-అనెడి విగ్ర హమున రెండు నొకవిభక్తియందే యుండును. అదియునుగాక, సరసత్వము వచనత్వము అనెడి రెండుధర్మములు [illegible] వచ నమునె యాశ్రయించి యున్నవి. అందువలన [illegible] యుదాహరణ ములందు సామానాధికరణ్యము సిద్ధమయ్యెను. ఇట్లు, మంచి రాజు-తెల్లగుఱ్ఱము-మొ—

కెంపువంటిమోవి=కెమ్మోవి జున్నువంటిమోవి=జుంటిమోవి, చిగురుఁగేలు- తేనెమాటలు, ఇట్టి యుపమానపూర్వపద కర్మధారయ ములు గొన్ని మాత్రమే కలవు.

సూ—ఉపమానవాచకపదము కడపట నున్న దుపమానోత్తరపదకర్మ ధారయ మగును. ఇదియే, ఉపమితసమాసము. ౨౦

ఉదా—ముఖపద్మము (పద్మమువంటి ముఖము) చరణకమలములు- పురుషవ్యాఘ్రము- మొద—మోముఁదామర-కౌఁదీఁగ-మైదీఁగ- చెక్కుటద్దము-మున్నగు కొన్ని యాచ్ఛికములు గూడఁగలవు. కాని, ముఖంపుఁబద్మ మనితత్సమసమాసమును నోముఁదా మరస మని మిశ్రసమాసమును చేయరాదు.

సూ—ఉపమానపదము సాధారణధర్మవాచకపదములతో సమసించిన నుపమానపూర్వపదకర్మధారయ మగును. ౨౧

శౌర్యము- సౌందర్యము- నైల్యము- మొదలయినవి సాధారణ ధర్మములు. వానిని జెప్పునట్టి-శూర-సుందర-నీల-మొద లగుపదము లను సమాసములోఁ గూర్చిన యెడల నుపమానవాచకము పూర్వ పద మగును. అది ఉపమాపపూర్వపదకర్మధారయ మగును.

ఉదా—వ్యాఘ్రమువలె శూరుఁడు=వ్యాఘ్రశూరుఁడు. ఇట్లు, చంద్ర సుందరము-ఇందీవరదళశ్యాముఁడు-మొద—

ఉపమేయవాచకమును బ్రయోగించిన యెడల నది యుపమా నోత్తరపదమే యగును. ఉదా—ముఖపద్మము. కాని, పద్మమువంటి ముఖము-పద్మముఖ మనెడి యుపమానపూర్వపదము మాత్రముకాదు. అనఁగా, ఉపమానవాచకమునకును ఉపమేయవాచకమునకును సమాస ముచేసిన యెడల ఉపమానవాచకము రెండవపద మగును. ఉపమానవా

చకముసకు సాధారణ ధర్మవాచకమునకు సమాసము చేసిన యెడల ఉపమానవాచకము మొదటి పద మగును.

సూ—సమాసములోని రెండుపదములు విశేషణము లయినయెడల నది విశేషణోభయపదకర్మధారయ మనఁబడును. ౨౨

ఉదా—పండితుఁడును కవియు నైనవాఁడు=పండితకవి, ఎత్తును పల్లము నైనది=ఎత్తుపల్లము-మొద—

సూ—జాతిసంజ్ఞావాచకము మొదటిపదముగాను సామాన్యనామవాచకము రెండవపదముగాను ఉన్నసమాసము సంభావనాపూర్వపదకర్మధారయ మనఁబడును. ౨౩

ఈసమాసము చేయునప్పుడు సంస్కృతమందు మొదటిపదమునకు 'ఇతి' చేరును. తెలుఁగులో 'అను' చేరును.

ఉదా—(వింధ్యఇతిపర్వతః) వింధ్యమనుపర్వతము = వింధ్యపర్వతము- ఇట్లే నన్నయమహాకవి- మామిడిచెట్టు- సర్పభ్రాంతి-మొ—

సూ—పూర్వపదమునర్థమందు ఉత్తరపదార్థధర్మ మారోపించినచో రూపకసమాస మగును. ౨౪

ఉదా—సంసార మనెడిసాగరము=సంసారసాగరము. ఇట్లు, అర్జునద్వీపము, కౌనుమిన్ను-మోముచందురుఁడు-మొ—

ఇంకను కొన్ని యర్థసందర్భమును బట్టి యుపమితములు కావచ్చును. తపస్సే ధనము=తపోధనము-అనునట్లు సమాసము చేసి యిది అవధారణపూర్వపదకర్మధారయ మందురు.

సూ—ఆ-ఈ-ఏ-లకు త్రిక మని పేరు. ౨౫

సూ—కర్మధారయమందు, త్రికము- స్త్రీసమములు- మువర్ణకాంతములు-క్రియాజన్య విశేషణములు-పూర్వపదము లగును. ౨౬

ఉదా—ఆయిల్లు-ఈమాట-ఏబాలుఁడు, వాఁడికత్తి-పెద్దచెఱువు, కష్ట పుఁబని - పల్లపునేల, చెప్పినమాట - వచ్చుచున్న బాలుఁడు మొద—ఇట్లు, 'ఏసి' తుదఁగల విశేషణములును పూర్వపదము లగును. ఉదా—రెండేసిచీరలు- గంపెఁడేసి పండ్లు- మొద—

అవ్యయములు గూడఁ బూర్వపదము లగు నని మున్నే చెప్పఁ

బడినది-కట్టెదురు-మిక్కిలికన్నులు-ఎల్లలోకములు-మొద—

రెండేసిక్రియాజన్యవిశేషణములు పూర్వము లగుటయు, క్త్వార్థ కము వానివెనుకఁ జేరుటయుఁ గలదు.

ఉదా—వినవికననిమహిమ-నావినినకనినయద్భుతంబు- లేనిపోనిమాట, కనిపెంచిన తల్లిదండ్రులు-ఇచ్చిపుచ్చుకోని వ్యాపారము-మొద— ఇట్టి వాభాసకర్మధారయము లనఁబడును.

సూ—సమాసాంతమందలిపదము ఉత్తరపదమునకువలెనే పూర్వపద మునకును సంబంధించును. ౨౭

ఉదా—కన్నపెంచినవారు (కన్నవారు పెంచినవారు) ఇట్లే, అయి దాఱుమాట్లు - ఏడెనిమిది దినములు - మొద— ఈసూత్రము తఱుచుగా ద్వంద్వసమాసములకు వర్తించును.

సూ—అసంయుక్తములైన కొన్ని హల్లులు పర మగునపుడు, అ-ఈ ఏ-లకు హ్రస్వమును, పర మయినహల్లులకు ద్విత్వమును బహు ళముగా నగును ౨౮

ఉదా—అక్కన్య-ఆకన్య ఇవ్వనము-ఈవనము, ఎయ్యెడల-ఏయెడల.

అసంయుక్తము లనుటచే అ+ద్వారము అద్ద్వారము - కాదు. కొన్ని హల్లు లనుటచే శ-ష-స-హ-ర-ఱ, కొన్ని యొత్తక్షరములు పర మగునపు డీకార్యము రాదు. బహుళమనుటచేఁ నాఁడు-నీరు - మొద లగునవి పరమగునపుడు-అన్నాడు-ఎన్నీరు-వంటి రూపములును కావు.

కాని ఇద్ధాత్రీపతి - ఎబ్బంగిన్ - మొదలగు కొన్ని ప్రయోగములు మాత్రము కనవచ్చును.

సూ—హ్రస్వ మైన త్రికముమీఁది చోటు శబ్దముయొక్క ఓకారము నకు హ్రస్వముగాని అకారముగాని విభాష నగును. ౨౯

ఉదా—అచ్చొటు-అచ్చటు అచ్చోటు-శ-ప్ర ౭౧ సూత్రముచే ద్విత్వ లోపము-అచటు.

సూ—సమాసగత మయిన 'చోటన్' లోని టవర్ణము వైకల్పికముగా లోపించును. 30

ఉదా—అచ్చోన్-అచ్చోటన్, ఇట్లే ఇచ్చోన్-ఎచ్చోన్-ఒకచోన్. అయినచోన్-రానిచోన్-ఇత్యాదులందు చోటుశబ్దము నర్థము పోయి, అయినపక్షమున-రానిపక్షమున- అనునర్థము వచ్చినది.

సూ—కర్మకరణాదులకుఁ బ్రాధాన్యము వివక్షించునపుడు క్రియాజన్య శేషణములు కర్తతో సమసించునట్లే దానితోడను సమసించును.

కర్మ కరణ సంప్రదానాది ప్రాధాన్యమునకుఁ గ్రమముగా నుదాహరణములు. నన్నయ్యభట్టు రచియించినభారతము - రాముఁడు వాలిని గూల్చినశరము-జనకుఁడు సీత నిచ్చినమహావీరుఁడు - గంగానది పుట్టినపర్వతము-బలిచక్రవర్తి యజ్ఞముచేసిన స్థలము- మొద—

సూ—సమాసమందు 'ఆ' యనుదాని యామ్రేడితమునకు అయి- ఆయి-వైకల్పికముగా నాదేశము లగును. 3౧

యకారాగమము, అయికి ఐకారము, యకారమునకు ద్విత్వము మొదలయిన కార్యము లాయాసూత్రముల వలన గ్రహించునది. ఆయాకాలము- అయ్యాకాలము- ఆయయికాలము- అయ్యయికాలము- ఆయాయికాలము- అయ్యాయికాలము-ఆయైకాలము-అయ్యైకాలము- ఆయక్కాలము-అయ్యక్కాలము.

సూ—అకారాంతము లైన గుణవాచకములకుఁ గర్మధారయమున నివర్ణము ఒవాళమ్ముగా నాగమ మగును. ౩౫

ఉదా—తెల్లనిగుఱ్ఱము- తెల్లగుఱ్ఱము- ఇట్లు, నల్ల-ఎఱ్ఱ-పచ్చ-తియ్య-కమ్మ-పుల్ల- తిన్న- మొద—బవాళ మనుటచే చక్క శబ్దమునకు నిత్యము-చక్కనిమాట -చక్కని మొగము-మొ—

సూ—గుణవాచక మైన కమ్మశబ్దమునకుఁ గొన్ని పరుషాదిశబ్దములు పరమగునపుడు నకార మాగమ మగును. ౩౬

ఉదా—కమ్మ దేనె-కమ్మఁదావి-కమ్మఁగస్తురి-మొద—మరువాలారుశరమ్ములం దొరఁగుకమ్మందేనె-నైష.

సూ—సంఖ్యావాచకశబ్దము పూర్వమం దున్న కర్మధారయము ద్విగు వనఁబడును. ౩౭

ఉదా—సప్తసముద్రములు-ఏడులోకములు-నాలుగుదెసలు-మొ—

సూ—అకారాంతము లైన కొన్ని సాంస్కృతికసమాహార ద్విగువుల తుదియచ్చునకు ఈకారము వచ్చును. అది తెలుఁగున హ్రస్వ మగును. ౩౮

ఉదా—(త్రిలోకీ) త్రిలోకి-ఇట్లు శతాబ్ది-పంచవటి-మొ—

కొన్ని యనుటచే త్రిభువనము- పంచపాత్రము- త్రిపురుషులు-మున్నగు ప్రయోగములు సాధితములు.

సూ—పంచ-సప్త-శబ్దముల మీఁది నదీగోదావరీ శబ్దముల ఈకార మకార మగును. సప్తపదము నపుంసక మగును. ౩౯

ఉదా—పంచనదము-సమస్తగోదావరము.

సూ—సాంస్కృతికమైన సమాహారద్విగుద్వంద్వము లేకవచనములు.

ఉదా—పఞ్చగవము-త్రిభువనము-దంతోష్ఠము- మొ— సమాహారము

కానిచో, చతుర్వేదములు-హస్తపాదములు-రథగజతురగపదా తులు-అని బహువచనము లగును.

సూ—ఆచ్ఛికద్విగువులు బహుళముగా నేకవచనము లగును. ౩౯

ఉదా—ఇరువాఁగు-ఇరువాఁగులు, నలుఁగడ-నలుఁగడలు-మొద-

బహుళ మనుటచే-నలువఱు-పదామడ-ఇన్నూఱు-నన్నూఱు-ఇనుమాఱు-ఇనుమడి-మొదలగు పెక్కుచోట్ల నేకవచనము నిత్యము-పదిసార్లు-రెన్నెల్లు-మూన్నాళ్ళు-మొదలగుచోట్ల సీకార్యము రాదు.

సూ—కర్మధారయమున మూఁడులోని డువర్ణమునకు లోపమును, ఊకారమునకు హ్రస్వమును మీఁదిహల్లునకు ద్విత్వమును బహుళముగా నగును. ౪౦

ఉదా—ముజ్జగములు-మూఁడుజగములు, ముల్లోకములు-మూఁడు లోకములు-మొదలయినవి.

"ముయ్యేడుమాఱుల్ రణప్రీతిన్-భార, ముయ్యాఱుమార్గణ ములు-రామా. బహుళ మనుటచే మూన్నాళ్ళు నాల్నాళ్ళు మొదలగు చోట్ల హ్రస్వము రాదు. "నరవరోత్తమ నేఁడుమూన్నాళ్ళనుండి" మను-

సూ—కొన్ని మిశ్రద్విగువులు బహుళముగా నేకవచనములగును ౪౧

ఉదా—ముక్కోటి-ముజ్జగము-ముజ్జగములు-మొ—

"ఎల్దిక్కు-తిరిగి నిలిచి యావులించుచునుండెన్-హరి, ముల్లోకము దాన వేలుగతి లోలవిలోచన యేమి చెప్పుదున్-పారి, ముమ్మూహూర్తమునకు-జైమి-బహుళ మనుటచే, ముక్కోటి యిత్యాదులందు నిత్యము. కాని మిశ్రద్విగువుల కేకవచనము విరళము.

సూ—'మూఁడు' 'డు' లోప హ్రస్వాదులు వచ్చిన సమాసము తఱుచుగా నేకవచన మగును. ౪౨

ఉదా—మువ్వన్నె-ముమ్మాఱు-ముప్వీసము-ముప్పాతిక-మున్నూఱు-ముమ్మాటు-ముప్రొద్దు-మొ-ముత్తెఱంగు లని కొందఱు వాడిరి.

మధ్యమపదలోపి సమాసాదులు.

సూ—సమాసమందు పూర్వోత్తరపదముల కర్థసందర్భము కలుపు నట్టి నడిమిపదము లోపించునది మధ్యమపదలోపి. ౪౩

ఉదా—గుఱ్ఱపురౌతు (గుఱ్ఱమెక్కు రౌతు) ఇట్లే యర్థము లూహించు నది. వంటలక్క-పాలకుండ-రోవెలఁది-కన్నపుఁగత్తి-సువారపు దొర-మొద-ఇట్టిచోట్ల మొదటిపదము ద్వితీయాంత మగునని యథర్వణుఁడు చెప్పెను గాని ద్వితీయార్థమందు ప్రథమాంత మగు ననుటయే యుచితము.

సూ—సమాసమునఁ బూర్వపదమందలి బహువచన లువర్ణకము యొక్క ఉకారము అకార మగును. ౪౪

ఉదా—గాజులసెట్టి-పాలగొల్ల-నీళ్ళబ్రాహ్మణుఁడు-మొ—

సూ—మతుబర్థకమైన 'కల' లోపించునది. మతుప్సమాసము. ౪౫

ఉదా—మువ్వన్నెమేకము (మూఁడువన్నెలుకలమేకము) ఇట్లు-వెన్నెల రాత్రి-తావిమొగ్గ-పోటుబంటు చార్లపులి- పిల్లలతల్లి- మొ— ఈ రెండుచోట్లఁ బూర్వసూత్రముచే అకారము.

సూ—సాంస్కృతిక కర్మధారయ బహువ్రీహిసమాసములందు మహచ్ఛబ్దముతుదివర్ణమునకు లోపమును, పూర్వస్వరమునకు దీర్ఘము నగును. ౪౬

ఉదా—మహాదేవుఁడు-మహాబలుఁడు-మొ — ఇతర సమాసములందు మహత్సేవ-మహదమహత్తులు-మొ —

సూ—పూర్వపదార్థ ముత్తరపదార్థముయొక్క భాగ మైనయెడల నది యేకదేశిసమాస మనఁబడును. ౪౭

దీనినే ప్రథమాతత్పురుష మని కొందఱందురు ఇది చేయు నపుడు సంస్కృతమున అహన్‌శబ్దమునకు 'అహ్న' ఆదేశ మగును. రాత్రి ఇకార మకార మగును.

ఉదా—కాయముయొక్క పూర్వము=పూర్వకాయము, ఇట్లు ఉత్తర కాయము-అధఃకాయము, పూర్వాహ్ణము, అర్ధరాత్రము- అర్ధ పిప్పలి-ఇపు డర్ధరాత్రివేళ యని కొందఱు వాడుచున్నారు.

సూ—రేఫమీఁద నున్న 'అహ్న' లోని నకారము ణకారమగును, అర్ధశబ్దముమీఁదఁ గాదు. ౭౮

ఉదా—అపరాహ్ణము-ఉత్తరాహ్ణము, అర్ధాహ్నము-మధ్యాహ్నము- సాయాహ్నము-మొ—

సూ—సమాసమందు 'రాత్రి' లోని ఇకార మకారమగు.

ఉదా—అహోరాత్రములు - పుణ్యరాత్రము - నవరాత్రము. అతి రాత్రము మొద— 'ఎడఁబడక యహోరాత్రులు" భార— అర. 3-238-అది నిరంకుశము.

ఆచ్ఛికములు—కంటియొక్క అర=అరగన్ను-ఇట్లు క్రేగన్ను-కడ గన్ను-పెడతల- సామేన-క్రేఁగాలు- నడునెత్తి-నడురేయి-అద్దమ రేయి-మొద—సమాసములలో 'అద్ద' కు మకారము చేరును.

సూ—సమాసమునందు 'నడుము' మువర్ణమునకు లోపమును, పూర్వ మందున్న ఉకారమునకు ఇకారమును బహుళము. ౫౦

ఉదా—నడుము+వ్రేలు=నడివ్రేలు-ఇట్లు నడికట్టు-నడిగట్టు - మొ— బహుళ మనుట ఇకారము రానిప్రయోగములు కల వనుటకు

ఉదా—నడునెత్తి- నడుగుంట- నడువీధి-నట్టిల్లు- మొద—నడిరేయి-నడి నెత్తి-యనియు నిపుడు వాడుక కలదు-నడికిరేయియనుచో 'కి'

వర్ణమాగమము. ఔపవిభక్తికకార్యము వచ్చునపుడు ములో పము రాదు. నడిమికి నడిమివాఁడు. నడుము+అంతరము= నడుమంతరము-మిశ్రసమాసము

నడుమంత్రపుబల్మి తెచ్చుకొని-ఉ-రా, క్షితి నిటు గాదె యొక్కొకనికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్—విజయ—

తత్పురుషసమాసములు.

సూ—ద్వితీయాది విభక్త్యంతములకు మీఁది పదములతోడి సమాసము తత్పురుష మనఁబడును. ౫౧

ఇదియే వ్యధికరణతత్పురుషసమాసము. ఇందు పూర్వపదము విశేషణము కాదు. ద్వితీయాతత్పురుషాదుల కుదాహరణములు

ద్వి. రాజాశ్రితుఁడు-లోకాతీతుఁడు, నెలతాల్పు-పోరుదిండి-మొ—

తృ. వాక్కలహము-గురుతుల్యుఁడు-నెలతక్కువవాఁడు-మొ—

చ. భూతబలి-లోకహితము-దేవరమేలు-దూడగడ్డి-మొ—

పం. పాపభీతి-దొంగభయము-కలిమిగర్వము-పాడివెఱపు-మొ—

ష. రాజపుత్రుఁడు-జనకునాజ్ఞ-తల్లియాదరము-చెట్టునీడ-మొ—

స. దానకర్ణుఁడు-వేల్పుపెద్ద-యుద్ధధీరుఁడు-పనినేర్పు-మొ—

సూ—షష్ఠీసమాసమందు సఖశబ్దముతుదియచ్చునకు అకారమగును ౫౨

ఉదా—గోవిందసఖుఁడు వ్యస్తముగాను ప్రయోగములు కలవు.

"ఓసఖా-సమీరణుఁ డస్సఖుఁడు-నీసఖుం డీతఁడు" దీనిని పులింగముగా, ఇకారాంతముగా నన్నయార్యుఁడు ప్రయోగించెను—"పలుచఁ

గాడియె నీసఖ నంచు—'' ఆది-5-203* స్త్రీవాచక సఖీశబ్దము తెలుఁగున-
సఖి-ప్రాణసఖి

సూ—సమాసమందు మువర్ణాంతము లకు 'న' వర్ణమాగమ మగు ౫౩

'అధమలోకమున తెరువు- యోగక్షేమంబున తెఱఁగు— సభాపర్వంబునకథ-జూదమున యప్పుడు-రాచధర్మంబునకీడు-వారణావతమున కడు-ఉపాఖ్యానంబున యర్థంబు-చిత్తమునదుఃఖంబుల్—భార—

సూ—సంస్కృతమందు నవర్ణము తోడిసమాసము నఞ్ సమాస మనఁబడును. అది తత్సమమై యిందు చేరును ౫౪

ఉదా—(న+బ్రాహ్మణః) అబ్రాహ్మణుఁడు-ఇట్లు అవిద్య-అభేదము-ఇట్టిచోట హల్లు పరమగుటచే, నకారము లోపించినది. అచ్చు పరమగునప్పుడు లేఁఉచుగా నవర్ణమునకు 'అన్' ఆదేశ మగును.

ఉదా—(న+అశ్వ) అనశ్వము- ఇట్లు- అనాదరము- అనంతములనేకము-మొ— లేఁఉచుగ ననుటచే నైకము-నైకాంతము-మొదలగుచోట్ల 'అన్' రాదు ఇచ్చటి నవర్ణము సఖార్థకమైన మఱియొక యవ్యయము

సూ—నీ-మీ-నా-మా-తన-తమ - శబ్దములకు సంబంధార్థమున దువర్ణము బహుళముగా నాగమ మగును. ౫౫

ఉదా—నీదుకరుణ- మీదుచెలిమి- నాదునేర్పు-మాదుకులము-తనదుబలిమి-తమదుభాగ్యము- మొద—

'మీరీమొక లెఱుఁగ రిదియెమీదువిమర్శల్, భోజ— తమదు

---

* ఇది నిరంకుశము లేక ఆర్షము ఇతర కవులెవరు నిట్లు వాడలేదు కాని కృష్ణస్య సఖిరర్జునః' అని భాగతమునందును సఖానావానరేన్ద్రేణ'' అని రామాయణమందును ఇకారాంతపుంలింగసఖిశబ్దముండుట చూచి ఇది యార్షమన్నారు మనోరమాకారాదులు

రాచటికంబుల్, హరి. వూ— తమదుపంచమములు తృతీయములు నగుచు, అప్పక— మొద—

సూ—సంస్కృతసమాసము సంజ్ఞావాచక మయినయెడల పూర్వ పదము తుదిదీర్ఘము బహుళముగా హ్రస్వ మగును. ౫౬

ఉదా—కాళిదాసు-రేవతిపుత్రుఁడు-అజక్షీరము-'కాశికురుక్షేత్రగయా ప్రయోగముల" మను- ఇట్టివే నదిసుతుఁడు మొద— బహుళ మనుటచే, కాశీయాత్ర-నదీసుతుఁడు- అనియు నగును

సూ—సమాసమందు 'నాము మొదలగు కొన్నిటి మువర్ణమునకు బిందుపూర్వకపవర్ణము యథాప్రయోగముగా నగును. ౫౭

ఉదా—నాము- నాఁపచేను. వేము- వేఁపచెట్టు. అమ్ము- అంపవాన. దమ్ము-దంపనేల ఇట్లు, పాఁపతేఁడు-ఎంపగమి-మొద. పాము శబ్దమున కీకార్యము తఱుచుగాఁ గనరాదు. ఉదా—పాము కాటు-పాముచెవులు-పాముకుబుసము- మొ-

సూ—సమాసమందు మినుము మొదలగువాని మువర్ణమునకు పవర్ణ మగును అగుచో, బూర్వమం దున్న యచ్చునకు అకారము బహుళముగా నగును. ౫౮

ఉదా—మినుము+చేను=మినపచేను-మినుపచేను, మిరెము+కాయ= మిరపకాయ-మిరెపకాయ-ఇట్లు-అనుము-జనుము- కనుము-ఇను ము-మొద- ఉనుపకుక్క-ఎనుపతేలు- అనుచోట్ల, అకారము రాదు. వృత్తియందు 'ఎనుము" తుదివర్ణము తఱుచుగా లోపిం చును. ఎనుపోతు-మొద—

సూ—వేనవేలు-నడగొండ-మొదలైనవి యథాప్రయోగములు. ౫౯

ఆగమాదేశలోపద్విత్వాదులను జెంది కవిశిష్టవ్యవహారసిద్ధము లైన యీక్రింది సమాసముల నిట్లే గ్రహించునది. (వేలకువేలు) వేన

వేలు-(నడుమనట్టిగొండ) నడగొండ-ఇట్లే యర్థ మూహించునది. కోటా నకోట్లు-కోటానఁగోట్లు- ఇలువరుస-తలఁబ్రాలు- సనుఁబ్రాలు- చను బాలు-నడబావి- దేశద్రిమ్మరి-ఏఁడాది - పంచాది-పంచపాళీ- మఱుసటి నాఁడు-మఱుసనాఁడు-మాఱునాఁడు-మర్నాడు-పఱిగడుపు- మొద-

బహుబ్రీహిసమాసము.

ఈసమాసము మఱియొకపదమునకు విశేషణ మగును. ఇందు రెండుగాని యంతకంటె నెక్కువగాని పదము లుండవచ్చును గాని మొదటిపదములు విశేషణములే యగును. ఈసమాసమున కర్థము చెప్పునప్పుడు సాధారణముగా 'కలవాడు లేక కలది" యనుమాటలు కడపటఁ జేరుచుండును. ఈబహుబ్రీహియు బహువిధములుగా నున్నది. కొన్ని సాంస్కృతి కాచ్ఛికాదులు.

శీతకిరణుఁడు=చల్లని కిరణములు కలవాఁడు=చంద్రుఁడు. ఇట్లే యర్థము లూహించునది పీతాంబరుఁడు-నీలదేహుఁడు, చలివెలుఁగు ముక్కంటి-అలరువిల్తుఁడు-మొద — ద్విపదములు. దివ్యసుందర విగ్ర హుఁడు-పీనశాలవక్షుఁడు- మొద — బహుపదములు.

వేఁడివెలుఁగులవేల్పు- పట్టుపుట్టముదొర- నీలంపుముంగర నీల వేణి-వంటివి ఆభాసబహుబ్రీహు లని యథర్వణమతము.

సూ—ఉపమానముతోఁ గూడినది ఉపమానగర్భబహుబ్రీహి. ౬౦

ఉదా—పంకజనేత్రుఁడు-కువలయనేత్ర-తమ్మికంటి-మొ—

సూ—బహుబ్రీహియందు శరీరావయవవాచకము లైన అక్షిసక్థిశబ్ద ముల ఇకారమునకు అకారము వచ్చును. ౬౧

ఉదా—జలజాక్షుఁడు-దీర్ఘసక్థుఁడు. ఇవి స్త్రీవిశేషణము లగుచో వీనికి ఈకారము వచ్చును. తెలుఁగున హ్రస్వ మగును. జల జాక్షి-దీర్ఘసక్థి-మొ—ఈసూత్రము మొదలుగా ౬౪ సూత్రము

సంజ్ఞకును విధింపఁబడు కార్యములు సాంస్కృతిక బహు వ్రీహినిగూర్చి యని తెలియునది.

సూ—పుష్పకోమలి-కమలనేత్రి-ఇత్యాదులు గ్రాహ్యములు ౬౨

సంయోగోపధములకు అనఁగా సంయుక్తాక్షర ముపధగాఁ గలవానికి (జీప్) ఈకారము రాదు గావున మీననేత్రి-పద్మనేత్రి-మొదలయిన వసాధువు లని కొందఱనిరి గాని యిట్టి వానికిఁ బ్రయోగములు గనవచ్చుచున్నవి.

తెమ్మనిచెప్ప నాకేఁడును దెచ్చెఁ బ్రియుంబునఁ బుష్పకోమలిన్ భార—వి కైకొని యిట్టులు వడుసఁ బుష్పకోమలి ప్రియుఁ బ్రతుని-అర—5. పత్రీ సారంగనేత్రీ కనకవిరచితం — అమర నిఘ్నె విమలకమలనేత్రి—సో—శా, తాటాకుపుస్తకములలో నున్న యిట్టి ప్రయోగము లనేకము లచ్చులో 'నేత' యని దిద్దఁబడినవి.

పాణినీయమునుబట్టి యసాధువు లయిన సోదరీసహోదరీశబ్దములను బూర్వమహాకవు లనేకులు వాడిరి అపాణినీయము లయిన చారుగాత్రీత్యాదిశబ్దములకు వామనకాత్యాయనులు గతి కలిగించినారు. అట్లే విశ్రామశబ్దము చాంద్రవ్యాకరణమున సాధు వైనది. సారస్వతవ్యాకరణమునందు పద్మనేత్రీత్యాదుల కనుశాసన మున్నది. పాణినీయంబగు 'ముష్టీముష్టి' కాఁదగియుండఁగా నన్నయశ్రీనాథాదులు ముష్టాముష్టి యని ప్రయోగించియున్నారు. ఇట్లే పెక్కుశబ్దములు వాడుకలో మాఱుటయు మాఱినవానికి వైయాకరణు లనుశాసనము చేయుటయుఁ బ్రాచీనసంప్రదాయసిద్ధము. లోకులు వాడుశబ్దముల కనుగుణముగా వ్యాకరణకర్తల నశాసముచేయుట కలదు గాని పూర్వవ్యాకరణములు నియమించినట్లుగా లోకులు శబ్దములను వాడుట గలుగదు. కావునఁ గవిశిష్టవ్యవహారసమ్మతములైన పద్మనేత్రీత్యాదిరూపములు సాధువు లని గ్రహించునది.

సూ—సహ శబ్దముతోఁ గూడినది సహపూర్వబహువ్రీహి. ౬౩

సమాసములో సహశబ్దమునకు 'స' వర్ణము విభాష నగును.

ఉదా—సహపుత్త్రుఁడు. ఆశీర్వచనమున 'స' వర్ణాదేశము రాదు—సహామాత్యుఁడగు రాజునకు జయము.

సూ—పూర్వోత్తరాదికము దిగంతరాళబహువ్రీహి యనఁబడు ౬౪

ఉదా—పూర్వోత్తరము - తూర్పునకు ఉత్తరమునకు మధ్యదిక్కు 'ఈశాన్య' మని యర్థము. ఇట్లు, పూర్వదక్షిణము-పశ్చిమోత్తరము-మొద—

సూ—కేశాకేశ్యాదికము కర్మవ్యతీహారబహువ్రీహి నాఁబడు. ౬౫

కలహసాధనవాచకములు సమానరూపములు నగు రెండుపదములలో మొదటిదానితుదియచ్చునకు దీర్ఘము, రెండవదానితుదియచ్చున ఇకారము వచ్చును. ఇట్టిది వ్యతీహారబహువ్రీహి.

ఉదా—కేశాకేశి- జుట్టు జుట్టు పట్టుకొని పోరాడుట యర్థము - ఇట్లు, దండాదండి, ముసలాముసలి - ముష్టీముష్టి - బాహూబాహవి- బాహాబాహి- మొ—

సూ—బహువ్రీహిని 'జాయా' శబ్ద యూవర్ణమునకు ని వర్ణమాదేశమగును. ౬౬

ఉదా—భూమి జాయగాఁగలవాఁడు=భూజాని. ఇట్లే రమాజాని- మొ—ఇట్టివి సిద్ధసమాసములు.

సూ—సురభి మొదలగు కొన్ని శబ్దములమీఁది పరిమళవాచకమైన గంధశబ్దము తుదిఅకారమునకు ఇకారము వచ్చును. ౬౭

ఉదా—మనోజ్ఞమైనపరిమళముగలది-సురభిగంధి, మంచివాసనగలది-సుగంధిపుష్పము. ఇట్లే చంపకముయొక్క గంధము వంటిగంధము గలది=చంపకగంధి- పద్మగంధి- యోజనగంధి- మొ—

గంధశబ్దము వస్తువాచక మగుచో రాదు మంచివస్తువులు కలవాఁడు సుగంధుఁడు=ఆపణికుఁడు.

సూ—'ఇ' ప్రత్యయాదులు రానిచోట బహువ్రీహిని 'క' ప్రత్యయము వైకల్పికముగా నగును. ౬౯

ఉదా—మహాయశస్కుఁడు. మహాయశుఁడు, ఉపాత్తవిద్యాకుఁడు-ఉపాత్తవిద్యుఁడు-మొద—

సూ—అజ్ఞానాదికము 'నఞ్' బహువ్రీహి.

వెనకఁజెప్పినట్లు, హల్లు పరమగుచో - నకారము లోపించును అచ్చు పర మగుచో 'న' వర్ణమునకు 'అన్' ఆదేశ మగును ఇట్టివి సిద్ధసమాసము లని తెలియునది.

ఉదా—అజ్ఞానుఁడు- ఎవనికి జ్ఞానములేదో వాఁడు అనంతము- దేని కంతము లేదో 'అది' ఆకాశ మర్థము. ఇట్లు, అసహాయుఁడు అపారము-

సూ—స్త్రీవిశేషణ మగునపుడు-అలరు-విరి- మొదలగు వాని మీఁది 'పోఁడిమి' మివర్ణము లోపించును పూర్వపదమునకు నకార మాగమ మగును. ౭౦

ఉదా—అలరుఁబోఁడి-విరిఁబోఁడి-ననఁబోఁడి-మొద— ఇట్టియెడ మేను శబ్దమునకుఁ బోఁడి యగు" నని చిన్నయసూరి చెప్పెనుగాని, యది సముచితము కాదు. అలరువంటిపోఁడిమి కలది, అలరుఁ బోఁడియనుట యుక్తము. పోఁడిమి=సొంపు-పై సమస్తపదము లు పుష్పగంధి, సుమగాత్రి, వంటివి.

సూ—ఆచ్ఛిక బహువ్రీహ్యాదు లందును సమాసాంత కార్యములు చూపట్టెడు. ౭౧

రూపములనుబట్టి యాయాకార్యము లూహించునది.

ఉదా—అలరు విల్లుగాఁ గలవాఁడు. అలరువిలుతుఁడు, తమ్మివంటి కన్నులు కలది తమ్మికంటి- నాలుగు=నలు-వాతులుకలవాఁడు-నలువ. ఆదిశబ్దముచే 'తమ్మిచూలి" ఇత్యాది తత్పురుషాదులందు నీకార్యము గలదు.

సూ—అవ్యయ వ్యవహితసమాసములును దెలుఁగునఁ గలవు. ౨౨

ఉదా—కువలయాప్తుమిగులఁజక్కనికొడుకు-కాశీ—

దంద్వసమాసము

సూ—స్త్రీసమము లయినతత్సమములుతత్సమములతోఁ గలసి యొక్కొకచో ద్వంద్వము లగును. ౨౩

ఉదా—కర్తకర్మక్రియలు-మొ—కాని, సీతరాములు - ధాతహరివాసవులు- మొదలయినవి శ్రావ్యములు గావు.

సూ—పతిశబ్దముతోఁ గలిసి ద్వంద్వ మగునపుడు జాయాశబ్దమునకు-జమ్-దమ్-అనునాదేశములు వైకల్పికముగా నగును. ౨౪

ఉదా—జాయాపతులు=జంపతులు-దంపతులు ఇవి తెలుఁగున నిత్యబహువచనాంతములు-జంపతి-దంపతి యని ప్రయోగింపరాదు.
కోకదంపతికి దృక్కులశిఖలు" కాశీఖం—ఇదిప్రామాదికము.

సూ—తల్లిదండ్రులు మొదలైన వాచ్ఛికద్వంద్వములు ౨౫

ఉదా—తల్లిదండ్రులు-మంచిచెడ్డలు-రాకపోకలు-మొద—

సూ—సమాసమం దొక్కొకచో-ము-డు-ప్రత్యయములు, ము-వర్ణము లోపించుట కలదు. ౨౬

ఉదా—అందచందములు-అడ్డదిడ్డము- వెచ్చసచ్చములు- గుండ్రమొగము-అచ్చతెలుపు-సగపాలు మువర్ణకలోపము; మిండతపసి-డువ

ఉదా—అందచందములు-అడ్డదిడ్డములు-వెచ్చసచ్చములు-గుండ్రమొగము-అచ్చతెలుపు-సగపాలు మువర్ణకలోపము మిండతపసి-డువ

ర్ణకలోపము. కప్పురవీడెము-బోనపుట్టిక-నెత్తపలక- మువర్ణలోపము-ఇట్టివి పూర్వకావ్యముల వందలున్నవి. అనేకమంది- అనేకసార్లు మొదలైన విట్టివే.

సూ—ఆచ్ఛికద్వంద్వమందు పూర్వపదము తుదియచ్చునకుఁ గొన్నియెడల దీర్ఘము బహుళముగా నగును. 22

ఉదా—'అన్నాదమ్ములఁ గని మీ, కెన్నఁగ-హరి-ఉ- అడ్డాదిడ్డాలు పలుకునంతటిలోనన్-బస- 'ఆఁ బెయ్యావై, ఖరి నీయిద్దటి సుద్దులన్ బ్రమసి రాకాపోక గావించె-చంపూ ఇందువర్ణ సముచ్చయ ద్రుతలోపములును గలుగును. ప్ర-సూ- ౬-౨.

సూ—ద్వంద్వమున భావార్థక టవర్ణము లోపించుట కలదు. 23

ఉదా—ఔగాములు-చెప్పుచేఁతలు-చెల్లుచెల్లములు-మొ—

సూ—ఏకధాతునిష్పన్నము లైన క్త్వార్థక వ్యతిరేక భావార్థకములు ద్వంద్వమగును. 24

ఉదా—చేసిచేయములు. బహుళమనుట భిన్నధాతునిష్పన్నముల ద్వంద్వము క్వాచిత్కమనుటకు-ఇచ్చిపుచ్చుకొనుటలు- మొ.

సూ—సంఖ్యావాచకద్వంద్వ మేకవచనము. ౨౦

ఉదా—పంచవింశంతి-చతుష్షష్టి-ఇరువదియైదు-అఱువదినాలుగు.

సూ—సమాసమందలి యంకెలకు వామగతి విహితము. ౨౧

అనఁగా ఎడమప్రక్కనుండి యారంభింపవలె ననుట.

ఉదా—త్రివింశతి ౨౩. పంచసప్తతి ౭౫-మొ-ఇట్టివి తెలుఁగున రెండు మూఁడు మాత్రము కలవు. ఉదా-చౌషష్టి. ౬౪. చౌసీతి౮౪.

సూ—కొన్ని యాచ్ఛికద్వంద్వము లేకవచనము లగును. ౨౨

ఉదా—కాలుసేయి-కూడుసీర-పిన్నాపెద్ద-మొ —

కాలుసే యూడుతతియందు కదలవలయు- కాశీ, కాలుసేతిబల్ త్రొక్కుల-ఆను, అరయంగాఁ బిన్నపెద్దయై యతఁడుండున్- కాశీ, కూడుసీరకు నిండుఁ గొదలేకయుండునే-హర, సంసారంబువదల విడిచి కూడుసీరకు నవసియుండు నట్టివాఁడు- భార, శాం- 4-32-కొన్నిద్విగు వులకు-"పాదంబు లిరుచేతఁబట్టి గుంజుండు- కాశీ, ఇరుదెఱఁగు న్మదీప్సితమె-ఆను, ఇరుచెవి మెఱుఁగక యుండన్-ఉ-హరి, ఇత్యాదులు.

సూ—పువ్విలుకాఁడు మొదలగునవి యథాప్రయోగములు. ౮౩

ఉదా—పువ్విలువాఁడు, కవ్వడి-పెత్తనము - వేఁగురుఁజుక్క - చిత్తరు
బొమ్మ-నిక్కల- ఎగాదిగ-ఎగుదల-బళాబళి-హాళాహాళి- పోటా
పోటి-ఎడవంక-వలవంక-అవతల-ఇవతల-బెబ్బులి- మొ—

అ వ్య యీ భా వా దు లు

సూ—అవ్యయము మీఁదిపదముతో సమసించుట యవ్యయీభావము

ఉదా—యథోచితము-యథాశక్తి-ఆబాలగోపాలము-మధ్యేమార్గము

సూ—సమాసమునఁ బూర్వపదముయొక్క విభక్తి లోపింపనిచో అలుక్సమాస మగును. ౮౪

ఉదా—సాంస్కృ-జనుషాంధుఁడు-యుధిష్ఠిరుఁడు-కంఠేకాలుఁడు- మొ—
నిందయందు దాస్యాఃపుత్రుఁడు- దేవానాంప్రియుఁడు- మొ —
ఆచ్ఛికములలో- సీతోడిచెలిమి- నావలనినేరము- తలంబ్రాలు-
ఒడిఁబ్రాలు-ఊరఁబంది-వంటి వలుక్సమాసము లనఁదగును.

సూ—కుంభకారాదులు నిత్యసమాసములు. ౮౫

ఉదా—కుంభకారుఁడు- తిలఘాతుకుఁడు-వృక్షచ్ఛేదకుఁడు - పంకజము-
మొ—ఇవియే ఉపపదసమాసము లనఁబడును.

కృదాతివృత్తులు.

సూ—కృదాతివృత్తు లయిదు. ౮౭

కృద్వృత్తి-తద్ధితవృత్తి-సమాసవృత్తి-ఏకశేషవృత్తి-సనాద్యంతధాతురూపవృత్తి యని వ్యాకరణవృత్తు లైదువిధములు. సమాసము లన్నియు సమాసవృత్తి కుదాహరణము లగును. ఆచ్ఛికము లైన కృత్తద్ధితవృత్తుల కాయాప్రకరణములలోని వుదాహరణము లగును కావున సమాసేతరము లయినసాంస్కృతికవృత్తులు మాత్ర ముదాహరింపఁబడును.

సూ—ధాతువులకంటె విహితములగునట్టి క్రియావిభక్తులు కానిప్రత్యయములు కృత్తు లనఁబడును. వాని కూడికవలనఁ గలుగు విశిష్టార్థమును బోధించునది వృత్తి. ౮౮

ఉదా—భర్త-అమరుఁడు-భార్య-దేదీప్యమానము-భక్తుఁడు-మొ—

సూ—నామవాచకములకంటె సర్ధవిశేషములందు వచ్చునవి తద్ధిత ప్రత్యయములు. వానికూడికచేఁ దోఁచువిశేషార్థమును దెలుపునది తద్ధితవృత్తి. ౮౯

తద్ధితప్రత్యయము లపత్యార్థకాదిభేదమున బహువిధములు.

అపత్యార్థకములు—దాశరథి-జానకి-గాంగేయుఁడు

గోత్రాపత్యార్థ—గార్గ్యుఁడు-యౌగంధరాయణుఁడు

భావార్థ—శౌర్యము-కవిత్వము-అణిమ-స్థిరత.

తరతమార్థ—మృదుతరము-దివ్యతమము-గరిష్ఠము.

సంబంధార్థ—మదీయము-వన్యము-దైవికము

అర్హార్థ—దండ్యుఁడు-అర్ఘ్యము-యజ్ఞియము-

భవార్థ—అధ్యాత్మికము-దన్త్యము-గాంభీర్యము-

వికారార్థ—కనకమయము-ఆయసము-హైమము-
పరిమాణా—కటిద్వయసము-కంఠదఘ్నము-ఊరుమాత్రము-
ప్రోక్తార్థ—పాణినీయము-సూర్యనారాయణీయము-
అధికృతగంథార్థ—నరసభూపాలీయము-విక్రమోర్వశీయము-
మత్వర్థీయ—శ్రీమంతుఁడు-యశస్వి-వాగ్మి-కృషీవలుఁడు.

ఏకశేషవృత్తి బహువిధములు అందుకొన్ని -

సూ—ఒక్క విభక్తియం దున్న సమానరూపశబ్దములలో నొకటి మిగులుట యేకశేషము. ౯౦

ఆశబ్దములు రెంటికంటె నెక్కువ యుండవచ్చును. వానిలో శేషించినది లోపించినవానిని దెల్పును. ఇట్లే ముందును.

ఉదా—రాముఁడును రాముఁడును=రాములు.

సూ—ఏకవిభక్తికములు సమానార్థకములు నైనవిరూపశబ్దములలో నొకటి మిగులును. ౯౧

ఉదా—కుటిలదండమును వక్రదండమును = వక్రదండములు. లేక, కుటిలదండములు

సూ—ఏకప్రకృతిజన్యము లైన స్త్రీపురుషవాచకములలోఁ బురుషవాచకము శేషించును. ౯౨

ఉదా—శుకియు శుకమును=శుకములు.

సూ—కలిపి చెప్పునపుడు, స్వసృభ్రాతృశబ్దములలో భ్రాతృశబ్దమును, దుహితృపుత్రశబ్దములలోఁ బుత్రశబ్దమును శేషించును. ౯౩

ఉదా—స్వసయు భ్రాతయు=భ్రాతలు. దుహితయుఁబుత్రుఁడును=పుత్రులు.

సూ—పితృమాతృశబ్దములు కలిపి చెప్పునపుడు, పితృశబ్దము వైకల్పికముగా శేషించును. ౯౪

ఉదా—మాతయుఁ బితయు=పితలు, లేక మాతాపితలు.

సూ—శ్వశ్రూశ్వశురశబ్దములలో శ్వశురశబ్దము వైకల్పికముగ శేషిచును. ౯౪

ఉదా—శ్వశురులు. లేక, శ్వశ్రూశ్వశురులు.

సూ—ఆచ్ఛికములలోఁగూడ నేక శేషవృత్తి గనవచ్చును. ౯౫

ఉదా—బిడ్డయు బిడ్డఁడు=బిడ్డలు. పెద్దదియుఁ బెద్దవాఁడును=పెద్దవాళ్లు

సూ—సంస్కృతధాతువుల కర్థవిశేషములందు సనాదిప్రత్యయములు చేరుట సనాద్యంతధాతువృత్తి.

ఉదా—జిజ్ఞాస-బుభుక్ష-ముముక్షువు-మొద-

ఇది సమాసప్రకరణము.

తద్ధిత ప్రకరణము

ఇందు తెలుఁగుతద్ధితాంతములుమాత్రము చూపబడును. ధాతువులపై వచ్చుభావార్థకప్రత్యయములు క్రియాప్రకరణమునఁ జూపఁబడినవి. సూత్రముల కిచ్చు మొదటియుదాహరణములనుబట్టి 'ఇవి ప్రథమావిభక్తిప్రత్యయాంతములు ఇవి స్త్రీసమములు'' అని తెలియునది. అజాదిప్రత్యయములు పర మగునపు డెల్లయచ్చులకు సంధి నిత్యమగును కొన్ని ప్రత్యయములు పరమగునపుడు-ము-డు-వర్ణకములు లోపించును. 'తన' వర్ణకము పర మగునపుడు వచ్చెడి నకారాగమాదులన సంధి ప్ర-లోనిసూత్రములనుబట్టి యూహించునది.

సూ—నామవాచకములకంటెను కొన్ని విశేషణములకంటెను విశేషార్థమందునుస్వార్థమందును విధింపఁబడుప్రత్యయములుతద్ధితములు. ౧

సూ—భావార్థమందు తన వర్ణక మగును.

ఉదా—దొరతనము-మగతనము-మంచితనము.

"మరలంగఁ గొనుటెపో వానితనము'' పారిజా. ౪.౫౮. ఇది క్రియాజన్యవిశేషణములమీఁదను, తత్సమములమీఁదను గూడఁ గావ్యవ్యవహారములఁ గనవచ్చుచున్నది. 'పెల్లాఁకొన్నతనాన' భీమ—ఓర్వలేనితనము-చేతకానితనము-మొ—"దుర్బుద్ధితనము—ఉపకారితనము'' అధికారితనము—మొ—"లాసికతనమున నిపుణుండనై యతని మెచ్చించితున్'' భార. విరా.1—89.

సూ—చిన్న మొదలగువానికి ఱిక ప్రత్యయ మగును. 3

ఉదా—చిన్నఱికము-చట్టఱికము. దుండఱికము-గలోపము.

సూ—ఱిక-న-పర మగుచో వెనుకటి ఉకారము అకారమగును. ౪

ఉదా—వెజ్జు, వెజ్జఱికము-ఇట్లు తొత్తఱికము-వెడ్డఱికము-మొ—

సూ—పేరు మొదలగువానికి 'ఇమి' వర్ణక మగును.

ఉదా—పేరిమి-కడిమి-మేలిమి-చెలిమి-పోఁడిమి-వాఁడిమి

సూ—కొన్ని గుణాదినామవాచకములకు, నవర్ణకమగును.

ఉదా—తెల్ల-తెల్లన,గుండ్రము-గుండ్రన, ఇట్లు, చామ-తిన్న-తియ్య-ఒయ్య-మెత్త-మొ. ఉప్పు-ఉప్పన. అకారాదేశము. ౭ సూ—

సూ—స్వార్థమునందు, అరమర మొదలగువాని తుదియచ్చునకు 'ఇక' యాదేశ మగును.

ఉదా—అరమర-అరమరిక. ఇట్లు, నడవడి-మూన-మెలి-వాలు-మొ—

సూ—చిఱుత మొదలగువాని తుదియచ్చునకు 'ఉక యగును. ౮

ఉదా—చిఱుత-చిఱుతుక. ఇట్లు నెలఁత-నాతి-పడఁతి-మొ-'మెలఁత మొదటిరూపము మెలుఁత. "ఆకొలను సొరఁగ నమ్మిని లోకము సేరుటయు నమ్మెలుఁతమెలుఁ గెసఁగన్—భార—అను—3—22

సూ—చెలిమి మొదలగువానికి, మత్వర్థమున కాఁకత్తియ-లగును. ౯

ఉదా—చెలిమికాఁడు-చెలిమికత్తియ.ఇట్లు వేఁట-సొగసు-మొ.పనికత్తె (పనికాఁడు, లేదు) పనివాఁడు.

సూ—కొన్ని శబ్దములమీఁది కాకత్తెల కకారము గకార మగును. ౧౦ ఈగకారాదేశమును గవిప్రయోగ శిష్టవ్యవహారములనుబట్టి గ్రహించునది. కత్తియ రూపాంతరము కత్తె. 'కాఁడు' మొదలగు ప్రత్యయములు పరమగునపుడు తుది మువర్ణము లోపించును.

ఉదా—కొండెగాఁడు-కొండెగత్తె, అందగాఁడు-అందగత్తె, ఇట్లు, జూదగాఁడు-జీతగాఁడు-మొ—

సూ—కొన్ని తత్సమములమీఁద నీప్రత్యయములు గనవచ్చును. ౧౧ హాస్యగాఁడు-విటకాఁడు-విటకత్తె-కోపగాఁడు-మొద- "అన్న మీతండ్రి కోపగాఁడౌనా కాదా" కాశీ-

సూ—రూపు- బలుపు- శబ్దములకు 'అసి' ప్రత్యయ మగును. ౧౨

ఉదా—రూపసి- బలపసి- ఉకార మకారమైనది. ఇది వాడుకలోనిది
'నా' కీమా పింతటిమేటి రూపసికిఁ దా నిల్లాలు- ఉ-హరి-

సూ—కా-కత్తెలు-కొన్నిటికి స్వార్థమందును వచ్చును. ౧౩

ఉదా—చెలికాఁడు-చెలికత్తె-ఇట్లు-హెగ్గడి-మాలిమి- మొక్కలి- మొ-

సూ—కా ప్రత్యయము కొన్ని మృగాదివాచకములకు నగును. ౧౪

ఉదా—ఇబ్బందికాఁడు-ఒంటికాఁడు-కొమ్ముకాఁడు-పరికాఁడు- మొ—

సూ—అటమటము మొదలగువానికి మత్వర్థమందును, మావటి మొద
లగువానికి స్వార్థమందును 'ఈ' ప్రత్యయ మగును ౧౫

ఉదా—అటమటీఁడు- కమ్మతీఁడు- కొండీఁడు- దుండగీఁడు- బానసీఁడు-
సాలీఁడు మావటీఁడు- కల్లరీఁడు- త్రిమ్మరీఁడు- మొద- ఉక్కి-
వము, ఉక్కీఁడు- వకారలోపము- మిండ, మిండగీఁడు- గవర్ణా
గమము.

సూ—మత్వర్థస్వార్థాదుల జాలము మొదలగువానికి 'అరి' యగును

ఉదా—జాలము- జాలరి, కల్ల-కల్లరి, ఇట్లు, చదువరి-తుంటరి- మేటరి
చూపరి, దొమ్మరి. సొన్నకు దీర్ఘము- సొన్నారి, పూజకు
వైకల్పికము- పూజారి- పూజరి, కలము- కలమరి, ఎత్తరి-పొడు
గరి- మొ— 'చాకిరి' సేవార్థకము.

సూ—కొన్నిటికి మత్వర్థమున 'ఇ' ప్రత్యయ మగును. ౧౬

ఉదా—ఒయారము- ఒయారి. ఇట్లు- చాగము- జోగము- ఆఁడంగు-
రాయబారము. ఆడంగి-ఆఁడంగులు, అద్దిరా మదియించి రాడం
గులందఱి-వరా- 11-103.

సూ—కులవాచక శబ్దముకంటె స్త్రీవాచకమై 'త' ప్రత్యయ మగును

ఉదా—చాకిత- అఱవత- పల్లెత- గొల్లత-సాలెత-బోయత- మొద—

సూ—'త'పరమగుచోఁగొన్నిటి తుదియచ్చు, ఎకార మగును. ౧౯

ఉదా—మాల- మాలెత, చెంచు- చెంచెత. బోయెత, చెంచెత- రూప
మును గలదు.

సూ—కొన్నిటికి మత్వర్థమున 'త' ప్రత్యయ మగును. ౨౦

ఉదా—మిండత- ముట్టుత, గుబ్బెత- అకార మెకార మైనది.

సూ—చెడుగు- దుడుకు- నిడుపులకు- 'అ' వర్ణక మగును. ౨౧

ఉదా—చెడుగఁడు-దుడుకఁడు-నిడుపఁడు (సర్పము) మొదటి రెండును
మగాదులలోను, మూఁడవది కయిరాదులలోను జేరును.

సూ—వగాదులబహువచన 'లు వర్ణకముమీఁద మత్వర్థమునఁ బురు
షవాచకమై 'ఆ' ప్రత్యయమును, స్త్రీవాచకమై 'ఆఁడి వర్ణక
మును వచ్చును. ౨౨

ఉదా—వగలు, వగలాఁడు- వగలాఁడి-ఇట్లు చిన్నలాఁడు-మొ—

సూ—వినికి మొదలగువానికి స్వార్థమున 'ఇడి' వచ్చును. ౨౩

ఉదా—వినికిడి-విరివిడి- రాపిడి - లేమిడి - దోఁపిడి - తెలివి కర్థవిశేష
మున-తెలివిడి- (వివరణము) మొద—

సూ—ముక్కు-మొదలగువానికి వానిలేమిని దెలుపుచు 'ఇఁడి, ప్రత్య
య మగును. ౨౪

ఉదా—ముక్కిఁడి-వెరవిఁడి-వేతిఁడి-ప్రాయిఁడి-మొద—

సూ—చెవికి అర్థవిశేషముల 'ఉడు-ఇటి' ప్రత్యయము లగును. ౨౫

ఉదా—చెవుడు- (చెవిరోగము) చెవిటి-(చెవుడు గలవాఁడు.)

సూ—'ఇత' వర్ణకము కొన్నిటికి స్వార్థమం దగును. ౨౬

ఉదా—ఇంపు- ఇంపితము, పోరు-పోరితము-బిగి-బిగితము-మొ—

సూ—ఒప్పు మొదలగువానికి 'ఇద' వర్ణక మగును. ౨౭

ఉదా—ఒప్పిదము-పెల్లిదము, మత్వర్థమున-క్రొవ్విదము- బెట్టిదము-
తప్పిదము-మొద-తప్పితము-రూపాంతరము.

సూ—సంస్కృతమందలి వికారార్థకమైన 'మయ' ప్రత్యయము కొన్ని యాచ్ఛికములమీఁదను గనవచ్చును. ౨౮

తనమయంబుగా గగనంబున నిగుడునచ్చక్రంబు- ఉ- హరి, 3- తనమయంబుగ సంతమసంబు వచ్చినన్ - దశకు 5 - చదలు తమమయంబుగా- నిర్వ, మొదను ప్రోవ్వలమయ మయ్యె-హరి,

సూ—వాగ్మి మాటకారి, వాచాటుఁడు, మాటలమారి. ౨౯

సూ—'కార' ప్రత్యయము కొన్నిటి కర్థవిశేషముల వచ్చును 30

ఉదా—చెలికారము- నయగారము- నుడికారము-కొలగారము.

సూ—పరిమాణార్థమునందు 'ఎఁడు' వర్ణక మగును. 3౧

ఉదా—తూఁమెడు-వీసెఁడు-గుప్పెఁడు-కుంచెఁడు-మొద—

సూ—'అంత' వర్ణకము కొన్నిఁటి కగును. 3౨

ఉదా—గంపంత-చేటంత-నిమ్మకాయంత-కానంత-మొద—

సూ—అంత మొదలగువానికి 'మాత్ర' వర్ణక మగును. 33

ఉదా—అంతమాత్రము-ఇంతమాత్రము-మొద—

సూ—ప్రమాణార్థమున 'బంటి-కొలఁది' వర్ణకము లగును. 3౪

ఉదా—కుత్తుకబంటి- మోఁకాలికొలఁది-మొద—

ప్రాచీనాంధ్రమందు ఱొమ్మునబంటి- పుక్కిటిబంటి- ముక్కునబంటియని కనవచ్చును. తత్సమము మీఁదను బంటి కనవచ్చును.
ఉదా—కటిబంటి.

సూ—కులవాచకశబ్దములకు మహన్మత్వర్థములందు వాఁడు-అది-శబ్దములు ప్రత్యయకల్పములై చేరును. 3౫

ఉదా—బాపనవాఁడు-రాచది-కోమటివాఁడు- కాఁపుది-మొ—

సూ—పెండ్లాము-మొదలయినవి యథాప్రయోగములు. ౩౬

ఉదా—పెండ్లాము-పెండ్లము- కోటరము- కోడంట్రము-కోడంటిక్రము-
కోడటికము కోమలికము-కరణికము-కరణీకము-నాయంకరము
నాయకరము. కరణీకమని నేటివాడుక.

సూ—కొన్ని కొన్నిశబ్దములకు తాచ్ఛీల్యము మున్నగునర్థవిశేషము
లందు-మారి-పోతు- కోరు- దారు-గొట్టు- మొదలగు ప్రత్య
యము లగును. 32

ఉదా—మాయలమారి, తిండిపోతు, జగడాలకోరు పెత్తనదారు, వాపిరి
గొట్టు, మొద- తక్కుంగల తద్ధితవిశేషములను ప్రయోగవ్య
వహారములఁ దెలియునది.

ఇది తద్ధితప్రకరణము.

క్రియాప్రకరణము

సంజ్ఞా ప్ర. ౭౫ విభ. ప్ర. ౧౫-౧౬-౧౭-౧౮-౧౯-౨౦-౨౧-౨౨-౨౩- సూత్రముల నిందు సమన్వయించుకొనునది.

సూ—ధాతువు లన్నియు, ఉకారాంతములు. ౧

ఉదా—చేయు-పోషించు-వచ్చు-చదివించు-పనుచు-మొద-

సూ—సకర్మకాకర్మక భేదమున ధాతువులు రెండువిధములు. ౨

కర్మను గోరునది సకర్మకము. తిను- కోరు- చూచు- మొద-

కర్మ నపేక్షింపనది, అకర్మకము-వచ్చు-వెళ్ళు-ఉండు- మొ-

సూ—అకర్మకధాతువులు ప్రేరణమున సకర్మకము లగును. ౩

ఉదా—కదలు-కదలుచు, పొంగు-పొంగించు-మొద-

సూ—సకర్మకములు కొన్ని ద్వికర్మకములుగూడ నగును. ౪

ఉదా—పితుకు-వేఁడు-కోరు-మొద-

సూ—మహదర్థకాదిభేదమునఁ గ్రియ మూఁడువిధములు. ౫

పురుషుని దెల్పునది మహదర్థకము. స్త్రీని దెల్పునది మహత్యర్థకము. పశుపక్ష్యాదులను దెల్పునది అమహదర్థకము.

సూ—క్రియావిభక్తులు ప్రాయికముగా సానుబంధములు ౬

భూత వర్తమాన భవిష్య త్తద్ధర్మాద్యర్థముల వచ్చునట్టి - ను - ము-మొదలగు క్రియావిభక్తులు ఎ-ఉన్న-మొదలగు ననుబంధములతోఁ గలిసియుండును. ప్రాయిక మగుటచే-ప్రథమపురుషలో 'రి' వర్ణకమున కనుబంధము లేదు. ము-డు-ను-వర్ణములకు అర్థభేదమునుబట్టి యొకప్పు డనుబంధము చేరును. ఈవిషయము క్రియావిభక్తుల పట్టికలవలన గ్రహించునది.

సూ—ది-వి-తప్పఁ దక్కిన క్రియావిభక్తులు పర మగునపుడు-న-ఉన్న-
అనుబంధములకు దీర్ఘము నిత్యము. ౭

ఉదా—న+రు=నారు, చేసినారు. ఉన్న+వు=ఉన్నావు చేయుచున్నావు. మొద—

సూ—'ఎడి' అనుబంధ మగునపుడు 'ను' వర్ణకముయొక్క ఉకారము నకు ఇకార మగును ౮

ఉదా—ఎడి+ను=ఎడిని, చేసెడిని

సూ—అనుబంధముతోఁ గాని ధాతువుతోఁగాని కలిసినపుడు 'డు' ప్రత్యయము వెనుక బిందువు చేరును ౯

ఉదా—చేసినాఁడు- చూచుచున్నాఁడు- చేయుఁడు- కోరుఁడు. మొద—

అనుబంధములతోఁ గూడిన భూతకాలాదిక్రియావిభక్తు లీ క్రింది పట్టికలలోఁ జూపఁబడుచున్నవి. వానిలో చివరనున్న యక్షరము క్రియావిభక్తి యనియు దానికి వెనుకనున్నవి యనుబంధ మనియు గ్రహించునది. ఒకటే యక్షర మున్నయెడల అది క్రియావిభక్తియే. పట్టికలలోని గుర్తులు. ప్ర. ప్రథమపురుష, మ. మధ్యమపురుష, ఉ. ఉత్తమపురుష, మహా, మహాదర్థకము, మ-తి, మహత్యర్థకము, అమ, అమహాదర్థకము. పై మూఁడింటికి నొకటే క్రియావిభక్తి యైనయెడల ౩ అంకె గుర్తు. ఏ. ఏకవచనము, బ. బహువచనము.

౧. భూతకాల క్రియావిభక్తులు.

పురుష-మహాదా.		క్రియావిభక్తులు.-		క్రియారూపములు.	
		ఏ	బ	ఏ	బ
ప్ర.	మహా.	ఎను	రి	వచ్చెను	వచ్చిరి
ప్ర.	మ-తి.	ఎను	రి	వచ్చెను	వచ్చిరి
ప్ర	అమ	ఎను	ఎను	వచ్చెను	వచ్చెను

మ.	3	తివి	తిరి	వచ్చితివి	వచ్చితిరి
ఉ.	3	తిని	తిమి	వచ్చితిని	వచ్చితిమి

౨. అద్యతనభూతకాలక్రియావిభక్తులు.

ప్ర.	మహా.	నాఁడు	నారు	వచ్చినాఁడు	వచ్చినారు
,,	మ-తి.	నది	నారు	వచ్చినది	వచ్చినారు
,,	అమ.	నది	నవి	వచ్చినది	వచ్చినవి
మ.	3	నావు	నారు	వచ్చినావు	వచ్చినారు
ఉ.	3	నాను	నాము	వచ్చినాను	వచ్చినాము

3. వర్తమాన క్రియావిభక్తులు.

ప్ర.	మహా.	ఉన్నాఁడు	ఉన్నారు	చేయుచున్నాఁడు	చేయుచున్నారు
,,	మ-తి.	ఉన్నది	ఉన్నారు	చేయుచున్నది	చేయుచున్నారు
,,	అమ.	ఉన్నది	ఉన్నవి	చేయుచున్నది	చేయుచున్నవి
మ.	3	ఉన్నావు	ఉన్నారు	చేయుచున్నావు	చేయుచున్నారు
ఉ	3	ఉన్నాను	ఉన్నాము	చేయుచున్నాను	చేయుచున్నాము

౪. భవిష్యత్కాలక్రియావిభక్తులు.

ప్ర.	మహా.	కలఁడు	కలరు	కోరఁగలఁడు	కోరఁగలరు
,,	మ-తి.	కలదు	కలరు	కోరఁగలదు	కోరఁగలరు

,,	అమ.	కలదు	కలవు	కోరఁగలదు	కోరఁగలవు
మ.	3	కలవు	కలరు	కోరఁగలవు	కోరఁగలరు
ఉ.	3	కలను	కలము	కోరఁగలను	కోరఁగలము

౫. తద్ధర్మాద్యర్థక క్రియావిభక్తులు.

ప్ర.	మహ.	ను	దురు	చేరును	చేరుదురు
,,	మ-తి	ను	దురు	చేరును	చేరుదురు
,,	అమ.	ను	ను	చేరును	చేరును
మ.	3	దువు	దురు	చేరుదువు	చేరుదురు
ఉ.	3	దును	దుము	చేరుదును	చేరుదుము

౬. తద్ధర్మార్థక క్రియావిభక్తులు.

ప్ర.	మహా }	ఎడును	ఎదరు	చేరెడున్	చేరెదరు
,,	మ-తి. }	ఎడిని		చేరెడిన్	
,	అమ.	ఎడును	ఎడును	చేరెడున్	చేరెడున్
	అమ	ఎడిని	ఎడిని	చేరెడిన్	చేరెడిన్
మ.	3	ఎదవు	ఎదరు	చేరెదవు	చేరెదరు
ఉ.	3	ఎదను	ఎదము	చేరెదను	చేరెదము

౭. వ్యతిరేకతద్ధర్మార్థక క్రియావిభక్తులు.

ప్ర.	మ	అఁడు	అరు	ఉండఁడు	ఉండరు
,,	మ-తి	అదు	అరు	ఉండదు	ఉండరు
,,	అ-మ	అదు	అవు	ఉండదు	ఉండవు
మ.	3	అవు	అరు	ఉండవు	ఉండరు
ఉ.	3	అను	అము	ఉండను	ఉండము

౮. ఆశీశ్శాపప్రార్థనార్థకములు.

ప్ర.	ఎదును	తను		కలిగెదున్	కలుగుతన్*
మ.		ము	దు	చేయుము	చేయుఁడు
మ.	విధ్యర్థకము	ము	దు	చేయుము	చెప్పుఁడు
ప్ర. మ	విధ్యర్థకము	నది		వ్రాయునది	వ్రాయునది

ఈక్రిందివి వ్యతిరేకప్రార్థనార్థకములు.

మ.	అకుము	అకుఁడు	ఆడకుము	ఆడకుఁడు

ఈక్రిందిది ఉభయప్రార్థనార్థకము.

ఉ.	దము	వ్రాయుదము

వ్యతిరేకార్థక క్రియావిభక్తులు తద్ధర్మమునందును, ప్రార్థనార్థమునందును గలవు తక్కిన వానియందు లేవు.

క్రియావిభక్తుల వివరము.

మొదటి యేడుపట్టికలలోని మధ్యమోత్తమ పురుషవిభక్తులును ఎనిమిదవపట్టికలోని యన్నియును మహదమహన్మహత్యర్థములందు సమానముగా నుండును. ౧-౫-౬ పట్టికలలోని ప్రథమపురుషవిభక్తులు మహన్మహత్యర్థములందు ఏకవచనబహువచనములలో నొకటి

---

*ఎదును-తను_ఇవి ప్రాచీనరూపములు

దీవన కెడమయుఁ గాతయుఁ గావుతమును దెలుఁగులందు గలవంద్రు మహిన్ శ్రీ వెలుఁగెడ మధిపుఁడు మే ల్గావించును గాత మేలు గావుత మనఁగన్'

అను కేతనాఖ్యని లక్షణము ముద్రణములో మాఱిపోయినది అయ్యెడము-కావుతము-అనురూపములు పూర్వశాసనతాళపత్రగ్రంథములఁ గనవచ్చుచున్నవి ఇవి క్రమముగా-ఎదున్-తన్-అని మాఱినవి మార్పునుబట్టి చిన్నయసూరి "ఎదుతలగ్రుతంబున కచ్చు పరంబగునపుడు మకారంబగు" నను సూత్రము కల్పించెను అర్వాచీనసంప్రదాయమును బట్టి నేనును దీనిని ద్వైవిధముగాఁ జూపితిని

గానే యుండును. మఱియు నందలి యేకవచనవిభక్తులే అమహదర్థమున నేకవచనబహువచనములగును. ౨-3-౪-౭ పట్టికలలోని ప్రథమపురుషైకవచనవిభక్తులు మహదర్థమునందు నమహదర్థమునందు నొకటియగును. ఎనిమిదవపట్టికలోని పుంప్వాగుర్తుగలవాని కేకవచన బహువచనభేదములేదు. ఈభేదములు తెలియుటకే పైపట్టికలు.

భూతకాల క్రియాపదముల రూపనిష్పత్తి.

సూ—భూతకాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువులతుది యచ్చునకు 'ఇ' వర్ణక మాదేశ మగును. ౧౦

ఉదా—చేరు + ఎను, చేరు + నాఁడు- ఇకారాదేశము-చేరి-ఇట్లు, పోషించి-వ్రాయించి-సంధిల్లి-విని-పాడి-మొద-

సూ—ఎకారాదిప్రత్యయములు పరమగునపుడు అన్వాదులకు పడ్వాదులకుఁ దక్కఁదక్కినధాతువుల ఇకారమునకు సంధినిత్యము ౧౧

ఉదా—చేరి + ఎను=చేరెను ఇట్లు పోషించెను-పాడెను-మొ— అన్వాది పడ్వాదుల ఇకారమునకు సంధి వైకల్పికము

ఉదా—అనెను-అనియెను. పడెను-పడియెను. అను-కొను-తిను-కను-విను మను-చను-అన్వాదులు. పడు-చెడు-ఇడు-నగు-నగు-పడ్వాదులు

చేరెను-చేరిరి, చేరినాఁడు-చేరినారు- ఇట్లే ౧-౨-పట్టికలలోని క్రియావిభక్తులను జేర్చుకొనునది.

చేయు మొదలగు యువర్ణాంతధాతువులకు ఇకారాదేశము చేయఁగా. చేయ్ + ఇ=అని యగును. అ. ప్ర. ౧౯ సూత్రముచే సకారాదేశము. చేసి-చేసెను-చేసినాఁడు. మొద-తక్కిన రూపములను ౧-౨ పట్టికలలోని యుదాహరణములనుబట్టి గ్రహించునది.

రెండవపట్టికలోని భూతకాలక్రియ లెట్లు వచ్చెనో క్రియాజన్యవిశేషణసందర్భమునఁ దెలుపఁబడును. ఇవి మొదటిపట్టికలోని వాని

వలె మిక్కిలి పూర్వము జరిగిన విషయమును దెల్పక యిప్పటికిఁ గొంచెము పూర్వము జరిగినవిషయమును బోధించును. అందుచే వీనికి "అద్యతనభూతకాలక్రియలు" అను పేరు తగును. ఈక్రియారూపములు భారతాదిగ్రంథములఁ గలవు. ప్ర. సూ. ౨౦

వారు చూచినా రన్నట్లు, మీరు చూచినారనెడి మధ్యపురుష బహువచనక్రియారూపమేనాఁడో కావ్యముల కెక్కినది. ఎఱ్ఱనార్య పెద్దనార్య చేమకూరకవ్యాదులు వాడిరి. వచ్చినవాఁడను వంటివి 'వ' కారలోపమున తిక్కన్ననాఁడే క్రియలైనవి 'దేవరపంపఁగాఁ జని యుధిష్ఠిరుం గనివచ్చినాఁడ" భార.ఉ.

సూ—క్రియావిభక్తుల యనుబంధ 'తి' వర్ణమునకు లోపము కలుగదు. ౧౧

వారు వచ్చిరన్నట్లు 'మీరు వచ్చిరి' అనెడి ప్రయోగము మొన్న మొన్నటి దాఁకా, కావ్యములఁ గనరాలేదు. కాని, నేఁటి మహాకవుల కృతులలోఁ గనవచ్చుచున్నది.

"నాకుం గూర్చెదుశిష్యుఁ డైనకచునిన్ నానాప్రకారంబులం జేకొంచున్ వధియింప నెంచి రటులేనిన్" ఇక్కడ మీరు కర్త-శ్రీకృ భా 4-205 ఇట్టివి లక్షణవిరుద్ధములు గ్రామ్యములు.

వచ్చినవాఁడు- చేసినవాఁడను- చనుదెంచినవారరు- ఇచ్చినాఁడవు- చెందినదానవు-చదువుకొన్న వారము- వంటివిశేషణరూపములు పై విధముగా, క్రియారూపములకు మాఱి బహుకాలముక్రిందటనే కావ్యములఁ బ్రయుక్తములయినవి. కావున శబ్దసంస్కారము ననుసరించి వచ్చిన యీప్రయోగములనుబట్టి, అద్యతనభూతకాలక్రియానిర్వచన మావశ్యకమైనది.

ఉండుధాతువు వర్తమానార్థకరూపములు.

ప్ర పు. ఉన్నాఁడు-ఉన్నారు, ఉన్నది - ఉన్నారు, ఉన్నది - ఉన్నవి.
మ. పు. 3. ఉన్నావు-ఉన్నారు, ఉ. పు. 3 ఉన్నాను-ఉన్నాము.

ఇవి వర్తమానార్థముకంటె భూతార్థమునే యధికముగాఁ జెప్పుచున్నవి. "నిరుడు సభ జరిగినపుడతఁ డున్నాఁడు నేనున్నాను" పై రూపములకుఁ గేవలవర్తమానార్థకత్వము లేదనుటకు 'ఉంటు న్నాఁడు-ఉంటున్నాను" వంటి వ్యావహారికరూపములే నిదర్శనము.

ఉండుధాతువునకుఁ దక్కినకాలములందు తక్కినధాతువులకు వలెనే క్రియారూపములు గలవు.

ఉదా—ఉండెను-ఉండిరి-ఉండఁగలఁడు-ఉండును-ఉండుము-మొ—

'ఉండుట యర్థముగల 'కలుగు' ధాతువువర్తమానార్థక రూపములు.

ప్ర. పు. కలఁడు-కలరు, కలదు-కలరు, కలదు-కలవు.

మ. పు. కలవు-కలరు, ఉ. పు. కలను-కలము.

ఉండుధాతువురూపములకువలెనే వీనికిని భూతార్థకత్వము గూడఁ గలదు. ఈధాతువునకు-పుట్టుట-కూడుట-పొందుట మొదలగు నర్థములందు తక్కినధాతువులకువలెనే క్రియారూపము లగును.

ఉదా—కలిగెను - కలిగిరి, కలిగినాఁడు - కలుగుచున్నాఁడు, కలుగఁ గలఁడు-కలుగును-కలుగుము మొద—

పైనిజెప్పిన ఉండుధాతువునుండి పుట్టిన 'ఉన్న' వర్తమానకాల క్రియావిభక్తులకును, కలుగుధాతువునుండి పుట్టిన 'కల' భవిష్యత్కాలక్రియావిభక్తులకును అనుబంధము లయిన వని గ్రహించునది.

సూ—కలఁడు మున్నగురూపముల మధ్యస్వరము దీర్ఘ మగుటయుఁ గలదు.

వారు నాథులు కాఁగలా రని వారి కానతియిచ్చె, ప్రభావ ౪
౧౫-ద్వైత్యారి కాఁబోలు నీ యన గాకున్నఁ గలావె యున్యులకు నీయం
చత్ప్రభావోన్నతుల్, ఉ-రా-౧౮౨౯. సకలమహిమలు నీదుపట్టి
కిని జేకు ఱంగలా వంగ లార్యఁ గురంగనయన, కలాఁడు-కలాను-
సమీర-మొ-౨-౧౭౧ ౪-౪౦, 3-౨౫౪ ౫-౧౭౯.

వర్తమానకాలక్రియలరూపనిష్పత్తి.

సూ—వర్తమానకాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువునకు
'చు' వర్ణ మాగమ మగును. ౧3

ఉదా—చేయు + చు + ఉన్నాఁడు=చేయుచున్నాఁడు- ఇట్లే చేయుచు
న్న ది-చేయుచున్నాము-మొ-

సూ—చువర్ణము పర మగునపుడు అన్వాదులఉకారమునకు లోప
మును, నకారమునకు నిండునస్నుయు వైకల్పికము. ౧౪

ఉదా—అను + చు + ఉన్నాఁడు -అంచున్నాఁడు-అన్చున్నాఁడు- అను
చున్నాఁడు. ఇట్లు విను-కొను- మొదలగువానికగును, చను మొద
లగుకొన్ని ధాతువులకు మాత్రము కాదు.

భవిష్యత్కాలక్రియలరూపనిష్పత్తి.

సూ—భవిష్యత్కాలక్రియావిభక్తులు పర మగునపుడు ధాతువునకు
'అన్' వచ్చును. ౧౫

ఉదా—కోరు + అన్ + కలఁడు=కోరఁగలఁడు- ఇక్కడ ద్రుతమునకు
సంశ్లేషము రాదు. ఇట్లు కోరఁగలదు- వినఁగలరు- చదువఁ
గలవు-కొనఁగలము-మొద-

అవ్య. ప్ర. 30 సూత్రముచేఁ గొన్ని చువర్ణాంతధాతువులచకా
రమునకు 'అన్' పర మగునపుడు వకారము వచ్చును. ఉదా — పిలు

వఁగలఁడు- నిలువఁగలరు- కొలువఁగలను- మొద — హేను మొదలగు వానికి వకారము రాదు హెచ్చఁగలదు. మెచ్చఁగలవు- మొద—

భారతాది ప్రాచీనగ్రంథములందు 'కలఁడు' మున్నగు రూపములు భవిష్యత్కాలసూచకములు గావు. కలఁడు - కలను - కలను - మొదలయినవి స్వతంత్రములై యన్వయించును. పరశురాముఁడొండె... ఒరులుగలరె కర్ణునోర్వ" భీముఁడొండె బలదేవుఁడొండెఁగా కొరులు శల్యునోర్వఁగలరె? అనుచోట్ల ఓర్వఁజాలుదురా యనునర్థ మగును. ఇంద్రు నట్ల నీవు భోగము లనుభవింపఁగలవు, అనుచోట నీవనుభవించుటకు భోగము లున్న వని యర్థ మగును, తిక్కనార్యుఁడు శాంతిలో చేసి నది చేయుచున్నది సేయవలయు, నది యఁటంగలకార్యంబులందు —" అనుచోటభవిష్యదర్థమందు 'కల యుపయోగింపక 'వలయు' ఉపయోగించి యున్నాఁడు కేతనార్యుఁడు 'పలుకును-పలుకుదురు" మొదలగు వానిని భవిష్యత్కాలక్రియలకును, అడిగెదున్-అడిగెదరు, మొదలగు వానిని వర్తమానకాలక్రియలకు నుదాహరించెను అతనిలక్షణములో తద్ధర్మకాలక్రియలు వేఱుగా లేవు. వీనింబట్టి పూర్వము 'కల' భవిష్యత్కాలసూచకము గా దని తెలియనయ్యెడి. ప్ర సూ. ౨౬

తద్ధర్మాద్యర్థక క్రియాపదములరూపనిష్పత్తి

సూ——ధాతువులకు అయిదవ యాఱవ యేడవ పట్టికలలోని క్రియావిభక్తులు చేరుటచే తద్ధర్మాద్యర్థకక్రియ లేర్పడును- ౧౬

ఉదా——పోవు+ను=పోవుదు-ఇట్లు పోవుదువు-పోవుదుము- మొద—

వచ్చు+ఎదున్=వచ్చెదున్-వచ్చు+ఎదరు=వచ్చెదరు-మొద—

---

1 అతఁడు కాఁగలవాఁడు=ఉన్నతదశఁ బొందఁ దగినవాఁడు చూడఁగలవాఁడు=దర్శనీయుఁడు అందగాఁడు

చూపఁగలవాఁడు మేలైన సొబగువాఁడు విజయ—

చేయు+అఁడు=చేయఁడు-ఇట్లు చేయవు-చేయము-మొద-

అ. ప్ర. ౨౮ సూత్రముచే సకారాదేశము చేయఁగా చేసి దున్-చేసెడిన్-చేసెదరు-చేసెదము-మొదలగు రూపము లగును.

ఎనిమిదవపట్టికలోని యుదాహరణములనుబట్టి యాశీరాద్యర్థక క్రియలరూపసిష్పత్తి నూహించునది.

శద్ధర్మక్రియల యుపయోగము

ధాతువుయొక్క ధర్మము గలది యనియు, మూఁడు కాలముల యొక్క ధర్మము గలది యనియు, తద్ధర్మశబ్దమునకు వ్యుత్పత్తులు గలవు ఆదిశబ్దముచే తాచ్ఛీల్య సంభావనా సంపశ్న సాతత్యాద్యర్థ ములును చెప్పఁబడును ప్రాచీనకావ్యప్రయోగములను జూడఁగా అయిదవపట్టికలోని క్రియలు భూతార్థమందు మిక్కిలి తక్కువగాను వర్తమానభవిష్యదర్థములందు తఱుచుగాను గనవచ్చును. ఆఱవపట్టి కలోనివి వర్తమానభవిష్యదర్థములందు తక్కువగాను వర్తమాన సామీప్యములం దెక్కువగాను గనఁబడును. ఏడవపట్టికలోనివానికి మూఁడుకాలములందుఁబ్రయోగములుగలవు.కొన్ని యుదాహరణములు

భూతా—నీ కీపద్యము వచ్చునా? వచ్చును. దీనియర్థము తెలియునా? తెలియును-“ద్యూతక్రీడకుఁ గొండొక నేతున్- [నేర్చియున్నా ను] భార — వాసవిరూప చిహ్నములవార్తలు మున్విని యుం డుదుం గదా—విజ

వర్తమా—“ వీరు లని పాండుసుతులకు వెఱతు నేన, వెఱచుటకుఁ దో డుగా”—ఏ నెల్ల ప్రొద్దు నాయెడలోనఁ దలఁతు నీయభిప్రాయంబ “ఎందుండివచ్చెదు, ఎందుల కేగెదు?” నాకు నియమించి కొని వచ్చుకూ డేల కడిచె దీవు. భార. ఆది.

భవిష్య—అప్పురుషుఁ డేగు, హింస చేసినవారలయేగుగతికి- భార-

భవిష్య—"దీనికి మొదలెయ్యది నాకుం దెల్లముగఁ జెప్పుఁడు తీర్చెద-
భార—నీచెలికాఁ డిమ్ముల నున్న చంద మేర్పడఁ దెలిపెద నేతె
మ్ము కొన్ని దివసంబులకున్, దశ—

వర్తమానసామీ—నిన్ను వధించి యివ్వనము నెట్టనఁజేసెద నిర్భయం
బుగా—నీయుక్కును బీరము చూచెదఁ జక్క నిలుము—భార—ఆది-

త్రికాల—"ఎఱుఁగు మెల్ల ధర్మములకు నెందుఁ బెద్ద, యంద్రు సత్యంబు
ధర్మజ్ఞు లైనమునులు" భార-

తద్ధర్మ—ఇల్లాలు వంట వండును తచ్ఛీల—పువ్వు వికసించును. సంభావ-
ఇప్పుడు వాఁడు వచ్చును. సంప్రశ్న-వారు వత్తురా? సాతత్య-
వాయువు సర్వత్ర వ్యాపించును.

భూత—నలుఁ గాన మివ్వనంబున, వర్తమా—పలుకదు సఖులతోఁ లలీ
తాంగి.

భవిష్య—నలున కాని నళినదళనేత్ర వరియింప దట్టె-భార—

ధాతుస్వరూపనిరూపణము—స్వార్థకధాతువులు

సూ—తత్సమాచ్ఛికభేదమున ధాతువులు రెండువిధములు. ౧౭

సూ—సంస్కృతము లైనకొన్ని నామములును ధాతువులును—ఇంచు-
ఇల్లు-చేరుటచే, తత్సమధాతువు లగును. ౧౮

సూ—ఇంచు, ఇల్లు, ఇయ్-పరమగునపుడు అచ్చులకు సంధియగును. ౧౯

ఉదా—నుతి-నుతించు, కరుణ-కరుణించు, శయన-శయనించు, సంధి-
సంధిల్లు-భజ్-భజించు, రచ్-రచించు, మొద—

సూ—కొన్ని సంస్కృతము లైననామములకును ధాతువులకును, ఆచ్ఛిక
ధాతువులకును 'ఇంచు'పర మగుచో 'ఇయ్'వైకల్పికము. ౨౦

ఉదా—స్తుతి + ఇయ్ + ఇంచు = స్తుతియించు-స్తుతించు, ఇట్లు. సృజియిం
చు-సృజించు; నగియించు-నగించు-వసియించు-వసించు-మొద—

సూ—'ఇంచు' పర మగునపుడు సంస్కృతధాతువులతుది-ఇ-ఉ-ఋ-వర్ణ
ములకుఁ గ్రమముగా-అయ్-అవ్-అర్ ఆదేశము లగును. ౨౧

ఉదా—జి-జయించు, ద్రు-ద్రవించు లూ-లవించు, హృ-హరించు
తౄ-తరించు, ఇట్లు క్షయించు-భరించు-స్మరించు- మొ-

సూ—ఇంచు-ఇల్లు-పర మగునపుడు సంస్కృతధాతువుల ఉపధావర్ణము
లైన- ఇ- ఉ-ఋ- అనువానికిఁ గ్రమముగా-ఏ-ఓ-అర్- బహుళ
ముగా నాదేశ మగును. ౨౨

ఉదా—భిద్-భేదించు-భేదిల్లు, పుష్-పోషించు, వృధ్-వర్ధిల్లు-వృత్-
వర్తించు, ఇట్లు ఛేదించు- మోహించు- ద్వేషించు-బోధించు-
వర్షించు-హర్షించు-మొద- బహుళ మనుటచే సృజికి రాదు-
సృజించు-ఉపసర్గపూర్వమునకు వచ్చును. విసర్జించు

సూ—'భూ మొదలగు ధాతువులు కొన్ని యుపసర్గలం గూడి తెలుఁ
గునఁ బ్రయోగింపఁబడును. ౨౩

ఉదా—అనుభవించు-ఆలోచించు- విలపించు- అనుకరించు- ఆకర్షించు-
సంతోషించు-వ్యతిరేకించు-సంకోచించు-సందేహించు-మొ-

సూ—రంజాదులకు స్వార్థమున 'ఇల్లు చేరును

ఉదా—రంజిల్లు-భాసిల్లు-విలసిల్లు-రాజిల్లు-వర్ధిల్లు.

సూ—ఇల్లుతోఁగూడిన తత్సమాచ్ఛికధాతువు లకర్మకములు.

ఉదా—భేదిల్లు-రంజిల్లు, విలసిల్లు, తారసిల్లు-ఓరసిల్లు-సంతసిల్లు—

సూ—కొన్ని యాచ్ఛికనామములకు స్వార్థమందు 'ఇల్లించు' లు యథా
ప్రయోగంబుగ నగును. ౨౬

ఉదా—సంతోసించు సంతోసిల్లు, సంతసించు-సంతసిల్లు.

సూ—స్వార్థమందు 'ఇల్లించు' లతో గూడినయాచ్ఛికధాతువులును
కొన్ని గలవు. ౨౭

ఉదా—ఓసరిల్లు-తత్తఱిల్లు-తాలించు-సడ్డించు-ఆరగించు-మొ—

సూ—కొన్ని తత్సమాచ్ఛికములకు ఇల్లించులు-పర మగునపుడు 'గు' వర్ణము బహుళముగా నాగమ మగును. ౨౮

ఉదా—సన్నగిల్లు-ప్రాతగిల్లు-పంతగించు-చిత్తగించు-కోపగించు.

సూ—'గు' వర్ణాగమము వచ్చునపుడు కొన్ని ధాతువుల ఉకారమునకు అకారము బహుళముగా నగును. ౨౯

ఉదా—చేరు-చేరగిల్లు, ఒప్పు-ఒప్పగించు, ఒత్తు-ఒత్తగిల్లు-బహుళమను టచే దీనికి ఇకారము నగును. ఒత్తిగిల్లు.

సూ—'ఇల్లు' ద్విత్వలకారము బహుళముగా లోపించును. 30

ఉదా—రంజిలు-రంజిల్లు, చేరగిలు-చేరగిల్లు-మొద—బహుళ మనుటచే విలసిల్లు-సంతోసిల్లు-మున్నగుకొన్నిటి కీకార్యము రాదు

సూ—కొన్ని యాచ్ఛికధాతువుల నడిమి ఉకారము వైకల్పికముగా లోపించును. ౩౧

ఉదా—కలుగు-కల్గు- మునుగు- మున్గు- నేరుచు- నేర్చు- పూడుచు-పూడ్చు మొద-కొన్ని యనుట-అతుకు-పిదుకు-కొఱుకు-చదువు-ఇత్యాదుల లోపము రాదనుటకు.

ప్రేరణార్థక ధాతువులు

సూ—తత్సమాచ్ఛికముల కెల్ల ప్రేరణంబున 'ఇంచు' ఆగమమగును. స్వార్థేంచుతోఁగూడిన తత్సమధాతువు లిందు గ్రాహ్యములు.

సూ—ప్రేరణేంచు పర మగునపుడు వెనుక నున్న యేచకారమునకైన ను పకారము బహుళముగా నగును. 33

ఉదా—పోషించు-పోషింపించు, చూచు-చూపించు, ఇట్లు-ఇప్పించు, చొప్పించు-మొ—హెచ్చునకు రాదు, హెచ్చించు. మెచ్చునకు

వైకల్పికము - మెప్పించు - మెచ్చించు, రెండవదే ప్రాచీన రూపము.

మెచ్చించినయాజగజెట్టియితఁడె-చేసి నలిం గ్రాలఁగఁ గ్రీడసల్పి నిను మెచ్చించన్ దుదిన్-భార, మెచ్చించెదవే నపుడు నిన్ను సేబా సందన్-హార ఇట్లు విధియున్నను తత్సమములమీఁదఁ బ్రేరణేంచు సర్వత్రశ్రావ్యము గాదు. హరింపించు-గణింపించు-వంటివి కనరావు.

సూ—ప్రేరణేంచు పర మగునపుడు కొన్నితత్సమాచ్ఛికముల స్వార్థేం చు లోపించును. 3౮

ఉదా—రంజించు+ఇంచు, రంజించు. మేళగించు + ఇంచు=మేళగించు.

సూ—ప్రేరణార్థకము లైన-ఇంచు-చు-పు-లమీఁదఁ బ్రేరణేంచు వచ్చు టయుఁ గలదు. 3౯

ఉదా—అగు, కావించు-కావింపించు, చదువు చదివించు-చదివింపించు నేర్చు, నేర్పు-నేర్పించు, మొ—

సూ—ఇకారాదిప్రత్యయములను, ఎకారాదిక్రియావిభక్తులకును పర మగునపుడు ధాతువులతొలియచ్చుమీఁది ఉకారమునకు ఇకా రము బహుళముగా నగును. 3౬

ఆగమప్రేరణార్థకములైన-పు-చు-వర్ణములతోఁగూడినవి కూడ నిందు చేరును. ఈసూత్రము అవ్యయములు క్రియలు క్రియాజన్యవిశేష ణములు మున్నగు వాని రూపనిష్పత్తికిఁ గూడ నుపయోగించును.

ఉదా—కదుగు-కడిగించు, విడుచు-విడిపించు, అడుగు-అడిగెను, మొ—

బహుళ మనుట ఇకారము రానిపూర్వ ప్రయోగములకై.

ఉదా—వెలుఁగించెదవు-మగుడించెను-వినుపించు-కనుపించెను-ఎఱుఁగించి

సూ—'పూను' మొదలగువానికిఁ బ్రేరణమున-చు-ఇంచు-చేరును. 3౭

ఉదా—పూనుచు-పూనించు, కదలుచు-కదలించు,

సూ—పగులు మున్నగువానికి 'చు' వర్ణ మాగమ మగును. ౩౮

ఉదా—పగులుచు మెదలుచు-వినుచు- మానుచు-మొ- ఇకార మా
దేశ మగుచో-పగిల్చి-వినిపించెను.

సూ—కను మొదలగువానికిఁ బ్రేరణేంచు పర మగునపుడు 'పు' వర్ణ
మాగమ మగును. ౩౯

ఉదా—కను+పు+ఇంచు=కనుపించు-కనిపించు-ఇట్లు కాను-తిను-విను
కొను-మొ—ఇకారా దేశము-కనిపించు-మొ.

సూ—ప్రేరణమునఁ గొన్ని ధాతువులకు-ఇంచు-చు-పు-వర్ణకములును,
చు-పు-పర మగుచో ధాతువుల తుదివర్ణములకు యథావ్యవ
హారముగా లోపంబు నగు. ౪౦

ఉదా—అడఁగించు- అడఁచు, కుడిపించు-కుడుపు, తొలఁగించు-తొలఁ
చు, కదలించు-కదపు, మెదలించు-మెదపు, (చాఁగు) చాఁచు-
చాఁపు, (ఊఁగు) ఊఁచు-ఊఁపు, మొ—

సూ—'చు' వర్ణకము పర మగునపుడు-ఆడు-ఓడు-కూడు-ధాతువుల
డకారమునకు రేఫ మగును. ౪౧

ఉదా—ఆడు-ఆరుచు, ఓడు-ఓరుచు, కూడు-కూరుచు, 'ఇంచు' పర
మగుచో, ఆడించు-ఓడించు-కూడించు-

సూ—కొన్ని యువర్ణాంతధాతువులకు-చు-పు-పర మగుచో,యువర్ణ లో
పమును, వెనుకటి ఇకారమునకు ఉకారమును, బహుళము. ౪౨

ఉదా—బిగియు-బిగుచు తడియు-తడుపు, తెలియు-తెలుపు, మొద-
బహుళ మనుటచే నొక్కొకచో 'ఇంచు పర మగునపుడును
'యు' లోప మగును. బిగించు.

కలయు' ధాతువు తొల్లి అకారమధ్యము. కలసి-కలపెను-

కలయఁదిరిగి-మున్నగురూపములు భారతాదులందు గలవు. ఇది ఇకారమధ్యముగామాఱి, కలిసి-కలిపి-కలిపెను-కలుపు-కలిపించు- మున్నగు రూపములతో గ్రాంధిక మైనది. ఇట్లే మఱికొన్ని ధాతువులు ఉకారమధ్యములైనవి. ఉదా—నడచు - నడుచు-మొ— సకర్మకమైన- కురియు- అంతర్భావితప్రేరణము. ఇది, కురియించు- కురిపించు- అయినది. ఇట్లు ప్రేరణరూపములందు ఒవాలుభేదములు కనవచ్చును. వానికి శిష్టవ్యవహారము శరణము.

సూ—ప్రేరణమున చెడునకు-చు-పు-లును. పడునకు-చు వర్ణకము నాగమము లగును. అగుచో డకారమునకు శకటరేఫ మగును.

ఉదా—చెఱుచు-చెఱుపు పఱుచు. పడు తుదఁ గలవానికి నగును.
వెలుపఱుచు-చొప్పఱుచు- తేటపఱుచు-విశదపఱుచు- మొద—

సూ—'ఇంచు' పర మగుచో వెలువడు-చొప్పడు-ల డకారమునకు రేఫ మగును. ౪౪

ఉదా—వెలువరించు-చొప్పరించు.

సూ—రావించు-మొదలైనవి యథాప్రయోగముగా గ్రాహ్యములు.

ఉదా—వచ్చు-రావించు, అగు-కావించు, ఉండు-ఉనుచు-ఉంచు,పోవు, పుచ్చు-పనుచు-అనుచు (దీనికి ౧౧రూపములు) ఇచ్చు-ఇప్పించు, చినుఁగు-చించు-చింపు, నొచ్చు- నొంచు- నొంపించు-నొప్పించు దిగు-దించు-దింపించు, మోఁకారించు-మోఁకఱిల్లు- మోఁకఱించు, ప్రక్కలించు, పలవరించు, విన్నవించు, ఆలకించు-ఆలించు, ఇట్లనేకములు ప్రేరణమునందు రూపభేదము నొందినవి.

కొన్ని తత్సమములును గలవు. ఆజ్ఞాపించు-వర్తమానించు-మొ.

సూ—కోరు మొదలగు కొన్నిటికి ప్రేరణార్థకప్రత్యయము రాదు.

ఉదా—కోరు- వేడు-మీఱు- చను- కసరు-కొసరు- ఇది యాకృతిగ

ణము 'ఏఁగించు' అని నన్నయార్యుఁడు ప్రయోగించెను 'ఏఁగు' నిర్బిందు వని సబిందు వని మతభేదము.

శబ్దపల్లవ ధాతువులు.

సూ—ధాతు నామావ్యయములతుదఁ జేరి కొన్ని ధాతువు లర్థాంతరములను దెల్పును. అవియే శబ్దపల్లవము లనఁబడును. ౪౭

ఉదా—కొంపోవు-వర్పడు-ఆపోవు-తలపోయు-వెలువడు-కూర్చుండు-నిలుచుండు-పరుండు-విజయముచేయు-వేంచేయు-ఈయకొను-మేలుకొను-కుతకుతలాడు-ఐదుపదిసేయు-కనుఁబ్రామ-ఏపారు-చేపట్టు-చెరలాడు-చక్కఁజేయు-చవికొను-మొద-

సూ—అగు-మొద లగుకొన్నిటికి స్వార్థమందు 'తెంచు' అనుప్రయుక్తమగును ఉకారముమీఁది 'తెంచు' తకారము దకార మగును ౪౮

ఉదా—అగుదెంచు-చనుదెంచు-పోవుదెంచు, ఉకారము మీఁది దనుటచే-ఏతెంచు.

సూ—'వచ్చుట' యను నర్థమున- అరుగు- ఏగు- చను- ధాతువులకు తెంచు' చేరును. 'గు' వర్ణము వైకల్పికముగ లోపించును. ౪౯

ఉదా—అరుదెంచు-అరుగుదెంచు, ఏతెంచు-ఏగుదెంచు, చనుదెంచు-ఈ మూఁడుధాతువులకు వెళ్ళుట యనునర్థమందు 'తెంచు' చేరినప్రయోగము లరుదు.

'హంసకేతనుపాలికి నరుగుదేర-సవనాశ్వముతోఁ బురికేగుదెంచి యమ్మహీపతిఁ గాంచి-సపుత్రపౌత్రుండై చనుదెంచి-జైమినిభా. కాని, యిట్టిచోట్ల స్వార్థమందు 'తెంచు' చేరిన దని భావించుట యుచితము. నన్నయార్యుఁడు- మునిశాపదినంబులు పోవుదెంచె నం,భోరుహామిత్రుఁ డస్తగిరిఁ బొందెడు - ఆది. 2-199. అని. పోవుదెంచు స్వార్థముగఁ బ్రయోగించెను.

సూ— తెంచు' పర మగుచో, చువర్ణమునకు లోపమును, చొచ్చు-పుచ్చుల మీఁది తకారమునకు ద్విత్వమును బహుళము. ౫౦

ఉదా—పీచు-పీతెంచు, మొలచు-మొలతెంచు, నడచు-నడతెంచు, చొచ్చు-చొత్తెంచు, పుచ్చు-పుత్తెంచు. బహుళ మనుట, పూచు-కాచు- ఇచ్చు-మొదలగువాని కీకార్యము రాదనుటకు

సూ—క్రియాఫలము కర్తను జెందుచో ధాతువునకు 'కొను' బహుళముగా ననుప్రయుక్త మగును ఇదియే ఆత్మనేపదము. ౫౧

ఉదా—వండుకొను - చదువుకొను - పుచ్చుకొను - వ్రాయించుకొను. బహుళమనుటచే, క్రియాఫలము కర్తను జెందినా, తిను - భుజించు- ఇత్యాదులు కొన్నిటికి 'కొను' చేరదు చేరుకొన నందురుగాని, వాఁడూరికి వెళ్ళుకొనెను. వాడు తినుకొనెను. అనరు.

సూ— కొను' పర మగునపుడెల్ల ధాతువులతుది ఉకారమునకు ఇకారము వైకల్పికముగ నగును. ౫౨

ఉదా—వ్రాయించికొనెను-వ్రాయించుకొనెను- మొద—

సూ—'కొను పర మగునపుడు యువర్ణాంతధాతువుల యకారమునకు నకారము బహుళముగా నగును. ౫౩

ఉదా—చేసికొను-చేసుకొను-మొద. బహుళ మనుట యీసరాకాదేశము-టు-ను-పర మగునపుడు గూడఁ బూర్వకావ్యములఁ గనవచ్చుచున్న దనుటకు [1] యువర్ణాంతములకు ఇకార దేశము నిత్యమని చిన్నయసూరి చెప్పెనుగాని పూర్వగ్రంథములందు ఉకారముతోఁడి రూపములు గనవచ్చుచున్నవి. ప్ర. సూ. ౨౭

సూ—అనప్రయుక్తమైన కొనుధాతువుక్త్వార్థక రూపమునకు- క- కు-

1 కాని చేసట-మేసుట వంటివి వాడుకలో లేవు చెవికింపును గావు

అనునవి వైకల్పికముగా నాదేశము లగును. అగుచో, పూర్వ
మందున్న ఉకారము ఇకారము కాదు ౫౪

ఉదా—ఎత్తుక-ఎత్తుకు, ఎత్తుకొని-ఎత్తికొని, తీసుక-తీసుకు, తీసుకొని-తీసికొని, మొద—‘చండగతి నేగి యీడ్చుకు రండిప్పుడు కడంగి” మార్క (వ్రాఁతప్రతి) ‘ఉత్తరస్య కొనో ర్ధాత్రో: కం బుధాః కేచి దూచిరే” హరికా. చేసుక-చదువక- మొదలగు రూపము లెల్లెడఁ గలవు. చిన్నయసూరి యనుశాసనము చేయకున్నను, ఇవి దుష్టములు కావు.

పొరిది ఉకారము గూడుక సరి నేఁబది యయ్యె, అనంతు. టకారము వెట్టుక సంధిఁ జెందుఁ బ్రాణముతోడన్, అప్పక. గరళం బెత్తుక క్రోలఁ గాఁ దలఁచితే, రామా, వఁ బడి చిక్కు టొండె నల వచ్చుక పోవుట యుండె, పంచత. శరధుల్ చుట్టుక ముమ్మొహూర్తమున, జైమిని. ఒగి నేఱు తల మోచి యొం డెద్దుపెట్టక పట్టు. సుత్రామఁ బట్టి యీడ్చుక వచ్చి, రాజశే. చెట్ట పట్టుక వేలినట్టిదిట్ట ఆం-భా- అహంకారము మీఱఁ గంకణము గట్టుక యుండెను, సుభ. కొంగవాల్నఱకు లంగళులఁ బట్టుక-ఆను. ఇడుక-పట్టుక-రుక్మి, అచ్చ. ఇట్లు వందల కొలఁది ప్రయోగములు కలవు.

ఎత్తుక-తీసుక-వంటిరూపములు చిరకాలముగా దక్షిణమండలములలో వాడుకయందున్నట్లే ఎత్తుకుపోయెను-పట్టుకువచ్చె నన్నట్లు కువర్ణాదేశము వచ్చినరూపములును బహుకాలముగా నుత్తరమండలముల వాడుకలో నున్నవి. సాధుత్వమునెడ భేదము లేదు. ప్రాచీనలాక్షుణికు లంగీకరింపకపోయినను, అవి కవిప్రయుక్తములై గ్రాంథికములైనవి. వానివలె నివియుఁ బ్రయోజ్యములై గ్రాంథికములు కాఁదగును. ఇప్పటివారు “ఎత్తుకుపోతివి-తీసుకుపోయెను” అనురీతిని ప్రయోగించుచున్నారు.

సూ—సకర్మకముల తుమున్నంతరూపములపై కర్మార్థమందు 'పడు' అనుప్రయుక్త మగును. ౫౫

ఉదా—చేయఁబడు-రచియింపఁబడు-నిర్మింపఁబడు- మొ—కాని 'నాచే నన్నము తినఁబడెను' అనియు. అకర్మములపై 'పడు చేర్చి "వానిచే రాఁబడెను-వీనిచేఁ బోఁబడెను" అనియు, ప్రయోగింపరాదు. వాడుకలోను లేవు. ప్ర.సూ. ౨౦A. ప్రయోగములును మిక్కిలితక్కువ.

సూ—కొన్నితుమున్నంతములపై భావార్థమందు 'పడు' చేరును. ౫౬

ఉదా—అది కనఁబడదు. నీమాట నాకు వినఁబడదు ఎద్దు తిరుగఁబడెను. 'ధృతరాష్ట్రుఁడు' వారలమత మనుష్ఠించుంగాక మరలం బడునే" భార—

సూ—పడు-కొను కొన్నిటికి స్వార్థమందే వచ్చును. ౫౭

ఉదా—నిలువఁబడు-పడుకొను-పేరుకొను- మొ—

సూ—నశించుట యర్థము గల-అఱు-ఏదు-ధాతువులు నామవాచకములపైఁ జేరి యభావద్యోతకము లగును ౫౮

ఉదా—సిగ్గఱు-పెంపఱు పెంపేదు-సుఖమేదు- మొ—

'పారం బేదనివంత' మొదలగుచోట్ల ఏదుధాతువునకు కలుగుట యర్థము-ఏదని=లేని. రఘుకుమారు నేదిరి దాదుల్—మొదలగుచోట్ల పెంచుట యర్థము.

క్రియాజన్యవిశేషణములు.

సూ—భూతార్థమునందు ధాతువునకు 'ఇన'వర్ణక మాగమ మగును. ౫౯

ఉదా—వచ్చిన-చేసికొనిన- తెలియఁబడిన- మొ—

సూ—వ్యతిరేకార్థమున 'అని' వర్ణకమగును.

సంధి నిత్యము. స్త్రీ, చదివినది*-చదువుచున్నది-చదువఁగలది-బహువచనరూపములు వెనుకటిరూపములవలెనే యుండును.

చిలుక చదివినది * చదివినవి, చదువుచున్నది- చదువుచున్నవి, చదువఁగలది- చదువఁగలవి.

మొదటిగుంపులోనిపువ్వుగుర్తు గలరెండురూపములును ప్రథమ పురుషక్రియలుగాఁ బూర్వమే మాఱినవి. ఇఁక రెండవగుంపులోనిపువ్వుగుర్తుగలవి వాడుకలో-డ-ర-వర్ణములు లోపింపఁగా — చదివినావు-చదివినారు చదివినాను-చదివినాము-అనునట్లు మధ్యమోత్తమపురుషక్రియలుగా మాఱినవి. ప్రయోగములు మున్నే చూపఁబడినవి. మూఁడవగుంపులోనిపువ్వుగుర్తు గలవి మహత్యమహత్తుల సమానములైన వనుట విదితము-ఇట్టివానిలోని నవర్ణము నిండుసున్నయగుట కలదు. ప్ర సూ. ౨౮. కావునఁ బకరణాదిని చేర్కొన్న అద్యతనభూతకాల క్రియావిభక్తులయొక్కయు క్రియారూపములయొక్కయు సంప్రదాయమిది యని తెలియునది.

భావార్థకములు.

సూ—ధాతువునకు భావార్థమందు ట వర్ణకమును వ్యతిరేకభావార్థమునందు 'అమి' వర్ణకమును ఆగమము లగును. ౬౬

ఉదా—వండుట-వినుట-చేయుట వండమి-వినమి-చేయమి-మొ—

ఇవియు నీక్రిందఁ జెప్పఁబోవునవియు భావార్థకనామవాచకములవఁబడుచు వాక్యములందు కర్త లగుచున్నవి.

సూ—అనుప్రయుక్తమైనకొనుధాతువునకు వైకల్పికముగా 'కోలు ఆదేశ మగును. ౬౭

ఉదా—వేఁడుకోలు-వేఁడుకొనుట, పుచ్చుకోలు-పుచ్చుకొనుట, మొ-

సూ—— ట' వర్ణకము పర మగునపుడు 'ఉండు' దువర్ణమునకు లోప మును, అను మొదలగువాని నువర్ణమునకు నిండుసున్నయు వైకల్పికము ౬౮

ఉదా——ఉంట-ఉండుట, అంట-అనుట వింట-వినుట, కొంట-కొనుట, కంట-కనుట తింట-తినుట, చంట-చనుట, మన్వాదులు కొన్నిటి కీవిధి చెల్లదు. మను-మనుట. నన్నయభారతములో నీరూపములు లేవను కారణమున అథర్వణాహోబలులు అంట-కొంట- మొద లయినవి యప్రయోజ్యము లనిరిగాని తిక్కనాదులువీనిని బ్రయో గించిరి. కొన్ని యెడల లాక్షణికుల దారి వేఱు, కవులదారి వేఱు ననుట కిదియొక దృష్టాంతము శిష్టలోకమును గవులును, కవులను లాక్షణికులు ననుసరించుట సంప్రదాయము. కాని, లా క్షణికులును గొందఱు నిరంకుశులై సూత్రించిరి.

మము వడి దాఁకెదం బిలుకుమార్చెద నంట-పొలికల నిది గంట నిధానంబు గంట గాదే మనకున్-సుజనవత్సల నీవిటు లంట-పరి శాంతి యొనర్చుకొంటయున్- పాండునృపాలు పాలు కై కొంటయె చా లు, కుందేలు దింట లోపల సెటింగి' భార, తొంటికతలయందు చెప్పఁ గా వింట గలదు-చంట నీయుర మానక చంట దగునె, సారం—

సూ——కొన్ని ధాతువుల 'ఇంచు' చువర్ణమునకు భావార్థమున 'పు' వర్ణక మాదేశ మగును. ౬౯

ఉదా——ఆరగించు-ఆరగింపు-ఇట్లు బెదరింపు-తెగింపు- ముగింపు-మొ—

సూ——ధాతువునకు భావార్థమందు అడ" ప్రత్యయము నాగమ మగును. ౭౦

ఉదా——చెక్కు+అడ=చెక్కడము - ఇట్లు ముట్టడము - ప్రేలడము 'అడ' యొక్క పూర్వరూపము 'అట'

ఉదా—ఇఱుకు+అట=ఇఱుకటము- ఇట్లుత్రవ్వటము మొద. కాని, లాక్షణికులు కొందఱు అడ ప్రత్యయమునే విధించిరి. తిక్కన సూరనలు అటాంతములు వాడిరి. రెండును వాడుకలోఁగలవు

ఇందు కథర్వణవచనము—

'ప్రసిద్ధిగా మడాన్తత్వం ప్రతీతం నతు గీయతే క్వచి దింప్వన్త తాం కేచి దూచిరే నహి మే రుచిః"

సూ—కొన్నిటికి భావార్థమందు ఉ-డు-వర్ణకములు నగును. 20

ఉదా—కుట్టు + ఉ=కుట్టు. ఇట్లు ప్రోచు- పేర్చు- కొట్టు- తిరుగు పెట్టు కట్టు+డు=కుట్టుడు-ఇట్లు పెట్టుడు-తిరుగుడు- త్రోపుడు- మొ- సూ కృప్రత్యయాంతములు కృత్ప్రకరణమున.

ఇందుకుఁ బ్రమాణప్రయోగములు మఱికొన్ని

భావమునఁ బ్రోచు ప్రోచుట ప్రోవడ మన-ఆం-భా. మోవ డం బనంగ మోచుటయును ఆం. ర. పే ర్చునఁ బ్రతిలేక గర్జు నతి శూరుఁ గుమారు-నన్నె-కుమా—ఆ. 12.

కాఁగిలింపు- త్రవ్వటము- చెక్కడము-వంటివి పూర్వకావ్యముల వంద లున్నవి. ప్ర. సూ. ౨౨.

చెక్కుట వంటి టప్రత్యయాంతము లిపుడు వాడుకలో లేవు. చెక్కడము వంటి అడప్రత్యయాంతము లున్నవి. కావునఁ బ్రయోగ వ్యవహారసిద్ధములైన యివి యసాధువులు కావు. నన్నెచోడుఁడు "కోరు కు-చెఱుకు-పచుడు-మొదలుగా భావార్థకము లైన డుప్రత్యయాంత ములను బ్రయోగించెను.

ధాతువులమార్పులు.

అవ్యయప్రకరణమందును, క్రియావిభక్తులపట్టికలందును, తరు వాతను, విధింపఁబడిన-ఇ-ఎ-అ- మొదటఁ గలప్రత్యయములును, తక్కిన

హలాది ప్రత్యయములు కొన్నియుఁ బర మగునపుడు ధాతువులకు వచ్చుమార్పులు పెక్కు చూపితిని మిగిలినవాని నిందు సూచించు చున్నాను. అనుక్తము లయినరూపముల నుదాహరించిన వానినిబట్టి యూహించునది.

సూ—ఇకారాదులు ఎకారాదులు నగు ప్రత్యయములు పరమగుచో
అగు-పోవు-ధాతువుల తుది హల్లునకు యకారము వచ్చును 22

ఉదా—అగు+ఇ=అయు+ఇ=అయి పోవు+ఇ=పోయు+ఇ=పోయి
అయినన్-అయిన, పోయినన్-పోయిన.

సూ—ఎకారాది ప్రత్యయములు పర మగునపుడు, అయి-అయు-ల
అకారమునకు దీర్ఘము గాని, యకారమునకు ద్విత్వము గాని
వచ్చును. 23

ఉదా—ఆయెను-అయ్యెను-ఆయెడున్-అయ్యెడున్-ఆయెడు-అయ్యెడు
ఆయెదరు-అయ్యెదరు మొద—అగు-పోవులకు విధించిన యకా
రము సకారము కాదు.

సూ—అచ్చు తెనుఁగునందలి-అయి-అవు-లకుఁ గ్రమముగా-ఐ-ఔ-లు
బహుళముగా నాదేశము లగును. 24

ఉదా—అయి-ఐ, అవు-ఔ, కయి-కై కవుఁగిలి-కౌగిలి ఇట్లు పైఁడి,
చౌకు, కైత, చౌతి, పైకము ఔదల మొ కొన్నిటిలోని
'అయ' 'ఐ' గా మాఱుటయుఁ గలదు. పయనము-పైనము,
బయలు-బైలు-మొద—

అగు-పోవు-ధాతువుల భూతకాలరూపములు-అయ్యెను-ఆయెను అయిరి-ఐరి, అయితివి-ఐతివి, అయితిరి-ఐతిరి, అయితిని-ఐతిని, అయితిమి-ఐతిమి, పోయెను-పోయిరి,

సూ—'తి' వర్ణకము పర మగునపుడు, 'పోయి' యివర్ణము వైకల్పి
కముగా లోపించును. ౨౯

ఉదా—పోతివి - పోయితివి పోతిరి -పోయితిరి పోతిని - పోయితిని
పోతిమి-పోయితిమి.

'బుద్ధి పుట్టదో నే నెటు పోతి ననియె-బసవ. 3-148.

సీతారామసుతా వి పోతే సుకుమార లంకా — కటకట
మోసపోతిఁ గదె కన్నులు మూయు మటన్న—సానం—

అ. ప్ర. ౨౫ సూత్రముచే యువర్ణాంతములకు తీసి- తీసిరన్-
తీసెదవు - మున్నగు రూపములును 30 సూత్రముచే చువర్ణాంతములు
కొన్నిటికి పిలువక - పిలువన్ - పిలువఁడు - మున్నగు రూపములు నగును

సూ—అకారాదిప్రత్యయములును మధ్యమపురుష-ము-డు - వర్ణకము
లును పర మగునపుడు-చు-ఇంచు-ల చకారమునకును తలఁచు
మున్నగు కొన్ని ధాతువుల చకారమునకును పకారము బహు
ళముగా నాదేశ మగును.

ఉదా—అణఁచు, అణపఁక-అణఁపన్-అణఁపని-అణఁపఁగలఁడు-అణఁపఁ
గలదు-అణఁపఁడు-అణఁపకుము - అణఁపుము - అణఁపుడు - అణఁ
పమి - ఇట్లే - పోషింపక - పోషింపన్ - పోషింపుము - మొ—
తలఁచు, తలఁపక-తలఁపన్-తలఁపఁగలఁడు - తలఁపుము మొద—
ఇట్లు, కలఁచు-రేఁచు-నలచు-చాఁచు - భరించు-రప్పించు మొ.
బహుళ మనుటచే, హెచ్చు-మెచ్చు-దోఁచు- నోఁచు - ఎంచు-
మించు-మొదలగు కొన్నిటి చకారమునకు వకారపకారములు
రెండును రావు. ఏఁచునకు పకారము వైకల్పికము - ఏఁపక.
ఏఁచక. విఱుచు మొదలగు కొన్నిటి ప్రేరణచువర్ణమునకు
వకారము వచ్చును- విఱువక-విఱువన్-మొ— 'అడ అకారాది

ప్రత్యయములలోఁ జేరున కాఁచు- కాఁపడము వేఁచు-వేఁప
డము ప్రోచు- ప్రోవడము- ఇత్యాదు లూహ్యములు మఱి
యును గొన్ని తత్సమధాతువుల 'ఇంచు' చకారమునకును
కొన్ని యాచ్ఛికధాతువుల- చు- ఇంచు - చకారమునకును పకా
రము రానిప్రయోగములు భారతేతరకృతులందు కలవు

ఉదా—జయించరాదు- చెప్పించవచ్చు- మొ- ప్ర. సూ 23

సూ—అకారాదిప్రత్యయములు పర మగుచో అగు- వచ్చు- చొచ్చు-
ఇచ్చు-చూచు-లకుఁ గ్రమముగా, కా-రా-చొరు-ఈ-చూడు-
లును తెచ్చు నకు- తే- తేరులు నగును-అగుచో ఉకారేతరము
మీఁది ప్రత్యయాచ్చు లోపించును. 22

ఉదా—అగు+అక-కాక. అగు+అన్-కాన్. కాఁడు-కాదు-కాకుము-
కామి- మొద- ఇట్లే రాక-రాన్, చొరక-చొరన్, ఈక-ఈన్
చూడక-చూడన్,- తేక- తేరన్- మొద-

ఇచ్చున కీపట్టున నన్నయార్యుఁడు 'ఈ కారముచేసి ఈన్-
ఈఁడు- ఈను- ఈకుండెను- అనునట్లు ప్రయోగించెను తరువాతివారు
కొందఱు 'ఈయు' ఆదేశము చేసి "ఈయక- ఈయన్-" మున్నగు
రూపములను, మఱికొందఱు 'ఇయ్యి' ఆదేశముచేసి ఇయ్యక-ఇయ్యని-
ఇయ్యన్- మున్నగురూపములను, మఱికొందఱు 'ఇవ్వ ఆదేశముచేసి
ఇవ్వక- ఇవ్వన్- ఇవ్వరు-మున్నగు రూపములను వాడిరి. తుది వానికిఁ
బ్రయోగములు.

'దేవర వివరంబు తెరువరి తలవరి యెవ్వరు నివ్వరు నవ్వరనఁగ,"
అప్పక—2—196. ఇవ్వఁ దవ్వల నిఁక నేమి అవ్వ పలుక, రంగ
రా—2—ఇవ్వలేదు మర్యాదరా—ఈప్రయోగములనుబట్టియు లోక

ప్రసిద్ధవ్యవహారమును బట్టియు అకారాదిప్రత్యయములు పర మగున
పుడు ఇయ్యు వలెనే ఇవ్వుకూడ నాదేశ మగుట దోషము గాదు

సూ—ఏతెంచు మున్నగు వానిలోని తెంచునకును-తే- తేరు-లగును ౭౮

ఉదా—ఏతేక-ఏతేన్-ఏతేఁడు-ఏతేరక-ఏతేరన్-ఏతేరఁడు-మొ—

ఇట్లు అరుగుదెంచు- చనుదెంచు- మొద—

సూ—ము-డు-పర మగునపుడు- కా-రా-ఈ-తే-పో-లే-కో- వర్ణములు
దీర్ఘములకు హ్రస్వమును, మువర్ణకమునకు ద్విత్వమును డువ
ర్ణకము వెనుక నుండునరసున్నకు నిండుసున్నయు నగును. ౭౯

ఉదా—కమ్ము-కండు, రమ్ము-రండు ఇమ్ము- ఇండు, తెమ్ము-తెండు
పొమ్ము-పొండు, లెమ్ము-లెండు, కొమ్ము-కొండు ఇట్లు-పుచ్చు
కొమ్ము-పుచ్చుకొండు-మున్నగునవియు అరుగుదెమ్ము-అరుగు
దెండు- మున్నగునవియు నగును-

సూ—మఱియొకశబ్దముతోఁ గలియునపుడు 'కాన్ లోని దీర్ఘము
వైకల్పికముగా హ్రస్వ మగును ౮౦

ఉదా—చేయఁగన్-చేయఁగాన్, సరిగన్-సరిగాన్-మొద—

సూ—ము-డు-పర మగునపుడు అగునకు, కాదేశము వైకల్పికము ౮౧

ఉదా—కమ్ము-అగుము. కండు-అగుఁడు. వకారము ఔకారము చే
యఁగా, అవుము-అవుఁడు-ఔము-ఔఁడు అనియు నగును.

'అక్షపాదుఁడు రాయి యగు మనండె" శివరా కాని, యిప్పు
డీరూపము లడుగంటినవి.

సూ—అగునకు-కా-కావు-మఱియొకచోటను గనవచ్చును.

ఉదా—కాతన్-కావుతన్-అగుతన్, కావుట-అగుట.

సూ—అకారాదులు, దకారాదులు, ము-డు-ప్రత్యయములు పర మ

గునపుడు 'పోవు' వువర్ణము వైకల్పికముగ లోపించును. లోపిం
చుచో, అజాదిప్రత్యయములతోలియచ్చు లోపించును. ౮౩

ఉదా—పోవు-పోక-పోన్-పోని-పోఁగలఁడు-పోఁడు-పోదు; పోదురు — పోదువు- పోదును- పోదుము పోకుము- పోకుఁడు, పొమ్మా- పొండు పోమి- మొద. పక్షమున-పోవక-పోవన్-పోవని-మొ.

సూ—ము-డు-పరమగునపుడు పోవునకు-పొద-పద-ఆదేశ మగును. ౮౪

ఉదా—పొదము-పొదఁడు పదము-పదఁడు- ఈకడపటి రూపములు- పద-పదండి- యైనవి.

సూ—అకారాది ప్రత్యయములు- ము-డు- వర్ణకములును పర మగు
నపుడు-చచ్చు-నొచ్చు-లకుఁ గ్రమముగా-చా, నో-నోవు-బహు
ళముగా నాదేశము లగును ౮౫

ఉదా—చాక-చావక, చాన్- చావన్- చా గలఁడు - చావఁగలఁడు, చాకుము-చావకుము మొద — ఇట్లే నోక-నోవక- నొవ్వక, నోన్-నోవన్-నొవ్వన్-మొ — బహుళ మనుటచే- అఁడు-అదు మొదలగుకొన్ని తద్ధర్మార్థకక్రియావిభక్తులును ము-డు-ప్రత్యయములును, అని- అమి- వర్ణకములును పర మగునపుడు, చా-నో-లు రాఁదగవు. ఉదా-చావఁడు-చావరు-చావుము-చావుఁడు చావని-చావమి, నోవఁడు-నొవ్వడు-నోవరు-నొవ్వరు-నోవమి-మొ. ఇవియే గ్రావ్యములు.

సూ—అను-కను-లకుఁ గ్రమముగా, నా-కాన-వైకల్పికముగ నగును.
ము-డు పర మగుచోఁ గావు. ౮౬

ఉదా—నాక-అనక, నాన్-అనన్, నాఁగల-అనఁగల, నాఁడు,-అనఁడు, నాకుము-అనకుము, నాని- అనని, నామి- అనమి, మొద —

ఇట్లే కానక-కనక-కానమి-కనమి- మొ — అనుము- అనుఁడు-
కనుము-కనుఁడు ఇందు, నకారాదిరూపము లనుగంటినవి.

సూ—నేర్చు (నేరుచు) ధాతువునకుఁ గొన్నిభూతార్థములును, తద్ధర్మార్థకములు నగు ప్రత్యయములు పరమగునపుడు రేఫలోపమును అకారాదులు, ము-డు- పర మగునపుడు చులోపమును బహుళముగా నగును. ౮౨

ఉదా—నేచినన్- నేర్చినన్, నేచిన-నేర్చిన, నేచెను-నేర్చెను, నేచును-నేర్చును నేరక-నేర్వక, నేరన్-నేర్వన్, నేరఁడు-నేర్వఁడు-నేరను నేర్వను, నేరకుము- నేర్వకుము, నేరకుఁడు- నేర్వకుఁడు-మొద-బహుళ మనుటచేఁ బూర్వలాక్షణికులు విధించినను, నేచి-నేచెడున్ - నేరుము - నేరుఁడు - మున్నగురూపము లిపుడు గ్రామ్యములు గావు. ము-డు-పర మగుచో కొనుధాతు వనుప్రయుక్తముగా, నేర్చుకొనుము-నేర్చుకొనుఁడు-అని ప్రయోగించుటయే శ్రుతిరమ్య మగును. మఱియు 'నేర్చు' అనుప్రయుక్త మగుచో 'చేయనేరఁడు - చూడనేరను - అనునట్లు నిత్యముగా, చువర్ణలోపము చేయుట యుచితము.

సూ—అనుప్రయుక్త మైనకొనుధాతువునకు అకారాదిప్రత్యయములును, ము-డు-లును, పర మగుచో 'కో' వైకల్పికముగా నాదేశమగు ౮౩

ఉదా—కైకోక- తీర్చుకోన్- కైకోవు- కైకోఁడు- పుచ్చుకో-కైకోని-పక్షమున- కైకొనక- తీర్చుకొనక- తీర్చుకొనన్- మొద. వ్యస్తమయినపుడు 'కొను' నకు కోయాదేశము కనవచ్చును. "కాముం జేరికిఁ గోక క్రోధము నహంకారంబు" హార- జవ్వనంబిచ్చి

ముదిమిఁ గోఁజాల మనుచు'' విష్ణు, ఇట్లు-మేలుకో చేయించు కోన్-తారోక్న్- మొద-

సూ—పిలుచు మొదలగుకొన్నిటితుదివర్ణమునకులోపము బహుళము.

ఉదా—పిలక-పిలువక, పిలన్-పిలువన్-పిలఁడు-పిలువఁడు-పిలకుము-పిలువకుము పిలుసు-పిలువుసు- మొద- బహుళ మనుటచే, అని- అమి- పర మగుచో లోపము రాదు పిలువని- పిలువమి-ఈలోపమును వాడుకనుబట్టి చేయుట యుక్తము - ఇట్లు - నిలుచు - తలఁగు-మొ-

సూ—ము- డు- పర మగుచో లేచునకు లే యగును.

ఉదా—లెమ్ము- లెండు. (౭౯ సూ. హ్రస్వద్విత్వాదులు.)

సూ—ఉంపుట యర్థము గల కలుగుధాతువునకు వ్యతిరేకతద్ధర్మక్రియా విభక్తులును- అక- అను- అని- అమి- వడి- వర్ణకములును పర మగునపుడు 'లే' ఆదేశమగును. అజాదిప్రత్యయముల తొలి యచ్చు లోపించును.

ఉదా—లేఁడు- లేరు, లేదు-లేరు, లేదు- లేవు, లేవు-లేరు-లేసు-లేము, లేక-లేన్-లేని-లేమి-లేవడి.

సూ—'వడి' తప్పఁ దక్కినపై ప్రత్యయములు పర మగుచో వలచునకు ఒల్ల యగును ప్రత్యయము తొలియచ్చు పోవును.

ఉదా—ఒల్లఁడు-ఒల్లరు, ఒల్లదు-ఒల్లరు, ఒల్లదు-ఒల్లవు, ఒల్లవు-ఒల్లరు ఒల్లను-ఒల్లము, ఒల్లక-ఒల్లన్-ఒల్లని-ఒల్లమి-'ఒల్లమి[illegible]ల్లఁబా టనియుఁ గలదు. పైని జూపిన రెండుధాతువ[illegible]పములును వ్యతిరేకార్థకము లని తెలియునది.

సూ—మవర్ణాదిక్రియావిభక్తులు పర మ ధాతువుల తుది చు వర్ణ

మునకు తువర్ణము వైకల్పికముగా నాదేశమగును. దువర్ణము లోపించును. ౯౩

ఉదా—చూతురు- చూచుదురు, చూతువు- చూచుదువు, చూతురు- చూచుదురు, చూతును- చూచుదును, చూతుము- చూచుదుము, ఇట్లు-పిలుచు-నిలుచు- పెంచు-ముంచు- దంచు- ఆకర్ణించు- వచ్చు-చేయించు-చించు-వసించు- తెచ్చు-ఇచ్చు- మొద—

సూ—కొన్ని యువర్ణాంతములయువర్ణమునకు 'తు' వర్ణమును దాని మీఁదిదువర్ణమునకు లోపమును ప్రసిద్ధమై కనవచ్చును. ౯౪

ఉదా—చేతురు-చేయుదురు, చేతువు-చేతును-చేతుము- మొద—

ఇట్లు-వ్రాయు-కోయు-వేయు-త్రోయు-మొద—

చేతురు కోతు రిత్యాదు లసాధువులని చిన్నయసూరి చెప్పెను గాని పూర్వకృతులం దిట్టివి వంద లున్నవి. ప్ర°సూ. ౨౪

కుడిచిన చోటికిఁ గొఅఁత సేతు' సభా-2-138. వ్రాఁత ప్రతులందున్న యీనన్నయార్యుని ప్రయోగమును కూర్పు వెపుడు" అని యచ్చులో దిద్దిరి. అది దుస్సాహసము.

'మండపము సంక్షోభింపఁగాఁ జేతుఁ గట్టలుకన్- విరా-2-281 ఈలిక్కన ప్రయోగమునకు నేతు, లేతు, అని దిద్దినపాఠము లచ్చుప్రతుల కెక్కినవి. చేతు రనిన-సన్ను తిసేతు-న్నె మధ—

-'దము పర మగునపుడు కొన్ని ధాతువుల తుది చువర్ణ యువర్ణములకు తవర్ణము విభాష నాదేశ మగును. అగుచో 'ు' దవర్ణము లోపించును.

ఉదా—చూఁ చూచుదము - పోషింతము - పోషించుదము-ఇట్లు చేయు-వచ్చు- త్రోయు-నొచ్చు-ద్వు- ఇచ్చు మొ. కొన్ని యనుటచే, కాంచు మొదలగువానికి రాదు.

సూ—రువర్ణము పర మగునపుడు ఆదేశతువర్ణముయొక్క ఉకారమ్ము
నకు లోపము బహుళము.

ఉదా—పోషింత్రు-పోషింతురు చేయింత్రు-చేయింతురు-మొ-

బహుళ మనుటచే ఇచ్చు-మెచ్చు - మొదలగు మఱికొన్నిటికి నీకార్య మగును. ఇత్రు-ఇత్తురు-మెత్రు - మెత్తురు- (తకారలోపము) ఇత్రు నాయకద్వయమున కింది రేశ" అప్పక - మఱియు, చింతురు. మ్రింతురు- మొదలగుకొన్నిచోట్ల ఉకారలోపరూపము శ్రావ్యముగాదు

సూ—తద్ధర్మార్థక ప్రథమపురుష బహువచన రువర్ణము యొక్క ఉకార
మునకు హల్లు పర మగునపుడు లోపము వైకల్పికము ౯౨

ఉదా—ఘటింతు ర్పెద్దలు- చూడ ర్జనులు-మొద- ఇట్టి రూపములను
బాలసరస్వతి యుదాహరించెనుగాని యివి యిపుడు రుచింపవు

సూ—దువర్ణాదులు పరమగునపుడు ఉండునకు దులోపమును, అన్వా
దులనువర్ణమునకు నింబుసున్నయు బహుళము నగును. ౯౩

ఉదా—ఉందురు-ఉండుదురు అందురు-అనుదురు ఇట్లు తిందువు-విందు
ము-కందును-మొ- బహుళ మనుటచే 'దము' పర మగునపు
డు నీకార్యము వచ్చును. ఉదా—ఉందము- ఉండుదము, అంద
ము-అనుదము-కై కొందము-మొ-

సూ—భూతతద్ధర్మార్థకక్రియావిభక్తుల వకారమువిభాషనలోపించును

ఉదా—వచ్చితివి- వకారలోపము, వచ్చితి+ఇ=నిత్యసంధి- వచ్చితి -
ఇట్లే చేయుదువు-చేయుదు, చేసెదవు-చేసెదు.

సూ—ఉండన్వాదుల సున్నమీఁది ప్రథమపురుష బహువచన మైన
'దురు' దకారమునకు డకారమును మునకు లోపమును
బహుళముగా నగును. ౧౦౦

-ఉండురు- ఉం(డు- ఉందురు- ఉం(దు అందురు- అం(డు-అం దురు-అం(దు ఇట్లు కొందురు - కొం(దు మొద- మూడు పురుషలలోని దు వర్ణమునకును వైకార్యము వచ్చునని కొందఱిని కొన్ని ప్రయోగములును గలవు కాని నీవుం దువు-నేనందును- మీరు తిం(డు-వంటివి శ్రావ్యములు కావు భారతములోని 'మాన్కొందును- కందును - ఆఁకొందును కొం డము' మొదలగు ప్రయోగములనుబట్టి ఉత్తమపురుషదకా రమునకు డకారము చేయుట యందముగా నుండునని కవిసం శయ విచ్ఛేదకారుఁడు చెప్పెను గాని యదియును నేఁడు శ్రా వ్యముగాదు. ఇంతయేల సుపరిచిత మగుటచే అం(డు అనెడి రూపమొకటియుఁ దక్కఁ దక్కినవన్నియుఁ గర్ణకఠోరములే యగును. 'ఉం(డి యనుటకు- తల్లిదం(డులు రక్షింప దలఁచ కుం(డి''-భీమ-కొన్ని జిల్లాలలో నిట్టివాడుక కలదు.

సూ—తివర్ణాదిక్రియావిభక్తులు పర మగునపుడు ఉండునకు దులోప మును అన్వాదులనువర్ణమునకు నిండుసున్నయు వైకల్పికముగ నగును అగుచోఁ బత్యయతకారము టకార మగును ౧౦౧

ఉదా—ఉంటివి-ఉంటి ఉంటిని- ఉంటిమి అంటివి- అంటిరి- అంటిని- అంటిమి పక్షమున ఉండితివి-ఉండితిమి-అనితివి-అనితిమి-మొ- ట్లు కొను- కను- మొద- ప్రాచీనరూపములు శ్రావ్యములు కపోవుటచేతనే యర్వాచీను లంకఱును ఉంటివి మొదలగు [illegible]ములను వాడి రనుట తెల్లము-కాని-చంటివి-చంటిని- మొద లగు రు[illegible]ములు కనఁబడలేదు ఇవి అప్రయోజ్యములునుగావు

సూ—నకారాదిభూతె[illegible]యావిభక్తులు పర మగునపుడు అన్వాదుల ఇకారమునకు లోపము [illegible]ల్పికము. ౧౦౨

ఉదా—అన్నాఁడు-అనినాఁడు విన్నాఁడు-వినినాఁడు- తిన్నది- తినినది కొన్నావు- కొనినావు- కన్నాము- కనినాము- మొద- వెనుకఁ జూపిన అద్యతనభూతకాల క్రియలవలెనే అనినవాఁడు వంటివి అనినాఁడు-అన్నాఁడు అనురీతిని మాఱిన వని గ్రహించునది అనినయది-అన్నయది- అన్నది- వంటివి సమాసమందు అది శబ్దము చేరిన రూపములు. నిత్యసంధి వచ్చిన అన్నది-విన్నది వంటి రూపములు క్రియలుగాను మాఱినవి—

సూ—ఇనన్-ఇన-పర మగునపుడు ఉండి తొలియచ్చుమీఁది వర్ణములకు నకారమును అని మొదలగువాని ఇకారమునకు లోపమును వైకల్పికముగ నగును. అగుచోఁ బ్రత్యయముయొక్క ఇకారము లోపించును ౧౦౩

ఉదా—ఉండి+ఇనన్ ఉన్+నన్=ఉన్నన్- ఉండినన్, అని+ఇనన్-అన్+నన్=అన్నన్-అనినన్. ఇట్లు ఉన్న - ఉండిన విన్న- వినిన మొద—అన్యాదులు

సూ—ఇనన్- ఇన- పర మగునపుడు పడ్యాదుల తుదివర్ణమునకు అకారముతోఁ గూడిన ద్విత్వము వైకల్పికముగ నగును. అగుచో ఇన లోపించును ౧౦౪

ఉదా—పడి+ఇనన్=పడ్డన్, పడి+ఇన=పడ్డ ఇట్లు చెడ్డన్ - చెడ్డ మొదలగుపడ్యాదులు ఈకార్యము నగుధాతువునకు రాదు నగినన్-నగిన పడ్డవాఁడు 'పడ్డాఁడు అగుటకు- కింకం దానొకపుండు గెల్చుకడిమిం గీర్తింపఁబడ్డాఁడు'' హరి—

సూ— వలయు మొదలగుక్రియలకుఁ గర్తయగుభావమునందు ధాతువునకుఁ దుమున్నర్థకప్రత్యయము చేరును ౧౦౫

ఉదా—నీవు చేయవలయును. వాఁడు రాఁగూఁడదు మీరువిన దగదు.

ఇందు చేయన్- రాన్-విసన్- అనునవి క్రమముగా- వలయును-కూడదు-తగదు-అనువానికిఁ గర్తలగును ఇట్లే వలెను-నేము-వద్దు-తగును-అగును-వచ్చును-రాదు-చెలును- చెల్లదు-కూడును-కూడదు- మొదలయినవి వలయ్యాదులఁ జేరును

క్రియాప్రయోగవిశేషములు

సూ—ఏవ్యాది సంబంధమునందు భూతకాలక్రియలు భవిష్యదర్థము చెప్పును. ౧౦౬

ఉదా—నీవు రేపు వచ్చితివేని సొమ్మిచ్చెదను. ఈరాత్రిలో వాన కురిసెనా పంటలు పండును. మొద—

సూ—వ్యతిరేకతద్ధర్మార్థకక్రియలకు భూతార్థమందు అగుధాతువు భూతకాలక్రియలు బహుళముగాఁ జేరును. ౧౦౭

ఉదా—అతఁడు చేయఁడయ్యె- అది రాదయ్యె - నీవుండ వైతివి- మొ—బహుళ మనుటచే వర్తమానభవిష్యదర్థములందు అగు ధాతువు తద్ధర్మక్రియలు చేరినప్రయోగములును గలవని తెలియునది. మూఁడుకాలములకు భారతప్రయోగములు.

'కాన నీఁ జాల నయ్యెద వీని నేను వృష్టి లేదవు తద్విరహిం మ్మగుకామ్యక మొప్ప దయ్యెడిన్ ఇప్పలు కింకను నమ్మనేరనయ్యెద కనుట కోర్వఁ జాలఁ దయ్యెముఁ గమలనాభ యెఱుఁగఁజాల రయ్యెదరు చూడు తమ బంధు లగుట కృష్ణ పలు కైనను బలుకంగఁ జాలఁ డయ్యెను నకటా ఇట్టివి వాడుకనుండి తొలఁగిపోయినందున, అర్వాచీన కృతులలో నైనను దఱచుగాఁ గానరావు. కావుననే కొందఱు పండితు లిట్టిప్రయోగములయెడఁ గాలభ్రాంతిఁ జెందిరి.

సూ—పోవుధాతువు వ్యతిరేకతద్ధర్మార్థకరూపములు చేరుటచే వ్యతిరేకక్త్వార్థకములకు సహజధాత్వర్థము కలుగును. ౧౦౮

ఉదా — వాఁడు రాకపోఁడు = వచ్చు నని యర్థము. ఇట్లే లేకపోదు
ఉండకపోదు వినకపోదు. ఇవ్వకపోఁడు. మొ—

సూ — ఎల్ల క్రియాంతములమీఁదను ప్రశ్నార్థమున- ఆ- ఏ- ఏనా- లు
ను, సంశయార్థమున- ఓ- ఒకో- లును చేరును. ౧౦౯

ఉదా — ప్రశ్న- వాఁడు వచ్చిరా? నీవుండువా? మీరు పోఁగలరే? మేము
మాటిమే ?వేనా? రాముఁ డుండేనా? సంశ- వచ్చునో రాఁ
డో చెప్పెనో లేదో జూచునోకో- చేయునోకో- మొద—

ప్రాచీనాంధ్రమునందు ఏ-ప్రశ్నార్థకము అ-ఏవార్థకము అ
ర్వాచీనాంధ్రమునందు ఏ-ఏవార్థకము ఆ-ప్రశ్నార్థకము ఒకో-అకో-
ఒకొ-ఒకొ- అకొ- ఇవి యన్నియుఁ ప్రాచీనాంధ్రములోనివే

సూ — ప్రశ్నార్థకమైన ఏకారము క్రియయొక్క సహజార్థమును వ్యతిరే
కముగాను వ్యతిరేకార్థమును సహజముగాను మార్చును. ౧౧౦

కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే?
భూమిపైఁ బేరైనం గలదే సేవింతకుఁ జాలుట యెవ్వరు నెఱుఁగరే? మొ—

సూ — ప్రశ్నార్థకమైన 'ఆ'తోఁ గలిసినపుడు వ్యతిరేకోత్తమపురుష
క్రియలకు సహజధాత్వర్థము కలుగును. ౧౧౧

ఉదా — నేను కూడా రానా?—వత్తునా? మేము వెళ్ళమా?=వెళ్ళుదుమా
అడవులఫలమూలాదులు చెడఁదినినా? విఱుగఁద్రొక్కనా, చెట్ల
చెఱచనా?" రా-6-76 శ్రీని బ్రశ్నించినపు డుత్తరమండలముఁ
వా రేకారము చేర్తురు నేను జెప్పనే? చెపుదునా?— ఇట్టిక్రి
య లర్వాచీనసంప్రదాయసిద్ధములు. భారతమునందు- "రారా
జం జెఱకుఁ బాపరా, ఇత్యాదిస్థలములందు " పాపినవారు కా
రా ?" యనరీతి నర్థము వచ్చును.

సూ—ఆశీశ్శాపములందు ధాతువులకు వచ్చు – ఎదును – తను – వర్ణక ములద్రుత మచ్చు పర మగునపుడు మకార మగును. ౧౧౨

ఇది చిన్నయసూరి మతము ననుసరించినసూత్రము ప్రాచీన మతము వెనుకఁ దెలుపఁబడినది

ఉదా—శుభం బయ్యెడు మని మేలు కలుగుత మని నాకలోకంబున నుండి కూలెదుమని– కూలుతమని– మొద–

సూ—ఆశీరాద్యర్థములందు తద్ధర్మార్థకక్రియలపై కాతన్–కావుతన్–కాక–యనునవి చేరును అచ్చు పర మగునపుడు ద్రుతము మకార మగును ౧౧౩

ఉదా—పోషించుఁగాతన్–రక్షించుఁగాత మని ఏలుఁగావుతన్–ఏలుఁగావుతమని వర్ధిల్లెదవుగాక. మొద–

ఇవియును కళ లైనట్లు శాసనాదులవలనను కేతనకవిలక్షణము వలనను దెలియును. చేయుఁగాతయని – చేయుగావుతమనఁగన్ – కాని యివి క్రమముగా ద్రుతాంతములుగా మాఱినవి కాత– కావుత– వ్యస్తముగాను బ్రయోగింపఁబడును. జనార్దనుండు ప్రీతుండు గాత భార – మేలు గావుత. కాక యనుదానికి సందర్భమునుబట్టి యర్థము మాఱును.

ఉదా—అవుఁగాక = అయితేనేమి కానిమ్ము చెప్పితివిగాక = చెప్పినను, ఇట్లే యర్థము లూహించునది కొందఱు 'తను చేర్చునపుడు ధాతువులకు మార్పు లేదుఁగక 'ఈయుతన్–ప్రోచుతన్–అగుతన్' అనువిధమున నపప్రయోగములు చేయుచున్నారు ఈవుతన్ – ప్రోవుతన్– కావుతన్ – అనువిధముగా మార్పు లెఱిఁగి ప్రయోగింపవలెను.

సూ—తుమున్నర్థక మైనయవ్యయము గూడ శాపార్థకమై విధ్యర్థము
నం బ్రయోగింపంబడుట కలదు. ౧౧౪

ఇట్టిదేవే-ద్రుమవలన నీవేమిఫలము నడసెదవు చాలు నీవాంఛ పాడుగాను' హారవి 7 22 పూని యేతువె నీపూన్కి బుగ్గిగాను, మిగుల నెత వెట్టెదు నీ దొరతనము తుంగిపోవను మరుండా నీచేతి విలు మంటం గలయన్ కోకిలా నీయిల్లు కూలిపోను నీలా — నీకడుపు కాల-సదుంప తెగ మొద. ఆశీరర్థమందును ఇది వాడుకలోఁగలదు నీయిల్లు బంగారుగాను- మొద—

సూ—తద్ధర్మార్థకక్రియావిభక్తులలో అనుబంధమైన 'ఎద కు ఏ
ఆదేశము వైకల్పికముగా నగును ౧౧౫

ఉదా—నవ్వెదరు-నవ్వేరు అలిగెదవు-అలిగేవు- మొ— ప్ర సూ. ౩౫

సూ—అమహద్వాచకములు కర్త లగునపుడు భూతతద్ధర్మార్థక
క్రియారూపము లేకవచన బహువచనముల సమానముగా
నుండును. ౧౧౬

ఉదా—పక్షి కూసెను - పక్షులు కూసెను, చెట్టు కూలును - చెట్లు
కూలును, మొ— (చూ ౧౫౬ పట్టికలు)

సూ—సంప్రార్థనంబునందు-ము-డు-వర్ణకములకు-అ-ఆ-ఇ-ఈ-వైకల్పి
కముగఁ జేరును ౧౧౭

ఉదా—చేయుము- చేయుమా- చేయుఁడి-చేయుఁడీ-మొద — పశ్చిమ
మండలమువారు రండా-చెప్పండా, యని యందురు 'అవః
రింపుము రూపాంతరము — అవధారు, కన్నడపదము.

సూ—విధిప్రార్థనంబుల అండి పర మగునపుడు మధ్యమ వ్యతిరేః
మధ్యమపురుష ము-డు-వర్ణములకులోపమువైకల్పికము.౧౧ -

ఉదా—చేయుము చేయు+అండి=చేయండి-చేయు డు+అండి=డువర్ణ ముతో బిందువు పోవును చేయండి-చేయకుము + అండి=చేయకండి చేయకుండు+అండి=చేయకండి ఇట్లు వినండి-వ్రాయండి-పోకండి-చూడకండి-మొ— అండి పూజ్యార్థక మైనయవ్యయము ఏకవచన బహువచనములందు సమానముగా గౌరవార్థకమై చేరును ఎదుటివారిని సగౌరవముగా సంబోధించునపుడు సంజ్ఞాక్రియావాచకాదులపైఁ గూడ నిది చేరుట కలదు ఉదా=పంతులుగారండి ఏమండీ దయచేసినారండి మొద —
దీనికి దీర్ఘమును వచ్చును ఏమండీ మాటాడరు మొ—

సూ— అను ధాతురూపములతోఁ గలియునపుడు ప్రార్థనాద్యర్థకము వర్ణకమునకు వెనక నున్న ఉకారము వైకల్పికముగా అకార మగుటయుఁ గలదు ౧౧౯

సీ. భుక్తిచేసినవెన్కఁ బోవచ్చు నని చెప్పు, నబలను నీవు చేయ మని త్రోసి " పార్వ-ఉండమని మధు-దా- ఇట్టివి వాడుకలో సుప్రసిద్ధములు

సూ—అమ్మాదులు పర మగునపుడు మధ్యమ-ము- డు- వర్ణకములకు బహుళముగా-వు-రు-వర్ణములు క్రమముగా నాదేశములగును అగుచోఁ బూర్వమం దున్న ఉకార మకార మగును ౧౨౦

ఉదా—వినుము+అమ్మ=వినవమ్మ చెప్పుఁడు+ అమ్మ= చెప్పరమ్మ ఇట్లు-పోషింపవయ్యా-రక్షింపరే- తెలుపవో- మొ—

అమ్మ-అయ్యా-ఎ-ఏ-ఒ-ఓ-ఒక్కో- మొ— అమ్మాదులు బహుళ మనుటచే 'ఇమ్ము' ములోపమున ఇకారమునకు దీర్ఘము.కానీవమ్మా రానీవయ్యా- మొ—ఈకార్యము రాని తెలుపుమమ్మా - రండయ్యా-యనుప్రయోగములును గలవు పైఁపుమయ్య ముకుందా భార—

సూ—ఈకార్యము వ్యతిరేకమధ్యమపురుషక్రియల తుదనుండు-ము-
డు-వర్ణములకు ఎ - ఏ - పర మగునపుడు వచ్చును గాని
పూర్వమందున్న ఉకార మకారము కాదు ౧౨౧

ఉదా—వినకుము+ఎ=వినకువె వినకుఁడు+ ఏ = వినకురే ఇట్టి ప్ర
యోగములు పూర్వకావ్యములందు మాత్రమేకలవు

సూ—అమ్మాదులు పర మగునప్పుడు కద మీఁద వు వర్ణముచేరు
టయుఁగలదు ౧౨౨

ఉదా— తెల్పఁగదవమ్మ- తెల్పఁగదమ్మ-ప్రోవఁగదవన్న - ప్రోవఁగదన్న-
తెల్పఁగదవే- తెల్పఁదే- మొద—

సూ—ఉభయప్రార్థనార్థక క్రియాపదముల తుదివర్ణమునకు వెనుక
నున్నయచ్చునకు దీర్ఘము వైకల్పికము ౧౨౩

ఉదా—చూతాము-చూతము ఉందాము-ఉందము మొద—

విన మేకై వడిఁ జావఁగగ్లెఁ జెపుమా విందాము నిక్కంబుగన్
చెప్పఁగన-ఆనందమయిలమై యాడుదాము ? పుష్పశయ్యలమీఁదఁబొం
దుదాము పట్టాభి-అలమాటలాడుదాము రాధికా-కోటలో పల నిల్తా
మిటు గానిచో రంగారా-ఇట్టిప్రయోగము లెన్నోకలవు

సూ—తుమున్నర్థకావ్యయములమీఁది 'ఇమ్ము నకు ఈ వైకల్పిక
ముగ నగును ౧౨౪

ఉదా—చేయనీ-చేయనిమ్ము పోని-పోనిమ్ము ఇట్లు కానీ-రానీ-దీని
మీఁద అండి చేరుచో కానీయండి-రానీయండి

సూ—రమ్ము-పొమ్ము-తెమ్ము-లెమ్ము-లకుఁ గ్రమముగా రా-పో-తే-
లే-వైకల్పికముగ నాదేశము లగును ఇవిభృశార్థమున ద్విరు
క్తములు. ౧౨౫

ఉదా—రా-రమ్మ్న పో-పొమ్మ్న తే-తెమ్మ్న లే-లెమ్మ్న రారా-పోపో-తేతే-లేలే

సూ—అనుప్రయుక్త మగునపుడు 'కొమ్మ్న' నకు 'కో' వచ్చును

ఉదా—పుచ్చుకో-పుచ్చుకొమ్మ్న-తీసికో-తీసికొమ్మ్న-మొ—

సూ—ఏకవచనబహువచనాంతము లైనవీని కామ్రేడితము పర మగునపు డీకార్యము గలుగును. ౧౨౮

ఉదా—రారమ్మ్న-రమ్మ్నరమ్మ్న-రారండు-రండురండు, ఇట్లు పోపొమ్మ్న పోపొండు, తేతెమ్మ్న-తేతెండు లేలెమ్మ్న-లేలెండు, కోకొమ్మ్న కోకొండు. రాపొమ్మ్న- రాపొం డనియుఁ బ్రయోగములు గలవు.

సూ—ప్రార్థననిరసనాదులందు రా' పర మగుచో రమ్మ్న-పొమ్మ్న-మొదలగువానికి- రా- పో- మొదలయినవాదేశములగును

"రారా నందకుమారక-పోరా నాతండ్రి యిపుడు-తేరా కుల మునకుఁగీర్తి-లేరా యిప్పటికినైన- కైకోరాపూజలు-రారా ప్ర ల్లదము లేల రణమొనరింపన్-పోరా మఱుమాట వలదు'
ఇత్యాదులు కావ్యములలోనివి

సూ—ఉండును- చనును - అనుక్రియలకు కాళ్వర్థక మైన ఏకారము పర మగుచో తొలియచ్చుమీఁది వర్ణములకెల్ల వైకల్పికముగా ద్విత్వనకార మాదేశ మగును. ౧౨౯

"పురుషార్థంబునకు హానిపుట్టకయున్నే, మునీంద్ర సీకుఁ జన్నే నళినాక్షులందు మది నిల్పఁగ, (అనుప్రయుక్తమైన కొనునకు అహితమున్ భయమున్ దొరకొన్నె నాకు భార—పక్షమున-ఉండునే-చనునే-దొరకొనునే-మొద—

సూ—నిశ్చయార్థమునందు క్రియాపదముల వెనుక, ఆక్రియల తుమున్న ర్థకరూపములు ఏకారముతోఁ గలిసి చేరును ౧౩౦

ఉదా—రానేవచ్చెను-రానేరాఁడు-పోనేపోవును-చేయనేచేసితిని

సూ—'కంటెన్' పర మగునపుడు కొన్నియెడల భూతార్థకక్రియా జన్యవిశేషణముమీఁది అమహద్వాచకమైన 'అది' శబ్దము లోపించుటయుఁ గలదు ౧౩౧

కుడిచినకంటెను క్షేత్రము పడసినతెఱ వధిక మంద్రు' విజ్ఞ— విభుని బంచినకంటెను హరి మనుపకుండినకంటెఁ గల్మషము గలదె విక్ర—సిద్ధియుఁగన్నకంటె, కుమార— ఇట్టిప్రయోగములు తెలుచుగాఁ గానరావు వ్యవహారములో లేవు. పక్షమున, కుడిచినదానికంటె-మొదలగురూపము లగును.

సూ—కొఱకున్- కంటెన్- పొంటెన్ - పర మగునపు డొక్కొకచో భావార్థక టవర్ణకము లోపించుటయుఁ గలదు- ౧౩౨

చేయుకంటెన్-భార-ఉ- భూమి పాలించుకొఱకునై పుట్టినాఁడ, విష్ణు-పతి కలుగుకంటె సౌఖ్యము సతులకు నొండొకటి కలదె, విక్ర-ఏప గిదిని బ్రదుకరాదె యిటు చెడుకంటెన్, హరి-అనృతవిక్రమముం బ్రక టించుకంటె, నిర్వ-పట్టె నిట్టలంబుగ జడిపట్టుపొంటె-పక్షమున పాలించుటకొఱకు-మొ—ఇట్టి టవర్ణలోపప్రయోగము లిపుడు లేవు. భూత తద్ధర్మక్రియాజన్యవిశేషణములమీఁదనే పై విభక్తులు చేరునని ప్రక్రియ చెప్పినను జెప్పవచ్చును.

సూ—ఒక్కొక్క-చో, క్త్వార్థకము హేత్వర్థక మగును ౧౩౩

ఉదా—ఏఱు పొంగి చేలు మునిఁగి పోయెను- పొంగుటచే—

రావణు కంఠము తెగి దేహము ధరణిఁ బడియె భార—ఏ త్తెఱ

వ్రేసినమోము దాఁకి తిరిగి గరుడి, నిర్వ — అదియున్ మే నుచ్చి హా లక్ష్మణా యంచుం గూలె, రామా — ఇత్యాదులు.

సూ—కర్త్రర్థకాదిభేదమున సకర్మకక్రియాపద మెనిమిదివిధములు-౧౩౪

౧ కర్త్రర్థకము ౨ కర్మార్థకము. ౩ ఆత్మనేపదకర్త్రర్థకము- ౪ ఆత్మనేపదకర్మార్థకము ౫ ప్రేరణకర్త్రర్థకము ౬ ప్రేరణకర్మార్థకము ౭ ప్రేరణాత్మనేపదకర్త్రర్థకము ౮ ప్రేరణాత్మనేపదకర్మార్థకము వీనికిఁ గ్రమముగా భూతార్థాదుల లక్ష్యములు

౧. పండితుఁడు పురాణము చదివెను.

౨. పండితునిచేఁ బురాణము చదువఁబడెను

౩ పండితుఁడు పురాణము చదువుకొనుచున్నాఁడు

౪. పండితునిచేఁ బురాణము చదువుకొనఁబడుచున్నది.

౫ రాజు పండితునిచేఁ బురాణము చదివింపఁగలఁడు.

౬ రాజుచేతఁ బండితునిచేతఁ బురాణము చదివింపఁబడఁగలదు.

౭. రాజు పండితునిచేతఁ బురాణము చదివించుకొనును

౮. రాజుచేఁ బండితునిచేఁ బురాణము చదివించుకొనఁబడును

స్వార్థకక్రియారూపమును, పడు-కొను-కొనఁబడు- చేరినమూఁడు రూపములును గలిసి నాలుగు ఇట్లే ప్రేరణార్థకరూపమును పడు-కొను-కొనఁబడు-చేరినమూఁడురూపములును గలిసి నాలుగు మొత్త మెనిమిది-ఇట్లు ప్రతి సకర్మక ధాతువునకును, ప్రతికాలమందు నెనిమిది రూపము లగును. పై రూపములు సమాపకములే కాక, వాక్యము లందు చదువఁబడి - చదువుకొని - చదువుకొనఁబడి- చదివించుకొనఁబడి- యనురీతి నసమాపకములు గూడ నగును.

సూ—కర్త్రర్థకాదిభేదమున అకర్మకక్రియాపద మైదువిధములు ౧౩౫

౧ కర్త్రర్థకము. ౨ ప్రేరణకర్త్రర్థకము. ౩ ప్రేరణాత్మనేపద

కర్తృర్థకము ౪ ప్రేరణకర్మార్థకము ౫ ప్రేరణాత్మనేపదకర్మార్థకము అకర్మకధాతువునకు ప్రేరణేంచు చేరనపుడు, కొను- పడు- కొనఁబడు-చేరవు గావున నైదురూపములే యగును. వీనికిఁ గ్రమముగా లక్ష్యములు

౧ బాలుఁడు వచ్చెను ౨ తండ్రి బాలుని రప్పించెను. 3 తండ్రి బాలుని రప్పించుకొనెను ౪ తండ్రిచే బాలుఁడు రప్పింపఁబడెను. ౫ తండ్రిచే బాలుఁడు రప్పించుకొనఁబడెను.

ఇట్లెల్లయకర్మకధాతువులకు నన్ని కాలములం దైదేసి రూపము లగును

సూ—పొందు- తిను- వచ్చు- పోవు- మొద లగుకొన్ని సకర్మకాకర్మక ధాతువులు ప్రయోగించునపుడు కర్త లగునవి ప్రేరణమునఁ గర్మ లగును ౧౩౬

ఉదా—రాముఁ డాశ్రమమును బొందెను-విశ్వామిత్రుఁడు రామునాశ్రమముఁ బొందించెను. బాలుఁ డన్నము తినెను-తల్లి బాలు నన్నము తినిపించెను. శిష్యుఁడు వ్యాకరణముచదివెను. గురువు శిష్యుని వ్యాకరణముచదివించెను-మొద—

వాడుకలోఁగొన్ని ధాతువులరూపములును అర్థములునుమాఱిన వనుటకుఁ బ్రయోగము లున్నవి చూ. ప్ర సూ ౬౨

'అగు ధాత్వర్థమున 'వేయు ధాతువు నుపయోగించుట పూర్వకావ్యములఁ గనరాదు నేఁడట్టి వాడుకయున్నది ప్రయోగము లున్నవి.

ఉదా—ఆఁకలివేయుచున్నది శ్రీకృ భా. ఆది-3-108

ఇది క్రియాప్రకరణము

కృ త్ప్ర క ర ణ ము

అచ్ఛికములుమాత్రమే యిందు విధింపఁబడును. కృత్ప్రత్యయములు పర మగునపుడు తఱుచుగా ధాతువులతుదివర్ణము లోపించును కొన్నియెడలఁ దత్పూర్వవర్ణమునకును లోపము గల్గును మఱికొన్నియెడల నితరవర్ణము లాదేశము లగును ఇట్టిమార్పు లన్నియు నాయాసూత్రముల కిచ్చుప్రథమోదాహరణములనుబట్టి గ్రహించునది విశేషమున్నచో నట్టిరూపములు నుదాహరింపఁబడును అజాదిప్రత్యయములు పర మగునపు డెల్ల యచ్చులకు సంధి నిత్యము

సూ—భావాద్యర్థములయందు ధాతువులకంటె వచ్చుక్రియావిభక్తిభిన్నము లైన ప్రత్యయములు కృత్తు లనఁబడును ౧

సూ—కృత్తులయర్థములను బ్రయోగవ్యవహారములవలనఁ దెలియునది

ఉదా—ఎఱుక- ఎఱుఁగుట- భావార్థకములు. మొలక- ఏలిక- కర్త్రర్థకములు. మేఁత - వ్రాఁత - కర్మార్థకములు. ఇట్లే యర్థములూహించునది

సూ—ఎఱుఁగు మొదలగువానికి 'క' వర్ణక మగును. ౩

ఉదా—ఎఱుఁగు-ఎఱుక ఇట్లు, మునుఁగు-మలఁగు-తునుఁగు- మొదలగువానికగును అఁగు-అఁక ఇట్లు, వీఁగు-మూఁగు-కడఁగు-కలఁగు-కాఁగు- నలఁగు- మడఁగు- మొద— నడచు- నడక. ఇట్లు, పోవు-వంగు- అలుగు-మొలచు- మొల్క-మొక్క- మొద— వచ్చునకు రా అదేశము, రాక. కినియు-కినుక, ముదియు-ముదుక ఇకారమునకు ఉకారము.

సూ—కనుధాతువునకు క-ఇక-పు'-వర్ణము లాగమములగును అగుచోఁ దొలియచ్చునకు దీర్ఘ మగును. ౪

ఉదా—కను, కానుక-కానిక-కానుపు.

సూ—అణఁగు మొదలగువానికి 'కువ వర్ణక మగును. ౫

ఉదా—అణఁగు-అణఁకువ ఇట్లు, మెలఁగు-లోఁగు-వేఁగు-మొద-

సూ—కలుగు మున్నగువానికి ఇమి ప్రత్యయ మగును. ౬

ఉదా—కలుగు- కలిమి ఇట్లు, ఓరుచు- వేలుచు- కూరుచు- నేరుచు ఒడ్డు-ఒడ్డిమి తాలు-తాలిమి కలుగునకు వ్యతిరేకార్థమున 'లే ఆదేశము ఇకారలోపము లేమి

సూ—చేయు మొదలగు కొన్ని ధాతువుల యువర్ణమునకు బిందు పూర్వక తవర్ణకము బహుళముగా నగును. ౭

ఉదా—చేయు-చేఁత-ఇట్లు, మేయు-కోయు-గీయు-నేయు-మొ—

కొన్ని యనుటచే తెలియు- కాయు- పాయు-మొదలగువానికి త వర్ణకము రాదు బహుళమనుటచే, కలఁచు-మడఁచు- ఈఁదు-మున్నగుచోట్లను వచ్చును కాని బిందులోపము యథాప్రయోగము, కలత-మడఁత

సూ—ఆడు మొదలగు కొన్నిటికి 'ట వర్ణక మగును. ౮

ఉదా—ఆడు-ఆట ఇట్లు ఊరు- ఊటఱు- ఏకరు-తేరు-మొ— కొన్నిటికి 'ము' ప్రత్యయము వచ్చును కూడు- కూటము ఓడు-ఓటము-ఓట అను ప్రయుక్తమైన 'ఆట కు మువర్ణము కొన్నిచోట్ల నగును కోలాటము- మంద్రాటము- పోరాటము-పోరాట సయ్యాట-గొండ్లాట, ఓటమి-కూటమి- రూపములును గలవు.

సూ—పడు మొదలగు కొన్నిటికి 'టు వర్ణక మగును. అగుచో ధాతువు తొలియచ్చునకు దీర్ఘమును దానిమీఁది వర్ణములకు లోపమును వచ్చును ౯

ఉదా—పడు-పాటు, చెడు-చేటు పొడుచు-పోటు కఱచు-కాటు
వ్రేయు-వ్రేటు గీచు-గీటు మొద-

సూ—పిలుచు మొదలగువానికి 'పు వర్ణక మగును ౧౦

ఉదా—పిలుచు-పిలుపు తలఁచు-తలఁపు-ఇట్లు వలచు-విడుచు- ఇంచు-
మాయు-మేయు- ఏచు- కాచు- మోచు- కఱచు- మొదలగు
వాని కగును

సూ— దించు -మొదలగువాని ప్రేరణచువర్ణమునకు పు వర్ణకము

ఉదా—దించు-దింపు దంచు-దంపు, ఇట్లు, తెంచు- ముంచు-పంచు
తాఁచు-వేఁచు-కూర్చు-తీర్చు-మొ-

సూ—ఆవులించు మొదలగువాని చువర్ణమునకు త వర్ణకమగును ౧౨

ఉదా—ఆవులించు- ఆవులింత-ఇట్లు, ఇగిలించు- ఓకిలించు- ఓకరించు-
వెక్కిరించు-కౌఁగిలించు-పల్కరించు-అప్పగించు మొ-

సూ—తిరియు మొదలగువానికి 'ప వర్ణక మగును. ౧౩

ఉదా—తిరియు-తిరిపము ఇట్లు, మురియు-పొలయు-మొద-

సూ—ఓపు మొదలగువానికి ఇక వర్ణక మగును ౧౪

ఉదా—ఓపు-ఓపిక, అరయు - అరయిక, కూడు-కూడిక. ఇట్లు పొగ
డు-కలయు-కోరు-పొందు మొద—నమ్మిగ-ఓపిగ-కోరికె- వంటివి
ప్రాచీనరూపములు

సూ—అఱుగు మొదలగువానికి 'దల వర్ణక మగును. ౧౫

ఉదా—అఱుగు-అఱుగుదల, ఒప్పుదల-పట్టుదల-అచ్చుదల-తిరుగుదల
క్రమ్ముదల-హెచ్చుదల-తగ్గుదల-పాఱుదల మొద-

సూ—కోరు మొదలగువానికి 'ఇకి' వర్ణకమగును. ౧౬

ఉదా—కోరు-కోరికి ఇట్లు, విను-పోలు-మను-పూను, మొద—చూచు
నకు చూడు చూడికి—మొద-

సూ——ఏలు మొదలవానికి 'బడి వర్ణక మగును. ౧౭

ఉదా——ఏలు-ఏలుబడి ఇట్లు, కొను-కను-గిట్టు-చెల్లు-చేరు-మొ-వచ్చు పోవులకు రా-పో లగును. రాబడి-పోబడి

సూ——చేరు- మొదలగువానికి గడ వర్ణకము నగును ౧౮

ఉదా——చేరు- చేరుగడ ఇట్లు, మను- తీఱు- తేఱు- మీఱు- మొ- తిరుగు మొదలగు కొన్నిటి తుదివర్ణము పోవున తిరుగు-తిరుగడ, విఱుగు విఱుగడ ఈఁగు-ఈగడ-మొద-

సూ——నిలుచు-పోవు- వచ్చు-లకు 'కడ వర్ణక మగును

ఉదా——నిలుచు-నిలుకడ, పోవు-పోకడ వచ్చునకు 'రా రాకడ

సూ——కాచు మొదలగువానికి వు వర్ణక మగును ౨౦

ఉదా——కాచు- కావు కొలుచు- కొలువు నోచ్చు- నొవ్వు- నోవు పూచు-పూవు-పువ్వు చచ్చు-చావు తడయు-నిలుచు-నిలువు ఇచ్చునకు ఈవి- (ఈగి)

సూ——మాఱు మొదలగువానికి అక వర్ణక మగును ౨౧

ఉదా——మాఱు - మాఱకము అమ్ము - అమ్మకము ఇట్లు అద్దు- తోము-అంపు పెంచు- పంచు- వీని చకారము పకారమగును- పెంపకము - పంపకము వండు - డకారము టకార మగును వంటకము.

సూ——ఎండు మొదలగువాని అ వర్ణక మగును. ౨౨

ఉదా——ఎండు- ఎండ, తునియు- తునియ- ఇట్లు చదియు- పఱియు-పాయు-వ్రయ్యు-పిడుచు- మీటు- ముడియు- గీఱు- ఊదు- చేఁదు- కట్టు-చుట్టు-మొ. కాచు-కాయ యకార మాదేశము

సూ——పెంచు మొదలగుకొన్నిటికి 'ము వర్ణక మగును. అందుచో
చకారయకారములకు పకారము వచ్చును ౨౩

ఉదా——పెంచు-పెంపుడు మాయు-మాపుడు, ఆఱు-ఆఱుపు ఇట్లు
రాచు-దోఁచు-వేఁచు-దాఁచు-దంచు-చూచు మొ

సూ——ఒప్పు మొదలగువానికి 'ఉ ప్రత్యయ మగును ౨౪

ఉదా——ఒప్పు+ఉ=ఒప్పు. ఇట్టి కృదంతనామవాచకములు కొన్ని
కలవు. ధాతుకృదంతములకు రూపభేదము కనఁబడదు. కార్య
మునుబట్టి తెలియునది

ఇట్లు ఒసఁగు-అంటు-ఒఱగు-పట్టు-పట్టు-కొట్టు-కట్టు-మెట్టు-
పోరు-సాగు-పొంగు-హెచ్చు-తగ్గు-పొందు-మ్రొక్కు-చదువు-
వెలుఁగు-తెఱుఁగు-వణఁకు-బెదరు-ముదురు-కసరు-కొసరు-
కులుకు-పలుకు-బడలు-కప్పు-తప్పు-పండు-పొగడు-మొద-

సూ——తెలియు మొదలగుకొన్నిటికి 'వి ప్రత్యయ మగున ౨౫

ఉదా——తెలియు-తెలివి తనియు-తనివి, విరియు-విరివి మొ—ఉలియు
నకు 'వు వర్ణక మగును. ఉలివు-దీనివలెనే ప్రాచీనకాలమందు
తెలివు గెలివు-రూపము లున్నట్లు కనఁబడును.

సూ——తగు మొదలగువానికి 'అవు ప్రత్యయ మగును ౨౬

ఉదా——తగు-తగవు, నగు-నగవు ఉఱు-ఉఱవు.

సూ——కొన్ని యువర్ణాంతములకు 'ఇ' వర్ణక మగును. ౨౭

ఉదా——చేయు-చేయి, వ్రాయు-వ్రాయి, కూయు-కూయి, గ్రొయ్యు-
గ్రొయ్యి-(గోయి) మొద-

సూ——'ఇ'వర్ణకము పర మగునపుడు దయ్యు-డయ్యు-నొచ్చు-పుచ్చు-
ల తుదివర్ణములకు పకారద్వయ మాదేశమగును. ౨౮

ఉదా—దప్పి-డప్పి నొప్పి-ప్పి

సూ—అప్పగించు మొదలగుకొన్నిటికి అన వర్ణక మగును ౨౯

ఉదా—అప్పగించు-అప్పన ఉజ్జగించు-ఉజ్జన గడించు-గడన ఇట్లు గట్టించు- దట్టించు - మన్నించు- వడ్డించు- వల్లించు- దీవించు- వాటించు ఒడ్డు ఒడ్డ ము ఒప్పగించు- ఒప్పనము- అంగీకారమున ఒప్పన్నము వడ్డెన-దీవెన- లాంఛములును గలవు. వీంచు చకారమునకు వకారము-వీవన-

సూ—దువ్వు మొదలగు కొన్నిటికి 'ఎన వర్ణక మగును ౩౦

ఉదా—దువ్వు- దువ్వెన కందు- కందెన ఈర్చు- ఈర్పెన ఉబ్బు- ఉబ్బెన-మొ కృదంతరూపమునుబట్టి ఆదేశము లూహించునది

సూ—విను-కను-లకు 'కలి వర్ణక మగును ౩౧

ఉదా—వినుకలి-కనుకలి

సూ—కొలుచు మొదలగు కొన్నిటికి 'వడి ప్రత్యయ మగును ౩౨

ఉదా—కొలుచు-కొలువడి, గెలుచు-గెలువడి నడచు-నడవడి కలుగునకు వ్యతిరేకమున 'లే వచ్చును-లేవడి

సూ—విలుచు మొదలగువానికి 'వ ప్రత్యయ మగును ౩౩

ఉదా—విలుచు-విలువ ఆగు-ఆవ కొదరు-కొదవ నిలుచు-నిలువ చొచ్చునకు చొరయగును-చొరవ తగ్గునకు తక్కు వచ్చును-తక్కువ, ఎక్కు-ఎక్కువ తెగు- తెగువ మొ—

సూ—ఎగుచు-దిగుచుల చువర్ణమున కర్థవిశేషముల డు- వ- మతి-వర్ణకము లగును. ౩౪

ఉదా—ఎగుడు-ఎగువ-ఎగుమతి దిగుడు-దిగువ-దిగుమతి

సూ—కొన్నిటికి 'ఇలి వర్ణక మగును ౩౫

ఉదా—అంకు-అంకిలి, ఒదుగు- ఒదిగిలి- ఒదిగిళ్ళు- అని బహువచనాంతము వాఁడబడును.

సూ—రాయు మొదలగువానికి 'ఇడి వర్ణక మగును. ౩౬

ఉదా—రాయు-రాయిడి-దీని ప్రాచీనరూపము 'రాయడి' ప్రాము-ప్రామిడి, దోఁచు-పాయు-తుదివర్ణములకు పకార మాదేశము దోఁపిడి-పాపిడి, (పాపట) కలియు-కలిమిడి-మకార మాదేశము

సూ—పొగడునకు 'ఇత యగును. ౩౭

ఉదా—పొగడిత-ఇకారలోపము-పొగడ్త శేషము ప్రయోగవ్యవహారముల నూహ్యము.

ఇది కృత్ప్రకరణము

ప్రయోగవిశేషప్రకరణము

దేశభాషలకు మార్పు సహజ మగుటచేఁ దెలుఁగులోని తత్సమాచ్ఛికముశబ్దము లెన్నో రూపమునందు నర్థమునందును మాఱినవనట విదితము ఇపుడు'ప్రయోగశరణం వ్యాకరణ'మ్మనునియమము ననుసరించిన యీయనుశాసనములోని పూర్వప్రకరణములలో నట్టి శబ్దము లుదాహరింపబడినవి అట్టివానికందు చూపఁగా మిగిలినమహాకవిప్రయోగము లీప్రకరణమునఁ జూపఁబడెను. మఱియుఁ బూర్వప్రకరణములలో గ్రహింపఁబడని కొన్ని శబ్దములమార్పులును వానికిఁ బ్రయోగములు కూడ నిందు చూపఁబడినవి కొన్నిటికిఁ బూర్వకవిప్రయోగములు లేకున్నను, గవిప్రయుక్తములను బోలినశిష్టవ్యవహారములోని శబ్దములుగూడ గ్రాహ్యము లగును.

సూ—ఇరువై మొదలగునవి కవిప్రయుక్తములు ౧

ఇరువై పంచశరంబు శేసెఁ గపటేభేంద్రంబు నాబాణముల్ వరా 11-106
ఇరువై నాలుగుమూళ్ల మేర కాశీ 1-9
ఆయతగతి నిల నూటిరువై యొనిమిది వరస 2-50
అఱువై యోజనముల్ వరా-
తొమ్మిదినూఱులుతొంభై తొమ్మిది గ సార

సూ—అవకు 'ఓ' ఆదేశ మగును. ౨

వాఁడా వాలుగుగడియలు
వేఁడాదిగఁ గడపి మూర్యుఁ డిఁకఁ దూర్పునకున్
రాఁడో యని తలపోయఁగ
మూఁడో జా మయ్యె నంత మోద మెలర్పన్- నిరంకు-౨
తప్ప కిరువదియొనిమిదో ద్వాపరాంత- వేంకటేశ్వ-
అంటంగఁ గడ శెల్ల నాఱు రేఖలు గీసి క్రిందిపందొమ్మిదో ఛందమునను- అప్పకవి

సూ—కానీ పోనీ, కవిశిష్టసమ్మతములు 3

ఎంత జడుఁడైనఁ గానీ చింతామణి- నైష-6-23
విరిపవ్యస్త్రిరధక్రతోడ నను గానీ శంభుఁగానీ రమేశ్వరుఁ గానీ- కాశీ-
నీతిం దాన తలంచి చేయుఁ బనిగానీ గాకపోనీ- ఆము 4-23
అకటా యేమని దూఱుదాన నిను నాథా వేగుజామయ్యెఁ బొం
దికగా బాదము లొత్తర మ్మనుటగానీ యొంటియేమో కదా
నికటక్షోణికి నేగుద మ్మనుటగానీ కొంత నెయ్యంపు బూ
నికతో గన్నులు విప్పి చూచుటయు కానీ లే దౌకింతేనియున్ ? కళా 4-112
కావున నూపయోపనవిక స్వరగర్వభయంబు చేతఁ గా
నీ విభుఁడిచ్చు మన్ననల నెయ్యపుటాల నటంచు నమ్మి కానీ- కళా 6-94
నళినీపత్రము సలిలం బులఁ బొరయనిరీతి నుత్తముఁడు సత్కార్యం
బులుగానీ దుష్కార్యం బులుగానీ వారికి నిచ్చి పొరయఁడు వానిన్- వరా 2-13
తా నెంత యొగసిపడినం గానీ- రాజవి-
నీచెల్వం బది నిక్క మట్లయినఁగానీ నాకు నీవంక- కాశీ 2-13
నియతిం బాతిక యెత్తు కాంచనము గానీ వెండిగానీ- పాండు 2-57

సూ—చాలా- కూడా- ప్రయోజ్యములు 4

చాలా నే గలుగంగ నెంతపనికిన్ సంతాపముం బొందఁగానేలా సిగ్గున అనిరు 2-88
చాలాకష్టము చేసి చిక్కనమదస్త్రం చేరమస్వామిపై - అప్పక-4-317
మేలారని లోకులనన్ జాల రసికత్వ మబ్బె సర్వేశునకున్ - గౌరీ-
సతతభక్తియుతసన్మునిజాలా శ్రీతివృషగిరి యనఁ జెలఁగును జాలా - ప్రబంధ-
చాలా వేడినహరి మీ రేలా వల దని— ? మృత్యుం-
అడికునుం బోక మనము హాయిగ నెచటం గూడా నుండుద మో యని- రాధా-
బాలామణి మఱి బాల తరువులఁ జాలా హెచ్చెను జాలాతరువుల-ఇందుమ-3-31

సూ—నేనా- తలా- సాధువులు 5

ఏలా నేనామాటలు - బసవ-
నేనాగా నొనరించిన నాటిలగఱుండు- ప్రభులింగ-
అందఱకున్ దలాయొకటి స్వార్థము గల్గుట దోఁపఁ బల్కె ? ప్రభావ-
ఆది తలా యొకముద్దడు నారగించి పరమ-

సూ—ద్రుతలోపమునఁ బూర్వాచ్చునకు దీర్ఘము వచ్చును.

ఇంకా-దాఁకా-అయినా-చేసినా-ఇత్యాదులు.

మానసవేగవాహములు మత్తగజంబు లనెన్ని యున్న నిం
కా నొకకొన్ని కూర్పవలె- ప్రబో 2-60

ఈరీతిం గొనియాడు నారదుని దా నీక్షించినన్ క్షేమనిం కా రావోయి-"రామ స్త
యాగము నేక్రియన్ జరుగు నేల జనించితి భూమిమీఁద నిం
కా గల కార్యమేమి— పట్టా-

నే నిద్రపోవుదాఁకా నిద్రపోవ దేపని చెప్పునో యని భాసురాంగి-' వైజ 2-126

అనాఁటివినోదములె న్నైనా కల వైన— దశా

ఏ డ మేలు గాక వగ పేటికిఁ గల్గెను దానవేంద్రయై
నా కల దొక్క-విన్నపము— దశా

'కావలెనా పనిలేదయి నా విను మొకతేప—' పార్వ

'తామసమర్త్యకోటికిఁ బ్రధానశిరోమణియింతవారినై నామది లెక్క-పెట్టక. సానం

"ఓశిలాచలకన్యకారమణ నాయుద్యోగ మింకేరితి నా శిక్షింతుగ— సానం

'ఏసమయము చూచినా సదాశివమిత్రిగోచరగ్రంథార్థసూచనంబు-' హ నర-

చేతా వాతా గొట్టే ఘాతుకు లవివేకులు సంపంగి-

కొలెండా యిటువంటిఛాందసము లెన్నైనా కలా విందుకున్- దశా

ఏరీతిం బెనఁగిన నె వ్వా రెఱుఁగరు నీమగుట్టు వనితామణి రో
ల్లా రోకఁడ్లం బాడిన- ప్రభావ 6-25

సూ—సముచ్చయలోపమునఁ బూర్వాచ్చునకు దీర్ఘము. 2

ఏమీ కొంకక పెటు భిక్షులకు భీమఖం-
మర్యాదవనముల్ వినీవిననిభంగి న దట్టిద నైష-6-33

'నల్లా యంబలి త్రావితిన్ రుచులు దోసం బంచుఁ బోనాడితిన్- శ్రీనా చా

"అంతా సంశయమే శరీరఘటనం బంతా విచారంబె లోనంతా- కాశీ ?

వెన్నా మోఁగవయున్ ఫలం బొస గదన్ వేగంబ రారమ్మ మాయన్నా-శివిచిం-
నమ్మమి మృత్యువు పెద్దయు నమ్మట యపమృత్యు వగుట నరపతి నమ్మ
నమ్మక- భార-శాం-2.351

1901 కూర్పవఱకు వచ్చిన యీపాఠము తరువాతఁ గొన్ని ముద్రణములలో 'నరపతి మిత్రున్ నమ్మిపనులు గొనునది' అను విధమున మాఱినది

నియమితముఁదుంధుభిధ్వని వినీవినమిన్ బురిలోని సైనికుల్- జై మి-4-116
కూడీకూడనిచిన్నికూకటులతో గోపార్భకశ్రేణితో- దేవకీ-౪
అధరము కదళీకదళక- సుమ-౪
అక్కా చెల్లెండ్రయ్యును దక్కరు నాతోడిపోరు- భాగ-8-468
తెలిసీ తెలియనినరుఁ దెల్ప బ్రహ్మదేవునివశమే ధర్మ-నీ-
ఇది అచ్చులో తెలిసియు దెలియని అని మాఱినది
ఏమిటికిఁ దల కదల్చి తామరయును బోలియుండి తగవు విడుతురే హరి 5-200

సూ—ఐతే-ఉంటే-ఇత్యాదులు సాధువులు. ౮

మర్త్యధనుం డైతేనేమి- పాంచాలీ-
అడుగ న ట లేకుంటే- ఉ-నైష-
నే నమ్మియుం టే నీ విల్లు దురాశ- దశావ-
కూడవం టే నెమ్మోములు వంచి- దశావ-
తెలియ గలవా డు దొరికితే వాని యనన్- పార్వతీ-
నీతోడఁ జర్చసేయ గఁ బోతే- రాధా-పే-8
ఒ ప్పంగా నార్తవగిరివళ్లితే- అప్పక-4-209
గౌతమీస్నానఁ గడదేఱుదా మంటె ' నర-శత-
వలపంటే వచ్చెనా బింకముల్- దశావ-పే-295
ఐ తే రామామణి యెది కాన మద- 243
అల్లితేనే మీటితేనే పాడితేనే- రాధా-2-114
లేకున్న నేనొల్లనం టే లాలింపరె- శ్రీకాళ-శత-
చేయ గాఁ బోతే దోషము గాన-
నృపతివాలి కేలి కైతేను నీ కిది కేవలంబు- హంస-2-165

సూ—తత్సమాకార, స్త్రీవాచక దేశ్యాకార సంధి
కలిపతియకవి సమ్మతము.

ఏ నలరాఘువుండనే?
ననుజగ్రహీశ సీతఁ దనదా రని క్రమ్మఱఁ దెచ్చి యేలఁగన్ జై 6-29
రాఘవ మనుకేశునితల్లి వీరమాతఁట సీతాజనని- జై 6-115
వచ్చెఁబో యిది నాప్రాణవల్లభనుచు- ప్రభో 2-19
సధవా రీరంగభర్తంచు దుఃఖాబ్రాశిం బడి- అమ 6-108

చెడనిక డంక దంచెనప్పుడేతుల గంగను శాసెఁ దూఱఁగా 2-9
దడఁకుచొ కాక చే ష్టుడిగ వక్షము పక్షులు జానువల్ చారన్ 4-118
గఱచు శరదభ్రముల మేనిపాండి మనుర 4-170
వ న్నెలు రెండై లఘు మం దకీర్తి యిడు మున్నే యెక్కచో 2-29
అలమెడునీఱముం దటిసి యామ్యపతా కన ఘర్మధేనువా- 3-19
అట్లు ప్రే తయి తిరుగునయ్యువనిదేవుఁ డేమి చెప్పుము- పద్మ-4-80
తెలిప్రపంచంబు మి థ్యని తెలిసి తన్ను పద్మపు
పరమా త్మంబుర కొందఱు-వరాహ దూతని—కవిక గంగావలియొద్దు—రామ త్త-
ఈబిడారు మృగీమద శ్రీబిడారు- విజయ
అ త్తానందము చెంద మామకు మదిన్ హర్షంబు- కాశీ కావ్యాఖ్య
చందమామల్లుని బోలునీకలిరుటందము- -రంగ-3-182
నెలఁ తిచ్చెను-మే కరువు- ఆముక్త
పెద్దపిన్నంతరువుల సంప్రీతి నెఱిఁగి- శకుంత-4-20-
ఈ నెలంతలలాటంబు లే నెలంత- విజయ-
మేనమామని చూడకు మానుచెలిమి విజయ-3-46
మగల మార్చునెలం తదిగాక యింక- హంస

సూ—సమాసమం దకారసంధి కలదు ౧౦

‘ రాజ్య మిచ్చితిఁ గురువృద్ధరాజులొద్ద- భా-ఆది-6-121
‘కార్యయొప్పిద మాఁడుకట్టునుజ్వలము సే
యంగ సంకుల బాహులంద మెదల- భా-వి-1-228
గతిహీనులింట్లఁ గుడుతురె సంయములు? ఒస పుట 116
ఎఱఁగవే సత్యమా హేశ్వరులిండ్ల- 45
ఎడనెడ నేగుచు నితరులిండ్లైనఁ దడయక పదపదార్థంబులు దేవి 155
అనుచుఁ బురోహితులనుమతంబునను దనయామికుల జూచి 102
పెద్దపిన్నంతరువుల సంప్రీతి నునిచి శకుం-4-20
ఈనెలంతలలాటంబులే నెలంత
ఈబిడారు మృగీమద శ్రీబిడారు విజ 1-130

సూ—దేశ్యైకారసంధి సర్వసమ్మతము. ౧౧

మెఱసి రాతి రెల్ల నుఱక పవన తనయు డరిగె- భా ఆది-1-161

ఓటమెఱుఁగ దెలేక యున్నవాఁడు భార ఉ 3-3

తెలివొందిరి-అక్క నార్యుఁడు పెక్కునోట్ల-

ఈకోటలనపత్తి రీగొడ్డునందు- ఒక పుట-44

పడఁ త్రుళ్లిపడ్యముల్ పటు నావుడును ఒక పుట-61

ఒకపండుగంగ కేఁ గోకటి పనస- ఒ పు-3-339

'వగతమాజాతి పెండ్లినవా టమంచి వరా 3-50

చే యవలెం బేటనపెట్టి యంచు నెమ్ముపెంపై భకరప్రక్రియన్ 11-75

మామఁజా చనలములోన నె య్యొకినటు జై 6-9

కాకేమి తన్నుఁ దిట్టెనా కోకిల తనకేమి- కవిక 2

నింగిటు త్రిశంకుకతన మాతంగవాటి- అము 2-3

అంబలి గం జెండ్ల వడుగువారు 7-21

ఎసఁగుకట్టావిక్రియ నావి రగ జుఁ ఒగతి- 2-60

తొడిఁబడ నమ్మలక్క లని తూలుచు దీనత దోయి లొగ్గుచున్ 2-53

కంట వత్తిడుకొని పైరికప్రభుండు పాండు 3-56

శే రవి చింతింపవలదు లేమా రొల్లుం దూరికి బోయెద- కళి

''ఇ క్లేటికి మగఁ డేటికిఁ దక్లేటికి రాధా

అంకె లెఱింగి యాసరసుఁ డంత వివాహవిధిఁ జైన- విజ -05

బిగ్గ వడంచుచున్ విశివిపెట్టను బాల వనం బనేమి యా 2-30

మోక్షమునకుఁ బోవ మొస లెత్తుకొని పోయె 2-43

నిలువఁ బనేమి? నిల్చిన మునిం గని త్రుళ్ళఁగ నేల యంతలో 2-53

నవలా పైకములో మేలుబం తిది బలిరా- 2-10

'చిలకలకొలి కిది నాతోఁ బలుకంగా- 2-183

వానినూతం గమియంగ నర్ప మిడి తం ద్రవుఁ జోయడు-వాని కారయన్ పోకు 5

'పునుగుజవ్వా జెంత పూసికొన్నం గాని- సుర ళ

నీదుమోముచె ల్మెన్నఁగఁ గొన్న దీవృళద్పగీహితమై- కాళిం-6

'ఎత్తిపట్టుటకు బల్మేమి లేక. తేర ళ

'ఇది త్రోవ ర మ్మని యింపుతోఁ జె య్యిచ్చి-

నీదుకొగి లిచ్చు లతాంగి రుక్మా 3-155

'తూర్పునా డెల్లఁ బాలించునేర్ప రతఁడు శివరా

'ఏ నది మొద లన్ దీనింటఁ దమకమున- విప్ర

దనకుఁ దగిన శాలఁ దని తలఁచెన్ కవి రం 1

మామన వాలకించి- ఉం భా 5

‘ గారవింతునె నమ్మి నే వీటఁ దైతి వస

సం పంగిక టారివీనునకుఁ బాలును బియ్యము లేనిపొంగలో పొంగ లటంచు.-విః 3-41

దానికే మీలువు కల్గు మేనమఁ దింతయె యాతఁడు నైన- విజ 3-170

‘ వానితం డ్రే దుర మంచెదిర్చినను రేకు మసంతుము మాట లేటకిన్- విః 3-165

సూ——దేశ్యసమాసమందును, తత్సమములందును,

ఇకారమునకు సంధి కలదు ౧౨

శుద్ధపాఠులుగానఁ జూచ దీనం సులు కరియూథపతియానగరిమ గెలిచె నై 3-20

నొచ్చిరయంబునఁ గోల్కొనివా నరదముఁ గునిమెన్ సకేతుహయసూతముగన్

శై 7-19

వదలక యాతనింట శనివారమునం దరదేశి శైష్ణవుల్ ఆము 1-83

నిట్టతాడువంటలివ రమించెఁ దా ముసలి యయ్యు 6-53

వెనుకట్టులు నిలిపి తక్కినవి రెండు ఆ ఏక 2-302

పాలకపిల్లఁడును బక్కిడాలు కేఁడు అం నా దే

అతవాలు మరునికేళికి వాంస 4

ధను లని విందు మింత టుచితాఘృను లేరు ధరాతలంబునన్ బస 5-40

గంగెద్దు మోయదే గివ్వ లన్ని సుబ్ర ౪

వెలుఁగఁ బెంన్లెనుఁగుపై విలసిల్లుచును సోమసుందరేశ్వరునితో సొబగునుండి మీ శ

వావిరి నిఁతాన్న మొసఁగువానిల్లాలు యక్ష 2-73

ఇం తనిఁ జూచి గోపిక దూ పం

గ్రుడ్డవ్వ కోలూఁదుకొని రాఁ హరవి 2

ఊరివారింట్లలో నున్నవస్తువు లెత్తి ఉ రా 7 323

అత్తవారింట సకలభాగ్యంబు లున్న విజ 3-133

‘ తనుహేము మింతఁ బల్లవపుటాగ్రిపడఁగ రాదు వసు-3-180

నళినా ర ట-సౌరభోద్గారఁట కవిరా-3

సకలశుభములు శౌరిచ్చు జనుల కపుడు

సూ——క్త్వార్థకేకార సంధి కవిలాక్షణికాంగీకృతము. ౧౩

నమ్మము నైదువు మోపగు

జమ్మి వెంబ్రాఁకి విడిచి చాపము నాకం
బిమ్మనఁడుఁ జేయునది లే
కమ్మగుం దమ్మిహిజ మలిసత నెక్కెన్ భార వి 4-112
ఇతఁడుమదీయాగ్రపురోహితుఁ డితనికి వెల్లపనులు నెఱిఁగించి చెప్పుడీ భార ఉ 1-38

కొన్ని వ్రాఁతప్రతులలోని యీపాఠ మచ్చులో ఎఱిఁగించితగన్ అని
వ్రాసినది

శివున మలింగదేవభక్తులకు నేనే వెలచుండు మింతియు చాలు బస 2
వెలి చెంగంబుధి నాథనందనులు దోర్వీర్యంబు పాలించి ని రా 5-88
ఈపాఠ మచ్చులో వెలనిట్లంబుధి అని మాఱినది
సరపతియున్ రథావతరణం బొనరించెదు రెగుదెంచిసన్ జై 5-91
ఇట్లను నిది ధర్మనందనుమఖాశ్వము దీనికి సైప్రయాస మం
దనిమిషరాట్సుతుఁడు తిరుగాడెడు సేనలతోడ నంచు- జై 8-12
అని తనకూఁతుఁ దోడ్కొనుచు నల్లనియింటికి నేగ మామఁ జూ
చలనములోన నెయ్యెలికనట్టులు మందుచు జై 6-2
అటుమాఁనినిటుఁజూపటుఁ బటురయమున నేసె నాసుభద్రార్జునులన్ విజ 2-20
భావించి కల్పతరువుల రావిం చిట్టనె వా సర 3
తమనేగిఁ జప్పలో దయమీఱ విని సేవించి చిచ్చువారి దీవించువారు అము 7-21
పతికిఁ గైగువు లందిచ్చురతివిధమున అము 2-22
'కాయము కోసిచ్చె నన జగంబున వినమే భాగ 10
కాలని కందిచ్చె రౌద్రఘనవాయుగతిన్ ఉ హరి 1-143
జిహ్వకం దిచ్చి మనోజవేదనలఁ దీర్చినఁ గాని- కృష్ణ వి
ఊరు ఘటిఁ జిత్తు నందు నుండుం దనుచుఁ ఒస పీఠిక 38
కదిసిపుడు జూదమున గెలిచెద నని ఉ నై 19
గుడినుండే గుడి త్రాళ్ళు కోయుటస రుక్మా 5-119
అనుపాల్వుం దపు దక్కమని నెదిరిం చాకర్ణరుషప్పుంఖమం
డనఁగై ఘోరనవాంకంబులు నిగుడ్చెన్ జై 5-180
బాణనవతి మేసి మూఁడుబలు నారనముల్ తొడి గాతపత్రమున్ జై 7-7
పుత్రా యెటేఁ గిట్లు చేయుపిత్రుహత్య జయం బని కోర దేమనన్ ? జై 7-56
ఎలుఁగు వినే తెంచి యిరుదదాండారి ఒస 4
దేవ యొక్కయ్యే యేతెం చారగించె బస 5

ఇమ్ముల మారింగి మిచ్చిన కాయ కమ్మ యూర్పాటుసఁ గలి గున్న దగుము-
ల్పైగ సల్లంత మిట్టిపడంగ-పులుగఱ చుమియుచు మలఁగి వాపుచును- బస 5
కలఁ పెన్న వారికిఁ గలి గుండువాఁడు బస 6
ఏటువ డీల్లఁడే యిలయెల్ల నెఱుఁగ బస
ఆంజలి ముం చెత్తు నమ్మాత్రలోన బస
దిక్కుల కాములు తెచ్చిచ్చు కప్పములే. సుబ్ర
సల్లబ్రావుకుమాఁరు డుల్ల నే సాతనిన్నఁబు నెఱవేర్చి గాని విటాన తే
మోచేతిపట్టులు మోపగాజాలు కొడికలకములే మోపఁ గొప్పు లు గుంటించి-కవిక-1-30
అనవల సంటి గా కెఱుఁగి వా యొకమాటనె మర్మకర్మముల్ విజ 1-94
ఏను దీర్థము లాడి నో డిపలఁ జనుట విజ 2-41
వేమాఱు గ్రుచ్చిగు) చ్చిపు డేమీ యడిగెదవు విజ 3-1

సూ—ప్రమేయద్విత్వసంధి గ్రాహ్యము. ౧౪

'సుగుణంబు శోభము నొంచె న్నివ్విధమున- ఉ-హరి-6 109
ఒట్టువలెం బొరలి పొరలి పిలుచు న్నుఁకనే- దా నైష
శ్రీయుతుఁడై యన్యులకు న్నేయెడఁ గీడాచరింపు- భాగ-
తుదియందు న్నది నాకుఁ జెప్పుము- పద్మ-ఉ-
పుట్టిని వేళలకు న్నది య తెగవు వేదవ్యాసా కాశి-7-101
'మదీయభాషిత మెన్నఁడు న్నేని మోఘము కాదు ఆది-7-14
(ఈ సన్నయప్రయోగ మిట్లే నిలిచియున్నది)
సర్వము న్నతనిదివ్యకళామయమంచు- భాగ-
చోట్లంబటె న్నురు శోభా- కళా-
మూఁడు న్నర-విష్ణు- తినియె న్నీనూఱు- శుక
వారక యీపురి న్నెచట- రాజశే-
మూఁడు నేను మూఁడున్నేనున్- కళజనా

సూ—రెన్నెల్లు మొదలయిన వార్యప్రయుక్తములు. ౧౫

రెన్నెల్లదాఁక మీఁదట-రెన్నెల్లలోన- భాస్క- రా సుంద
''తల లే కున్నవాఁడు చెల్లను రెన్నెల్లను- జైమి-8-100
తెగ దిప్పుడు మూన్నెల్లకు- జైమి
ఎవ్వనికి వాఁడు నాల్నెల్ల కేగు దివికి- కాశి-5-62

ఇపుడు నాకన్నుల కొకపరి యిందుధరుని- బస 3
నాఁతికిఁ దొమ్మిదికన్నుల నింపె గన్- యయా-67పే
ఆ కన్నులకు జీవనం బచట సంపూర్ణంబుగా- వేంక టే-166పే
మూఁకన్నుల కవయవములు- సానందో-66
'వెలరకన్నులకుఁ దర చిక్కెఁ ద్రిజగన్నిర్మాత- కాశీ---79
కర్ణాస్య-వేణీస్య-షట్పదే-

సూ—'కు' వర్ణకము పర మగునపుడు సవర్ణాగమము నిత్యము కాదు. ౧౬

తెరువు విడుము నా కున్నరదిక్కు కనిరె ఉ హరి 2-40
అర్పించి కులింద నందనుఁడు పెట్టినపత్రిక చూపి రాజుకున్ వై 8-57
'కొంతతడవుకు బ్రహ్మ వీడ్కొలుప శిష్య
సమయముఁ దాను గత్యంతరములుగడచి- వరాహ 2-8
'ఎదురు కదు రేల కోపించె నింకు ధరుడు భీమే.
వంతుకు వచ్చు సత్యగరువం బికఁ జెల్లదు పారి
మిట్టకుఁ జెట్టకుఁ గాదను వట్టివిధము రుక్మాం.
సిగ్గుకు సిగ్గు లే దిటులు చేసినపిమ్మట నుంపవచ్చునే విజ 2-30
సందియము లే దొకింతయు నిందు కిపుడు సారం 1-131
గురువుకు బొమ్మ పెట్టితిరి క్రూరవిచారము కీరవారమా కవిరా-3
నడుముకు దిటముగా వడిఁ జుట్టికట్టిన
బంగారుమైజాలుకొంగు దనర కవిరా-2
తోటపనిపాటు కొదిగి నాతోఁ బ్రయాస పడుచు- వైజ
'మూక లడుగుచుఁ దుదిఁ బచ్చునాకు కైన- కవిక
వాగింద్రుని కైన నల్లవాసవుకైనన్ రామస్త
స్వాగనుఁడవు జనార్దనుఁడవు జని వఖిలముకున్ హరివం
ఒడలా కలి గొన్నయొలుకు కొగిరముగ భార
కలుగునె వైరాగ్య మెంత కాలముకైనన్ ! వై శ్రీరం
సొంపుకు-మనసుకు-పదముకు-పొందుకు- ,,
కలువుకుఁ దో డావపంట గలిగినకరణిన్- కువల
కప్పనఁగా నింటిమీఁదికసవుకుఁ జేరా ఆంధ్రనా

అను గిరులోటఁ గాల్చెమలినంతన కానుకు- నన్నె-కు
భూకాంత నీరువట్టుకు గాక వదన మిలుకరింప- వరా 10-30
మాను నవంధ్యలోపమున మాఱుకు మాఱు శపించి సృష్టిలో- వరా 7-51
కరుణించి శంఖుండు కనకవర్షంబు
కరికాలొడుకుఁ గురియించె వాఁడు బస
జానవి ఖన్నప్రజలమందు నిల్చి యతి గ్రక్కున లోతుకు డిగ్గి- ఇందు
గోలయు సాధు వైనయొక కోమటికిఁ విషధేంద్రము బచ్చుకున్- నైష
ధవుకైనం దరమె పోర ఒలిమిని నాలో- పట్టా
వృత్రు కొడిపో యినసురరాజుచందమున- ప్రబో-
మోముకు వాలుఁగన్నులు- అనిరు-
కడుపు కిపెక-పంచ మందు కయివన్- యయా-
కామధేనువుకుఁ బుట్టిన- భోజరా-
'పురంబు కేఁగి-కసవుకు-పేదకానుకు-రాజ్యము క్కొవ్వయ-అయానముకొర్పి- ,,
ప్రద్యోతనబింబము కెదురై-అప్పుడుచుకు బుద్ధిచెప్పి- ,,

సూ—ముపర్ణలోపమునఁ బూర్వాచ్చునకు దీర్ఘము వచ్చును. ౧౭

ఎచట నున్నవాఁడు వేమైరె ప్రాణానఁ గలడె- భార-ద్రో 1-262
అలుపాలఁ బొనుపడునట్ట చిచ్చి యిది ఉద్యో-3-117
ఎను దగ నీదుప్రాణాన కింత నిమ. భార కర్ణ 2-94
మహితాత్ముచందాన మమ్ముఁ బ్రోచు భార ఆశ్ర 1-103
"తల్లి యిన్నిదినాలకెనియు సుధాధారారసస్యందియై భీమ-2-
పెల్లాకొన్నతాన నేనొకఁడనే భీమావకున్ బత్తినో భీమ 2-120
వియ్యాలందగ మదమున దయ్యాకి పోరి- ఉ హరి 3-82
దీనారటంకాలఁ దీర్థమాడించితి దక్షిణాధీశ ముత్యాలశాల శ్రీనా చా
కడుపు చల్లంగ వేదాలఁ గన్నతల్లి కాశీ 3
కలికిపె న్నంద మెల్లను గటిమయుంబు గాన దానికి సాటిజగానఁ గాన రాధి
నాశము లుండెకుసంచి గొంచు చేరానకు వచ్చు నన్నయధురంధరుఁ
డంగడికన్ గణింపఁగన్- శుక 47-పే.
ఎంత లితీర్న మిరియాలుం జొన్నలసరిపోవే- ఉ హరి 1 73
నలు వరుటాలన్ విసాళినలువరుతాలన్- పాండు 3
విమలాత్మ యొకవిన్నపంబు విను మాద్రేపల్లెలో నున్నపా

పమునన్ మానితో ? నన్ను నేను వెల గేహాపాన రేపన్నైపై
మమతన్ మానితో యింతమాత్రము- రాధా-3-

క్రిష్ణక్రిష్ణ వినురా కేసాలు మాతోడనా
యనరా దింటరయ కాక కన్నయపు పిల్లా తప్పవండాలు పె
ట్టినమాసామివి నీవ కావ ? దశా 205-శే

సూ—కూఁతురులు-కూఁతురిన్, ఒళ్లు-వెళ్లు - మొదలయినవి సాధు
వులు. ౧౮

హరిణమై కూఁతురి వరియింప నరాని
హరియింపఁడే మృగవ్యాధరుద్రుండు ? బస 6

రాచకూతుంద్రు సుతుల సంగ్రామనిరత
వ్యాదయు లగువారిఁ గాంచఁ గోరుదురు కావె ? భార స్త్రీ -16

పెగ్గటయు రాచకూఁతురులగాలికి- చం రా-2
ముద్దుకూఁతురులవివాహ మల్ - ,
కమలదళాక్షికూఁతురని గాంచుట- కు రా
వృషపర్వుకూఁతురిన్-కూఁతురికి సాక్షాత్కరించి- ఉ రా
' ఇట్లనియెఁ గూఁతురికిన్-దశా కూఁతురిబిడ్డ- ఆం భా
జనకప్రభుకూఁతుర నేలుకంట- ని వి రా-4 పర్యాయములు
'గేయవిశారదఁ జేసెఁ గూఁతురన్- వసు-3-3)
శోభనమూర్తిని రుక్మికూఁతురిన్ - విష్ణువు-
కూఁతురువలపు. శృం శాకుం
'పెండ్లికూఁతురికి- సుధ-విజయ-
పెండ్లికూతుంద్రచందాన- పార్వతీప-
పెంపుడుకూఁతుండ్ర-శుక అనుఁగుఁగూఁతుర్ల- ని వి రా
చేతిలోఁ గూఁతురిచేయి వేసి పలికె- మృత్యుం-
తెల్లనికూఁతురితండ్రి- రుక్మాం-
దొరకూఁతురికిన్ జెస- రాజవాహ-
'శుభవేళం గూఁతురిం గాంచినన్- సమీరకు-
కూఁతురిఁ గదిసె- సారంగ-
' కూఁతురి నీయఁ జూచె- పాండ్వ-

తనకూఁతుఁబ్రేమనమున- పరమయో-
కూఁతురబిడ్డ-అం నా కూఁతురిమోవి- అహో-
ఒల్లారకి మున్ను వచ్చి యొకయంగన- కవిక 3_6
ఒల్లేల విఠిచెదే యుజ్జ్వలాంగి- రా వి 3-115
యాత్ర యొనరించి వెళ్లెద మర్థరాత్రి మీావిచారంబు- శివరా-
భావకుఁడు వెళ్లిపోయినపాడుమేడపగిది- కళాపూ3 83
వెళ్లింపఁ గాఁగఁ దగుఁ దగ నుల్లంబున- రుక్మాం-3_17
ఉఱికె వెళ్లెఁ బాఱెఁ దఱచెను దొలఁగెను- ఆంధ్రమాన
మున్మున్నవె ళ్లినరీతిం బర- వరాహ_4-35
వెళ్లలేదటంచు మెల్లన వైజ-3_93
తిరువాతను మళ్లి పంపఁ బిగ దంపవగో- విప్రనా-
త్రుళ్లి కౌతును బఱెచి మళ్లివచ్చు- రాధి_2_121
మళ్లివారును విల్చి త్రెళ్లివారును మిత్రవిం_6_81
' సళ్లుచుఁ గళ్లెముల్ ఘల్లనంగ- కృష్ణరా_1-53
వాకిలి వెళ్లి కల్లవా టూపఁగ- భాగ_6_2?

సూ—కోసము—కోసరము—వల్న—వల్ల—ఉంచి—వంటి యర్వాచీన విభక్తిప్రత్యయము లసాధువులు కావు. ౧౯

''వసుదేవకుమారకు ముక్తికోసమై అప్పక 4-314
' ఎవ్వరికోస మీవగల కేమి యిఁకన్ అనిరు-1-111
''నీకోసమేకదా నీరజాక్ష_భూసుతకోసము ఉ రా
' కొన నిదె పయ్యంటకోస మంచు నిరంకు-2-45
దానికోసమై గుంపులు కూడి హంస
రాత్రికోసమై- కాళీశ తొంగలింటికోసమై- రాధికా-
ముక్తికోసరము-కూటికోసరము- నృశ
పురివెల్వడినప్పటినుంచి నీమొగం బున్న తెఱంగు ఉ రా 231
కవినప్పటనుంచి మనసు కలఁగెడు వాకున్
' మీాఁదల వచ్చుట మాకుం
గోరిక బహునాళ్లనుంచి సకలకథాసా_2_47
కాంచి యమ్మంత్రి యాఘోటి నంచి వచ్చె కృష్ణరా 4-28

'నీ శాపతాపం బచేరించి ను బురునివల్లం గన్న — చంద్రభా
నేరము నావల్ల నెమకిన లేదు — రంగనా
చలిమలవల్ల నల్లసిలు చల్లదనంబును బూనపండినన్- — మను 2-10
కల్ల నావల్ల గోరంత గలిగనేని — సారం 2-250
మబ్బుల నిల ముంచు నీలఘనపుంజమువల్ల బలాకమాలికల్- — ఆము. 4.1.0
ఈకలానిధివల్లనే కదా దిక్కులు- — ఓల్హా-2.15
'వసుఖనివల్లనే-సత్ప్రభునివల్లనే-మహావిభువల్లనే- — చంపూరా-
'గంధవహాత్మజునివల్లఁ గరము దలఁకె-
ఒచ్చెము నావల్లఁ గలదె యొకనాఁడైనన్ — రాధా-
నీవల్లను గాక యుండెనేని యశోదా- — రాధా-
హరివల్లం బుర మెల్ల గొల్లు మన- — రాధా
అదియు నావల్లఁ దెలిసి యయ్యధిపవర్య- — కువల-
ఆ ల్లేమ చను హారావళి వల్లనె- — బహులా-2-56
తేజి వందిత్రి మల్లధీరువల్ల- — మధు.
నా వల్లను గల్గె నంచు జనవల్లభుదేవి — ని వి రా 6-
కోపమువల్ల మీఁతపము క్రుంగదె — పట్టా-
ఎవ్వనివల్లఁ బుట్టి జగ మెల్లను- — శివర-
విశ్వ మంత నీ వల్లను సంభవించు-
చేడియవల్ల నించుక ప్రసిద్ధి వహించెను — చెన్నబ
'జళిపించువిచ్చు కత్తులవల్లఁ దులకించు- — ఉ రా
తల్లి కీదర్పు వచ్చెఁగా దన్నుఁ గనుట
వల్ల నీవల్ల ధారుణీవల్లభాజ్ఞ- — సారం 3.95

సూ—వు౦ రు ను-ము, చేరకపోవుటయుఁ గలదు. — ౧౯ A

పక్షివర నీవు విద్యలఁ బ్రౌఢుఁ డగుట — భార శాం 5.540
జయలక్ష్మి ధవుఁ డైననీవు
'పాండుభూవరునకుఁ గోడ లైతి — భార.ఉ.-3
తుదిఁ బెనుఁబాము నై యధికదుఃఖితుఁ డైతి — భార-అర4-121
గ్రామమధ్యంబునం బడిలుం డైతిఁ బ్రసూతివేళ

సూ—నావు-నారు-నాను-నాము-తుదఁగల క్రియారూపములు పూర్వసిద్ధములు.

‘ నిర్జరాసురాంశమున జన్మించినారు (వారు) భార ఆశ్ర 2

చల్లనిచూపు చూచి యిటు సంగతులై చనుదెంచినారు (మీరు) హరి 5-101

అడవిలో గొల్లవండలయందు పెరిగి నారు హరి 9-205

మీ రేయేగిరుల్ చూచినా రేయేతీర్థములందు మను 1-69

‘ కలి మిచ్చినావు కేయుచు నెలమిం గృప నేగి అప్పక 4-41

ఆనితరవామలూరుజవనాంతరవాసముఁ జెందినావు ఉ రా 317?

‘ ధీ తిత్యాంగం బొనరించి నా ననదు నక్కడుందు కాశీ 3

‘‘మీ రింద్రప్రస్థముగని నారా పాండవులఁ జూచినారా- విజ 2-163

‘నట్టనడురేయి చెప్పుచున్నాను నమ్ము విప్ర 4-65

‘చంచలింప కిట్టిసాహసకృత్యంబు చేసినావు నిరంకు 4-44

‘‘పొలఁతుకలఁ గూడి క్రీడఁ బోయినావొ?

నన్నుఁ బ్రమయింప నెచట నున్నావొ? సీత పట్టా 1-15

‘‘చదువుకొన్నా మంచు జట చెప్పు- కువల 4-79

‘ జొ రాలెన్నాయెను స్వామిసొమ్ము గొనినారా? విప్ర 5-44

‘అయ్యా యెక్కడ నుండి యిక్కడికి లీలార్థంబు విచ్చేసినా

రియ్యబ్జానన- ఉ రా

‘‘చూచెద వని వచ్చినాను సుదతీ నిన్నున్- హంస 1-83

‘‘చేరఁగ వచ్చుట నిల్చినావు హంస 5-171

‘ మంచ మదె తెచ్చి యింటిలో నుంచినాను తారా 4-149

సూ—కర్మార్థమందు ‘పడు’ చేరిన క్రియారూపములు క్వాచిత్కములు ౨౦A

వాడుకలో ‘చేయబడెను’ వంటిప్రయోగములు వినరావు ప్రాచీనకృతులందైనా తఱుగాఁ గనరావు నన్నయ తిక్కన లొకటిరెండుచోట్లఁ బ్రయోగించిరి

‘‘ధర్మగౌరవం బధార్మికు లగుచున్న పరులచేతఁ జెఱుప బడియె నిట్లు’’

భార సభా 2-221

‘ అఖిలభూపతులచే నట్లు చూడఁ బడి పాండవులధర్మపత్నినై గోవిందు- సభా 2-244

‘‘ధారుణి నట్టియపూర్వస భారచనలు వినఁగఁ జూడఁబడ వెవ్వరిచేన్- సభా 2-139

‘ అతనిచేత సర్వాంగంబు లందును గలుగుక్రొన్నెత్తురు కాంక్షఁ ద్రావఁ బడి’’

స్త్రీపర్వం 2-55

పతిచే భీముండు నొప్పింపఁబడినరాఁచు పాముపగసాటి- స్త్రీప 2-61

సూ—మింగే-దాఁటే-అనేటి-వంటి తద్ధర్మార్థక క్రియాజన్యవిశేషణ రూపములు గ్రాంధికములు. ౨౧

కపటం బూనుట నాకుదొడ్డ! గుడి మ్రింగేవానికిం దల్పు ల
ప్పడముల్ గావునఁ బిల్లపిల్లతరమున్ భక్షింతు దాయాదులన్- ప్రబో 2-67
పెద్దలు తద్ద నమ్మినయి దాఁటేవానికిం జింతయా కంతైనన్- పాండు 4-
ఏలేటితిగ నేలు నామది కదే యిష్టంబు వెంకటే 159
ఒడయుఁ డేలేటిసీమాటియోఱపుగోటి హంస
వండెనేస్పులఁ బెక్కు- రీతులవుచుల్- దేవ
అడిగేవారు మనంబు చల్లగను మాటాడేటివారో- రాధా
భుక్తని నారాయణవాక్య మొక్కపరి పల్కేమానవుం డన్నిటన్- వాం గీ
శృంగారంబుగఁ దోఁచుదానిని రచించేమార్గ మెల్లన్ ధను 161
శ్రీమత్పర్వత రాజకన్యను వరించేవేళఁ దన్మాత- పార్వతీ 1-1
అచ్చులిపందిరిలోపల వచ్చుచుఁ బోయేటిపాంసవారికి జల మం
డచ్చుచు హంస

ఉండేవారలు-చెన్నబస మెరిసే-ప్రభులిం ఆశ్రయించే-కవిసం అనేభావంబు-కళాం అనే-అనేటి-వాహాయ్యేటి-హంస చెప్పేనేరుపు-శ్రీరంగమా-కొరఁబోయేటి-ఉనై ఘ్రాజించేఫలము-చంద్రారా అరిగేపక్షులు-రంగరాం వాహోయేటి-అప్పక కోసివేసే-పాండోలేటి-రఘుక చెలఁగఁగనుండేవారివర్ణున్-రావస్త

సూ—ఇంపు-అట-అడ-తుదఁగలవి కావ్యవ్యవహారసిద్ధములు ౨౨

ముప్పది కౌఁగలింపులఁ గాంచు బిగి యొందు కవిక 3-223
ఆడ్డగింపును గాక పయ్యాట లేక
'అనుదినము వేయుతిరుముడి
కిని మృష్టాన్నముల నారగింపు వివక యా- పదమ 4-143
భక్షించె నెవ్వాఁడు పర్వతా కృతిచేత
నాభీర లర్పించు నారగింపు అప్పక 4-343
'తరితీపుల్ వలపుల్ మిటారి తనముల్ దాటింపులన్ దచ్చునల్- హంస 1-241
'కేరడంబులు సాకగింపులు కిల్కిల క్రీడనంబులు- పాండు
'వెలుచఁదనంబులు ప్రేలడములు-

"ఈరథభృద్వసుల యిఱుకటంబు (ఇఱుకటము) వెడలి నిలుతమని. భార-వి.5-211
'ఎత్తినప్పుడు వీరియుఁబో నిఱుకటంబుఁ జొరవు భార-సౌ.
త్రెవ్వటంబులగతిఁ ద్రవ్వటంబులు పెట్టి కళా 4.78
'మొదలఁ గాశీపురమునకు మట్టు ముగ కాశీఖం 5.131
"ప్రేలసముల కట్టిపెట్టి రందు చంద్రాం 2
"కడవన్నెబొమ్మ చెక్కడపు నొక్కడపు సొగ్గ ఉ రా 222ప
తొలిశిల్పరా ప్రతిమల చెక్కడపు గంట పెంటెంబులు
కట్టడపు వడుగనఁ గ్రాలుచుండ కవి చరి 23
మొగ్గత్రిప్పకమ్ము లలవోఁ గేలిక కరుచెంచె. పార్వ
కెంపుపొళ్ళ చెక్కడమునఁ దొక్కడపు రాణగా.
మగరాతి చెక్కడపుఁ బావలు కుమా 2.69
తఱచగు పెనుసందడిలో నిఱుకటమునఁ బడ్డ నృపతి. శృం నై 4.124
త్రిద్రావిడము చూచి భక్తి నందియుండు. నైమి
"సంకటముల్ ప్రాణముల సాపెతలన్ హంస 2.43

సూ—క్రియారూపముల చకారమునకు, పకారము నిత్యముకాదు.—23


కొంచె మనక చిత్తగించవలయు కృష్ణరా.
"క్రించువెడవింటిజోదు జయించరాదు వరా 4.18
'సూచించఁగఁ దాను భాస్కరుని చెన్ను వహించెను దానిఁ జెట్టిరా- ప్రభా 5.200
వర్తించరా దని యంతి నన్నుఁ బ్రతిజ్ఞ చేసిన నట్లు కా వించఁబొల్పడి. యక్షా.
"సకియా నీమదిలో నికోరిక ఘటించెన్ లేక- చంద్రభా 5-
"సరసత్వంబని ప్రాజ్ఞులార నిరసింపం బోకుఁడీ ఉ రా 1.1క
"నడి నావంటిలతాంగికిన్ విధి ఘటింపం జెల్లునే యక్కటా ఉ రా 1.134
సమ్మతించ కాడినవగ చెప్పకొంచు మించి కువల 2.114
"నిశ్చయించలేక మోము వంచి నడచు గోజరా
'ఊహించ నొక నాల్గుగడియల సంచారము
వలయు నతనిసన్నిధిఁ జేరన్ కళా 3.59
'తీర్పుము వెసఁ బొమ్ము నమ్ము మనుచుం గదలెన్ రయమొప్ప- కళా 6-14
"లంచు బుధలోక మెల్ల వర్ణించ మించు కువల.
'మంచిది మీరీసతిఁ బోషించుం డని యొప్పగించి దశా.
'అంచితలీల భోజవసుధాధిపుఁ డప్పుడు బాహ్యసీమ ని

ర్మించఁగఁ బంచె రాజు లెలమిన్ వసియించఁగ ఇందు
కువలయనేత్ర వీనిఁ గనుఁగొంటివె నీవు వరింతువో వరిం
చవో యనియెన్నుచుం గుడిబుజం బదరన్ ఇందు
' ఎంచిచూచిన మది విశ్వసించరాదు షట్చ
మించి తగినట్టిబుద్ధి చెప్పించవచ్చు శుక
''చంచరీకము మది ఝంకరించ జేఱచు కకు
' చూచినాఁడను నీవింక దాఁచరాదు తారా
శర ణన్వారలయాపదల్ పరిహరించన్ రాముఁ డుండంగ- రామస్త
జనయంత్రంబు ఘటించి దానిఁ దిరిగించన్ యుక్తి చింతించి బస
విలోకించి ప్రార్థనము గావించకలయు ప్రబో
' చంచలాకార నిర్జించఁ దగునె భాను
' స్ఫానస్ఫాపితరత్న రాజము హరించన్ దేవ డిగ్గన్ వడిన్ వరా 5-19
ఇంచుకయు లేదు నమ్ము భావించ నా స
నాతనుం డాత్మఁ డొకనాఁడు జ్ఞానశక్తి వరా 6-100
పట్టెం గట్టదరిన్ మహామకర మబ్రహ్మణ్యమై తా ననుం
బట్టల్ దూయక యుండ రమ్ము విడిపించన్ గట్టుకో క్రికిన్ వరా 6-22
వంచన చేసి యిట్లు చెఱవం గొనిపోవఁ బ్రలంబవైరి సై
రించునె? దుర్మదాధిపవరేణ్యాలభూములు దున్ని ఘూరి గా
వించఁడె పిండిపిండిగఁ బ్రవీరవిరోధికిరీటరత్నముల్
దంచఁడె? ఘోరసీరముసలంబులు వ్యర్థములే ధరించుటల్ విజ 3-163
కాంచెద రీమునులు మీరు గర్వోక్తులు భా
షించఁ బని యేమి యంచు ఉ రా 3-320
జనకుం జేరి కుమారి యేమియు గణించన్ నేర కున్నంతటన్ ఉ రా 1-136
' వ్యాపించం గాంచినతరువులు కాంచనతరువుల తెఱంగు నైకొనె నచటన్ ఉ రా. 2-125

సూ—చేతురు-కోతు రిత్యాదులు సాధువులు. ౨౪

''ధార్తరాష్ట్రుల సంతతంబు నిందింతువు కుడిచిన నోటికిఁగొఱంత సేతు-భార ప 2-188
ఆ కులతం బొందెదునప్డు మండపము సంక్షోభింపఁగాఁ
జేతుఁ గ ట్టలుకన్- భార వి 2-281
'ఏన కదుమేలు సేతు నెట్లైన నెపుడు- హరివం-ఉ 4-43

''చేరి చుంబించి మోహింపఁ జేతు రనిన — నై 2-88
''శతముఖంబుల రేఁగి సన్నుతిఁ జేతు — హరి.ద్వి
'నేతిముద్దులవంటిని తీసు మెపుడు — ఇందు 2-52
కోతు గోతులితాబ్జ త్రుంచవె గోరఁ గోరకములు — కవిరా 4
చెలఁగి బుధు లెంచ నేనానిఁ జేతు ననుచు- — ఇందు-2-28
తక్కువ సేతురమ్మ చరిత్రవ్రతముల్ చెడునమ్మ జాతికిన్ — హంస1-83
'సారెఁ బద్యపుఁబలుకు పైఁ జమురు పూతు — హంస 3-112
భక్తవరుఁ డెచ్చటి కేగనో యేమిచేతు- — హంస
'ఎఱుకు నాఁకలిగొన్న వాఁడేమి చేతు-ననుచు
డోలాయమానుఁడై మనసులోన- — వరా 12-36
'నై ఖానసు లించుకే నెఱుఁగ గ్రక్కున నిన్వాలిసేతు రద్రుచి- — బస 1-130
భక్తుండోగిఁ జచ్చెనో మొఱలు కూతలు బొబ్బలు నుబ్బఁ జేతురో- — బస7-77
'తీరవగంబునన్ శిలలు దెచ్చి గుభుల్లున వేతు రార్చుచున్ — రసా 1
కరకమలాహతి న్నిలుపఁ గన్నియ నెన్నఁడు ప్రోడఁ జేతునో — కవిక 3-55
శిక్షించినఁ గన్ను లెఱ్ఱఁజేతుగు కుకవుర్ — కవిగ-
తప్పించకుఁ డార్యులార తగ నుతి చేతున్ — అచ్చని
ఓడి వేంచేతురో మీర లోడ యెక్కి — భద్రశి శ
'హీను నైనను జగన్మాన్యుతుఁ జేతు వన్నందుకు — తేర శ
''సరగునేఁ బ్రోచువాని నిను సన్నుతిచేతును నన్నుఁ బ్రోవు — వరద శ
ఎడప కవ్వరు సేతు రీపను లెల్ల — హరిశ్చ 2భా 1J06
'నీ వేమి సేతు పన్నినమునిమాయ — హరిశ్చ 2భా 2161
'వారక మాటు చేసెదవు వంచనసేతురె యాశ్రయించినన్ — ఉ రా 6-50
'అవివేకులు కాంతు సేతు రపయశముననకున్ — ఉ రా 6-217
''దినంబుల్ ద్రోతు మిచ్ఛాగతిన్ — చం రా 2
'ఏ యోజఁ దొలంగఁ ద్రోతు గుడు నుత్తము నెప్పొయిఁ గాతు దైవమా — ఉ హ 2
'ఒకరక్కసు పాలు చేసురే- — కువల 2-37
యోగీశులు తలపోతు రాత్మ నె[illegible]లయ్యవాస — [illegible]పానం
శే దని తలపోతు నిట్టి సుభగాకృతి [illegible] — [illegible]భోజరా
ఎన్ని యెన్నని తలపోతు వేమి సే[illegible] — [illegible]ర్ధికా
వర్ణనసేతు మచ్యుతా-ప్రస్తుతిచేసు[illegible] — [illegible]కాండం 5-170



సలసల వసుగుసూసెలఁగాచి పోశురు. సానం

అసురయోని సంభవులఁ జేతు వని చక్రధరుఁడు. ప్రబో 5.53

సన్నుతిసేతు. లం కావి

సూ—'సవ్వేరు' వంటివి కావ్యవ్యవహారసిద్ధములు. ౨౫

జానా నే వెలయాలనా? యిటుల నీ వాడన్ బలా చాలు ఁబో

గా నవ్వే రెవ రైన విన్న నిట నేర్పున్ చూపఁగా వచ్చితో- దశా 218

మమ్మును గన్నమ్మ యిదేటబుద్ధి వలదే ప్రమోక్షము నీ కాశ్యపున్ పార్వ 67

మముం జూపఁ జూచినఁ జచ్చే మని పల్కినారు రాధా-

'నవ్వులు పచరించినట్లు చనవుల్ నెఱపే వది మంచిమాటగాదు రంగ 2-117

ఏమి చూచే వని నమ్ముచున్ బయటఁ జేతడియొత్తి రాధా

రాగిల్ల మయూరపింఛ వడి గే వని పెన్నెరు లంట నిచ్చునో-

చెలీ కలనైన నన్ను వఱచేవుసుమీ యెవ రన్ని చెప్పినన్ 3.55

తెలఁచినవారిన్ జేరెదె దయచేతను- రామ స్త-10

స్వకుటుంబన్యధికారమిచ్చి కృశియించే వెంగ షట్చ 3-140

ఆలిగె వేమయ్య-వేమక వచ్చె నన్నాఁడా రాధా

వచ్చెనా ప్రియునిగూడి వఱలెడిభాగ్యం

వచ్చెనా యిఁక దైవము తెచ్చెనా కృష్ణలీ 26పు

వురాకృతమే కాక నేఁడు రాఁబొయ్యెనా? విరంకు-2

వెనుక ముందు చూడక బొంకేదెరు లని హంస.5-186

'కాకుత్సుతో మానినిం జేరె దిమ్మని కోర నిచ్చె- రామ స్త-12

'వెనుకయు వనవేల యోయి నీకంటేనా? బహులా 5-77

సూ—వస్తాఁడు-చూస్తిని-వంటివి ప్రసిద్ధములు. ౨౬

'వస్తాఁడు నీలభూపతి తెస్తాఁడు ధనంబు నీకు- చం విలా 79.

'పటులరవార్ధి దాఁటి బహుభంగుల సీతను గాన లేక నే

డిటుముగ రావణాసురుని దివ్యవనంబులు చూస్తి రాఘవా పట్టా-4-1‾5

"దానము లెన్ని యిస్తినో-యాగము లెన్ని చేస్తినో-తోఁచి

నది మనవి చేస్తిని

"తనువిస్తిని మనసిస్తిని ధనమిస్తిని ప్రభులిం 14పు

ఏకమునాన వస్తివో భూవలయంబు

'చెలులే ఓల్వఁగ నెమ్మి రావలసివస్తే నేరికిన్- రామ స్త-20

‘వస్తూ చూస్తిమి రోస్తిమిన్ బలుకులన్ వ్యాపారులన్ గ్రూరులన్

శ్రీనాథునిచాటువు-

సూ—వేసుకొని-చేసుట-వంటివి ప్రయుక్తములు. ౨౭

బలుతోలు కుళ్లాయిపై నిన్నగొల్సును
నాటి జంజెంబు వేసుకొని విల్లు— రంగ ధం

ఆసవమును గడువడిగాఁ బోసుకొని యచటికిఁ దాఁ
గ్రమదమున వచ్చెన్ కవి చ 4-53

‘సుందరుఁ డింపుతోడఁ గలసుం బలనాదన భోగభాగ్యుఁడై- ప్రౌ ప

‘ప్రాసుటయం జతుష్పథ విలాసము ప్రానిన వేల్పు సత్కృపో
ల్లాస మొనర్పఁ బ్రోచు శుభలక్షణు రాజా రా-500పు

ఎన్ని జన్మము లెత్తి యే మేమి పుణ్యముల్
చేసుటనో శివద్విషసురాంఘ్రి- వీరనా-17

మేసుట కుపక్రమింప గ
వ్యాసమహామౌనిసింహుఁ డుద్దంబరుచున్- ౬౬ 81పు

అసెకుచు మూర్ఛిలి తెలుసుక కళవళపడిలేచి- హంస-1-231

‘పల్లెపట్లలనుంచి పస్పువేసుక వచ్చి— హంస-5-40

“చేసుక-తెలుసుక-రంగరా కోసుక తిందునో— శుక. 8౨పు.

నీపవాడమ్ముల న్నియుఁ దెస్పమాకు- గౌ హ 2-1902

సూ—ఉన్నది-చేసినది-వంటి వానిలోని నవర్ణము నిండుసున్నయగుట కవిశిష్టవ్యవహారసిద్ధము. ౨౮

ఘోటక మొక్కటి యంది పదికోట్లవరాలును జేయు నంచునం
దీటగు నాహయంబు గొని తెచ్చి తపోవనమందు- పట్టా-4-111

‘కరివేలింది హంశిక్క ద్రౌపదికి కోకన్ పెచ్చియిచ్చింది ద
బ్బఱ కాకాసురునిం గటాక్షమునఁ జేపట్టిందబద్ధం బహో- దేవ ౯

శోషించేటిది రోఁత లేటివి మనోరోగస్థుఁడై దేహితాఁ
బూసిం దేవిది ప్రూ తలేతివి మహాప్రాణంబు లీ దేహముల్
మూసిం దేపది మూఁత లేటివి సదామూఢత్వమే కాని తాఁ
జేసిం దేటది చేఁత లేటివి వృథా శ్రీకాళహస్తీశ్వరా

“పురుషుఁ డెన్నిగతులఁ బుట్టింది మొదలుగ- వేమ-౯-

కొలిచింది రామచంద్రుని
తలచింది పరస్వరూపధ్యానము చేయన్
వలచింది ముక్తిలలనను
నిలిచింది పురాకృతంబు నిజ మని తలఁపన్ రావ స్త
ప్రొద్దు పోయింది సుం దని బుజ్జగించి
మ్రొక్కెనంజలి యెత్తి యమ్మ్రుదుకపదఁతి-
అని భీమఖండము నొకానొక ప్రాఁతప్రతిలోఁ గనఁబడినది

సూ—తల్లిన్-ఏమిని-ఇత్యాది సముచ్చయాంతరూపములు మహాకవి ప్రయుక్తములు ౨౯

తల్లిం దండ్రియు నన్నుఁ గానని మనస్తాపంబునన్ — మను చ 2
మామయు మఱందిన్ నిద్ర మేల్గాంచు — జై భా 8-166
అనుజులకు నడ్డపడి యే మిని జేయఁగ- — భార ఉ 2-13
మూర్ఛ పోయినట్లే మిని బలుకక- — భార అశ్వ
ప్రళయమొందెనయే నిని వారనియుద్యోగం బున- — భార శల్య 1-58
తత్పురికోట మిక్కిలిన్ మహిమను జక్రవాళగిరిమాడ్కి-ని — కళా-1-4
'కళాపూర్ణోదయంబున్ మతిన్ దెలుఁగుం గబ్బము లెన్ని యేని- — ప్రభా 1-6
ఎచ్చటికో చని వెండిన్ జనుదెంచి- — పాండు 5-21
మిక్కిలిన్ గంటికి నించువాని- — ,, 3-61
'వాలిం గీలియు వాయుపుత్త్రసరియే- — నిర్వ రా 1-99
దేవ నీవు మా తల్లివి దండ్రివిం బలివి దైవమవున్ సఖివిన్ గురుండవున్-భాగ 1-252
ఆ ప్పలు కేమి చేయునొకో యాజగదంబ యుఁకెన్ వినుం డదిన్
జెప్పెద నంచు మోము చెవిఁ జేరిచి యేమియు చెప్పెఁ జెప్పినన్ — కళా-4-50
తాల్తు రప్పటిం గలుషపథప్రవర్తమె కర్మపువాసన లన్ను గొల్పఁగ — 2-103

సూ—ఒద్ద-చలిది-కొలఁది, వలదు-కలదు-మొదలైనవి కొన్ని, వద్ద-చద్ది-కొద్ది, వద్దు-కద్దు-అనువిధమునఁ బూర్వమే మాఱినవి. 30

అతనివద్దఁ బ్రసక్తి వెంబడిన్- — ప్రభావ
'వామదేవవసిష్ఠులవద్ద నిలిచె- — చంద్రభా
వచ్చి యానరనాయకువద్ద నిలిచె- — చిత్రభా-5-158
వద్దికిఁ జేరరాఁగఁ దల వంచుట కన్గొని- — పార్వతీ-9పు

వద్దఁ బాయక కవగూడి ముద్దరాలు- ఉ నైష-
‘అర్భకులు వద్ద తొలఁగిన సందు చూచి- నై జ-4
ముద్దు పెట్టఁగవద్దు-భయపడవద్దు- రాధికా-
‘ ఈచాయఁ జరింపవద్దు- కవిజనరం-
వద్దుసుమీ పగవాని కేనియున్- వై జ-3-115
‘ హా యిట్టులుండవద్దె యో చక్కెరబొమ్మ- హంస-1-84
‘వారికిఁ జెప్పుదున్ మఱువ వద్దిది యంతట- బసవపు-3
“మేలు గాంచి వద్దన్నము మెక్కి- సానం-4
మగల మార్చు కాలం తది గాక యింకఁ గద్దా వివరించి- హంస-
పెద్దయేనుఁగు కాలంత కద్దు చంద్ర వి
‘తనకుఁ గల్దన్న గౌతమునికంటె సానం 2
‘ కద్దో లే దనెడినదును కంపింపంగన్ శివర 3
‘ కద్దో లే దనెడినదును కలదా చెలికిన్ సురా
“ఇవిజశత్రుఁడు వల్దనఁ డెయ్యె భూవరా భాగ 7-191
‘తనురోమవల్లరికిఁ దా విరువంకలఁ గల్దు లేదు ప్రభావ-2
కొద్దిగ నున్న కొన్నదేము కూకటి కందక \ అనిరు
‘నె వ్వడిఁ జేకొద్దిగఁ దీసి దాని నీలా
“వారివారలకొద్ది వసుధఁ జరించు ప్రభులిం
‘ కొద్దిగా ముత్తెంపుఁగొనలఁ బ్రాఁగెంపు రం రా
‘చేరినచంద్రికారసము చేకొని మార్కొని పొట్ట కొద్దిగా- మొల్లరా అ
“పాటయన కొద్ది కొద్ది యన్మాట మఱచి కవిరా

సూ—నేఁటియోపవిభక్తికములు కొన్ని తొల్లి
యనోపవిభక్తికములు 3౧

“దశముల్ గన్పింప నప్రొప్పులునన్ కృష్ణరా-1-45
“నగరునకుం బరిష్కరణవాటిక లేటికి చంపూరా 3
మయూఖపంక్తికె న్నున కెస దున్నీ పాకె- చంద్రభా 4-97
‘కే లునఁ గదియంగఁ బట్టి మదిలో వితవులం కెడ గల్గ నిల్లనున్- 5-96
‘ అనఁగఁ జను నొక్కనగరున నభుడు లీల- 5-138

సూ—‘సహ’ ప్రయుక్తంబు. 3౨

ఎఱుపలెఁ గడపంగవచ్చు నీకుఁడు సహా గా మటుమాయనటనలు-   రామ స్త-7
నరునింటఁ దరించుపరిజనంబులు సహా-   రుక్మా 2-23

సూ——సహాయాదివిశేషణములు విశేష్యములు గూడ నగును.   33

ఉదా——సహాయము-స్వతంత్రము-ఉచితము-ఇష్టము-నష్టము-జ్ఞాపకము-అబద్ధము-వాఙ్మయము-క్రూరము-దారుణము-ఘోరము-సారస్వతము-శీతలము-స్థిరము-మొ
ధీమార్గునలలావు పెంపును నీసహాయంబును గలుగుట గలుగ రెట్లు   భార-
తరుణుల కొక్కింతయును స్వతంత్రము గలదే రాజకే ఉద్ధవుఁడు వచ్చె నీతికి
నుచిత మెఱిఁగి ఉ హరి ధృతరాష్ట్రుండు దాన యనుభవించుం గాని మీ రీదారు
ణంబుఁ జూడక ధీముండు గడున్ ఘోరము చేసెను భార క్రూరము నృసింహ-శీత
లము సుస్థిరము జ్ఞానవా మాయిష్టం బెఱిఁగింపఁగ-వారి కిష్ట మెసఁగ-భార

సూ——అనుమానాదులవలె నర్థాంతరసిద్ధములు గ్రామ్యములు.   34

మన మరియాడుచుండ ననుమానముతోడ సుధేష్ణఁజూచి భార వి 3 విపణి
వర్త కంబుచేత జీవనంబు నడిపి విష్ణు చిం దాడఁగ ముష్టిఁ బెట్టి బహిరంగణభూ
మిని నిల్చి యుండగన్ వాంస క్రియము చెప్పెద నను లెల్ల భేషజంబు హరవి
నేఁ డీసభకుల్ కనుంగొనఁగ ని ట్లయితిన్ వగ నాకు వింతయే భార-వి 3. శౌరి యు-
న్నాఁడు మామకాస్యమున ననుచు సఖులకుఁ జెప్పె - జైమి వ సరసంబాడుట
యకా మఱుమాటలాడి - భార ఉద్యో 3-66 - హంసవరులార మాకొక్క-
యవసరంబు - ప్రభా - 1-111

సూ——వర్ణలోప వర్ణవికారాదులను జెందిన గోధూమాదులు గ్రామ్యములు.   35

ఇట్టివి సంస్కృతాభాసము లనఁబడును కాని యిందు కొన్ని ప్రాకృతసమ
ములు ఇవి కొన్ని సంస్కృతపదములతో సమసించుటయుఁ గలదు

మహాదేవుఁ డొక్కింత మసలి వే కాంచి పండితా మఱియును మునుబెజ్జ
మహాదేవి యనగ బసవ అని యం - మహాదేవి యల్లమప్రభువు ప్రభులిం 'రండెల్ల
యాయవారంబు లెత్తి హంస అవ్వనములు దనుమయమై యవ్వనమున నొకటి
కొకటి నఱుముచు మిగలన్ పద్మ నవ్వుచుఁ జెక్కు మీటి నలినసుప్తటలోచన మాట
లేలనీ యవ్వనలక్ష్మికిన్ ఘటుఁడనైతిననుం గరుణింపు భోజరా-'' యజమానికి ముం
దుగ విందొనరించి ఏం-ఈశబ్దము విప్పటవా రనేకులు వాడిరి నామలింగానుశాసన
మందు వాసర మర్థమున వారశబ్దము లేదు తరువాత దాని శేషములోఁ జేరినది

సూ—చేరు మున్నగు కొన్ని శబ్దములును, వలదు మొదలగు కొన్ని క్రియలును రూపమున మార్పు చెందినవి. ౩౬

ఉదా—చేఁరు-చాఁరు-చారు-మొద—

ఏలఁగ దిగిచినట్లు గొనఁగఁ జను నిలపామ్ముల్ భార అవికయుఁ బట్టుపట్టు ముచెలంగు-నై విడిపడ్డ కైకతో తారా కల్యాపూ మగ్గయుఁబోలెనిప్పుడు సమంచిత నీలిమ మరొయ్యఁ జూడ్కి-కిన్ కాశిఖం మొగాంత శ్కృ-నఁటిన్ మిటారికఫరంఫం ఒల్కు- గారాకు దీవగమిన్ చంప్రారా ముచ్చిరితెచ్చుట మొగదనంబగునె ' రంగ ద్వి రా 320పు శ్రీ గావలె నంమఁబోఁనమ ' భార ఉ దంత మర్థముగల 'పల్లు పన్ను గా వాడఁబడుచున్నది దానిపన్నులంగనఁబడు వాంపలేశమును-శ్రీకృ భా-మ్మనుగు 'ములుగ గా నిందే ప్రయోగింపఁ డినది

చాఁరు-జామారు-జలగ-వంటి శబ్దములనుబట్టి అ-ఆ-లతోఁగూడి తాలవ్యము లైన చజలు తెలుఁగునఁజేరిన వనియు మాష్టీఁడు-తమాషా-శాలువు-"నయసంధాయక వాతురి స్మైలఁగెరాణా వైతివా-"ంగరా-' శాణా-మున్నగువానింబట్టి తెలుఁగున శవర్ణశకారములుగూడఁ జేరినవనియుఁ దెలియునది చేశాను-తె వ్యా

సూ—కొన్ని ఎకారాంతములు అకారాంతము లైనవి. ౩౭

ఉదా—పంచ-వ్యాజ్యము-వదిన-తీఁగ-మొద—

సూ—మిద్దె మొదలగువాని తుదిఎకారము ఏకవచనమున వైకల్పికముగా ఇకార మగును. ౩౮

ఈక్రిందివి బహువచనమందు ఎకారాంతములే యగును

మిద్ది-మిద్దెలు పెట్టి-పెట్టెలు నూని-నూనెలు మల్లి-మల్లెలు-మొద-

మిద్దియ మొదలగువానిలోని 'ఇయ' ఎకారమైనపుడు మిద్దె మొదలగురూపములను యకారము లోపించినపుడు మిద్ది మున్నగురూపములు నగు ననవచ్చును కాని యకారలోప మేకవచనమందే వచ్చును వైకల్పిక మనుపదము తరువాతిసూత్రముల కనువర్తించుచుండును

సూ—మఱికొన్ని ఎకారాంతములు రెండువచనములందును ఇకారాంతము లగును. ౩౯

ఉదా—బూరె-బూరెలు బూరి-బూర్లు ఇట్లు గారె-గాదె-గేదె-కోర్కె-మొ—

సూ—చెలియ మొదలగు కొన్నిటి తుదియవర్ణము లోపించును. ౪౦

ఉదా—చెలి-చెలుల సకి-సకులు-మొ—

సూ—ఉయ్యెల మొదలగువానిలోని ఎకార మకార మగును. ౪౧

ఉయ్యెల-ఉయ్యల	సంపెఁగ-సంపఁగి	దీవెన-దీవన
పయ్యెద-పయ్యద	బోయెత-బోయత	మురిపెము-మురిపము

ఉయ్యెల-పయ్యెద-తాయెతు-లలోని మధ్యయకార మెత్వముగలది" యని కొంద అనిరి కాని యవి మాఱినవి

అచ్చరచెలువ లుయ్యాలచేసులు నేల వైచి కువఉ యయ్యాల నూ పుచుఁ చె నుపఁ దొడఁగె నావరశిశువున్ కళా నిలువుటద్దముల గంటలయుయాలలు పోడ యానవేగమునఁ బయ్యదకొంగు సడలి ' పోడ-

సూ—మ్రాను మొదలగువానిలోని రేఫము లోపించును. ౪౨

మాను మానుట తరువు నా మ్రా నవంగ-వేల్ వ్రే లన నంగుళి యగు-పాయి ప్రొయ్యి నా నధిశ్రయణి వెలయు సాంబని ముసలిమానులు వసు-శ్లేష ఇత్యాదులు కలవు

ఉదా—మ్రాను-మాను క్రొత్త-కొత్త ప్రాఁత-పాఁత మొద—త్రాడు-ప్రేముడి ప్రొద్దు-మొదలగు కొన్నిటిలోని రేఫము శ్రావ్యమగునుగాని పెక్కు-శబ్దము లలోని రేఫము చెవి కింపుగా నుండదు కావుననే యట్టివానిలోని రేఫము వాడుకలో నడుగంటినది

సూ—కరఁగు మొదలగువానిలోని అకారము ఉకారమగును. ౪౩

ఉదా—కరఁగు-కరుఁగు	పెనఁగు-పెనుఁగు	నలఁకు-నలుఁకు
అరఁగు-అరుఁగు	నడచు-నడుచు	వెదకు-వెదుకు

ఇట్లుమాఱిన వనేకములు గలవు ఇందు అకారాదిప్రత్యయము పర మగునపుడు కొన్నిటికి ఉకార మకార మగును

ఉదా—వణఁకక-గొణఁగడు-అణఁగదు. మొ—

సూ—చిలుక మొదలగువానిలోని ఉకారము అకారమగును. ౪౪

ఉదా—చిలక-ఇసక-పలక-ఇరవై-చమలపాకు-మొద—

సూ—తీఁగ మొదలగువాని గకారము వకార మగును. ౪౫

తీఁగ-తీవ తొగ-తొవ అగు-అవు పరుగు-పరువు ఈగి-ఈవి మొద—

కొన్నిటివకారము గకారమగును పవడము-పగడము. మొద—

సూ—నాడెము మొదలగువాని డకారము ణకారమగును. ౪౬

నాడెము-నాణెము పుడుకు-పుణుకు వడఁకు-వణఁకు మొద—

సూ—మొగము మొదలగు కొన్ని శబ్దములం దొకయక్షరమునకు లోపమును దానివెనుకటియచ్చునకు దీర్ఘము నగును. ౪౭

మొగము-మోము నెయ్యి-నేయి

సూ—ఈకార్యము కొన్ని తత్సమములందును గనవచ్చును. ౪౮

ముహూర్తము-మూర్తము సహజము-సాజము సహాయము-సాయము సహవాసము-సావాసము సహవాసి-సావాసి గ్రహము-(గహము) గాము మొద—మారినవి తద్భవము లనబడుచున్నవి వరాహముద్రగల నాణెము వరాహము దాని బహువచనరూపములు వరాహములు-వరాహాలు ఈకడపటి రూపము 'వరహాలు గా మారినది 'హ' లోపింపఁగా వరాలు దీనినుండి ఏకవచనరూపము 'వరా' యని వాడుకలోనికి వచ్చినది కావ్యములకు నెక్కినది దీనినిబట్టి యీక్రిందివానిసంప్రదాయము పరిశీలింతురుగాక

ఒకటి-ఓటి ఒకరాత్రి-ఓరాత్రి వీనికి వాడుకయే కాని ప్రయోగములు కలవు

ఓరాత్రిం గను జెప్ప జేయక మహోద్యోగంబునన్ ధీరతా ధౌరంధర్యము కాశీ-5-180 విష్ణుపదం బన్న విష్ణుకాలికిని పేరోటిరై యున్న కారణంబునను పండితా సావాసి యనుటకు-వావ్రుడు సంతోషించిరి సావాసులు వీరవచనచతురత సత్యాదేవియు ఉ హరి-3-38

సూ—లోపించువర్ణ మనునాసిక మైనచో దానికి గుర్తుగా నరసున్న యుండెడిది. ౪౯

మింగడ-మీఁగడ పెండ-పేఁడ దుముకు-దూఁకు మొద—

సూ—మొకము మొదలగువాని కకారము గకార మగును. ౫౦

మొకము-మొగము మెకము-మెగము కడప-గడప పిక-పిగ—మొ—

సూ—కొన్ని శబ్దములలోని ప-బ-వ- అనువర్ణములకు మకారము వచ్చును. ౫౧

సంపెట-సమ్మెట ఇంపు-(బు) ఇమ్ము రెబ్బ-రెమ్మ గుంబము-గుమ్మము గుబురు-గుమురు మావిడి-మామిడి నెవలి-నెమిలి మొద—

సూ—కొన్నిటి వకారమునకు బకారము గాని పకారము గాని వచ్చును. ౫౨

వదవిక-బదవిక వీరము-బీరము చవ్వ-చప్ప నొవ్వి-నొప్పి-మొద—

సూ—కొన్నికొన్నిటివకార హకార గకారములు ఇ-ఈ-ఎ-ఏ-లతో గూడినవి యకారము లగును. ౫౩

వవిసి-బయిసి సహితము-సయితము, ఓగిరము-ఓయిరము కవిత-కయిత

సూ—కప్పురము-నిట్టరాడు మొదలగువానిలోని రెండవయచ్చు లోపించును దానితో ద్విత్వవర్ణమును బోవును. ౫౪

ఉదా—కప్పురము క్రప్పము నిట్టరాడు-నిట్రాడు పట్టణము-పట్నము కట్టనము కట్నము మొద—

సూ—బ్రదుకు మొదలగువాని దకారము తకార మగును. ౫౫

ఉదా—బ్రదుకు-బ్రతుకు వెదుకు-వెతుకు వెదకు-వెతకు మొద—

సూ—దక్కు మొదలగువాని దకారము డకార మగును. ౫౬

ఉదా—దక్కు-డక్కు దిగు-డిగు దాఁగు-డాఁగు దప్పి డప్పి మొద—

సూ—ఏతము మొదలగువానిమువర్ణమునకు వెనుకనున్న యచ్చునకు దీర్ఘము వచ్చును. ౫౭

ఉదా—ఏతము-ఏతాము గోతము-గోతాము పెండ్లము-పెండ్లాము మొద—

సూ—తెంకాయ మొదలగువానితకారము టకార మగును. ౫౮

ఉదా—తెంకాయ-టెంకాయ గుంత-గుంట జుత్తు-జుట్టు మొద—

సూ—చిన్న-ఉసుక-మొదలగువాని అకార ఉకారములు ఇకారము గాను, అలికిడి మొదలగువాని ఇకారము ఉకారముగాను మాఱినవి. ౫౯

చిన్న-చిన్ని	ఉసుక-ఇసుక	అలికిడి-అలుకుడు
పోలిక-పోలికి	నాలుక-నాలిక	కుత్తిక-కుత్తుక మొద—

సూ—జూదము మొదలగువాని దకారము జకార మగును. ౬౦

ఉదా—జూదము-జూజము దేంద్రం-జేంద్రం విరజాది-విరజాజి, మొద—

సూ—కొన్ని శబ్దముల మొదటిహల్లు లోపించును. ౬౧

హోరు-ఓరు హెచ్చు-ఎచ్చు పొందు-ఒందు మొద—

సూ—మోపు మొదలగు కొన్ని శబ్దములమీఁది పెట్టుమొదలగుకొన్ని ధాతువుల మొదటిహల్లు లోపించుటయుఁ గలదు. ౬౨

కలుషక్రోధవిరుదాలు బెడిదపుఁజెడిసమీలు మెఱుఁగెట్టి కనుదోయి విర్వ విరా-మాయాధను విమ్ములఁ జేసిన మోపెట్ట గిఁ గొలఁదిసు భార-ఆ బొబ్బెట్టుమ్రోయు ఆం భా తుదుపెట్టు సుక మర్త్రోపడి యిరులు పటాపంచలై పాఱె మను ప్రోపదు శరశస్త్రవ్రాతముల్ సాంద్రమై యీరోప్పకుండఁగనించినన్ విర్వ వార్ధిస్వామి యూర్పుచ్చె శేష తిద్భువనము కన్నమేవి దురితంబునకోటిక చెన్నబ గజిక్కున మ్మ్రొఁటనుగంతులేయన్ అప్పక ఇండ్లలోపల గంతులేయువారు శశిరే తలఁద్రొలోయు తెఱఁగు దశా తెరువట్టి జ్ఞానవా ప్రొద్దుచ్చు-కోపముట్టఁగా రఁగరా. దంపెట్టు కస్తూ-శ ఓరామ యెనరు నీయుసు రోసికొనిరా- మృత్యు- బోరెట్టు-ఎత్తెట్టు-బోరెట్టు-చూపెట్టు-మెఱుఁగెట్టు-నోప్పెట్టు-కాపెట్టు-పట్టెట్టు-మొ-వ్యావహారికములు వానిని గ్రద్దల కెరద-ఉపా-భంగపాటున్న వో లంగశేసి-శ్రీకృ భా-ఆది-4-71

సూ—త్రెగు మొదలగు వానితుదివర్ణములకు లోపమును మీఁది హల్లునకు ద్విత్వమును యథాప్రయోగముగా నగును. ౬౩

ఉదా—త్రెగన్ + కొట్టు = త్రెకొట్టు-త్రెగురూపాంతరము తెగు-తెక్కొట్టు ఇట్లే అదుక్కొను ఎలుగ్గొడ్డు-మొ వీనివలెనే కరక్కాయ వెలక్కాయ వాక్కాయ కొనుక్కొను ఎక్కొట్టు మొద—శిష్టవ్యవహారములోనివి

'ఎక్కి కలహాశికన్నులఁ ద్రెక్కొట్టిన విడకకఱవు దీరన్ మెక్కన్ రామా-జనని యదుక్కొని చదువుకోఁ బొమ్మన్న వినక వేమఱు హంస కోమట్ల మా కలుగ్గొడ్లు సుమ్ము సారంగ-"

సూ—వ్యతిరేకక్త్వార్థకముమీఁద 'న' చేరుటయుఁ గలదు. ౬౪

ఆధారములేకను సంతానచ్ఛేదంబున వ్రేలెద భార-ఆ-2-139 ఇది యిప్పటియచ్చులో ఆధారములేమిని' అని మాఱినది 'న చేరితే ద్రుతప్రకృతికము లేకపోతే కళ కావున నిట్టిప్రయోగములు దుష్టములుకావు సాధువులే

కాఱుచిచ్చు ఒఱచుమృగముల నూఱుపకం దిగిచి డస్సి భార-అది-4-18 మర

టిలేకనె వచ్చితి రదేమి కల్యన్న-ఉ నై-5 28 అంగజవ్యాధులను మాన్పకం గరం
బు-సారం 2-178 " కాలు కదలింపలేకన్ వాలెము నడుగున-కవిజ-

రాక న్మానవు హానివృద్ధులు మహారణ్యంబులో డాఁగినన్-భాగ కోపంబున
వేళలాడ వినలేకను దేశభ్రమణవృత్తి-హంస-3-47 తడఁబడకం బోయి సావధాన
ముగాఁగన్-శివర-41 కనుగలవిప్ప నంటకయె ఖంగని బ్రామాయుగుణంబు గంటి
లేకనె చంద్రభా-4-84 ఇట్టిప్రయోగము లందందు గలవు

సూ—అక్కడ-ఇక్కడ-ఎక్కడ-లకుఁ గ్రమముగా -ఆడ - ఈడ - ఏడ
లగును. ౬౫

పోవఁగ లే కాడ నాడఁ బోరలు మెకంబుల్ చంద్ర ఏడకుఁ జనునో-దైవం
బీడకుఁ దెచ్చెను రాధామా ఆడాడ సరిలేసు లాడ" యయాతి ఏనేడ నింద్రాదు
లేడ భార ఎవ్వ రమ్మాని తమ్మణి యేడ దనిన-నరా-

సూ—వంగ-టెంక-వెలఁగ-శబ్దములకు 'కాయ' శబ్దము పర మగు
నపుడు తుదివర్ణము లోపించును. ౬౬

ఉదా—వంకాయ టెంకాయ వెలంకాయ అరసున్న నిందుసున్న యైనది మునగ
శబ్దము వాడుకలో 'ములగ' యైనది కాడ పర మగుచో గలోపము నిందు
సున్న-ములంకాడ ములక్కాడయనియుఁగలదు వార్తా! యనఁబడు ములక
వేఱు

సూ—'దురుచు' దకారముమీఁది ఉకారము లోపించును. ౬౭

ఉదా—అదురుచు-అద్రుచు ఎదురుచు-ఎద్రుచు మొ-

సూ—కొన్ని శబ్దముల తుదనుండు ద్విత్వము లేని-ను-లు-రు-వర్ణముల
ఉకారము హల్లు పర మగునపుడు లోపించును. ౬౮

ఉదా—మ్రాన్పడె పల్మరు మొ-

సూ—కొన్ని శబ్దములును శబ్దపల్లవములును విశేషార్థబోధకము లగు
చున్నవి. ౬౯

ఉదా—జబ్బు నయమైనది-వంకాయకూర-నీలిపండించును-కైంకర్యము చేసెను-మొ-

సూ—సడ్డించు మున్నగు కొన్ని ధాతువులు వ్యవహార ప్రసిద్ధములు. ౭౦

ఉదా—సడ్డించు- సణుగు-సాదించు- బోర్లించు- వేయించు- బిందించు- (చిత్తకార్తె
బిందించినది)-ఈయర్థమందే ధూర్జటి కన్య భిన్నింప దయ్యె-కాళ-" అని
ప్రయోగించెను

సూ—ప్రాచు-కాచు-ధాతువులు యువర్ణాంతములు నగును. ౨౧

ఇవి మోచు-గీచు-లవలె వ్యవహారసిద్ధములు

ఉదా—ఆమొక్క ప్రాసినది ఈచెట్టు కాసినది

సూ—బంగారము మొదలగు కొన్నిట రెండవదీర్ఘాచ్చు హ్రస్వ మగును. ౨౨

ఉదా—బంగరము బంగరు దేవెరి ప్రాజరి కొమరుఁడు మొ-

సూ—ఓయారము మొదలగు కొన్నిటి మొదటిదీర్ఘము హ్రస్వమగును. ౨౩

ఉదా—ఒయారము-జొహారు-గుడారము-చెయి-బజాఱు-మొద

సూ—దీర్ఘాంతము లైన కొన్ని దేశ్యములును అన్యదేశ్యములును హ్రస్వాంతములు కావు. ౨౪

ఉదా—కిటికీ-కుర్చీ-పల్లటి-సీసా-బస్తా-బురకా-జిల్లా-గుమాస్తా-జెండా-పరగణా-కొరడా బాకీ-బస్తీ-గస్తీ-తగాదా-తమాషా-జిలేబీ-పకోడీ-జాబా-లంగరు-రంగణా-శాణా-కాలేజీ-మొ—

సూ—అనాదరముతోఁ జెప్పునపుడు ఆమ్రేడితముయొక్క మొదటి హ్రస్వదీర్ఘాక్షరములకుఁ గ్రమముగా-గి-గీ-లగును ౨౫

హరియంచున్ గిరి యంచు నేల చెపు మోహాంధుండవై పుత్రకా భాగవతంగీలియు వాయు పుత్రు పరియే నిన్న-

సూ—సంస్కృతశబ్దములందును వర్ణలోపవర్ణవ్యత్యయాదులు కన వచ్చును. ౨౬

ఉదా—పృథివి-పృథ్వి నూతనము-నూత్నము ఇట్లు అంకురము-కల్హారము-నారికేళము-గీర్వాణము-కుచము-పట్టణము-లిపి-శైవలము-పరిహాసము-వివాదము-(వాగ్వివాద మిం తేటికిన్-కాశీ-)మొ—

ఇట్టివి వేలకొలఁదిగా నున్నవి కావున శబ్దజాలమునకు మార్పు సైజమనియు అది యనివార్యమనియు తెలియునది

సూ—మాండలికములు దేశ్యములే. ౨౭

ఒక జిల్లాలోని కొన్ని మాటలింకొక జిల్లాలోనివారికిఁ గ్రొత్తగానున్నను వానిని గ్రామ్యము లనరాదు ఇందుకు సమార్థకము లైన వేఱువేఱు జిల్లాలలోని కొన్ని పదము లుదాహరించెదను ఈక్రిందిగుంపులు పర్యాయపదము లనిగ్రహించునది.

ఎక్కువ-చాలా-సేనా-లావు-మస్తు హెచ్చు-కాని-దుడ్డు బొట్టు-పైసా పప్పు-బేడలు చెక్కలు-వక్కలు-పోఁకలు గేదె-బఱ్ఱె-ఎనుము అద్దె-బాడిగ గుంట-పిల్ల మొద—

అన్యదేశ్యములు.

సూ—వాఙ్మయాభివృద్ధి కావశ్యకము లైనయన్యదేశ్యములు వ్యవహారసిద్ధములు గ్రాహ్యములు. ౭౫

వానికి సంస్కృతాంధ్రశబ్దములు కల్పించినను వానియర్థమును సరిగా నియ్యఁజాలవు ఇందుకు—

ఉదా—కలెక్టరు=మండలకరగ్రాహి రైలు=ధూమశకటము స్టేషను=ధూమశకటస్థానము పెన్సిలు=సీసపుగణిక—మొ-

ఉదా—హిందూ—అసలు. ఫాయిదా-ఈనాము-జిరాయితు-శిస్తు-ఫిర్యాదీ-ముద్దాయీ-జవాను-రోజా-కబురు-సలహా-సప్లై-సుమారు-మొద—

ఇంగ్లీషు కలెక్టరు-రైలు-మైలు-రోడ్డు-లాంతరు-లాంపు-చిమ్నీ-కార్డు-కవరు టిక్కెటు-కాపీ-ఫోటో-వర్లాంగు-వాచీ-సైకిలు-స్టాంపు-మోటారు-లాకు-

మొ పైనుదాహరింపఁబడిన రెండుభాషలలోని పదములలో ననేకము లిప్పుడు శబ్దరత్నాకరమున నున్నవి

అరసున్నలు-బండిఱాలు.

వీనిస్థితి మిక్కిలి యవ్యవస్థముగా నున్నది. పండితులుకూడ నిఘంటువు శరణముగా వీనిని ప్రయోగించుచున్నారు శాసనములందును లిఖితపుస్తకములందును ప్రాచీనముద్రితగ్రంథములందును గనవచ్చు పెక్కుశబ్దములు నిఘంటువులో మఱియొకవిధము గా గనవచ్చును ఇందు కరసున్నల విషయమై యొకదృష్టాంతము

ఏఁగు-వేఁగు-వీఁచు మూఁడు- వేకువ-తూఁపు- మొదలగు పెక్కుశబ్దములు సబిందువులై పూర్వగ్రంథములందున్నవి ఇవి యన్నియు శబ్దరత్నాకరమున నిర్బిందువులుగానున్నవి ప్రాచీనగ్రంథములలో నిర్బిందువులుగా నున్న-పరగు-తీగ-మొదలయిన యనేకశబ్దము లిందు సబిందువులుగా నున్నవి కాలవాచకమైన నాఁడుశబ్దమును గొందఱు సబిందువుగాను మఱికొందఱు నిర్బిందువుగాను ప్రయోగించుచున్నారు

అక్క-అనునట్టి ప్రాసయందును శ్లేషయందును గొన్ని శబ్దములలోని యరసున్నలను గొందఱు విడిచిరి ఇట్లు నియమహీనమగుటచే అరసున్న విషయము వివాదగ్రస్తమై నది ఇపుడించుక సూచన—

సూ—డుప్రత్యయనిమిత్తములు సంధినిమిత్తములు నైనయరసున్నలు విడువఁదగినవి కావు. ౭౯

ఉదా—రాముఁడు-రాయఁడు-ఒకఁడు-వచ్చుచున్నాఁడు-ఉండుఁడు-చేయుఁడు-పోకడు చేయఁజూచెను చూచుచుఁబోయెను వచ్చినఁజాలును-తాఁదివె-

సూ—దీర్ఘముమీఁది సిద్ధమైనయరసున్న విడుచుట దోషముకాదు.

ఉదా—వీఁగు-వీగు మూఁడు-మూడు-మొద-వీంగు-పోండి-మూండు-లోంగు-మేంక-కాంచు-పాంత-మొదలగు పెక్కుశబ్దములలోఁ బూర్ణము నిండు సున్నలే యుండెడివి

వీంగు నపారసత్వ లోంగిని పేర్మితో నఖిలలోకములన్ వీండె ఖలుండు సర్వవధ్యుండు పోండిగ నగజతపశ్శిఖి మూండుజగంబులును. బ్రహ్మాండము కుమార-

ఇవి కాలక్రమమున నరసున్నలైనవి కొందఱు తద్భవవాదులు మేషము-పీఠము-మున్నగు శబ్దములనుండి మేఁక-పీటఁ మున్నగు శబ్దములు పుట్టిన వందురు ఆపక్షమున ననునాసికవర్ణము లేమిగావున నరసున్నకు నిమిత్తమే కనఁబడదు మఱికొందఱు పైశబ్దములు కొన్ని మూలద్రవిడమునుండి వచ్చిన వందురు ఏమయినను కొన్నిటిలోని యరసున్నను విడిచినను హాని లేదు

ఉదా—కోఁతి-పైడి-పాత-వాగు-తోచు-దాచు-మూకుడు-దాగు-ఈదు-వేచు-రేగు-పేడ-పాతఱ-అడుది-మొద కాని పోఁగు-పోగు నాఁడు-నాడు తఱఁగు-తఱుగు వేఁచు-వేచు ఇత్యాదులందరసున్న యర్థభేదమును దెలుపును గావున నది యావశ్యకమని కొంద అందురు

అనేకార్థములు గల-కరము-బలము-ఈత-పోఁడిమి-మున్నగు పెక్కుశబ్దములు ప్రయోగించినపుడు కలుగనియర్థసందేహ మరసున్న విడిచినంతనే గలుగునా? పలుకుబడిలో లేనియరసున్న సంభాషణమం దెట్లాసంశయము వారింపఁగలుగును? కావునఁ బై వాదము నిరాధారమని కొందఱందురు

సూ—కృత్ప్రత్యయమైన తవర్ణకము నిమిత్తముగా వచ్చిన యరసున్న విడుచుటయు దోషము గాదు. ౮౧

కోఁత-మేఁత-పోఁత- వాఁత-మున్నగువానిలోని యరసున్నవలనఁ బ్రయోజనమేమియు గనరాద ప్రాచీనభాషాసంప్రదాయమునఁబట్టి వీనియం దరసున్న వచ్చునని కృత్రిమకరణమునఁ జెప్పఁబడినది కాని కోత-మేత-యనుట దోషము కాదు

సూ—తఱచుగా నిండుసున్నగా మాఱిన హ్రస్వముమీఁది యరసున్న విడుచుటయుఁ దప్పు కాదు. ౮౨

గాఁడె-తేఁటి-వేఁగు-పెనుఁగు-మున్నగు పెక్కుశబ్దములలోని యరసున్నయలంకారమాత్రమే కావున విడిచినఁ బ్రమాదము లేదు

పద్యముల వ్రాయువారికి గణయతిప్రాసలయానుకూల్యమున కరసున్న కావలెను గాని వ్రాయువారికి వానితోఁ బనిలేక సంభాషణములో నది యున్నదో లేదో యెవరికిని దెలియరాదు తుంగము-తుఁగము అన్నట్లు తలఁచు-తలచు-ఇత్యాదిగా కూడ వ్రాయ నంగీకరించినచో నుభయపక్షములు మేలగును అతి శబ్దకోశము నిర్మింపఁబడునంతవఱకును బద్యరచనకుఁ గావలసిన నిండుసున్నలతోడి రూపములకు బూర్వకావ్యములే శరణము గనుక కావున వచనకర్తలరసున్నలు విడచినను వారియందు దోషారోపణము చేయుట యుచితము కాదు

శకటరేఫము.

దీనిని గూర్చి సంజ్ఞాప్రకరణమున నిదివఱకె తెలియనున్నాను ఇది కూడ పూర్వమునుండియు సక్రమముగా నున్నదనుటకు అథర్వణాదు మున్నగు లాక్షణికు రేఫముగలశబ్దము లిన్నియనియు శకటరేఫముగల విన్నియనియు నిచ్చినసంఖ్యల నుదాహరించెదను ఈ క్రిందిసంఖ్యలు కొంచెము హెచ్చుతగ్గుగా నుండును

లాక్షణికులు	రేఫముగలవి	శకటరేఫముగలవి
అథర్వణుడు	౫౫౧	౫౦౦
పెదతిరుమలార్యుడు	౨౫౦	౩౦౦
అప్పకవి	౧౫౦	౪౩౧

ఈ భేదములకుఁ గారణము ప్రాచీనార్వాచీనకవిప్రయోగములే యనుట విదితము కవులు యతిప్రాసములకై రేఫ ఱకారములను దాఱుమాఱు చేయుచు వచ్చిరి కావున నే-నెఱి-మరి మెఱుఁగు-మెరుగు మఱుఁగు-మరుఁగు అనునట్లుగా ననేకశబ్దము లుభయరేఫములుగా మాఱినవి. కావున దీనిగూర్చి యిదమిత్థమని యుపదేశింప వీలుపడదు అయినను గొన్ని సూచనలు

సూ—సర్వనామవాచకములలో అందఱు-ఇందఱు-ఎందఱు-కొందఱు

ఆలు-నూలు, ఇద్దలు, శబ్దములు మాత్రము శకటరేఫము
కలవి. అలువది-అలునూఱు లోనిది ఆలుశబ్దమే. ౮౩

సూ—ద్విత్వరేఫములు శకటరేఫము. ౮౪

గుఱ్ఱము-ఎఱ్ఱని-మొద—

సూ—క్రియాపదములచివర నుండు రేఫము శకటరేఫము కాదు. ౮౫

ఇచ్చిరి-వచ్చుచున్నారు-చేయఁగలరు-ఉండిరి- మొద—

సూ—ఇంకొకహల్లుతోఁ గలిసిన రేఫము శకటరేఫముగాదు. ౮౬

మ్రాను-గుంటన-పత్రుల-చిత్రములు

సూ—శకటరేఫ మింకొకహల్లుతోఁ గలిసినపుడు లఘురేఫ మగును.

ఇది యర్వాచీనసంప్రదాయము. వాఙ్మయ- అప్పకవి- పాము త్రికి- మొ- కొంత వ్రాతలలో నుండువ- మొదలగునాపము లే కనవచ్చును పరిశోధనచేసి నిర్ణయించు నంతవఱకును దక్షిణ రేఫవివేకమునకు వహాభారతాదులే శరణము

ఇది శ్రీహారీతసగోత్రాపస్తంబసూత్రాధ్యాయి సకలతంత్ర రావ స్వామిశాస్త్రి పౌత్రుండును
శ్రీవెంకమాంబా శ్రీరామావధానిపుత్త్రుండును విఖ్యాతకీర్తి శ్రీచర్ల బ్రహ్మశాస్త్రి
గురువరకరుణాధీనపాండిత్యుండును సుదరనీతి స్త్రీధర్మబోధనీ మహావీరచరి
తోత్తరరామచరిత మాలతీమాధవ సత్యకీర్తి భీష్మప్రతిజ్ఞాంధ్రదశరూపక
సంస్కృతకవిజీవిత సంస్కృతవాఙ్మయచరిత్రాంధ్ర భాషాంధ్రవాఙ్మ
యచరిత్ర ప్రేమతత్త్వాంధ్ర కవివిపంచన విశ్వతోవ్యాకియ భాసభవ
భూతినాటకరచనాప్యవేకాంధ్ర కృతికర్తయు సూత్రార్థ
దీపికా సంస్కృతకవిజీవిత సంస్కృతభాషోత్పత్తి వికాస
వైదిక సౌరవిజ్ఞాన రజోదర్శన వస్త్రవివాహాదిసంస్కృత
కృతికర్తయు శృంగారరసవిమర్శ వాదిశతాధిక వ్యాస
కర్తయు నైన యభినవవాగనుశాసన మహోపా
ధ్యాయ వఠ్లాది సూర్యనారాయణశాస్త్రి
రచియించిన సూర్యనారాయణీయ మనెడి
ఆంధ్రభాషానుశాసనమున ద్వితీయ
భాగము సర్వము
ఓమ్ తత్సత్

